కాళోజీ నారాయణరావు జీవితం - సాహిత్యం

తూర్పు మల్లారెడ్డి

amaj Foundation Che
main. Gurukul Kangri

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కాళోజీ నారాయణరావు జీవితం - సాహిత్యం

తూర్పు మల్లారెడ్డి

7896



CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కాళోజి నారాయణరావు

జీవితం - సాహిత్యం

"Forwarded free of cost, and with the compliments of the Department of Education, Government of India, New Delhi".

7896 DONATION

తూర్పు మల్లారెడ్డి

శక్తి ప్రచురణలు
భువనగిరి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

KĀLOJI NARAYANA RAO
JĪVITAM – SĀHITYAM
By
T. MALLA REDDY

First Published : Sept. 1989

Copies : 1000

Price : Rs. 40/-

For Copies :
T. Malla Reddy
Lecturer in Telugu
S. L. N. S. Degree College
BHONGIR - 508 116
Nalgonda Dt.

Cover Design :
SHEELA VEERRAJU

Printed at :
PADMAVATHI ART PRINTERS
Hyderguda, Hyderabad - 500 029.

తెలుగు విశ్వవిద్యాలయం ఆర్థిక సహాయంతో ముద్రితం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రముఖ ఉర్దూకవీ, సహృదయుడు,
సాహిత్యకులకోసం వరంగల్లులో వెలసిన కల్పతరువు,
ముఖ్యంగా కాళన్నకు తండ్రిలాంటి అన్నగారూ అయిన
శ్రీ కాళోజి రామేశ్వరరావు గారికి—

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విషయ సూచిక

కృతజ్ఞతలు v-vi

కాళోజీ - సమకాలీన అద్భుతం! డా॥ ఎన్. గోపి vii-x

I. **కాళోజీ జీవిత రేఖలు** **1-50**

జననం-3; చదువుసంధ్యలు-3; గణేశోత్సవాలు-11; సాంస్కృతిక చైతన్యం-12; ఆర్యసమాజ కార్యక్రమాలు-14; నిజాం రాజ్యాంగసంస్కరణలకు నిరసన-18; వివాహం-20; మొదటిసారి జైల్లో-21; గ్రంథాలయోద్యమం - 22; ఆంధ్రమహాసభలు-25; రెండోసారి జైల్లో-30; నగర బహిష్కరణ-32; మూడోసారి జైల్లో-37; ప్రజాస్వామ్య రాజకీయాలు-43;

II. **కాళోజీ కవిత్వం** **51-248**

రచనలు-పరిచయం-51; కవితా దృక్పథం-56; సామాజిక సత్యాలు-67; ఉద్యమ కవిత్వం-89; I జాతీయోద్యమం-90; II నిజాం వ్యతిరేకత-92; III ప్రభుత్వ పాలనా విమర్శ-100; IV ఓట్ల కవితలు-128; V ప్రజాస్వామ్య పరిరక్షణ-140; VI యుద్ధకవితలు-157; VII ప్రత్యేక తెలంగాణా-175; స్మృతి కవితలు-192; ఆర్ద్రవీచికలు-207; అభినందన మందారాలు-223; అనువాద కవితలు-234;

III. **కథానికలు** **249-259**

స్వీయ కథానికలు-251; అనువాద కథానికలు-257

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

IV. రచనారీతి 260-282

మాత్రాఛందస్సు-261; ఉర్దూ కవిత్వానుకరణలు-264; ప్రజాగేయబాణీలు - 267; వచనకవితలు-269; అధిక్షేపం-వ్యంగ్యం-హాస్యం-272; నుడికార ప్రయోగం - 276; సరికొత్తపదబంధాలు - 280; మరికొన్ని పదబంధాలు-281

V. అనుబంధాలు 283-304

కాళోజీ రచనలు - 285; కాళోజీరచనలపై వచ్చిన వ్యాసాలు-సంచికలు-290; కాళోజీని గూర్చి పాములపర్తి సదాశివరావుతో ముఖాముఖి-292; కాళోజీ వంశ వృక్షం-294; కాళోజీ చేతిరాత-295; ఉపయుక్త గ్రంథసూచి-296;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కృతజ్ఞతలు

1986లో కాకతీయ విశ్వవిద్యాలయ నుండి ఎం. ఫిల్ డిగ్రీ పొందిన సిద్ధాంతవ్యాసమిది. కాళోజీ జీవిత సాహిత్యాలను పరిశోధనాంశంగా సూచించి ప్రోత్సహించిన వారు నాటి తెలుగు శాఖాధ్యక్షులు ఆచార్య కేతవరపు రామకోటి శాస్త్రిగారు. పర్యవేక్షణ చేసినవారు డా॥ కాత్యాయనిగారు.

తెలంగాణా పరిణామ చరిత్రతో ముడివడిన కాళోజీ జీవిత, కవితా విశేషాలను ఓపికతో విప్పిచెప్పారు కాళోజీ సోదరులు. నన్ను తమలో ఒకదిగా ఆదరించారు వారి కుటుంబ సభ్యులు.

మెటీరియల్ సేకరణలో సాయపడ్డవారు రత్నమాం (ఆంధ్రప్రభ అసోసియేట్ ఎడిటర్) శ్రీ పి. రాములు (కాళోజీ ప్రియబంధువు. వి. ఆర్. విద్యార్థి కలం పేరుతో కవితలు రాస్తున్నారు. ప్రస్తుతం వరంగల్లు రీజినల్ ఇంజినీరింగ్ కళాశాలలో ఉపన్యాసకులు) శ్రీ ఐ. కిషన్‌రావు (ఆంధ్రోపన్యాసకులు, లాల్ బహదూర్ కళాశాల, వరంగల్లు) ఆచార్య కేతువిశ్వనాథ్‌రెడ్డి (ఆం. ప్ర. సార్వత్రిక విశ్వవిద్యాలయం) స్టేట్, సిటీ సెంట్రల్, కృష్ణదేవరాయ గ్రంథాలయాధికారులు.

కాళోజీని గూర్చి జరిపిన ముఖాముఖిలో తమ అమూల్యాభిప్రాయాలను చెప్పారు శ్రీ పాములపర్తి సదాశివరావు (వరంగల్లు) శ్రీ పొట్లపల్లి రామారావు (తాటికాయల)

పరిశోధనకు అనుమతి ఇచ్చిన వారు భువనగిరి శ్రీలక్ష్మీనరసింహస్వామి కళాశాల తాత్కాలిక ప్రిన్సిపాల్ శ్రీ ఎస్. మల్లారెడ్డిగారు. వారు వెళ్ళిపోయిన తరువాత మా కళాశాల ప్రిన్సిపాల్ డా॥ వి. శ్రీనివాస ఆచార్యగారు నన్నెంతో ప్రేమతో ఆదరిస్తూ, నా పురోగతిని ఆకాంక్షిస్తూ అనేక పరిస్థితుల్లో వెన్నుగా నిలిచారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కాళోజీపై అభిమానంతో, నాపట్ల వాత్సల్యంతో ఈ సిద్ధాంతవ్యాసాన్ని ఆసాంతం చదివి సంస్కరణకు సూచనలు చేసి మార్పులు చేర్పులకు కారణమై ఈ గ్రంథానికి నేటి ఆకృతిని ఇవ్వడమేకాకుండా చక్కనిపీఠిక రాశారు ప్రముఖ పరిశోధకుడు, కవి, ఉస్మానియా తెలుగుశాఖ రీడర్ డా॥ ఎన్. గోపి. వారెంతో బిజీగా ఉంటూ కూడా చేసిన ఈ సాహిత్య సహాయం ఎన్నటికీ మరపు రానిది.

గ్రంథముద్రణకు తెలుగు విశ్వవిద్యాలయంవారు కొంత ఆర్థిక సహాయం చేశారు. ముద్రణకు డబ్బు సరిపోక దిక్కుతోచని స్థితిలో ఉన్నప్పుడు నేనున్నానని ముందుకు వచ్చి ఆర్థిక సహాయం చేసి ఆదుకున్న ప్రియమిత్రుడు ప్రభుత్వ పాలనా శాస్త్రోపన్యాసకుడు శ్రీ పి. నరసింహారావు.

ప్రఖ్యాత ఉర్దూ కవిగా ప్రసిద్ధి పొంది, నేటికీ కాళోజీని కంటికి రెప్పలా కాస్తున్న కాళోజీ అన్నగారు శ్రీ కాళోజీ రామేశ్వరరావుగారు. వారు నా ఈ తొలి కృషి ఫలాన్ని అంకితం తీసుకోవడానికి మనస్ఫూర్తిగా అంగీకరించారు.

అందంగా 'ముఖ' చిత్రం వేసి ఇచ్చిన వారు ప్రసిద్ధ చిత్రకారులు శ్రీ శీలావీర్రాజు గారు.

చూడముచ్చటగా ముద్రించిన వారు పద్మావతీ ఆర్ట్ ప్రింటర్స్ యజమాని శ్రీ శ్రీనివాస్‌గారు, వారి సిబ్బంది.

పరిశోధన కాలంలో ప్రత్యక్షంగానో, పరోక్షంగానో తోడ్పడిన పెద్దలు, మిత్రులు మరెందరో ఉన్నారు.

అందరికీ నా కృతజ్ఞతలు.

—రచయిత

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

డా. ఎన్. గోపి
రీడర్, తెలుగుశాఖ,
ఉస్మానియా విశ్వవిద్యాలయం

కాళోజీ—సమకాలీన అద్భుతం!

ఇది తూర్పు మల్లారెడ్డి రచించిన ఎం.ఫిల్ సిద్ధాంత వ్యాసం. సాధారణంగా విశ్వవిద్యాలయాల్లోని ఎం.ఫిల్ స్థాయిని మీరి వాసిలో రాశిలో పిహెచ్.డి. ప్రమాణానికి ఎదిగిన కృషి.

కాళోజీ జీవిత, కవిత్వాలను గురించి కూలంకషంగా పరిశీలన చేసిన ఈ పుస్తకానికి ముందుమాటలు రాయమని మల్లారెడ్డి నన్నడిగినప్పుడు నేను కాస్త జంకాను. కాళోజీది సుదీర్ఘమైన ప్రజాజీవితం, బహుముఖ వ్యాపితమైన విలక్షణ వ్యక్తిత్వం. బతుక్కీ రచనలకూ తేడా కనిపెట్టలేని విశిష్టత... ఇటువంటి వ్యక్తిపై వచ్చిన పుస్తకానికి పీఠికరాయడం నావంటివాడికి సాధ్యమయ్యే పనికాదు.

కాని కాళోజీతో నాకున్న సాన్నిహిత్యం, అనేక సందర్భాల్లో ఆయనతో దగ్గరగా గడిపే అవకాశం రావడం, వేమన్నలక్షణాలు చాలావరకు ఆధునిక రూపంలో కాళోజీలో కన్పించడం, కాళోజీతో వ్యక్తిపరిచయం లేకముందే నా 'ప్రజాకవి వేమన' సిద్ధాంత వ్యాసంలో వేమన-కాళోజీలను గురించి తులనాత్మకంగా రాయడం వంటి కారణాలవల్ల నేనీ చాపల్యానికి లోనుగాక తప్పలేదు.

ఈ సిద్ధాంత వ్యాసంలో కాళోజీ జీవిత రేఖలు, కవిత్వం, కథానికలు, రచనారీతి అనే నాలుగు ప్రకరణాలు ఉన్నప్పటికీ వాటిని ప్రధానంగా కాళోజీ జీవితం, కవిత్వం అని రెండు భాగాలుగా విభజించవచ్చు. ఒక వ్యక్తి సాహిత్యంపై వచ్చిన పరిశోధనావ్యాసంలో ఆ వ్యక్తి జీవితరేఖలు చివరన అనుబంధంలో ఇవ్వడం సాధారణంగా కనిపించే పద్ధతి. కాని మల్లారెడ్డి కాళోజీ జీవితాన్ని గురించి 50 పేజీల నాక్రమించిన ప్రకరణమే రాశాడు. పైగా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అది మొదటి ప్రకరణం. దీనిని మల్లారెడ్డి సమర్థించుకొన్న తీరు సతార్కికంగా ఉంది.

"కాళోజీ జీవితం తెలియనట్లయితే ఆయన కవిత్వం అర్థంగాదు. ఆయనలో వ్యక్తి జీవితం ప్రజాజీవితం అంటూ గిరిగీసి వేరుచేయడం కష్టం. ఉద్యమాలతో మమేకమైన ప్రత్యేక వ్యక్తిత్వంతో, ఉద్యమాల్లోంచి పుట్టిన కవిత్వంతో గడిచిన విశిష్టజీవితం కాళోజీది. కొందరు 'ఆయన కవిత్వంకంటే జీవితం గొప్పది' అని అంటూ ఉంటారు. ఈ అభిప్రాయం ఆయన వ్యక్తి విశిష్టతను ప్రదర్శించినప్పటికీ అది ఆయనను అర్థంచేసుకోవలసిన పద్ధతి కాదు. అసలు కాళోజీ జీవితం, కవిత్వం వేరువేరు కావు. ఆయన జీవితకాలంలో పుట్టిన వివిధ ఉద్యమాలతో ముడిపడి వుంది కాళోజీ కవిత్వం. మాట్లాడినంత సహజంగా ఉండడంవల్ల ఇది కవిత్వమా అనిపించేంత అకృత్రిమ సౌందర్యంతో, ఏమడతల్లో కప్పువడని చైతన్య తీవ్రతతో ప్రకాశిస్తుంది కాళోజీ కవిత్వం. కాబట్టి ఇటువంటి కవిత్వాన్ని అర్థం చేసుకోవడంలో ఆయన జీవితాన్ని గురించి తెలుసుకోవడం అనివార్యమౌతున్నది." (పుట-1)

కాళోజీ జీవితాన్ని గురించిన వివరాలు ఇతరత్రా ముక్కలు ముక్కలుగా దొరుకుతున్నప్పటికీ ఒకచోట వ్యవస్థీకృతపద్ధతిలో పన్నాలుగు ప్రధాన ఘటనలుగా ప్రదర్శితమవడం ఇదే మొదటిసారి. అందులోనూ ప్రతి దశలో కాళోజీ వ్యక్తిత్వాన్ని నిపుణంగా వెలికితీసి చూపాడు మల్లారెడ్డి. దీనికి ఆయన కాళోజీని మాట్లాడించి రికార్డుచేసిన 25 క్యాసెట్లు ఆధారమైనాయి. దాదాపు మూడునెలలు కాళోజీతో నీడలా గడిపి ఆయనను సన్నిహితంగా గమనించాడు. ఆ క్యాసెట్లు కాళోజీని గురించి భవిష్యత్తులో జరగాల్సిన వ్యాసంగానికి అమూల్య నిధులవుతాయి. ఆపని కూడా మల్లారెడ్డే చేస్తాడని నా నమ్మకం.

దాదాపు నాలుగు దశాబ్దాలపాటు 300 లకు పైగా రాసిన కాళోజీ కవితలను 12 శీర్షికల్లో సమర్థంగావిశ్లేషించి నాటిసామాజిక పరిస్థితుల నేపథ్యంలో సమన్వయించి చూపినందుకు ఈ పరిశోధకుడు అభినందనీయుడు.

ఎవరీ కాళోజీ? ఏమిటి ఇతని ప్రత్యేకత? కాళోజీ కాళోజీలాగా ఉండడం ఎలా సాధ్యమైంది? అనే ప్రశ్నలు వేసుకొన్నప్పుడు వాటికి సమాధానం ఒక్క-

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మాటలో సాధ్యమయ్యేదికాదు. వివిధ దృక్పథాల వారు, రాజకీయ పక్షాల వారు కాళోజీని మినహాయింపులు లేకుండా అభిమానించడం సమకాలీన అద్భుతం ! మత ప్రమేయమున్నవారు, ప్రజాస్వామికుల మనుకునేవారు, వామపక్షాల వారు ఇలా అందరి ఆదరాన్ని ఎప్పుడో ఒకప్పుడు పొంది ఉన్నాడు కాళోజీ. ఏదో ఒక స్పష్టమైన 'నిబద్ధత' కావాలని సాహితీరంగంలోకూడా ముఠాతత్వాలు ప్రబలి పోయిన కాలంలో కాళోజీ అందరివాడుగా కనిపించడానికి కారణం ఆయనలో అత్యంత శక్తిమంతంగా పలికే మానవతే. వేమనలాగే కాళోజీ ఎవరినీ మభ్య పెట్టడు. తనకు తోచిందే తానుతలచిందే నిక్కచ్చిగా ఎవరన్నా నొచ్చుకుంటా రేమోననే లౌక్యం లేకుండా చెప్తాడు. ఎంత కటువుగా చెప్తాడో అంత నవనీతంగా కూడా చెప్తాడు. వేమన్నకు కాళన్నకు ఒక మౌలికసామ్యం ఉంది. అది వారి ప్రతిస్పందన విధానం (Mode of reaction). అన్యాయాలకూ దుర్మార్గాలకూ వారిద్దరూ ఒకే రకంగా స్పందిస్తారు. వేమన్న - (మైనస్) మతం = కాళన్న అని చెప్పవచ్చు. అయితే మతానికి బదులుగా కాళోజీ కవిత్వంలో రాజకీయాలు చోటు చేసుకున్నాయి. దానికి కాల పరిస్థితులు కారణం.

కాళోజీ ఒక సంస్థద్వారా గానీ ఒక సిద్ధాంత విధానం ద్వారా గానీ పని చేసి ఉంటే ఇంత విశిష్టత వచ్చేదో లేదో తెలియదు. "కాళోజీ తనకు తోచిన రీతిలో ప్రతిస్పందించి ప్రతిఘటించాడ"ని పాములపర్తి సదాశివరావు గారు అభిప్రాయపడ్డారు (చూ. అనుబంధం - పాములపర్తి సదాశివరావు గారితో ముఖాముఖి - పేజి - 293.) కాని ఈ "తోచిన రీతే" కాళోజీ ప్రత్యేకత. ఈ రీతిలో ఒక నియతిని కనిపెట్టడం అసాధ్యమేమీ కాదు. సమాజపరంగా, వ్యవస్థా పరంగా అధికృతాలు చెలరేగినప్పుడల్లా కాళోజీ నిర్భయ, నిర్మల కంఠంతో ప్రతి ఘటించాడు. ఎదుటివారి కువ్యాఖ్యానాలకు తావివ్వనివిధంగా ఆయనకది విచిత్రంగా సాధ్యమైంది. అంగుష్ఠ మాత్రమైన రోజువారీ రాజకీయ ప్రయోజనాలు ఆయన మూలస్పందనల ముందు కిమ్మనలేకపోయాయి. అయితే కాళోజీది ఒంటరి పోరాటమే ! ఆ పోరాట ధ్యేయం జన సమీకరణ కాదు. Watch dog లాగా జన శ్రేయస్సుకు కాపలా కాయటం. అందుకే "కాళోజీ కవిత్వ ప్రయోజనం ప్రజలే. ప్రజలతరఫున వాదించే కవివకీలు కాళోజీ" (పుట - 66) అని మల్లారెడ్డి సరిగ్గానే గుర్తించాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కాళోజీ తెలంగాణా ముద్రతో కవిత్వం రాసి అఖిలాంధ్ర కవి అయ్యాడు. తెలంగాణా ప్రాంతానికి అన్యాయం జరిగినప్పుడు 1969లో తెలంగాణాకోసం ప్రత్యేక రాష్ట్రం కోరుతూ గర్జించాడు. అప్పటికీ ఇప్పటికీ ఆయనను సంకుచిత ప్రాంతీయవాదిగా ఎవరూ భావించలేరు. మళ్ళీ ఇప్పుడు ఒక పద్ధతిలో తెలంగాణా ప్రయోజనాలకు భాషాసంస్కృతులకు విఘాతం వాటిల్లుతున్నప్పుడు "వంట ఇక్కడైతే వడ్డన అక్కడా?" అని నిలదీస్తున్నాడు. ("కాళోజీతో ఇంటర్వ్యూ"- 'మా తెలంగాణ' ప్రారంభసంచిక - ఆగస్టు 1989) కాళోజీ నిరంతర చలన శీలానికిది నిదర్శనం.

కాళోజీ ఎన్నో సంస్కరణపెళ్ళిళ్ళు కూడా చేయించాడు. మల్లారెడ్డి వాటి వివరాలు సేకరించి కాళోజీ పాత్రను బేరీజువేసిఉంటే కాళోజీని అర్థం చేసుకోవడానికి మరోకోణం సమకూరి ఉండేది.

కాళోజీకి మిత్రసంపద అపారం. యావదాంధ్రదేశంలో చాలా ఇళ్ళు ఆయన ఇళ్ళే. నలుమూలల్లో ఉన్న కవులతో, ఉద్యమకారులతో, మిత్రులతో ఆయనకేర్పడిన అనుబంధాలు అత్యంత ఆర్ద్రమైనవి. మొదటినుంచీ కాళోజీని సన్నిహితంగా ఎరిగిన వారిని ఇంటర్వ్యూచేసి కాళోజీతో వారిఅనుభవాలను, ఆయన వ్యక్తిత్వాన్ని గురించి అభిప్రాయాలను సేకరించి ఒకచోట భద్ర పరిస్తే బాగుంటుంది. దేవులపల్లి రామానుజరావు, బిరుదురాజు రామరాజు, సి. నారాయణరెడ్డి, జి. కృష్ణ, సురమౌళి, వరవరరావు, చలసాని ప్రసాదరావు, తుమ్మల కృష్ణాబాయి, ఇతర వరంగల్ మిత్రులు వంటి ప్రముఖుల అభిప్రాయాలను సంగ్రహించవలసి ఉంది. ఆ పనికూడా మల్లారెడ్డే చెయ్యాలని నా కోరిక.

తన సిద్ధాంత వ్యాస సంస్కరణకూ ముద్రణకూ మల్లారెడ్డి ఎంతో శ్రమ పడ్డాడు. అతన్ని నేను సన్నిహితంగా చూశాను. క్వాలిటీకోసం ఎంత కష్టపడ్డానికైనా సిద్ధపడే స్వభావాన్ని గమనించాను. ఈ గ్రంథ ముద్రణకోసం సంవత్సరం నుంచి వ్యయప్రయాసల కోర్చుకున్నాడు. పునాదులు కదిలిపోయే ఔద్యోగిక సంబంధమైన బాధలు పడుతూనే ఇదంతాచేశాడు. మల్లారెడ్డిలోని పరిశ్రమ శీలాన్నీ, పట్టుదలనూ, నిజాయితిని అభినందిస్తూ కాళోజీపై మొట్టమొదటిసారి వెలువడుతున్న ఈ పుస్తకాన్ని ఆదరించాలని సహృదయులను కోరుతున్నాను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"Forwarded free of cost, and with the compliments of the Department of Education, Government of India, New Delhi".

కాళోజీ జీవితరేఖలు

ఒక కవి కవిత్వాన్ని అధ్యయనం చేసేటప్పుడు ఆ కవి జీవితాన్ని గూర్చి తప్పకుండా తెలుసుకోవలసిన అవసరం ఉందా? ఉంటే ఆ ఉపయోగమేమిటి? సాధారణంగా గొప్ప కవితాసృష్టి చేసిన వారి జీవితాన్ని గూర్చి తెలుసుకోవాలనే ఆసక్తి సహజం. కవి జననం, బాల్యం మొదలుగా సాగిన జీవనపయనాన్ని గూర్చి తెలుసుకొని సంతృప్తిని పొందటం లోకరీతి.

కానీ కాళోజీ సంగతి వేరు. కాళోజీ జీవితం తెలియనట్లయితే ఆయన కవిత్వం అర్థంకాదు. ఆయనలో వ్యక్తిజీవితం, ప్రజాజీవితం అంటూ గిరిగీసి వేరుచేయడం కష్టం. ఉద్యమాలతో మమేకమైన ప్రత్యేక వ్యక్తిత్వంతో, ఉద్యమాల్లోంచి పుట్టిన కవిత్వంతో గడిచిన విశిష్ట జీవితం కాళోజీది. కొందరు 'ఆయన కవిత్వంకంటే జీవితం గొప్పది' అని అంటూ ఉంటారు. ఈ అభిప్రాయం ఆయన వ్యక్తి విశిష్టతను ప్రదర్శించినప్పటికీ అది ఆయనను అర్థంచేసుకోవలసిన పద్ధతికాదు.

అసలు కాళోజీ జీవితం, కవిత్వం వేరువేరు కావు. ఆయన జీవిత కాలంలో పుట్టిన వివిధ ఉద్యమాలతో ముడివడివుంది కాళోజీ కవిత్వం. మాట్లాడినంత సహజంగా ఉండడంవల్ల, శిల్పం, నగిషీలులేని సాదాసీదాతనంతో వెలువడటంవల్ల ఇది కవిత్వమా అనిపించేంత అకృత్రిమ సౌందర్యంతో, ఏ మడతల్లో కప్పువడని చైతన్య తీవ్రతతో ప్రకాశిస్తుంది కాళోజీ కవిత్వం. కాబట్టి ఇటువంటి కవిత్వాన్ని అర్థం చేసుకోవడంలో ఆయన జీవితాన్ని గురించి తెలుసుకోవడం అనివార్యమౌతున్నది.

'కాళోజీ'గా ప్రసిద్ధికెక్కిన కాళోజీ నారాయణరావు అసలు పేరు రఘువీర్. ఆయన పూర్వులు మహారాష్ట్రులు. పీష్వాల రాజ్యంలో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రక్షణశాఖలో లెక్కలు చూసే ఉద్యోగులు. నిజాం మహారాష్ట్ర పీష్వాలకు బకాయిపడ్డ చౌథ్ (సుంకం) వసూలు చేయడానికి పీష్వాల సైనిక సిబ్బంది నిజాం సంస్థానానికి వచ్చింది. ఆ సిబ్బందిలో కాళోజీ పూర్వులు కూడా ఉన్నారు. అట్లా వచ్చిన కొందరు బీదర్, వరంగల్లు ప్రాంతాల్లో స్థిరపడ్డారు. వారు నరహరిపంత్, శంకర్‌పంత్. 'కాళోజీ' అనే ఇంటి పేరు ఇప్పుడు మహారాష్ట్రలో ఉన్న 'కాళే' శబ్దానికి రూపాంతరం. ఇక వారి పేర్లలోని చివరి 'పంత్' శబ్దం క్రమంగా జారిపోయి స్థానికంగా వాడే 'రావు' శబ్దం వచ్చి చేరింది. కాళోజీవంశస్థులు నియోగి బ్రాహ్మణులు.

వరంగల్లులో స్థిరపడ్డ నరహరిపంత్ కుమారుడు గుండోపంత్. గుండోపంత్‌కు ముగ్గురు కుమారులు. కిషన్‌రావు, లక్ష్మీనరసింహారావు, లక్ష్మీకాంతారావు వారి పేర్లు. పెద్దవాడు కిషన్‌రావుకు ఇద్దరు కుమారులు. జ్యేష్ఠుడు రంగారావు, చిన్నవాడు మురళీమనోహరరావు. ఇతడు నలభై ఏండ్లు నిజాం సంస్థానంలో ఉద్యోగం చేసి పించను పుచ్చుకొని మహారాష్ట్ర దేశం మీది మమకారంతో నాగపూర్ వెళ్ళి స్థిరపడ్డాడు. అక్కడ ఆయన మహారాష్ట్ర సంప్రదాయానికి అనుగుణంగా తన పేరును 'మురళీ మనోహర్ కృష్ణకాళే' అని మార్చుకున్నాడు.

కాళోజీ రంగారావు హనుమకొండలో స్థిరపడ్డాడు. గుల్బర్గా సుబేదారుగా పనిచేసిన I రఫత్‌యార్‌జంగ్ బహద్దర్ వద్ద బెంచ్ క్లర్కుగా పనిచేసేవాడు. క్రమబద్ధమైన జీవితవిధానం, నిష్కర్షగా మాట్లాడే తత్వం ఆయనలో చెప్పుకోదగ్గవి. కర్ణాటక మాధ్వబ్రాహ్మణ కుటుంబానికి చెందిన రమాబాయమ్మను వివాహం చేసుకున్నాడు.[1] ఈ దంపతులకు

1. "మరాఠీ నేర్చిన మాధ్వకన్నడిగులకు తెలంగాణ తెలుగు నియోగుల కుటుంబంలోని వ్యక్తితో వివాహం జరగడం ఆ రోజుల్లో ఒక వింతే."
కాళోజీ నారాయణరావు షష్టిపూర్తి అభినందన సంచిక
(హైదరాబాద్) పుట-46
సం. ఎం. ఎల్. నరసింహారావు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇద్దరు కుమారులు. మొదటివాడు 'రామేశ్వర్ నరహరి రాధాకిషన్‌రావు ఝుర్ణీశ్యాంరాజా కాళోజీ'. ఈయనే ఇప్పటి కాళోజీ రామేశ్వరరావు. ఉత్తమ న్యాయవాదిగా, చక్కటి ఉర్దూ కవిగా పేరు తెచ్చుకున్నాడు.[2] ప్రస్తుతం హనుమకొండలోని నక్కల గుట్టలో నివాసం. ఎనభయ్యో ఒడిలో పడి కూడా యువకోత్సాహం తొణికిసలాడే వ్యక్తిత్వం రామేశ్వరరావుగారిది. రెండోవాడు "రఘువీర్‌నారాయణ్‌లక్ష్మీకాంత్ శ్రీనివాసరావు రాంరాజా కాళోజీ." ఇతడే కాళోజీ నారాయణరావు. కాళోజీగా ప్రజా రాజకీయ ఉద్యమాల్లో పాల్గొని ప్రజా కవిగా, నాయకుడుగా ప్రసిద్ధుడైన విశిష్ట వ్యక్తి.

జననం :

కాళోజీ నారాయణరావు 9-9-1914 (శ్రీ ఆనందనామ సంవత్సర భాద్రపద బాహుళ పంచమి) నాడు బిజాపూర్ జిల్లాలోని 'రట్టిహళి' గ్రామంలో జన్మించాడు. అప్పట్లో ఆ గ్రామం కర్ణాటక ప్రాంతంలోని పాత బొంబాయి ప్రెసిడెన్సీలో ఉండేది. కాళోజీ పసితనంలో కొన్నాళ్ళు మహారాష్ట్రలోని 'సాయరాం' గ్రామంలోనూ, తెలంగాణాలోని ఇల్లెందు తాలూకా 'కారెపల్లి' గ్రామంలో నివసించాడు. 1917 వరకు హనుమకొండలో ఉండేవాడు. తర్వాత మడికొండకు మారడం జరిగింది.

చదువు సంధ్యలు :

కాళోజీ ప్రాథమిక విద్యాభ్యాసం మడికొండలో మొదలైంది. శ్రీ రామచంద్రం, శ్రీ సాంబసిద్దయ్యగార్లు ఆయన చిన్నప్పటి గురువులు. సుప్రసిద్ధ కవీ, పండితుడూ పల్లా దుర్గయ్యగారు, ప్రఖ్యాత కవి వానమామలై వరదచార్యులవారు ఆయనతో ఆనాడు చదువుకున్నవాళ్ళే. అప్పట్లో కాళోజీ తండ్రి రంగారావుగారు, వానమామలై వరదాచార్యుల

2. రామేశ్వరరావుగారి ఉర్దూ కవితా సంపుటి 'కళామే షాద్.' ఎన్నో ఉర్దూ కవితలు అముద్రితాలు. 'షాద్' అన్నది రామేశ్వరరావుగారి కలం పేరు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అన్న వానమామలై వెంకటాచార్యులవారు ఉచితంగా చదువు చెప్పేవారు. వారి దగ్గర చదువుకోవడానికి మడికొండ పిల్లలేగాక చుట్టు ప్రక్కల గ్రామాల పిల్లలు కూడా వస్తుండేవారు. రంగారావుగారు పర్షియన్, ఉర్దూ, ఇంగ్లీషు భాషలు బోధించడమే గాక వకాలత్ చదివే విద్యార్థులకు న్యాయ శాస్త్ర సంబంధమైన విషయాలు చెప్పేవాడు. గణితశాస్త్ర పరిజ్ఞానమున్న వెంకటాచార్యులవారు గణితం, సాంఘికశాస్త్రం మొదలైనవి బోధించేవాడు.

కాళోజీ ఇంట్లో ఉర్దూ, మరాఠీ భాషల వాతావరణం ఉండేది. దాని వల్ల అతనికి రెండూ అబ్బినై. తల్లికి మరాఠీ తప్ప తెలుగు తెలియదు. తండ్రికి మరాఠీ తెలిసేది కాదు. ఆ దంపతుల ప్రారంభకాపురం ఊహించుకోవల్సిందే. సంజ్ఞలతో మొదలైన వారి జీవనం ఆమె ఉర్దూను, అతను మరాఠీని అర్థం చేసుకొనేదాకా ఎదిగింది. కాళోజీ తల్లి ఆ రోజుల్లోనే చదువుకొన్న స్త్రీ. వీరసావర్కార్ చరిత్రను పిల్లలకు ఉగ్గుపాలతో రంగరించిపోసింది. ఇంట్లోకి తెచ్చే మరాఠీ పత్రికల గురించి పిల్లలకు వివరించేది. ఆనాడే ఆమెలో కులమతాల పట్టింపు లేకపోవడం విశేషం. తరువాతి కాలంలో తమ ఇంటికి విశ్వనాథ సత్యనారాయణగారు వచ్చినప్పుడు ఆయన సరసన పిల్లలను కూర్చోబెట్టి ఎలా వడ్డించేదో గుర్రం జాషువా వచ్చినప్పుడు కూడా అట్లాగే తన పిల్లలను ఆయన ప్రక్కన భోజనానికి కూర్చోబెట్టేది. అదీ ఆమె సంస్కారం!

1920 లో మడికొండలో ప్రతాపరుద్రాంధ్రభాషానిలయం స్థాపితమైంది. దానికి నిర్వాహకుడు పెద్ది శివరాజం. ఆయన సాయం సమయాల్లో పురాణాలను గూర్చి చెప్పేవాడు. వెంకటాచార్యులవారు విద్యార్థులకు తెలుగులో కవితల్లల్లడం నేర్పేవాడు. వ్యాసరచనా పోటీలను నిర్వహిస్తూ పిల్లల్లో రచనా సామర్థ్యం పెంపొందించేవాడు. అప్పట్లో 'సురభి నాటక మండలి' వారు ప్రతి యేటా మడికొండకు వచ్చి పది పదిహేను రోజులు నాటకాలు ఆడి వెళ్ళేవారు. ఆ ప్రభావంతో రంగారావుగారు, వెంకటా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చార్యులవారు కలిసి విద్యార్థులతో నాటకాలు వేయించేవారు. మడికొండలో ఈ విధంగా నిర్వహింపబడుతున్న సాహిత్య సాంస్కృతిక కార్యక్రమాలు ఆ రోజుల్లో వచ్చిన గస్తిర్షాన్ తిరుపన్ (సరకుల నంబర్-53) చట్టం దృష్టికి కూడా వచ్చినాయి.[3] ఈ సాంస్కృతిక వాతావరణం కాళోజీ వ్యక్తిత్వంపైన గాఢమైన ముద్రను వేసివుంటుంది.

కాళోజీ మేనమామ నర్దేవ్‌శాస్త్రి వేదతీర్థ్. ప్రముఖంగాంధేయవాది. ఆర్యసమాజీయుడు. తిలక్ ఆలోచనాధోరణి కలవాడు. ఆజన్మ బ్రహ్మచారి అయిన నర్దేవ్‌శాస్త్రి ద్వారాపూర్‌లో గురుకుల పాఠశాలను నెలకొల్పి జీవితమంతా విద్యాదానానికీ, స్వాతంత్ర్య సముపార్జనకూ ధారపోశాడు. నర్దేవ్‌శాస్త్రి దక్షిణాది రాష్ట్రాల్లో జరిగే కాంగ్రెసు సభల్లో, ఆర్యసమాజ కార్యక్రమాల్లో పాల్గొనడానికి వస్తుండేవాడు. ఆ సందర్భాల్లో మడికొండకు వచ్చి తన అనుభవాలను, సమకాలీన సామాజిక, రాజకీయ సంఘటల్ని గూర్చి కాళోజీ కుటుంబీకులతో చర్చిస్తుండేవాడు. కాళోజీ మేనమామతో కలిసి అనేక కాంగ్రెసు సమావేశాలకు, ఆర్యసమాజ కార్యక్రమాలకు హాజరయ్యేవాడు. మేనమామ సాహచర్యంవల్ల కాళోజీకి చిన్ననాడే దేశ సమాచారాలు, రాజకీయ వాతావరణం తెలియసాగినవి.

కాళోజీ రామేశ్వరరావు మడికొండలో మాధ్యమిక విద్యను పూర్తి చేశాడు. న్యాయశాస్త్రం చదువడానికి హైద్రాబాద్‌కు వెళ్ళాడు. దాంతో కాళోజీ కుటుంబం మడికొండ నుండి హైద్రాబాద్‌కు మకాం మార్చింది. కాళోజీ పాతబస్తీలోని "చౌమహల్లా" కాన్గీ బడిలో II ఫారంతో చేరాడు. అక్కడ ఉర్దూ మీడియం. కాళోజీకి ఉర్దూ బాగా వచ్చు. కానీ ఐచ్ఛిక విషయాల్లో అంతంత మాత్రమే.

---

3. "ఈ చట్టం 1928 లో వచ్చింది. దీనిద్వారా ప్రజల వాక్స్వాతంత్ర్యము సమావేశ స్వాతంత్ర్యము పూర్తిగా అణగద్రొక్కబడింది."
50 సంవత్సరాల హైద్రాబాద్ — పుట-78. మందుముల నరసింహరావు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రంగారావుగారికి సాధారణంగా ఏ అద్దె ఇల్లూ నచ్చేదికాదు. తరుచూ ఇల్లు మారుస్తుండేవాడు. బహుశా ఈ పరిస్థితివల్లనో ఏమో కాళోజీ చదువు కొంత కుంటుపడింది. తరువాత సుల్తాన్‌బజార్‌లోని రెసిడెన్సీ మిడిల్ స్కూల్‌లో చేరాడు. (1924) అది ఇంగ్లీషుమీడియం. ప్రవేశపరీక్షబెట్టి మళ్ళీ II ఫారంలోనే చేర్చుకున్నారు.

ఈ దశలోనే బొంబాయిలో జరిగిన 'అఖిల భారత స్కౌట్ జంబలీ'లో పాల్గొనడం (1926) స్కూల్లో నాటకాలు వేయడం జరిగింది.[4] ఉర్దూ, మరాఠీ పత్రికల్ని బాగా చదివేవాడు.

కాళోజీ II ఫారంలో తప్పాడు. స్కూల్ మార్చి హైద్రాబాద్ కాలేజియేట్ స్కూల్లో చేరాడు. మళ్ళీ II ఫారంలోనే. ఈ స్కూల్ మెదక్ సూబాలో ఉండేది. ఇక్కడ ఎర్రం సత్యనారాయణ, అజీజ్ అహమ్మద్, నందంగిరి లక్ష్మణరావు మొదలయినవారు కాళోజీ సహాధ్యాయులు. అంతేకాదు, కాళోజీ అనే కవి పుట్టడం అనే మహత్తర సంఘటన కూడా ఇక్కడే జరిగింది. 1931 సం॥లో భగత్సింగ్‌ను ఆంగ్లేయులు ఉరితీసారు. ఆ సందర్భంలో ఏర్పాటు చేసిన భగత్సింగ్ సంతాపసభలో భగత్సింగ్‌పై వ్రాసిన గేయాన్ని కాళోజీ వీరావేశ స్ఫూర్తితో చదివాడు. ఈ కవిత లభ్యం కాలేదు. ప్రస్తుతానికి కాళోజీ జ్ఞాపకాల మడతలే ఆధారం.

అప్పట్లో హైద్రాబాద్‌లో ఆర్యసమాజ కార్యకలాపాలు ఉద్యమ స్థాయిలో సాగేవి. హైందవ ధర్మ పునరుద్ధరణ, వైదికధర్మ ప్రచారం, హిందూజాతి ఏకతా అనేవి దాని ఆశయాలు. కాళోజీని ఆర్యసమాజ

---

4. కాళోజీ రెసిడెన్సీ మిడిల్ స్కూల్లో చదువుతున్నప్పుడు రాంచందర్ అనే ఉపాధ్యాయుని ప్రోత్సాహంతో 'ప్రహ్లాద చరిత్ర' అనే నాటకంలో లీలావతీదేవి దాసీ అయిన శచీదేవి పాత్రను పోషించాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉద్యమం ఆకర్షించింది. దాని పౌరహక్కుల సభలు ఆయనను ఆకట్టుకున్నాయి. ఆ రోజుల్లో ఢిల్లీ నుండి ఆర్యసమాజ ప్రచార నిమిత్తం హైద్రాబాద్ వచ్చిన జయదేవ్ విద్యాలంకార్, నల్లగొండకు చెందిన భద్రదేవ్, హైద్రాబాద్‌లో ఉన్న వందేమాతరం సోదరులు, పండిత్ చంద్రపాల్‌జీ, బలదేవ్ పతంగే, పండిత రుద్రదేవ్, కేశవార్య, వినాయకరావు విద్యాలంకార్ మొదలైనవారితో పరిచయం గాఢమైన సాన్నిహిత్యం ఏర్పడింది. క్రమంగా ఆర్యసమాజ కార్యక్రమాల్లో పాల్గొని చురుకైన కార్యకర్తగా మారాడు. హిందూ మహాసభవారు నిర్వహించే గణపతి ఉత్సవాలు కూడా కాళోజీని ప్రభావితం చేశాయి. వాటిలో మహారాష్ట్రులే ఎక్కువగా ఉండడంవల్ల వారి ఉపన్యాసాల సారాన్ని అర్థం చేసుకోవడం కాళోజీకి సులువైంది. మరాఠీ పత్రికల నిరంతర పఠనంవల్ల అక్కడి నాయకుల భావధార బాగా అర్థమైంది. మహదేవ్‌శాస్త్రి దివేకర్ ఉపన్యాసాలు బాగా ఒంటబట్టాయి.[5] మామావరేర్‌కర్ రచనలు జీర్ణించుకున్నాడు.[6] ఈ రకంగా తొలకరి విద్యార్థిదశలోనే దేశ పరిస్థితులపైకి దృష్టి మళ్ళింది.

రామేశ్వరరావు లా పూర్తిచేసి హనుమకొండకు చేరాడు. కాళోజీ కూడా అన్నతోపాటు హనుమకొండకు వచ్చి వరంగల్లోని కాలేజిమేట్ హైస్కూల్లో చేరాడు. ఇంగ్లీషు మీడియం IV ఫారంలో ప్రవేశించి S S L C. పూర్తి చేశాడు.

---

5. మహదేవ్‌శాస్త్రి దివేకర్ మరాఠీలో మంచి వ్యాస రచయిత. 'బువాబాజీ విధ్వంసక సంఘ్' అనే సంఘ సంస్కరణ సంస్థను స్థాపించాడు. ఈ సంస్థ ద్వారా ఎన్నో ఉపన్యాసాలిచ్చాడు. వ్యాసాలు రచించాడు.
6. మామావరేర్‌కర్ మరాఠీలో మంచి సంఘ సంస్కరణ నాటక రచయిత. 'భూపుత్రి సీతా', 'సన్యాసాచ సంసార్' మొదలగునవి ఆయన నాటకాలు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ దశలో కాళోజీకి గార్లపాటి రాఘవరెడ్డిగారి పరిచయభాగ్యం కలిగింది.[7] ఆయన ఆర్యసమాజీయుడు. భార్యావియోగం ఏర్పడి సచ్చిదానందాశ్రమంలో ఉండేవాడు. ఆ ఆశ్రమం కాళోజీ ఇంటికి దగ్గర. రాఘవరెడ్డివల్ల కవిత్వ విషయాలు, సద్వర్తన, విద్వత్తు వంటివి గ్రహించాడు కాళోజీ. వారి పరిచయం ఆత్మీయతగా మారింది. ఒక రకంగా కాళోజీకి రాఘవరెడ్డి గురువు. అప్పటికే కాళోజీ కవితలు, కథలు వ్రాస్తుండేవాడు. గురువుగారి శిక్షణలో కాళోజీ కవితాభివ్యక్తి మెరుగులు తీరింది. మాత్రాఛందస్సుల్లో గేయాలు వ్రాసాడు. రాఘవరెడ్డిగారి ఆచార్యత్వంలో బీజప్రాయంగా ఉన్న కాళోజీ కవితాహృదయానికి సముచితమైన దోహదం లభించింది. ఉత్తరోత్తరా కాళోజీ కవితల్ని భద్రపరిచింది రాఘవరెడ్డిగారే. బహుశ గురువుగారి ఆ ప్రయత్నమే లేకపోతే మనకు కాళోజీ కవిత్వం ఇంతగా లభ్యంకాకపోయేదేమో. కాళోజీ రాఘవరెడ్డిగారితో కలిసి హనుమకొండలో "ఆంధ్ర సారస్వత సంఘం" అనే సాహితీ సంస్థను స్థాపించి నిర్వహించాడు.

---

7. "గార్లపాటి రాఘవరెడ్డిగారు వరంగల్లు జిల్లాలోని తిరుమలగిరిలో 1895 లో జన్మించారు. పండితప్రకాండులైన శ్రీ ముసిపట్ల పట్టాభి రామారావుగారివద్ద సంస్కృతాంధ్రాలు క్షుణ్ణంగా స్వాయత్తం చేసుకున్నారు. వ్యాకరణం వారికి అభిమానశాస్త్రం. అనృతానికీ, అధికార దర్పానికీ తావులేని అధ్యాపక వృత్తి నెక్కడ నిర్వహించినా 'అయ్యా' (అయ్యగారు) అనిపించుకొన్నారేగానీ 'ఏమయ్యా' అని పిలిపించుకోలేదు. 1929 నుండి ఆర్యసమాజంతోటి, హనుమకొండలోని సచ్చిదానందాశ్రమంతోటి సన్నిహితసంబంధం కలిగింది. 'రాగన్న' పేరుతో ఆశ్రమంలోనే నివాసం చేసేవాడు." మన పండితులు–కవులు–రచయితలు– పుట-124.
"వీరి రచనల్లో 'వేణుగోపాల శతకము', 'సావిత్రీ పరిణయము' పేరెన్నికగన్నవి. విశ్వనాథనే విస్మితపరచినవి." తెలంగాణం–మొదటిభాగం– పుట-165.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

స్కూల్ ఫైనల్ (SSLC) పూర్తి చేసిన కాళోజీ ఏదైనా ఉద్యోగం చూచుకొని స్థిరపడటమా ఇంకా చదువు కొనసాగించటమా అన్న ఆలోచనలోపడ్డాడు. తమ కుటుంబానికి మిత్రుడూ, ఎక్సైజ్ డిపార్టుమెంట్ డైరెక్టరూ అయిన II లతీఫీయార్‌జంగ్ బహద్దర్‌గారిని సలహా అడుగగా ఆయన కాళోజీని వెంటనే వచ్చి ఎక్సైజ్ డిపార్టు మెంట్‌లో క్లర్కుగా చేరమన్నాడు. కాళోజీ చదువుకు ఆర్థికంగా సహాయం చేస్తున్న వకాయతుల్లాఖాన్‌ను అడుగగా ఆయన 'మాకు తెలిసినంతవరకు నీకు రెండు సం॥రాల విద్యాభ్యాసముంది. కనుక మీరు ఏ విషయాన్ని గూర్చి ఆలోచించక వెంటనే కళాశాలలో చేరవలసింది' అని సలహా ఇచ్చాడు. తన విద్యావిషయమై సలహాలిస్తున్న ఆ ఇద్దరి అభిప్రాయాలను బేరీజువేసుకొని కాళోజీ ఉన్నతవిద్యను కొనసాగించడానికి నిశ్చయించు కొని 1934 ఏప్రిల్ నెలలో వరంగల్ కాలేజియేట్ హైస్కూల్లో ఇంట ర్మీడియట్‌లో ప్రవేశించాడు. ఊరుకునే ఘటం కాదుగా ! ఆ యేడు జరిగిన కళాశాల విద్యార్థి సంఘపు ఎన్నికల్లో ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యాడు. 1935 ఏప్రిల్ నాటికి మొదటి సంవత్సరము ఇంటర్మీడి యట్ విద్యాభ్యాసం ముగించుకొని రెండో సంవత్సరములోకి ప్రవేశించాడు కాళోజీ. అప్పుడాయన శ్వాసకోశ సంబంధమైన క్షయవ్యాధికి గురైనాడు. ఊళ్ళో వైద్యం వల్ల ఏమీ ప్రయోజనం లేకపోవడంతో స్థానిక డాక్టరు అయ్యంగారి సలహాపై చికిత్సకోసం ఉస్మానియా వైద్యశాలకు వెళ్ళాడు. ఆ సందర్భంలో వరంగల్లు కాలేజియేట్ హైస్కూల్ ప్రిన్సిపాల్ ఉస్మా నియా వైద్యశాలలోని డా॥ భిడేగారికి కాళోజీలోని నాయకత్వ లక్షణాలను వివరిస్తూ హాస్పిటల్లో ఆయనకు పడక సదుపాయాన్ని ఏర్పాటు చేయ వలసిందిగా కోరుతూ జాబు వ్రాశాడు. కాళోజీ హైద్రాబాద్‌లోని ఉస్మా నియా వైద్యశాలలో దాదాపు ఏడాదిన్నరకాలం చికిత్స పొందాడు. ఆపరేషన్ ద్వారా చెడిపోయిన శ్వాసకోశాన్ని తొలగించారు. కాళోజీకి చికిత్స చేసిన డా॥ భిడే ఆయనకు ముకవ్విగిజా (పుష్టికరమైన ఆహారం)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ముకమ్మిల్ ఆరాం (సంపూర్ణమైన విశ్రాంతి) ఖులీహవా(ధారాళమైన గాలి) అవసరమని సలహా ఇచ్చాడు. కాళోజీకి జబ్బుచేస్తే తనకే జబ్బు చేసి నట్లుగా బాధపడి దగ్గరవుండి చికిత్స చేయించిన అన్నగారు రామేశ్వర రావుగారు డా॥ భిడేగారి సలహాను దృష్టిలో పెట్టుకొని తమ్ముణ్ణి కంటికి రెప్పలా కాపాడుకుంటూ వచ్చారు. ఈనాటికీ అన్నగారు చేసే గారాబాన్ని కాళోజీ హృదయం నిత్యం స్మరిస్తూనే వుంటుంది. భావాలను స్వేచ్ఛగా ప్రకటిస్తూ, తోటి వ్యక్తులతో పంచుకొంటూ బ్రతకటం కాళోజీ స్వభావం. ఆపరేషన్ జరిగి ఒక శ్వాసకోశాన్ని కోల్పోయిన కాళోజీ హాస్పిటల్లో ప్రక్కవాళ్ళతో అదేపనిగా మాట్లాడుతుంటే డా॥ భిడే ఆయనను **"Mr Narayan Rao if you talk like this you will die with in six months"** అని హెచ్చరించాడు. దానికి కాళోజీ నవ్వి "మీరు నన్ను మాట్లాడనివ్వకపోతే నేను ఆరు నెలల్లోకాదు ఆరు రోజుల్లో మర ణిస్తాను" అని అన్నాడు. అదీ కాళోజీ తత్వం. ఈ రకంగా భయంకర మైన రోగాన్ని చిరునవ్వుతో ఎదుర్కొన్నాడు కాళోజీ.

అనారోగ్య కారణంగా కాళోజీ చదువు ఆగిపోయింది. డాక్టర్ సలహా మేరకు విశ్రాంతి తీసుకుంటూ కాలం గడిపేవాడు. ఆ రోజుల్లో ప్లీడరీ చదవడానికి మిడిల్‌స్కూల్ పాసై హిందీ భాషా పరిజ్ఞానముంటే సరిపోయేది. కాళోజీ తనకు ఆ అర్హతలుండడంవల్ల హైద్రాబాద్ వచ్చి ప్లీడరీ పాసయ్యాడు. తరువాత ఒద్దిరాజు రాజేశ్వరరావుగారి దగ్గర జూనియర్ ప్లీడరుగా ప్రాక్టీసు ప్రారంభించాడు. హైద్రాబాద్‌లో ప్లీడరీ చదువుతున్న సమయంలోనే కాళోజీ మిత్రులతో కలిసి "వైతాళికసమితి" అనే సాహితీసంస్థను స్థాపించాడు.[8]

---

8 1938 లో కాళోజీ, వెల్దుర్తి మాణిక్యరావు, వెంకట రాజన్న అవధాని, గంటి లక్ష్మీనారాయణలు కలిసి 'వైతాళిక సమితి' అనే సాహితీ సంస్థను స్థాపించారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1938 లో హైదరాబాద్‌లో స్టేట్ కాంగ్రెసు ఏర్పడింది. దాంతో జాతీయోద్యమం తెలంగాణాలో కూడా ప్రవేశించినట్టయింది. 'వందే మాతరం' ఉద్యమంలో పాల్గొంటే ప్రభుత్వాధీసంలో ఉన్న విద్యాలయాల నుండి విద్యార్థులను తొలగించారు. అటువంటి వారిని నాగపూర్ విశ్వ విద్యాలయం ఆదుకొన్నది. వారికి ఆర్థికంగా సహాయం చెయ్యడానికి తెలంగాణా ప్రాంతం నుండి విరాళాలు సేకరించి పంపారు. ఆ ప్రయత్నంలో కాళోజీ హస్తం చెప్పుకోదగ్గది.

గణేశోత్సవాలు :

ఆ రోజుల్లో వరంగల్లులో గణపతి ఉత్సవాలు ముమ్మరంగా సాగుతుండేవి. మహారాష్ట్ర నుండి భూమి పంపిణీ సర్వే నిమిత్తం వచ్చిన మహారాష్ట్రులు హిందువుల్లో ఏకతా భావాన్నీ, జాగృతిని పెంపొందించటానికి తిలక్ ప్రారంభించిన సార్వ జనిక గణపతి ఉత్సవాలను పెద్ద ఎత్తున తిరునాళ్ళ మోస్తరుగా జరుపడం మొదలు పెట్టారు.[9] ప్రతి ఏటా గణపతి ఉత్సవాల్లో నిమజ్జనం రోజున కళాశాలకు మధ్యాహ్నం సెలవు ప్రకటించేవారు. కానీ కాళోజీ విద్యార్థి సంఘ కార్యదర్శిగా ఉన్న ఆ సంవవత్సరం ఏ రాజకీయ కారణాలవల్లనో ఇవ్వవలసిన సెలవు ఇవ్వలేదు. ఆ రోజు కాళోజీ తన మిత్రులతో కలిసి కార్బన్ పేపరు లేకుండానే పధ్నాలుగు వందల మంది విద్యార్థులకు పధ్నాలుగు వందల సెలవు చీటీలను వ్రాసి వాళ్ళంతా మధ్యాహ్నం భోజనం ముగించుకొని

---

9. "వినాయకుడు విద్యా విజ్ఞానప్రదాత యని హిందువుల విశ్వాసం. విద్యార్థుల అధినేత గణపతి. అంటే గణనాయకుడు అన్న అర్థం స్ఫురిస్తుంది. కాబట్టి యువ గణానికి గణపతి నాయకుడు. సాధారణ ప్రజానీకానికి వినాయకుడు పూజనీయుడు. అట్టి దేవతాంశలో నాయకత్వ లక్షణాలున్నాయి. గణేశుని ప్రజా ఉద్యమానికి ఉపయోగించుకోవాలనే ఆలోచన తిలక్‌గారికి స్ఫురించింది."

హైదరాబాద్ స్వాతంత్రోద్యమ చరిత్ర. వెల్దుర్తి మాణిక్యరావు పుట-91

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తిరిగి తరగతులకు వెళ్ళడానికి వస్తున్నప్పుడు గుమ్మం దగ్గర నిలబడి పంచిపెట్టాడు. వాటిపై సంతకాలు చేసి ఆయా తరగతి ఉపాధ్యాయులకు అందజేసి గణపతి ఉత్సవాల్లో పాల్గొనవలసిందిగా పిలుపు నిచ్చాడు. కాళోజీ ఆదేశాన్ని పురస్కరించుకొని విద్యార్థులందరు గణపతి ఉత్సవాల్లో పాల్గొన్నారు.మర్నాడు ఉదయం కళాశాల అధ్యాపకులు విద్యార్థుల్ని కోప్పడి ఫైన్ వేసారు. ఆ ఫైన్ను కూడా కాళోజీ ఆయన మిత్రులు కలిసి భరించి చెల్లించారు. ఈ రకంగా కాళోజీలోని ప్రజా నాయకత్వ లక్షణం విద్యార్థి దశలోనే మొగ్గతొడిగింది. సాహిత్య ప్రయోజనాల కోసం సంఘాలను ఏర్పరచే చైతన్యాన్ని కూడా పెంపొందించుకొన్నాడు కాళోజీ. గార్లపాటి రాఘవరెడ్డిగారితో కలిసి ఏర్పాటుచేసిన "ఆంధ్ర సారస్వత సంఘాన్ని" "మిత్ర మండలి"గా వర్తింపజేసి చురుకైన కార్యకర్తగా కాళోజీ శ్రీశ్రీలాంటి అనేకులైన కవులకు, పండితులకు, కళాకారులకు సన్మానం చేయించాడు.

సాంస్కృతిక చైతన్యం :

కాళోజీ ఒక రకంగా సమన్వయవాది. కాని అవకతవకలు కనిపిస్తే స్వపరభేదం పాటించడు. మొండితనం కూడా సకృత్తుగా కనిపిస్తుంది.

గణేశోత్సవాల్లో నినాదాలు అల్లేవాడు కాళోజీ. "ముల్లును ముల్లుతోనే తీయవలెను" "కుక్క కాటుకు చెప్పుదెబ్బ." మొదలైనవి వాటిలో కొన్ని. ఓసారి గణేశ నిమజ్జనోత్సవ సందర్భంగా అధికారులు ఈ రెండు నినాదాల విషయమై అభ్యంతరం చెప్పారు. ఊరేగింపు ఆగిపోయింది. కానీ కాళోజీ వినేరకం కాదుగదా! అవి ఏ చట్టప్రకారం నేరమో తెలుపమని అధికారులను నిలదీసాడు. అతని ఆత్మ స్థైర్యానికి అధికారులు ఆశ్చర్యపడ్డారు. మధ్యలో తూంవరదరాజు అనే వకీలు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వచ్చి ఆ నినాదాలు వ్రాసిన అట్టలను తీసేశాము. ఊరేగింపును పోనీ యండి అని అన్నాడు. అంతే కాళోజీ కాళరుద్రుడైపోయాడు. "ఆహా! వచ్చే ఏడు నిజాం పుట్టిన రోజుకు బిరుదు తెచ్చుకునే పని చేశావు." అంటూ ఉత్సవాలను బహిష్కరించాడు. జనమంతా కాళోజీని అనుస రించారు. విధిలేక అధికారులే అర్ధరాత్రి పూట గణేశుని నిమజ్జనం చేయ వలసిన గతి పట్టింది. కాళోజీ నాయకత్వం అంతటిది.

దసరా ఉత్సవాల్లో మతం మార్చుకున్న పీసరి వీరన్న అనే హరిజన యువకుడు నిజాం జెండాతో ప్రత్యక్షమయ్యాడు. హిందూ యువకులు రెచ్చిపోయి ఆ జెండాను చీల్చి పీలికలు చేశారు. ఈ రగడను అదుపు చేయడానికి మహమూద్ అనే మోహత్‌మీన్ కోత్వాల్ (D S.P.) కారులో వచ్చాడు. అతని కారుపై రాళ్ళ వర్షం కురిసింది. రక్షకునికే రక్షణ కరువైంది. అతడు కాళోజీ సాయాన్ని కోరాడు. కాళోజీ స్వయంగా కారులో కూర్చొని దారి మళ్లించి అతన్ని కాపాడాడు. స్థానికుల హక్కుల కోసం ముస్లిం అధికారాన్ని ప్రతిఘటించాడే కాని ముస్లింలపై వ్యక్తిగత ద్వేషం ఏనాడూ లేదు కాళోజీకి.

మొహర్రం పండుగనాడు కొందరు ముస్లింలు పీర్లను పట్టుకొని పోచమ్మ గుడిపై దాడి చేయించారు. గుడి అపవిత్రం కావటం సహించలేక స్థానికులు కలత చెందారు. కాళోజీకి ఫిర్యాదు చేశారు. కాళోజీ ఈ సమస్యను సమయ స్ఫూర్తితో పరిష్కరించాడు. పూనకం వచ్చిన వాడిలా అభినయిస్తూ వెళ్ళి గుడిలో కూర్చున్నాడు. ముందే అనుకున్న ప్రకారం వందలాది మంది హిందూ స్త్రీలు బిందెల కొద్దీ నీళ్ళు పోస్తూ, పసుపు కుంకుమలు చల్లడం మొదలు పెట్టారు. ముస్లింలు చేసేది లేక అక్కడినుండి వైదొలిగారు.

వీర సావర్కర్ జయంతి సందర్భంగా వరంగల్లో ఆ మహ నీయుని జయంత్యుత్సవాలు జరుప నిశ్చయించారు. కానీ వేదిక నెక్క

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉపన్యాసం ఇవ్వడానికి ఎవరూ సాహసించలేదు. కాళోజీకి చిన్ననాడే తల్లి వీరసావర్కార్ చరిత్రను ఉగ్గు పాలతో రంగరించి పోసింది. ధైర్యంగా కాళోజీ వేదికనెక్కి వీరసావర్కార్ గూర్చి గంభీరోపన్యాసం చేశాడు. ఆ ఉపన్యాసం విన్న ముస్లింలు ఉత్సవాలకు అడ్డు తగలడం మాట అటుంచి చెవులప్పగించి విన్నారు. విపత్కాల సమయంలో విజ్ఞతను ప్రదర్శించే నేర్పు కాళోజీది.

ఒకనాటి సాయంకాలం హనుమకొండ చౌరస్తా నుండి కత్తులను తిప్పుకుంటూ కొంత మంది అరబ్బు యువకులు బయలుదేరారు. దారిలో ఎదురైన హిందూ యువకుని చేయి నరికి వేశారు. ప్రజలు పెద్ద ఎత్తున హర్తాళ్ చేసారు. కాళోజీ నాయకత్వంలో వేలసంఖ్యలో జనం పెద్ద ఊరేగింపుగా సుబేదార్ కార్యాలయానికి బయలు దేరింది. సుబేదారును ఉద్దేశించి "మీ పోలీసులున్నది మా రక్షణకా? లేక భక్షణకా?" అంటూ కాళోజీ వేసిన ప్రశ్నలకు నిరుత్తరులయ్యారు. స్థానికులపై ముస్లింలు, ముస్లిం అధికారులు చేసే హింసలను ప్రతిఘటించాడు కాళోజీ.

ఆర్యసమాజ కార్యక్రమాలు :

"1892వ సం॥లో ఆర్యసమాజం స్థాపకులైన మహర్షి స్వామి దయానంద సరస్వతి ప్రియశిష్యులు స్వామి నిత్యానంద సరస్వతిగారు హైద్రాబాదుకు వచ్చి ధార్మిక ప్రవచనాలు చేసినారు. వాటి ప్రభావంగా హైద్రాబాద్‌లో ఆర్యసమాజం స్థాపించబడ్డది. ఆదిపూడి సోమనాథరావు గారు ఉపదేశకులు. వారి ప్రభావోపేతమైన ప్రవచనాల ద్వారా చక్కని ప్రచారం సాగించారు.

భారతదేశంలోని అన్ని ప్రాంతాలకన్నా ఆర్యసమాజానికి హైద్రాబాద్‌లో ఎక్కడలేని ప్రాముఖ్యత లభించింది. దానికి నిజాం నవాబు ముస్లింమత పక్షపాత విధానమే కారణం. దానికి తోడు హిందువుల్లో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పాతుకుపోయిన సనాతనధర్మాలు, మూఢనమ్మకాలు, బాల్యవివాహాలు, ఏదేని స్త్రీని మతాంతరుడు బలాత్కరించి అవమానపరిస్తే ఆమె పతిత అని బహిష్కరించుట ఈ విధంగా తీసివేతలేకానీ జోడింపులు లేకుండా ఉండటంవల్ల హిందూమతం నానాటికి క్షీణిస్తూపోయింది. దీనికి తోడు నేను విష్ణుభక్తుడనని, నేను శివభక్తుడనని, నేను శాక్తేయుడనని, ఒకటి గాదు వేలాది దేవతలను పూజిస్తూ కులాల పేరిట వేర్పాటు ధోరణి ప్రబలింది. ఈ విపత్కర పరిస్థితిని ఎదుర్కొనడానికి దయానందుల వారు రెండు మార్గాలను సూచించారు. ఒకటి శుద్ధి. మరొకటి సంఘటన. హైద్రాబాద్‌లో ముస్లిం నవాబులు, జాగీర్దార్లు, ఉన్నతోద్యోగులు దాస దాసీజనాన్ని లోభమోహాలకు గురిచేసి మతాంతరులను చేయటం పరిపాటి అయిపోయింది. నిజాం రాజపోషణలో ఖజానా డబ్బు వెచ్చించి మతాం తరులను చేసే కార్యక్రమాన్ని "ఉమూరే మజహబి" (మత విషయాల శాఖ) నడిపించేది. జైళ్ళలో కూడా హిందూ ఖైదీలను ముఖ్యంగా ఆడ ఖైదీలకు ప్రబోధించడానికి ముస్లింమత గురువులు నియమింపబడేవారు. జైళ్ళ ప్రక్కనే మసీదులు కట్టబడేవి. ఈ విధంగా అన్నివైపుల నుండి హిందూమతంపై సాంస్కృతిక దాడి జరుగుతూ ఉండడం మూలాన ఆర్యసమాజం రంగంలోకి దిగింది. మతాంతరులైనవారిని 'శుద్ధి' కార్య క్రమం ద్వారా హిందువులుగా మార్చడానికి, ఏకేశ్వరోపాసన బోధన ద్వారా హిందూజాతిని సంఘటితపరచడానికే పూనుకొన్నది. అందుకే హిందువులు ఆర్యసమాజంపట్ల మొగ్గు చూపారు. తమ ధర్మాన్ని కాపాడే శక్తివంతమైన సంస్థ ఆర్యసమాజమని భావించసాగారు. అందుకని హైద్రాబాద్‌లో జరిగిన ఆర్యసమాజ ఉద్యమాన్ని మతపాక్షిక ఉద్యమం అని అనడానికి వీల్లేదు. హిందూ ప్రజానీకాన్ని సంఘటితపరిచి వారిలో ధార్మికనిష్ఠ ఆత్మవిశ్వాసం కలిగించిన క్రియాశీలకసంస్థ ఆర్యసమాజం"[10]

---

10. హైద్రాబాద్ స్వాతంత్ర్యోద్యమ చరిత్ర – పుటలు 365, 366.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కాళోజీ ఆర్య సమాజ కార్యకర్తల్తో కలిసి అనేక చోట్ల ఆర్య సమాజ శాఖలను స్థాపించాడు.[11] కాళోజీ నమ్మినదానిని ఎంతటి ఉద్యమ స్ఫూర్తితో ప్రచారం చేస్తాడో గిట్టని దానిని అంతే ఉత్సాహోద్రేకాల్తో ఖండిస్తాడు. దేనిలోనైనా సంపూర్ణంగా ఒదిగే తత్వం కాదు కాళోజీది. ఆర్య సమాజం పట్ల ఎంతటి అభినివేశం ఉన్నా దాని ఏకేశ్వరోపాసన వంటి నియమాల్తో ఆయన ఏకీభవించలేదు. అయితే ఆర్య సమాజం నిర్వహించిన పౌర హక్కులకు సంబంధించిన కార్యక్రమాల్లో ధైర్య సాహసాల్తో పాల్గొన్న అనేకుల్లో కాళోజీ ఒకడు. ముస్లింలు హిందూ స్త్రీలను అపహరించుకుపోతే ధైర్యంతో వారిని సంరక్షించి తిరిగి వారిని వారి కుటుంబాలకు అప్పజెప్పడం, బలవంతపు వివాహాలను నివారించడం, ముస్లింలు 'తబ్లీగ్' కార్యక్రమం ద్వారా హరిజనులను ముస్లింలుగా మారుస్తుంటే ఆర్య సమాజ 'శుద్ధి' కార్యక్రమం ద్వారా తిరిగి వారిని హిందువులుగా మార్చడం ఇత్యాది క్రియాశీలక కార్యక్రమాలెన్నింటినో కాళోజీ నిర్వహించాడు.

ఆర్య సమాజ కార్యక్రమాలు ఉధృతం కావటంతో నిజాం ప్రభుత్వం గడగడ లాడింది. హోమహవనాలుగానీ, సత్సంగ సమావేశాలుగానీ జరుపరాదని నిజాం ప్రభుత్వం ఒక 'ఫర్మానా' జారీచేసింది.[12]

---

11. ఆ రోజుల్లో వరంగల్లో ప్రముఖ ఆర్య సమాజ కార్యకర్తలు వెంకటేశ్వరశాస్త్రి నరసింహార్య, పాపవినాశార్య, పల్లా రామకోటార్య, చెరకు కాంతయ్య, తిరుపతిరావు, కొండలరెడ్డి, గార్లపాటి రాఘవరెడ్డి, ఇటికాల మధుసూదనరావు తదితరులు. వీరితో కలిసి కాళోజీ హనుమకొండ దాని చుట్టుప్రక్కల గ్రామాలైన జమ్మికుంట, ఐతకపల్లి, పల్లగుట్ట, ఘనాపురం, రాజారం, తాటికాయల మొదలైన గ్రామాల్లో ఆర్య సమాజ శాఖల స్థాపనకు కృషి చేసాడు.

12. హోమహవనాలుగానీ, సత్సంగ సమావేశాలుగానీ జరుపరాదని 1934 ఏప్రెల్ 12 నాడు నిజాం 'ఫర్మానా' జారీ చేసాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అయితే కాళోజీ దీనిని ఖాతరు చేయలేదు. హనుమకొండలో ఒక గదిని అద్దెకు తీసుకొని హవన కార్యక్రమాల్ని మొదలుపెట్టాడు. ఇలాంటి దశలో ఒక రోజు పోలీసు అమీన్ (సబ్‌ఇన్‌స్పెక్టరు) వచ్చి "మీరిక్కడ ఏం చేస్తున్నారు?" అని అడిగాడు. "మీ ప్రభుత్వం నిషేధించిన ఆర్య సమాజ కార్యక్రమాలను నిర్వహిస్తున్నాను" అన్నది కాళోజీ సమాధానం. దానికి పోలీసు అమీన్ "ఆర్య సమాజీయులు మూర్తి పూజను ఒప్పు కోరుగా? చూడబోతే మీరిక్కడ గణేశోత్సవాల్లో కనబడతారు. ఇక్కడ ఆర్య సమాజ కార్యక్రమాల్లో కనబడతారు. ఇదేంటి?" అని అన్నాడు. "అదే మన తత్వం" అని సమాధానం చెప్పాడు కాళోజీ. ప్రజా ఉద్య మాల్లో కాళోజీది విశిష్టమైన వ్యక్తిత్వం. విగ్రహారాధనను నిరసించిన ఆర్య సమాజంతో ఎంతగా మమేకం చెందుతాడో మూర్తి పూజను ప్రదర్శించే గణేశోత్సవాల్లో కూడా అంతే ఉత్సాహంతో పాల్గొంటాడు. ఇది వైరుధ్యమే అయినా కాళోజీ కది విశిష్ట లక్షణం.

జైల్లో నిర్బంధింపబడ్డ ఆర్య సమాజ కార్యకర్తల్ని పరామర్శించ డానికి ఉత్తర భారతదేశం నుంచి పండిత్ నర్దేవ్‌శాస్త్రి వచ్చేవారు. కాళోజీ నర్దేవ్ శాస్త్రి వెంబడి వెళ్ళేవాడు. దాంతో కాళోజీకి వారి సమస్యలు ప్రత్యక్షంగా అర్థమైనాయి. హైదరాబాద్‌లో జరిగిన ఆర్య సమాజీయుల సత్యాగ్రహంలో పాల్గొన్నాడు. (1939) వరంగల్లులో పంచమార్య కవి సమ్మేళనం జరిగింది. (1946) ఆ సందర్భంగా ఏర్పాటు చేయబడిన కవి సమ్మేళనంలో కాళోజీ పాల్గొన్నాడు. నర్దేవ్ శాస్త్రిగారి ప్రాభవాన్ని వర్ణిస్తూ-

"నరేంద్ర సింహము గర్జించినచో
కుక్క మొరగదు - కుందేలు ఎగరదు
......................."

అనే కవితను చదివాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

హైద్రాబాద్ 'శుద్ధి - సంఘటన' కార్యక్రమానికి చంద్రపాల్ అధ్యక్షుడుగానూ కాళోజీ కార్యదర్శిగానూ ఉన్నారు.

ఈ రకంగా నిజాం సంస్థానంలో పౌరహక్కుల పరిరక్షణ కోసం ఆర్య సమాజం నిర్వహించిన ఉద్యమంలో తనవంతు పాత్రను నిర్వహించాడు కాళోజీ.

నిజాం రాజ్యాంగ సంస్కరణలకు నిరసన :

1939 లో 'ఇస్లహాత్' (నిజాం రాజ్యాంగ సంస్కరణలను) ప్రవేశపెట్టాడు. అవి ఒట్టి నేతి బీరకాయలు. ప్రజా ప్రాతినిధ్యం లేనివి. వృత్తి ప్రాతినిధ్యం కలిగినవి. బాధ్యతాయుత ప్రభుత్వ స్థాపనకు వీలు కానివి. ప్రజాస్వామ్య వ్యతిరేకమైనవి. మత పక్షపాత వైఖరిని కలిగినవి. 132 గురు సభ్యులతో కూడిన శాసనసభలో 56 గురూ నియమితులే. శాసనసభ జమీందారుల ఇతర స్వార్థపూరిత వర్గాల కూడలిగా రూపొందింది. మీదు మిక్కిలి శాసనసభ చేసే తీర్మానాలు కేవలం సూచనలు మాత్రమే. స్టేట్ కాంగ్రెస్ రాజ్యాంగ సంస్కరణలను ప్రభావ పూరితంగా బహిష్కరించింది. అయినా చివరకు మొండిగా నిజాం సంస్కరణలను ప్రవేశపెట్టాడు. మేధావులు, ఉద్యమ కారులు వాటిని తీవ్రంగా వ్యతిరేకించారు. ఆ గొంతుల్లో కాళోజీ నిరసన కంఠం మ్రోగింది. "హిందువులు, ముస్లింలు నాకు రెండు కండ్లు" అని నిజాం పదే పదే వల్లించే మాటల్లోని ద్వంద్వ ప్రతిపత్తిని అధిక్షేపిస్తూ-

నేటుగాను రెండు కండ్ల
మేటి మాట లెందులకు ?
కాదు అనుచు చాటుగాను
కండ్లు గీటులెందులకు ?
పంక్తి భోజనంబు బెట్టి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పక్షపాతమెందులకు ?
'సర్ఫెఖాసు' మూడు సీట్ల
సంభావన ఎందులకు ?
సున్నపు కుండకు మెతుకులు బూసి
అన్నమన్నమనుటెందులకు ?
ఉప్పు సరికి సరి వేసి వండిన
పప్పు భోజనం బెందులకు ?
గుడ్డను బట్టి మనిషిని కోసే
ఎడ్డి దర్జీ తనమెందులకు ?

అంటూ ప్రతిస్పందించాడు. సామాన్యంగా మనిషినిబట్టి గుడ్డను కత్తిరించడం రివాజు. కానీ ఆ సభ చేసే నిర్ణయాలు ఇందుకు వ్యతిరేకంగా, బేరివాజుగా ఉన్నవని కాళోజీ తన నిరసనను కవితా రూపంలో వ్యక్తీకరించాడు.

నిజాం నవాబు ఏర్పరచిన విధానసభకు ఇంటి యజమానుల ప్రతినిధిగా బలదేవ్ పతంగే ఏకగ్రీవంగా ఎన్నికైనాడు. పతంగే కాళోజీకి చాలా సన్నిహితుడు. ప్రజల సమస్యలను గూర్చి మాట్లాడే అవకాశంలేని అసెంబ్లీలో ఉండి ప్రయోజనంలేదని పతంగేకు చెప్పడమేకాక కాళోజీ కవిత్వం వ్రాసి గోల్కొండ పత్రికకు పంపాడు కూడా.

"కూయనీయనిచోట
కూత బలముం బేమి?
కోటి ప్రజ్ఞలు ఉన్న
మేటి మగడై తేమి?
బలదేవుడై తేమి?
భగవంతుడై తేమి?
భంగపాటూదప్ప

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బాపతే లేదనుచు

............"

కాళోజీ కవిత వాస్తవంగా మారి ఆ సభలో ఇమడలేని పతంగే మూడు నెలల్లోనే రాజీనామా చేసి బయటకు వచ్చాడు.

పట్టేదార్ల తరఫున ఎన్నికైన పింగళి వెంకట్రామారెడ్డి, మేధావుల తరపున ఎన్నికైన జస్టిస్ లక్ష్మారెడ్డి కూడా కాళోజీ విమర్శ నుండి తప్పించుకోలేకపోయారు.

"ఎంగిలి విస్తరికన్న
హేయమైన సంస్కరణలు
పింగళివాడా నిన్ను
పేరుపెట్టి పిలిచినవా?
..............."

అంటూ ప్రభుత్వ యంత్రాంగనేతల కుత్సితత్వాన్ని, రాజ్యాంగ సంస్కరణల బండారాన్ని కుండ బద్దలుకొట్టినట్లుగా చేసిగాని ఊరుకో లేదు. ఈ రకంగా పాలకుల చరిత్ర మీద పాలితుల ధిక్కార సంతకం చేశాడు కాళోజీ.[13]

వివాహం :

1940 లో కాళోజీ గవిచెర్ల గ్రామానికి చెందిన వేలూరి మాణిక్య రావు, చంద్రమ్మ దంపతుల సంతానమైన రుక్మిణిని వివాహం చేసు కున్నాడు.[14] వారికొక కుమారుడు.

---

13. "పాలకుల చరిత్రమీద పాలితుల ధిక్కార సంతకం కాళోజీ" రత్నమాల ఉదయం-దినపత్రిక (సంతకాలు శీర్షిక) తేది 6-1-1985

14. వేలూరి మాణిక్యరావు కవి, సంగీతజ్ఞుడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

7896

మొదటిసారి జైల్లో...

ఆ రోజుల్లో ఉద్యమకారులపై గట్టి నిఘా ఉండేది. ఉత్తరాలను సెన్సార్ చేసేవారు. రావి నారాయణరెడ్డి ఆంజనేయులు అనే వ్యక్తికి రాసిన ఉత్తరంలో కాళోజీకి రాసిన ఉత్తరాన్ని కూడా జత చేసాడు.[15] ఈ విషయం అధికారులు పసిగట్టారు. పోలీసులకు తెలియజేశారు. పోలీసులు కాళోజీని అరెస్టు చేసి వరంగల్లు జైల్లో పెట్టారు (1939). ఆ రకంగా కాళోజీ తొలిసారిగా జైలు జీవితాన్ని రుచి చూశాడు. జైల్లో ఉన్నది మూడు రోజులే; తర్వాత కేసు నిలువలేదు. మూడు రోజుల జైలు జీవితంలో కాళోజీ కళ్ళు విప్పుకున్నాయి. జైల్లో కాళోజీని మామూలు నేరస్థుడిలాగే ఓ దొమ్మరివాడితో కలిపి ఉంచారు. తాను రాజకీయ ఖైదీ నని ఇతర నేరస్థుల గాటిలో తన్ను కట్టివేయడం కాళోజీకి నచ్చలేదు. జైలుకు ఎందుకు వచ్చావని కారణమడిగిన దొమ్మరివాన్ని ఛీత్కరించు కున్నాడు. వాడు నేరాల జాబితా చదువుతూనే "గాంధీ మహరాజ్ కి హుజూర్ నైజాంకి లడాయి జరుగుతాంది. దాంట్లో గన నీవు వచ్చినవా?" అని ప్రశ్నించాడు. అంతే! కాళోజీ కళ్ళు చెమ్మగిల్లాయి. కన్నీటి ధారలు కాలువలు కట్టాయి. గాంధీజీ ఉద్యమం దొమ్మరి లాంటి అట్టడుగు వ్యక్తుల దాకా చేరిందా అని విస్తుబోయాడు. అట్టడుగువారి రాజకీయ చైతన్యానికి కూడా ఇది ఒక దృష్టాంతం.

మరో సంఘటన కూడా జరిగింది. నిజాం ప్రభుత్వాన్ని కూల దోయడానికి ప్రయత్నించి పట్టుబడ్డ సర్దార్ మంగళ్ సింగ్ తదితర

---

15. రావి నారాయణరెడ్డి తెలంగాణా పోరాటంలో ప్రముఖ వ్యక్తి. ఆంజనేయులు హన్మకొండలోని రాజరాజేంద్రాంధ్ర భాషా నిలయం సహ గ్రంథాలయకుడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సిక్కు సోదరులు కూడా వరంగల్లు జైల్లోనే నిర్బంధింపబడ్డారు.[16] జైల్లో కాళోజీకి వీరు రహస్యంగా ఆహారం అందించారు. అవసరమైతే సహాయ మడగటానికి తెల్లకాగితం పెన్సిల్ ముక్క పంపించారు. ఈ సంఘటన కాళోజీని కదిలించింది. తెలుగువాళ్ళు చేస్తున్న నిజాం వ్యతిరేక పోరాటానికి సిక్కు సోదరులు ప్రకటించిన సంఘీభావానికి ముగ్ధుడయ్యాడు.

గ్రంథాలయోద్యమం :

నిజాం సంస్థానంలోని తెలుగు ప్రజల భాష, సాంస్కృతిక జీవనం మిక్కిలి దయనీయంగా ఉండేది.

"1901 లో హైద్రాబాద్ నగరంలో శ్రీకృష్ణ దేవరాయాంధ్ర భాషా నిలయం స్థాపించబడింది. ఈ గ్రంథాలయంతో ప్రభావితులై తెలంగాణ ప్రజలు అనేకచోట్ల గ్రంథాలయాలను నెలకొల్పినారు. భూమి పన్ను మీద రూపాయికి అణా చొప్పున లోకల్ ఫండ్ వసూలు చేసేది. దాన్నుండి నిజాం ప్రభుత్వానికి గ్రంథాలయాలకు కొంత ఆర్థిక సహాయం చేయవలసిన విధి, బాధ్యత ఉంది. కాని 'గుడిని అపవిత్రం చేయకుంటే గుగ్గిలం వేసినంత పుణ్యం' అన్నట్లు ప్రజలను గ్రంథాలయాలు నడుపుకోనిస్తే చాలు సహాయం చేసినట్లే అని ప్రజలు భావించారు. నిజాం ప్రభుత్వం ఒక వంక 'ఆసఫియా కుతుబ్‌ఖానా' (ఆసఫియా గ్రంథాలయం) స్థాపించి ఉర్దూ, ఫారసీ, అరబ్బీ పుస్తకాలను నింపింది. మరొక

---

16 "సర్దార్ మంగళ్‌సింగ్, సర్దార్ ప్రతాప్‌సింగ్, సర్దార్ కరమ్‌సింగ్, సర్దార్ జోగిందర్‌సింగ్ ఇత్యాది సిక్కు సహచరులు నిజాం ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి సమకట్టారు. అక్కడక్కడ చెత్త కుండీలలో బాంబులు పెట్టి భయానక వాతావరణాన్ని కల్పించ సంకల్పించారు. బాంబులు పేలి ఒకరిద్దరు వ్యక్తులు కూడా మరణించడం జరిగింది. వీరిని నిజాం C.I.D. లు గాలించి పట్టుకొని ఎనిమిది నెలలు కఠినాతి కఠినంగా శిక్షించి విచారణ పూర్తియైన తర్వాత వరంగలు జైలుకు పంపించారు."

కాళోజీతో ఇంటర్వ్యూలోని భాగం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వంక స్థానిక భాషలైన తెలుగు, మరాఠీ, కన్నడ భాషలలో గ్రంథాలయాలను నెలకొల్పనీయకుండా వాటిపై అనేక ఆంక్షలు విధిస్తూ పోయింది. దేశ భాషల పాఠశాలలు నెలకొల్పే విషయంలో నిజాం ప్రభుత్వం చూపే ద్వంద్వ నీతి - పక్షపాత విధానాన్నే గ్రంథాలయాల పట్ల కూడా చూపుతూ పోయింది. కాని ప్రభుత్వం ఎన్ని ఆంక్షలు పెట్టినా, ఎన్ని అవరోధాలు కల్పించినా ప్రజలు నిరాశా నిస్పృహలు చెందక ఆంధ్రోద్యమ కార్యకర్తల ప్రోత్సాహంతో గ్రంథాలయాలు స్థాపిస్తూ పోయారు. ఎందుకంటే సభలు, సమావేశాలు చేయుటకు ముందుగానే ఆజ్ఞ తీసుకొనవలసినట్లు గ్రంథాలయాలు స్థాపించడానికి ఆజ్ఞ అవసరం లేకుండేది. అయినా దుర్నీతి గల కొందరధికారులు గ్రంథాలయాలను మూయించేవారు. ఇటువంటి అవరోధాలెన్ని ఉన్నా గ్రంథాలయాల స్థాపన కుంటు బడలేదు. ఆ రోజులలో చదువుకున్న వారి సంఖ్య నూటికి మూడు మాత్రమే. కాబట్టి గ్రామంలో చదువుకున్న వారు ఏ పదిమంది ఉన్నా ఒక గ్రంథాలయం నెలకొల్పుకొని పత్రికలు పుస్తకాలు తెప్పించేవారు. తీరిక సమయంలో పత్రికలు చదువుకోవడానికి వచ్చినవారు తమ సాధక బాధకాలను గూర్చి చర్చించుకునేవారు. ఆ పదుగురు చదువుకున్న వారే పాఠకులు, కార్యకర్తలు, ప్రజాహిత కార్యాలందు అభిరుచి చూపేవారు. ఆంధ్రోద్యమ నాయకులకు ఆతిథ్యమిచ్చేవారు కూడా. అంతేకాదు ఈ గ్రంథాలయ కార్యకర్తలే పత్రికా విలేఖరులుగా కూడా వ్యవహరించే వారు. క్లుప్తంగా ఒక్క మాటలో చెప్పాలంటే ఆ కాలంలో గ్రంథాలయాలు ప్రజాహిత కార్యాలకు నిలయాలుగాను, ప్రజా చైతన్యానికి కేంద్రాలుగా వెలసినవి."[17]

హనుమకొండలో రాజరాజనరేంద్రాంధ్రభాషానిలయం రజతోత్సవాలు జరిగాయి (1931). దీనిలో పాల్గొనడం ద్వారా కాళోజీకి గ్రంథా

17. హైద్రాబాద్ స్వాతంత్ర్యోద్యమ చరిత్ర పుటలు-119, 120.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లయోద్యమంతో పరిచయమేర్పడింది. ఆ స్ఫూర్తితో తోటి విద్యార్థులతో కలిసి వరంగల్‌లోని పబ్లిక్‌పార్కులో నెహ్రూ గ్రంథాలయాన్ని స్థాపించాడు (1934). పల్లగుట్ట, ఘనాపురం మొదలైనచోట్ల గ్రంథాలయాల స్థాపనకు కృషి చేశాడు. ఈ ప్రయత్నంలో భాగంగా పెండ్యాల రామానుజరావు, ఫార్సీ ఈశ్వరయ్య, వేలేరు ఈశ్వరయ్య ఆయనకు సహాయపడ్డారు. వరంగల్లులోని శబ్దానుశాసన గ్రంథాలయానికి రజతోత్సవాలు 1942 లో జరిగాయి. అందులో కాళోజీ చురుకైన కార్యకర్తగా పని చేశాడు. ఇరువది అయిదవ ఆంధ్రదేశ గ్రంథాలయ మహాసభలు ప్రథమంగా తెలంగాణలో ఇల్లెందు (సింగరేణి కాలరీస్) లో జరిగాయి. (1944 ఆగస్టు 24, 25, 26) ఈ మహాసభల్లో కాళోజీ పనితనాన్ని, కవిత్వాన్ని గాడిచర్ల హరిసర్వోత్తమరావు వంటి పెద్దలు కూడా ప్రశంసించారు.[18]

బుర్రిపాలెంలో గ్రంథాలయ పితామహ గాడిచర్ల హరిసర్వోత్తమ రావుగారి షష్ఠిపూర్తి ఉత్సవాలు వైభవోపేతంగా జరిగాయి. అక్కడ హరిసర్వోత్తమరావుగారిని నలభైఎనిమిది జతల ఎడ్లను కట్టిన బండిపై ఊరేగింపు జరిపారు. ఊరేగింపు సమయంలో జనంలో ఉన్న కాళోజీని చూచి సర్వోత్తమరావుగారు బండిని ఆపి ఇతడు "ఆంధ్ర గ్రంథాలయోద్యమ ఆస్థానకవి" అని ప్రశంసించి కేలూత నిచ్చి శకటమెక్కించు కొన్నారు. కాళోజీ కొంతకాలం శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయ కార్యదర్శిగాను, రాజరాజనరేంద్రాంధ్రభాషానిలయ కార్యదర్శిగాను పని చేశాడు.

---

18. "ఖచ్చితముగా మాట్లాడి ఖచ్చితముగా పనిచేసే ఆహ్వానసంఘ కార్యదర్శి శ్రీ కోదాటి నారాయణరావు ఇందులో మొదటివాడు. ఇంకిద్దరు నారాయణ రావులున్నారు. రెచ్చగొట్టే గేయాలు, కవిత్వాలు వ్రాసేవారు కాళోజీ, కొమరగిరి రెండోవాడు."
(శ్రీహరి సర్వోత్తమ జీవితము-ఆదిరాజు వీరభద్రరావు – పుట-280)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆంధ్ర మహాసభలు :

ఆ రోజుల్లో నిజాం సంస్థానంలో 'ఆంధ్ర జన కేంద్ర సంఘం' అనే సంస్థ ఉండేది. తెలుగు వారి సాంఘిక, సాంస్కృతిక వికాసం కోసం ఈ వేదిక కృషి చేసింది. తరువాత ఇంకా విస్తృతమైన ప్రాతిపదిక అవసరమై అది 'ఆంధ్ర మహాసభ'గా రూపొందింది. ఇది తెలంగాణ ప్రజల్లో చైతన్యం కలిగించడానికి నడుం కట్టింది. కాళోజీ ఆంధ్ర మహాసభ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నాడు. షాద్‌నగర్‌లో ఐదవ నిజామాంధ్ర మహాసభ జరిగింది. (1936 డిసెంబర్ 15, 16, 17) కాళోజీ ఈ సభకు హాజరయ్యాడు. ఆ సభను ఏర్పాటు చేయడంలో పడ్డ పాట్లను దృష్టిలో పెట్టుకొని నిర్మొహమాటంగా "ఇహరాము ఇహరాము ఇటువంటి సభలకు" అనే కవిత ద్వారా వెల్లడించాడు.[19]

ఏడవ నిజామాంధ్ర మహాసభ మందుముల రాంచంద్రరావు అధ్యక్షతన మల్కాపురంలో జరిగింది. ఆ సభలో యువనాయకుడు రావి నారాయణరెడ్డి నిజాం రాజ్యాంగ సంస్కరణలను బహిష్కరించాలన్న తీర్మానాన్ని ప్రవేశపెట్టాడు. ప్రజాతంత్ర విరుద్ధమైన చర్యలను నిరసించే కాళోజీ ఆ తీర్మానానికి తన ఆమోదాన్ని తెలిపాడు.[20] నల్ల

19. ''ఈ గేయం ఆ సభకు విచ్చేసిన తమ మామగారైన హర్కారే శ్రీనివాసరావుతో కలిసి రచించి 'కాళహర' అన్న జంట కవుల పేరుతో వినిపించాడు. ఈ గేయం అలభ్యం.

20. "నిజాం ప్రభుత్వం 1939 జూలై 19 నాడు ప్రజాతంత్ర విరుద్ధమైన రాజకీయ సంస్కరణలను ప్రవేశపెట్టింది. ఈ సప్తమాంధ్ర మహాసభలో అట్టి నిరుపయోగములును, అభివృద్ధి నిరోధకములునగు సంస్కరణలను బహిష్కరించ వలయునని తీర్మానం ప్రతిపాదించబడింది. దీనిలోని 'బహిష్కరించవలయును' అన్న భాగమును తొలగించ వలయునని మితవాద నాయకులు సవరణ తీర్మానమును ప్రవేశపెట్టారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గొండలోని చిలుకూరు గ్రామంలో రావి నారాయణరెడ్డి అధ్యక్షతన అష్టమనిజామాంధ్ర మహాసభ జరిగింది. (1941 జూన్ 3, 4, 5) కాళోజీ ఈ సభలో కూడా పాల్గొన్నాడు. ఈ సభలో కోదాటి నారాయణ రావు ఆ సంవత్సరమే మరణించిన ప్రఖ్యాతాంధ్ర పండితులు వేదం వెంకటరాయశాస్త్రి, చిలకమర్తి లక్ష్మీనరసింహం పంతులు, కూచి నరసింహం మొదలైనవారి ఆత్మశాంతికి సంతాప తీర్మానమును ప్రవేశ పెట్టాడు. వారు నిజాంరాష్ట్రవాసులు కారనే నెపంతో పెద్దలు ఆ తీర్మానాన్ని తిరస్కరించారు. అయినా ఆ తీర్మానాన్ని బలపరుస్తూ కోదాటి, కొమరగిరి, కాళోజీ చేసిన ఉపన్యాసాలు ప్రజలనెంతో ఆకర్షించాయి.[21]

ఓటింగ్‌కు పెట్టగా సవరణ వీగిపోయి తీర్మానం అత్యంత బహుళ సంఖ్యామోదం పొంది అంగీకరించబడింది. 'బహిష్కరించవలయును' అన్న తీర్మానమును ప్రవేశ పెట్టినవారు శ్రీ రావి నారాయణరెడ్డిగారు. దీని నామోదించినవారు శ్రీయుతులు నాగులపల్లి కోదండ రామారావు, కాళోజీ నారాయణరావు, కీర్తిశేషులు పోల్కంపల్లి వెంకట రామారావు గారు. సవరణ ప్రతిపాదించిన వారు మందుముల నరసింగరావు గారు. సవరణ నామోదించుచు ఉపన్యసించిన వారు శ్రీయుతులు కొండా వెంకట రంగారెడ్డి, పులిజాలి వెంకట రంగారావు, మాడపాటి హనుమంతరావు గారలు. తీర్మానమును ఓటింగుకు పెట్టగా మితవాద నాయకుల సవరణ వీగిపోయి యువ నాయకుల బహిష్కరించవలయు నన్న తీర్మానము బహుళ సంఖ్యామోదము నొంది నెగ్గినది. సారాంశ మేమనగా ఏడవ ఆంధ్ర మహాసభ నాటికి యువ నాయకత్వము బల పడినదని చెప్పవచ్చును"

వీర తెలంగాణ. నా అనుభవాలు - జ్ఞాపకాలు రావి నారాయణరెడ్డి పుటలు-20, 21.

21. "సభా ప్రారంభమున కోదాటి నారాయణరావుగారు ప్రఖ్యాత ఆంధ్ర పండితులైన శ్రీ వేదం వెంకటరాయశాస్త్రి, చిలకమర్తి లక్ష్మీనరసింహం, కూచి నరసింహం మొదలైనవారంతా ఆ సంవత్సరమే దివంగతులు కావడంవల్ల వారి ఆత్మశాంతికి పరమేశ్వరుణ్ణి ప్రార్థిస్తూ వారి సేవలను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వ్యక్తుల మహనీయత ప్రసక్తి వచ్చినప్పుడు సంకుచితమైన ప్రాంతీయ తత్త్వాన్ని ఖాతరుచెయ్యని వ్యక్తిత్వం కాళోజీది. అప్పటినుండే కోదాటి, కొమరగిరి, కాళోజీ 'నారాయణత్రయం'గా తెలంగాణ చరిత్రలో ప్రసిద్ధి కెక్కారు.

తొమ్మిదవ నిజామాంధ్ర మహాసభ వరంగల్లులోని ధర్మారంలో మాదిరాజు రామకోటేశ్వరరావుగారి అధ్యక్షతన జరిగింది. (1942 మే 22, 23, 24) కాళోజీ దీనిలో కూడా పాల్గొన్నాడు. "హరిజనోద్ధరణను గూర్చిన తీర్మానంపై మాట్లాడడానికి శ్రీ దత్తాత్రేయశర్మగారు వేదికపైకి వచ్చారు. తీర్మానానికి అనుకూలంగా మాట్లాడమంటారా లేక ప్రతికూలంగా మాట్లాడమంటారా అని అధ్యక్షుల్ని ప్రశ్నించాడు. ఏ మూలనో కూర్చున్న కాళోజీ 'అధ్యక్షుల వారి నోట్లో కాస్త హరిజన తీర్థం

శ్లాఘించే సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. వారు నిజాంరాష్ట్రివాసులు కారనే నెపంతో పెద్దలు ఆ తీర్మానాన్ని నిరాకరించారు. ఇతఃపూర్వం జరిగిన ఆంధ్ర మహాసభల్లో మౌలానా షౌకతాలీ, మహమ్మదాలీ వంటి వారి విషయమై ప్రవేశపెట్టిన తీర్మానాలను కోదాటివారు తార్కాణంగా చూపించారు. అయినా పెద్దలుససేమిరా ఒప్పుకోలేదు. అప్పుడప్పుడే ఏర్పడుతున్న కమ్యూనిస్టు నాయకత్వంలోనున్న యువకబృందం కూడా పెద్దలనే అనుసరించారు. ఆ తీర్మానాన్ని ఓటింగ్‌కు పెట్టగా వీగిపోయింది. కోదాటివారి ఆ తీర్మానాన్ని బలపరుస్తూ మాట్లాడినవారు కాళోజీ, కొమరగిరి, వట్టికోట ఆళ్వారు స్వామిగారలు. తదుపరి విస్తృత సమావేశంలో ఆ తీర్మానాన్ని చర్చకు పెట్టవలసిందిగా కోదాటివారు నోటీసు ఇచ్చారు. ఈ విషయమై కోదాటివారు తీర్మానాన్ని ప్రతిపాదించి మాట్లాడగా కాళోజీ, కొమరగిరి బలపరిచి ఉపన్యసించారు. ఆ ఉపన్యాసాలు ప్రజల నెంతో ఆకర్షించాయి."

కాళోజీ షష్ఠిపూర్తి అభినందన సంచిక (హైద్రాబాద్)
పుట-52.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పోయండి చాలు' అని చమత్కరించాడు.[22] చివరికానాడట్లే జరిగింది. మాటలకన్న చేతలు ముఖ్యమన్నది కాళోజీ స్వభావం.

హైద్రాబాద్ రెడ్డి హాస్టల్లో దశమాంధ్రమహాసభ జరిగింది. (1943). ఈ సభలోనే 'ఆంధ్ర సారస్వత పరిషత్తు' స్థాపనకు అంకురార్పణ జరిగింది. ఆంధ్ర సంస్కృతీ సాహిత్యాలను ప్రజల్లోకి తీసుకు వెళ్ళడం దీని ప్రధానాశయం. ఈ సంస్థ కార్యవర్గ సభ్యుడుగా మాడపాటి, సురవరం వంటి పెద్దల్తో పాటు కాళోజీ కూడా ఎన్నికయ్యాడు. పరిషత్తు వికాసానికి కాళోజీ చేసిన కృషి అవిస్మరణీయం.

పదకొండవ ఆంధ్ర మహాసభ రావి నారాయణరెడ్డి అధ్యక్షతన భువనగిరిలో జరిగింది. (1944) కాళోజీ ఈ సభలో కూడా పాల్గొని ఆంధ్ర మహాసభ చీలికకు ప్రత్యక్ష సాక్షిగా నిలిచాడు. అంతకు ముందు నుండే మితవాద నాయకులకు కమ్యూనిస్టు పార్టీ నాయకులకు చెలరేగిన అభిప్రాయ భేదాలు ఈ సభలో తీవ్రవస్థాయికి చేరుకొన్నాయి. మితవాద నాయకులు భువనగిరి ఆంధ్ర మహాసభ నుండి చీలి బయటకు వచ్చారు. ఆ సమయంలో కాళోజీ ఉభయవర్గాలవారికి సఖ్యత కుదర్చడానికి ప్రయత్నించాడు. "ఇప్పటికే మన దేశం మత కల్లోలాల్తో అల్లకల్లోలమౌతుంటే దానికి తోడు వర్గ కలహాలు పెంచుకొని సమైక్యతను బలహీనపరుచుకొనుట శ్రేయస్కరంగాదు." అనే తీర్మానాన్ని ప్రవేశపెట్టాడు. కాని ఈ తీర్మానం స్టాండింగ్ కమిటీలోనూ, జనరల్ కౌన్సిల్‌లోనూ వీగిపోయింది. జన సమైక్యతకోసం, జాగృతికోసం, జాతీయోద్యమ భావాలను వ్యాప్తిచేయడంకోసం అమోఘమైన కృషిచేసిన ఆంధ్ర మహాసభ వర్గ కలహాలతో రెండుగా చీలిపోవడం ఆయన హృదయానికి బాధ

22. కాళోజీ నారాయణరావు షష్టిపూర్తి అభినందన సంచిక పుట- 75

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కలిగించింది. అందుకే ఎంతో మంది పెద్దలు, మిత్రులు వెళ్ళిపోయినా భువనగిరి ఆంధ్ర మహాసభ కార్యక్రమాల్లో పాల్గొన్నాడు కాళోజీ.[23]

పదమూడవ ఆంధ్ర మహాసభ మెదక్ జిల్లాలోని కంది గ్రామంలో సర్దార్ జమలాపురం కేశవరావు అధ్యక్షతన జరిగింది. (1946 మే 10, 11) అనివార్య కారణాలవల్ల కాళోజీ ఆ సభకు హాజరు కాలేక పోయాడు. కానీ తన కత్యంత గౌరవపాత్రుడైన జమలాపురం కేశవరావు నిరాడంబరస్ఫూర్తిని చిత్రిస్తూ వ్రాసిన ఈ క్రింది కవితను ఆ సభకు పంపించాడు.

"ముస్తాబు జేసుకొని మోటర్ల ఊరేగు
మురిపంబు నీకేమి లేదన్నా
మొండి చేతుల అంగి మోకాళ్ళ పాటని
ముల గుడ్డతో తిరుగు కేశన్నా
పల్లె బాటల బాధ ప్రజలతోబాటు నీ
బరి కాళ్ళకే బాగ గుర్తన్నా !
ముద్దు తీర్చిన మోము దిద్ది తీర్చిన జుట్టు
పెద్దవానికి లోటు కావన్నా !
సర్దారు నామంబు సహజ నామంబుగా
సరిపోయినది నీకు కేశన్నా !

23. "భువనగిరి ఆంధ్ర మహాసభ కమ్యూనిస్టులది కాబట్టి కమ్యూనిస్టేతరులు తమవద్దకు రాగలరనుకున్నారు మితవాదనాయకులు. కానీ వారి ఆశలు ఫలించలేదు. కాళోజీ నారాయణరావు పొల్కంపల్లి వెంకట రామారావు మున్నగువారు భువనగిరి మహాసభలో ఉత్సాహంగా పాల్గొన్నారు."
వీర తెలంగాణ నా అనుభవాలు - జ్ఞాపకాలు. పుట-26.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సర్దార్ జమలాపురం కేశవరావు స్వభావాన్ని సహజ సుందరంగా వర్ణించిన కైత ఇది.

రెండోసారి జైల్లో...

"క్విట్ ఇండియా" నినాదాలు తెలంగాణాలో కూడా కొంత ప్రతిధ్వనించాయి. కాళోజీ స్వయంగా కరపత్రాలు వ్రాసి వరంగల్ చౌరస్తాలో పంచాడు. "క్విట్ ఇండియా", "స్వతంత్ర భారత్ కీ జై", "భారత్ మాతాకీ జై" అంటూ ఎలుగెత్తి నినాదాలిచ్చాడు. ఆ రోజుల్లో అది సామాన్యమైన సంగతేమీ కాదు. ఆ కరపత్రాలు అగ్ని జ్వాలల్లా నాలుకలు చాస్తూ యువక హృదయాల్లోకి ప్రవేశించాయి. ఇంకేముంది నిజాం దొరతనం కాళోజీని అరెస్టు చేసి వరంగల్ జైల్లో పెట్టింది. విచారణలో కాళోజీ తాను చేసిన పనులను సగర్వంగా నిర్భయంగా ఒప్పుకున్నాడు. ఫలితంగా రెండేళ్ళు జైలు శిక్ష. రెండు వేల రూపాయిలు జరిమానా. ఆ జరిమానా చెల్లించకపోతే మరో ఆరు నెలల జైలు శిక్ష. జైల్లో కాళోజీకి కాలం గడిచేదికాదు. దానికి తోడు ఒంటరితనం. ఎదలో మెదలిన ఊహలను తన బ్యారెక్ ముందున్న ఇసుకపై "హై చల్‌నేవాలే ఘడియో కహి-ఠైర్‌న జానా" (నడుస్తున్న కలమా ఎక్కడా ఆగిపోకు) అంటూ కట్టెపుల్లతో వ్రాస్తుండేవాడు. కంటికి రెప్పలా కాచుకునే అన్నగారు అప్పుడప్పుడు కాళోజీని చూడ్డానికి వచ్చేవాడు. కాలక్షేపానికి పుస్తకాలనిచ్చి వెళ్ళేవాడు.

కొంతాకాలానికి కాళోజీని వరంగల్ జైలునుండి హైద్రాబాద్‌లోని చంచల్‌గూడ జైలుకు మార్చారు. ఇక్కడ ఇదివరకటి సిక్కు మిత్రులు ఇంకా శిక్షననుభవిస్తూ కనిపించారు. ఇక్కడ కాళోజీకి క్షయవ్యాధి మళ్ళీ సోకింది. ఉస్మానియా వైద్యశాలలో వైద్య సదుపాయం పొందాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కొన్నాళ్ళ తరువాత కాళోజీని జైల్లో యూరోపియన్ వార్డు"[24] కు మార్చారు.

ఆనాటి కాంగ్రెస్ పెద్దలు, తదితరులు ఆరోగ్య కారణాలవల్ల కాళోజీని జామీను మీద విడిపించడానికి సచివాలయ స్థాయిలో ప్రయత్నం చేశారు. కాని కాళోజీ విడుదలకు ప్రభుత్వం కొన్ని షరతులు విధించింది. వాటిలో "అజన్మాంతం నిజాం ప్రభుత్వానికి గానీ, నిజాం ప్రభుత్వానికి ప్రత్యామ్నాయంగా ఏర్పడే ప్రభుత్వానికి గానీ విరుద్ధమైన చర్యలు చేయకూడదు." అనేది ముఖ్యమైంది. కాని కాళోజీ దీనిని నిర్ద్వంద్వంగా నిరాకరించాడు. శిక్షను అనుభవించడానికే సిద్ధపడ్డాడు. రెండేళ్ళ స్వేచ్ఛ కోసం జీవితాశయాలను వదులుకునే తత్వం కాదు కాళోజీది. అయితే కాళోజీ ఓ మధ్యే మార్గాన్ని ప్రతిపాదించాడు. తనను వెంటనే విడుదల చేస్తే శిక్షాకాలమైన రెండేళ్ళు మాత్రమే ప్రభుత్వ వ్యతిరేక చర్యల్లో పాల్గొనని సూచించాడు. దీనికి అంగీకరించి ప్రభుత్వం కాళోజీని పదిహేను రోజుల్లో విడుదల చేసింది.

1946 లో స్టేట్ కాంగ్రెసుపై ఆంక్ష తొలగగానే స్టేట్ కాంగ్రెసు అధ్యక్ష పదవికోసం ఎన్నికలు జరిగాయి. కాళోజీ స్వామి రామానంద తీర్థ పక్షం వహించి ప్రచారంచేసి ఆయన విజయానికి పాటుపడ్డ కార్య కర్తల్లో ఒకడుగా వెలిగాడు.[25]

---

24 "ఈ వార్డులో పూర్వం మేల్‌కోటే ఇత్యాదులు ఖైదీలుగా ఉండడం వల్ల దానికాపేరు వచ్చిందని ప్రతీతి. ఇక్కడ కాళోజీకి సంగారెడ్డి వకీలు కృష్ణమాచార్యులు, జైచంద్ జైన్, గోవిందరాజు, గోరే అనే మహారాష్ట్రీయుడు తదితరులు సహ ఖైదీలు.

25. "హైద్రాబాద్ స్టేట్ కాంగ్రెసుపై ఆంక్ష తొలగగానే 1946 సం॥లో అధ్యక్షుని ఎన్నిక అవసరపడింది. మొదట కాశీనాథరావు వైద్య, స్వామీ రామానందతీర్థ పోటీ చేస్తామన్నారు. ఆంధ్రజాతీయపక్షము ఆధ్వర్యంలో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నగర బహిష్కరణ :

కాళోజీ ప్రముఖ న్యాయవాది ఒద్దిరాజు రాజేశ్వరరావుగారి దగ్గర జూనియర్ లాయర్‌గా పనిచేస్తున్నాడు. మతకల్లోల కాలమది. వరంగల్ కోటలో హయగ్రీవాచారి ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగురవేయ డానికి ప్రయత్నం జరిగింది.[26] పరిస్థితిని పసిగట్టిన రజాకార్లు పతాకా విష్కరణ ప్రయత్నాన్ని విచ్ఛిన్నం చేశారు. ప్రాణాలొడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేయడానికి సహకరించిన మొగులయ్యను రజాకార్లు చిత్రవధ చేశారు. చిందిన రక్తాన్ని చేతులకు, బట్టలకు పూసుకొని రజాకార్లు బజారు వెంబడి నడుస్తున్నారు. వారు వస్తున్న దారి మధ్యలోనే శబ్దాను శాసన గ్రంథాలయం వుంది. దాని అరుగుపైన ఓ పసిపిల్లాడు

యువకబృందమంతా స్వామీజీకి ఓటు వేయాలని తీర్మానించుకున్నారు. వైద్యగారి బదులు బూర్గులవారిని అధ్యక్షపదవికి పోటీగా పెట్టారు. సర్దార్ జమలాపురం కేశవరావుగారి ప్రోత్సాహంవల్ల చాలామంది యువకులు బూర్గులవారివైపు తిరిగిపోయారు అయితే మేం ముగ్గురంమాత్రం ఆంధ్ర, అనాంధ్ర బేధభావంకాక సమయానుకూలంగా పోరాటం నడుపగల స్వామీజీనే బలపరచాలన్నాము. మా సహచరులు కొంతమంది మాతో ఏకీభవించారు. అతితీవ్రమైన పోటీ జరిగింది. కేవలం మూడు ఓట్ల మెజా రిటీతో స్వామీజీ నెగ్గారు. దీనినిబట్టి మా ముగ్గురి నిర్ణయం మా సహచ రుల సహకారం లేకపోతే స్వామీజీ నాయకత్వం వచ్చేదికాదు హైద్రా బాద్ పోరాటం మరొక విధంగా ఉండేది."

కాళోజీ నారాయణరావు షష్ఠిపూర్తి
అభినందన సంచిక, పుటలు-52,53.

26. వరంగల్లు రాజకీయ నాయకుడు. నిజాం వ్యతిరేక పోరాటంలో ప్రముఖ పాత్ర వహించిన వ్యక్తి. కాంగ్రెసు కార్యకర్త. ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెసు పార్టీ ఆధ్వర్యంలో ఏర్పడ్డ ప్రభుత్వంలో మంత్రివర్గ సభ్యులుగా పని చేసారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అంతే రజాకార్లు ఆ పిల్లవాణ్ణి కూడ అమానుషంగా చంపారు. మరి కొన్నాళ్ళకు సుప్రసిద్ధ వైద్యుడు డా॥ సి. నారాయణరెడ్డిని అతని ఇంటి గుమ్మంం ముందే దారుణంగా చిత్రవధ చేసి చంపారు. కోర్టుకు వెళ్ళిన కాళోజీకి ఆనాటి ముస్లిం లాయర్ల మధ్య పచ్చి నెత్తురు వాసన కొట్టింది. 'ఇక్కడ నిలువలేను, కేసు వాదించలేను' అని బయటపడ్డాడు.

ఆ రోజుల్లో రజాకార్ల దుష్కృత్యాలకు అంతులేదు.[27] వారి రాక్షసత్వానికి, పైశాచిక చేష్టలకు భాష చాలదు. ఆర్య సమాజీయులు వారిని శక్తి కొలది ప్రతిఘటించారు. ఫలితంగా ఉద్రిక్తతఏర్పడింది. నిజాం 'శాంతి సంఘాలను' ఏర్పర్చాడు. హైద్రాబాద్‌లో 'కేంద్ర శాంతి సంఘం' వుండేది. వరంగల్లులో శాంతి సభను ఏర్పాటు చేశారు. (1946) కాళోజీ కూడా ఆ సభకు వెళ్ళాడు. సభకు కొందరు ముస్లిం న్యాయ వాదులు ఇతర జనం కూడా వచ్చారు. సంఘాధ్యక్షుడు ఈ ఉద్రిక్తతకు కారణమేమిటని అడిగాడు. అప్పుడు అక్కడే వున్న దువన్ తాలుకుదార్ (Deputy Collector) ఇదంతా'సరస్వతీ పూజయొక్క మాహాత్మ్యమే'

27. "సంస్థానమందు పోషింపబడుతున్న పోలీసుమిలిటరీ-రెగులర్,ఇరెగులర్‌గాక వోప్రైవేట్ సైనిక బృందం తయారు చేయబడింది. దీనితో రజాకార్ సైనికదళ (Volentary force) ప్రారంభం జరిగింది. సమరాంగాను భవమే కాదు, సమరాన్ని అయినా చూచే భాగ్యం కలుగునని సయ్యద్ ఖాసిం రజ్వీ ఫీల్డు మార్షల్ అయ్యాడు. తెర వెనుకనుండి పోలీసు శాఖాధి పతి అయిన దీనియార్ జంగ్ బహద్దర్ దీని విధానకార్యక్రమాన్ని నడుపుతూ వచ్చాడు".

హైద్రాబాద్‌పై పోలీసు చర్య - పుట 31.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అన్నాడు. అంటే సారస్వత పరిషత్తు కార్యకలాపాలు అని అర్థం.[28] కాళోజీ కోపంతో ఊగిపోయాడు. మా కార్యకలాపాలకు అడ్డుతగలడమే కాకుండా ఈ పరిస్థితికి మమ్మల్నే కారణం చెయ్యడమేమిటని అన్నాడు. మతోన్మాదంతో ముస్లింలే మా కవి సమ్మేళనాన్ని చెడగొట్టా రన్నాడు. వాద వివాదాల మధ్య సభ ముగిసింది. నిక్కచ్చిగా మాట్లాడినందుకు కాళోజీకి వరంగల్ నుండి నగర బహిష్కార శిక్షను విధించారు.[29]

---

28. "సారస్వత పరిషత్తు ద్వితీయ వార్షికోత్సవం వరంగల్లులో 1944 లో డిసెంబర్ 28, 29, 30 తేదీల్లో మూడురోజులపాటు జరిగింది. ఉదయరాజు రాజేశ్వరరావుగారు ఆహ్వాన సంఘాధ్యక్షులు. కాళోజీ నారాయణరావు గారు ఆహ్వాన సంఘ కార్యదర్శిగా సభలు విజయవంతంగా జరిగినవి. వరంగల్లు కోటలో కవి సమ్మేళనం కొరకు వేసిన పందళ్ళను రజాకార్లు తగుల బెట్టారు. అయినప్పటికీ జంకక దాని ప్రక్కనే కవి సమ్మేళనం నిర్వహించుకోవడం జరిగింది. చాలా చిన్న వయస్సులో ఉన్న దాశరథి కూడా ఈ కవి సమ్మేళనంలో పాల్గొన్నాడు. ఈ సభల సందర్భంగా తెలంగాణాలోని ప్రాచీన వాఙ్మయాన్ని, ఆధునిక వాఙ్మయాన్ని వివరించే పుస్తక ప్రదర్శనను ఏర్పాటుచేసే బాధ్యతను దేవులపల్లి రామానుజరావు గారు తీసుకొన్నారు."

'యాభై సంవత్సరాల జ్ఞాపకాలు'
రచయిత — మందుముల నర్సింహ్మారావు.

29. "నిజాం ప్రభుత్వం 1946 నవంబర్ 16 వ తేదీనాడు కాళోజీకి నగర బహిష్కార శిక్ష విధించింది. 1946 నవంబర్ 16 వ తేదీనాడు వరంగల్లులో ఏర్పడ్డ ఉద్రిక్తతను తొలగించడానికి, శాంతి సభలో జరిగిన అధికారుల పరాభవాగ్నిని చల్లార్చుకోవడానికి హిందు ముస్లింల మధ్య ఐక్యత కోరుతున్నట్లుగా వుండడానికై ప్రముఖ కాంగ్రెస్ కార్యకర్తలైన కాళోజీ నారాయణరావు, ఎం.ఎస్. రాజలింగం, హయగ్రీవాచారి, రామస్వామి (రజాకర్లచే చంపబడ్డ మొగులయ్య అన్న) ఈ నల్గురితో పాటు హబీజిల్లాన్, నూరుల్ హసన్, సమద్‌రజ్వీ, బంజర్ధాన్ అనే నలుగురు ముస్లింలను కూడ ఆరు నెలలు నగర బహిష్కారం చేయుటకు నిజాం ప్రభుత్వం ఆజ్ఞలను జారీచేసింది". (కాళోజీతో ముఖాముఖి)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నగర బహిష్కార శిక్షతో కాళోజీ హైద్రాబాద్ చేరుకున్నాడు. అక్కడ చంద్రపాల్[30]గారి ఇంట్లో కాలం గడుపసాగాడు. ఆనాటి హైద్రాబాద్ నిజాం సంస్థానం ముఖ్యమంత్రి సర్ మీర్జా ఇస్మాయిల్. ఆయన రజాకార్లు చేసిన పైశాచిక కృత్యాలను పరిశీలించడానికి వరంగల్ వెళ్ళనున్నట్లుగా పత్రికల్లో వార్త వచ్చింది. అప్పుడు కాళోజీ ముఖ్య మంత్రికి లేఖ వ్రాస్తూ "వరంగల్లులోని ఉద్రిక్తపరిస్థితికి నేను కారకుడనని ప్రభుత్వం నన్ను బహిష్కరించింది. మీరు వరంగల్ వెళ్ళనున్నట్లుగా పత్రికాముఖంగా తెలుసుకున్నాను. నన్ను కూడ మీ వెంట తీసుకువెళ్ళ డానికి అనుమతించండి. నిజంగా అక్కడి పరిస్థితులకు నేను కారకుడనని మీరు నిర్ధారిస్తే నేను ఏ శిక్షకైనా సిద్ధమే. అంతేగానీ నన్ను తీసుకు వెళ్ళకుండా మీరు ఒంటరిగా వెళ్తే అది బూటకపు సమీక్షే అవుతుంది". అని తెలియ జేశాడు. కాని ముఖ్యమంత్రి నుండి కాళోజీకి పిలుపు రాలేదు. సర్ మీర్జా ఇస్మాయిల్ స్వయంగానే తన సిబ్బందితో వరంగల్ వెళ్ళి అక్కడి పరిస్థితులను చూచి వచ్చాడు. అపుడు కాళోజీ తన ఆవేదనను బహిరంగ కవితా లేఖలో ప్రకటించాడు.

"ఎన్నాళ్ళ నుండియో ఇదిగో ఇదిగో యనుచు
ఇన్నాళ్ళకైనను వెళ్ళి వచ్చితివా?
కోటగోడల మధ్య ఖూని జరిగిన చోట
గూండాల శక్తులు గోచరించినవా?
బాజర్ల బాలకుని బల్లెంబుతో పొడుచు
బద్మాషునేమైన పసి గట్టినావా?
మొగలయ్య భార్యతో మొగలయ్య మాతతో
మొగమాటమును లేక ముచ్చటించితివా!
........................."

30. ప్రముఖ ఆర్యసమాజీయుడు, కాళోజీకి మిత్రుడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అంటూ ప్రశ్నారూపకంగా వ్రాసిన లేఖను సురవరం ప్రతాపరెడ్డి గారికి చూపాడు. ఆయన మరునాడే గోల్కొండ పత్రికలో "ముఖ్యమంత్రి సర్ మీర్జా యిస్మాయిల్‌కు కాళోజీ వేసిన సూటైన ఘాటైన ప్రశ్నలు" అన్న శీర్షికతో ప్రచురించారు. మన బహిరంగ లేఖా సాహిత్యంలో ఈ లేఖ ఉత్తమ శ్రేణికి చెందింది. ఇది ఇంగ్లీషులో లార్డ్ చెస్టర్ ఫీల్డుకు డాక్టర్ జాన్సన్ వ్రాసిన లేఖ వంటిదని దేవులపల్లి రామానుజరావుగారు అభిప్రాయపడ్డారు.[31]

బహిష్కార శిక్ష ముగిసేనాటికి కాళోజీని మూత్రపిండాల వ్యాధి పట్టుకుంది. చికిత్సానంతరం వరంగల్ చేరుకున్నాడు. విశ్రాంతికోసం పి.వి.[32]తో కలిసి మహాబలేశ్వరం వెళ్ళాడు. అది 1947 జూన్ 3. సాయంత్రం ఆకాశవాణి వార్తల్లో బ్రిటిష్‌వారు భారతదేశానికి స్వాతంత్ర మిచ్చి వెళ్ళిపోవడానికి ఒప్పుకున్నట్లుగా ప్రకటింపబడింది. సంతోషంతో సహచరులు తిరుగు ప్రయాణం చేస్తూ బొంబాయిలో ఆగినపుడు 'పృథ్వీరాజ్ నాటకసమాజం' వారు ప్రదర్శించిన 'దీవార్' అనే నాటకాన్ని చూశారు.[33] అది కాళోజీని కదిలించింది. మత సామరస్యానికి వాళ్ళు చేస్తున్న కృషిని అభినందించాడు. నాటకం చివర నిర్వాహకులు పట్టిన జోలెలో మొత్తం పర్సునే వేశాడు. మిత్రులిద్దరు మర్నాడు హైద్రాబాద్ చేరుకున్నారు.

---

31. "యాభై సంవత్సరాల జ్ఞాపకాలు" పుట - 46.
32. పి. వి. నర్సింహారావు గారు వరంగల్లు వాస్తవ్యులు. మేధావి, బహుభాషజ్ఞుడు. ప్రస్తుతం కేంద్ర క్యాబినెట్ మంత్రిగా పని చేస్తున్నారు.
33. "హిందూ ముస్లిం మత ఘర్షణల్లో క్షతగాత్రులైనవారికి ఆర్థికంగా సహాయపడి మతసామరస్యాన్ని సాధించడం "పృథ్వీరాజ్ నాటక సమాజం" లక్ష్యం. దాని యజమాని రాజ్‌కపూర్. దీంట్లో దర్శకుడుగా సువ్వారపు సత్యనారాయణ పనిచేసేవాడు. అతడు కాళోజీకి ఆప్తమిత్రుడు".

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మూడోసారి జైల్లో :

భారత దేశానికి 1947 ఆగస్టు 15 న స్వాతంత్ర్యం సిద్ధించింది. కానీ హైదరాబాద్ సంస్థానం మాత్రం నిజాం ఆధిపత్యంలోనే వుంది. ఆంగ్లేయులు భారత దేశానికి స్వాతంత్ర్యం ప్రకటిస్తూ భారతదేశాన్ని పాకిస్తాన్, ఇండియా అని రెండు భాగాలుగా చేసి స్వదేశీ సంస్థానాలకు స్వయం నిర్ణయాధికారాన్ని దత్తత చేసి వెళ్ళారు. స్వదేశీ సంస్థాన రాజులు అవసరమనుకుంటే తమ సంస్థానాలను భౌగోళిక పరిస్థితుల్ని అనుసరించి ఇండియాలోనైనా, కాకపోతే పాకిస్తాన్‌లోనైనా కలుపుకోవచ్చు. లేకపోతే స్వతంత్రంగానైనా ఉండవచ్చునని ప్రకటించారు. బ్రిటిష్‌వారు ఇచ్చిన ఈ అధికారాన్ని వినియోగించుకొని నిజాం స్వతంత్రంగా ఉండడానికి నిశ్చయించుకున్నాడు. కానీ స్టేట్ కాంగ్రెసువారు, కమ్యూనిష్టులు బాధ్యతాయుత ప్రభుత్వ స్థాపనకు, హైదరాబాద్ సంస్థానాన్ని ఇండియన్ యూనియన్ లీగులో కలపటానికి నిజాంకు వ్యతిరేకంగా తమ పోరాటాన్ని ఉధృతం చేశారు. ఈ ఉధృతిలో భాగంగా సెప్టెంబర్ 2 నాడు మరట్వాడా, కర్ణాటక, తెలంగాణ ప్రాంతాల్లో చాలా మంది యువకులు, కాంగ్రెసువారూ జాతీయ పతాకాలను ఎగురవేశారు.

హనుమకొండలో ఏనుగులగడ్డ దగ్గర జరిగిన పతాకావిష్కరణకు హాజరయ్యాడు కాళోజీ. ఆయనే జండా ఎగురవేశాడని దొంగ సాక్ష్యాన్ని పుట్టించి పోలీసు అధికారులు ఆయనను అరెస్టు చేసి వరంగల్ జైల్లో నిర్బంధించారు. ఐదువందల మంది ఖైదీలకే పరిమితమైన వరంగల్ జైలు ఉద్యమం తీవ్రతరం కావడంతో పదహారు వందల మంది నిర్బంధితులతో కిటకిటలాడి పోయింది. జైల్లో ఉన్న ఈ ఖైదీల పరిస్థితిని చూసి కాళోజీ ఆందోళన ప్రకటించాడు. దానివల్ల పరిస్థితి కొంత మెరుగుపడింది. ఈ సమయంలోనే గాంధీజీ హత్య వార్త దావానంలా సోకింది. జైలు అధికారుల అనుమతితో ఖైదీలు సంతాప సభ పెట్టుకొన్నారు. కాళోజీ ఆ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అంటూ ప్రశ్నారూపకంగా వ్రాసిన లేఖను సురవరం ప్రతాపరెడ్డి గారికి చూపాడు. ఆయన మరునాడే గొల్కొండ పత్రికలో "ముఖ్యమంత్రి సర్ మీర్జా యిస్మాయిల్‌కు కాళోజీ వేసిన సూటైన ఘాటైన ప్రశ్నలు" అన్న శీర్షికతో ప్రచురించారు. మన బహిరంగ లేఖా సాహిత్యంలో ఈ లేఖ ఉత్తమ శ్రేణికి చెందింది. ఇది ఇంగ్లీషులో లార్డ్ చెస్టర్ ఫీల్డుకు డాక్టర్ జాన్సన్ వ్రాసిన లేఖ వంటిదని దేవులపల్లి రామానుజరావుగారు అభిప్రాయపడ్డారు.[31]

బహిష్కార శిక్ష ముగిసేనాటికి కాళోజీని మూత్రపిండాల వ్యాధి పట్టుకుంది. చికిత్సానంతరం వరంగల్ చేరుకున్నాడు. విశ్రాంతికోసం పి.వి.[32]తో కలిసి మహాబలేశ్వరం వెళ్ళాడు. అది 1947 జూన్ 3. సాయంత్రం ఆకాశవాణి వార్తల్లో బ్రిటిష్‌వారు భారతదేశానికి స్వాతంత్ర మిచ్చి వెళ్ళిపోవడానికి ఒప్పుకున్నట్లుగా ప్రకటింపబడింది. సంతోషంతో సహచరులు తిరుగు ప్రయాణం చేస్తూ బొంబాయిలో ఆగినపుడు 'పృథ్వీరాజ్ నాటకసమాజం' వారు ప్రదర్శించిన 'దివార్' అనే నాటకాన్ని చూశారు.[33] అది కాళోజీని కదిలించింది. మత సామరస్యానికి వాళ్ళు చేస్తున్న కృషిని అభినందించాడు. నాటకం చివర నిర్వాహకులు పట్టిన జోలెలో మొత్తం పర్సునే వేశాడు. మిత్రులిద్దరు మర్నాడు హైద్రాబాద్ చేరుకున్నారు.

---

31. "యాభై సంవత్సరాల జ్ఞాపకాలు" పుట - 46.
32. పి. వి. నర్సింహారావు గారు వరంగల్లు వాస్తవ్యులు. మేధావి, బహుభాషజ్ఞుడు. ప్రస్తుతం కేంద్ర క్యాబినెట్ మంత్రిగా పని చేస్తున్నారు.
33. "హిందూ ముస్లిం మత ఘర్షణల్లో క్షతగాత్రులైనవారికి ఆర్థికంగా సహాయపడి మతసామరస్యాన్ని సాధించడం "పృథ్వీరాజ్ నాటక సమాజం" లక్ష్యం. దాని యజమాని రాజ్‌కపూర్. దీంట్లో దర్శకుడుగా సుబ్బారపు సత్యనారాయణ పనిచేసేనాడు. అతడు కాళోజీకి ఆప్తమిత్రుడు".

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మూడోసారి జైల్లో :

భారత దేశానికి 1947 ఆగస్టు 15 న స్వాతంత్ర్యం సిద్ధించింది. కానీ హైదరాబాద్ సంస్థానం మాత్రం నిజాం ఆధిపత్యంలోనే వుంది. ఆంగ్లేయులు భారత దేశానికి స్వాతంత్ర్యం ప్రకటిస్తూ భారతదేశాన్ని పాకిస్తాన్, ఇండియా అని రెండు భాగాలుగా చేసి స్వదేశీ సంస్థానాలకు స్వయం నిర్ణయాధికారాన్ని దత్తతచేసి వెళ్ళారు. స్వదేశీ సంస్థాన రాజులు అవసరమనుకుంటే తమ సంస్థానాలను భౌగోళిక పరిస్థితుల్ని అనుసరించి ఇండియాలోనైనా, కాకపోతే పాకిస్తాన్‌లోనైనా కలుపుకోవచ్చు. లేకపోతే స్వతంత్రంగానైనా ఉండవచ్చునని ప్రకటించారు. బ్రిటిష్‌వారు ఇచ్చిన ఈ అధికారాన్ని వినియోగించుకొని నిజాం స్వతంత్రంగా ఉండడానికి నిశ్చయించుకున్నాడు. కానీ స్టేట్ కాంగ్రెసువారు, కమ్యూనిష్టులు బాధ్యతాయుత ప్రభుత్వ స్థాపనకు, హైద్రాబాద్ సంస్థానాన్ని ఇండియన్ యూనియన్ లీగులో కలపటానికి నిజాంకు వ్యతిరేకంగా తమ పోరాటాన్ని ఉధృతం చేశారు. ఈ ఉధృతిలో భాగంగా సెప్టంబర్ 2 నాడు మరట్వాడా, కర్ణాటక, తెలంగాణ ప్రాంతాల్లో చాలా మంది యువకులు, కాంగ్రెసువారూ జాతీయ పతాకాలను ఎగురవేశారు.

హనుమకొండలో ఏనుగులగడ్డ దగ్గర జరిగిన పతాకావిష్కరణకు హాజరయ్యాడు కాళోజీ. ఆయనే జండా ఎగురవేశాడని దొంగ సాక్ష్యాన్ని పుట్టించి పోలీసు అధికారులు ఆయనను అరెస్టు చేసి వరంగల్ జైల్లో నిర్బంధించారు. ఐదువందల మంది ఖైదీలకే పరిమితమైన వరంగల్ జైలు ఉద్యమం తీవ్రతరం కావడంతో పదహారు వందల మంది నిర్బంధితులతో కిటకిటలాడి పోయింది. జైల్లో ఉన్న ఈ ఖైదీల పరిస్థితిని చూసి కాళోజీ ఆందోళన ప్రకటించాడు. దానివల్ల పరిస్థితి కొంత మెరుగుపడింది. ఈ సమయంలోనే గాంధీజీ హత్య వార్త దావానంలా సోకింది. జైలు అధికారుల అనుమతితో ఖైదీలు సంతాప సభ పెట్టుకొన్నారు. కాళోజీ ఆ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సభలో ఉపన్యసిస్తూ "రాక్షసత్వం మూర్తీభవించిన మనుపశువు చేసిన అకృత్యంగా" ఆ హత్యను పేర్కొన్నాడు.

తెలంగాణా విముక్తికోసం కవి సింహమై గర్జించిన దాశరథిని కూడా ఆ జైల్లోనే నిర్బంధించారు. జైలు ఆహారంతో దాశరథి ఆరోగ్యం క్షీణించి వుంది. జైల్లో అనారోగ్యంతో బాధపడుతున్న వాళ్ళకు ప్రత్యేక చికిత్సకోసం కాళోజీ ఎంతో కృషి చేశాడు.[34] తొమ్మిది నెలల జైలు

34. "1948 లో జైల్లో ఉండగా నిర్బంధితులకు తెలంగాణా ప్రాంతం ఆహారం పెట్టాలని నేను సత్యాగ్రహం ప్రారంభించాను. ఇదేదో నాయకుణ్ణి కావడానికి నేను వేసిన ఎత్తు అని కొందరు భావించారు. నిజానికి జైల్లో యిచ్చే రొట్టె వల్ల చాలామందికి విరేచనాలు ప్రారంభమైనవి. అందువల్ల అన్నం పెట్టాలని నిరశన వ్రతం ప్రారంభించాను. ఇది సాధించాలంటే సామూహికబలం అవసరం కదా! విషయం అర్థం చేయించగలననే నమ్మకం నాకైతే ఉన్నదిగానీ ఏం చేయాలో తోచలేదు. ఈ సంగతి కాళోజీకి తెలిసింది. వారం దాటింది. నా ఆరోగ్యం గురించిన ఆవేదన ఆయనకు ఎక్కువైంది. "వాడు వీరశైవుడు. వాళ్ళు నారసాలు గ్రుచ్చుకుంటారు. వాడు చస్తాడు-ఏదో చేయాలి" అంటూ ప్రచారం లేవదీశాడు. డా॥ హనుమంతరావు మాకు జైలు డాక్టరు. ఆయనను నిదురపో నివ్వలేదు కాళోజీ. ఒక రోజు డాక్టరుగారు నావద్దకువచ్చి కాళోజీ నీకేమౌతారు నీ నిరాహార దీక్ష బాధతోనే ఆయన కృంగిపోయేటట్టు ఉన్నాడు అని అన్నారు. నేను నిశ్చేష్టుడనయ్యాను. ఏం చెప్పాలో నాకు తోచలేదు. ఏమీ చేయలేదు. ఆయన బాధే ఖైదీలందర్నీ ఒక్క రాత్రిమీదికి తెచ్చింది. జైలంతా సమిష్టి నిరశన వ్రతానికి పూనుకున్నారు. నా కోర్కెను మన్నించినట్టుగా అంతరంగిక కార్యదర్శినుండి ఆదేశం వచ్చింది. త్యాగం, మరే ఇతర సిద్ధాంతం చేయలేని పనిని కాళోజీ కన్నీరు, సానుభూతి చేయగలిగింది.

కాళోజీ షష్ఠిపూర్తి అభినందన సంచిక - పుటలు - 76 : 77

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జీవితం తర్వాత కాళోజీ కేసు విచారణకు వచ్చింది. కాళోజీయే జెండా ఎగురవేశాడని ఓ దుకాణాదారు అబద్ధపు సాక్ష్యమిచ్చాడు. కాళోజీ దానిని ఖండించాడు. "మిత్రత్వానికైనా, శతృత్వానికైనా మనిషికి పరిచయ ముండాలె. నేను ఆ మనిషిని ఎరుగను. మరి ఆయన నా విషయమై ఎందుకు అలా చెబుతున్నాడో నాకు తెలియదు" అని సమాధానమిచ్చాడు. ఆ సమాధానంతో తృప్తిపడని జడ్జి ఏడాదిన్నర శిక్ష విధించాడు. ఈసారి జైలు జీవితం ఒంటరితనంతో కాక మిత్రుల మధ్య ఉత్సాహంగా గడిచింది.[35] రచనా వ్యాసంగం చేశాడు. మహారాష్ట్ర రచయిత సానె గురూజీ "భారతీయ సంస్కృతి"నీ, ఎన్ సి. ఫడ్కేగారి "సౌండ్ అండ్ ఫోమ్"ను, "అంజలి" నవలగాను, "థాట్స్ ఆఫ్ మార్కస్ అరేలియస్" అనే ఇంగ్లీషు పుస్తకాన్నీ, "వినోబాబాకే విచార్" అనే హిందీ పుస్తకాలను తెలుగులోకి అనువాదం చేశాడు. కానీ ఇవన్నీ ఇప్పుడు మృగ్యం.

ఒకరోజు సాయంత్రం ఆహార విషయమై ఓ కమ్యూనిష్టుకు జైలు జవానుకు మధ్య ఘర్షణ చెలరేగింది. కాళోజీ బ్యారెక్‌లో వున్న మిత్రులంతా ఘర్షణ చోటికి వెళ్ళారు. కాళోజీ మాత్రం ఒంటరిగా చిరు దీపం ముందు ఉండిపోయాడు. జైలు గోడపై పహారా డ్యూటీలో వున్న సాయుధరక్షకులు ఘర్షణ విషయమై ముచ్చటించుకుంటున్నారు. "దొంగ కొడుకులకు చాయలో చక్కర సరిపోవడంలేదట, రొట్టెలు బాగా లేవట" అంటూ నానా దుర్భాషలాడుతున్నారు. ఇంతలో ఒక జవాను "ఎవరు కనబడడంలేదురా, కనబడితే కాల్చిపారేద్దునుగదా" అన్నాడు. ఈ మాట

35. "జైల్లో కాళోజీ మిత్రులు :- జమలాపురం కేశవరావు, హీరాలాల్ మోరియా, పాల్వంచకు చెందిన రామారావు, సి. వెంగళరావు, గుంటూరు వకీలు నారాయణరావు, మానుకోట వకీలు అప్పి రాజయ్య మొదలైన వారు."

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చెవిలో పడింది కాళోజీకి. అగ్నికి ఆజ్యం తోడైంది. కాళోజీ లాంతరును పెద్దగా చేసుకొని పోలీసుల దగ్గరికి వెళ్ళాడు. "వందేమాతరం" అంటూ బిగ్గరగా నినాదమిస్తూ "దమ్ముంటే కాల్వండిరా! కాల్వండి" అని తన ఛాతిని చూపిస్తూ అన్నాడు.[36]

అటు ఘర్షణ సద్దుమణిగిన తర్వాత జమలాపురం కేశవరావు తదితర మిత్రులు వచ్చి కాళోజీని సమాధాన పర్చారు. ముందువెనుక లాలోచించకుండ ముందుకురకడం మంచిది కాదన్నారు. స్పందిస్తే కాళోజీ కళ్ళు కన్నీటిని వర్షిస్తాయి. ఆవేశమొస్తే ఆయన హృదయం దౌడుతీస్తుంది. ముందు వెనుకల విచారం కాళోజీకి కడుదూరం.

తరువాత కాళోజీని వరంగల్లు జైలు నుండి గుల్బర్గాకు మార్చారు. ప్రయాణంలో తప్పించుకునే అవకాశం దొరికింది కాళోజీకి. వాడీ రైల్వే

36. "1948 లో జైలులో జరిగిన ఒక సంఘటన జ్ఞాపకానికి వస్తున్నది. వరంగల్ సెంట్రల్ జైలులో మేమంతా ఖైదీలుగా ఉంటిమి. అప్పుడు బురుజు మీద ఉన్న ఒక సిపాయి రాత్రి ఎనిమిది గంటల సమయంలో మమ్మలందర్నీ ఉద్దేశించి "తుపాకి గుళ్ళతో వీళ్ళని చంపినా పాపం లేదు." అని తన అక్కసు వెళ్ళడించుకున్నాడు. తక్షణమే కండిల్ (లాంతరు) తీసుకుని బురుజుదాకా పరుగెత్తి, దీపము వానికి చూపి "ధైర్య ముంటే కాల్చవోయ్" అని అతనిని సవాలు చేసాడు. వాడెందుకో భయ పడి బురుజు గూడిలోకి జారుకున్నాడు. నిజంగా మేమంతా చాలా భయ పడ్డాము. కాళోజీ చేసిన సాహసం ఇతరులెవ్వరూ చెయ్యరు. ఆ సిపాయి ఉన్మత్తుడై కాల్చి వున్నట్లయితే పరిస్థితి ఏమై ఉండేది. ఆ ఆలోచనే కాళోజీ మనస్తత్వానికి విరుద్ధం. ఆ సమయంలో ఆ సిపాయిలో గల దుష్టత్వాన్ని సహించే ఓపిక కాళోజీకి లేదు. కాళోజీ జీవనంలో ఇదే తత్వం ప్రతి సంఘటనలోనూ కనబడుతుంది."

— కాళోజీ షష్ఠిపూర్తి అభినందన సంచిక - పుట 59.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

స్టేషన్‌లో రైలు మారుతున్నప్పుడు రద్దీ ఎక్కువగా ఉండడంతో సాయుధ గార్డులూ కాళోజీ వేర్వేరు జోగీలలో ఎక్కారు. తప్పు చేయటానికి ఇష్టపడని కాళోజీ హృదయం గుల్బర్గా స్టేషనులో సాయుధ గార్డులను వెతుక్కుంటూ చేరింది తర్వాత కాళోజీని గుల్బర్గా జైల్లో నిర్బంధించారు. ఇక్కడ కూడా మిత్రులమధ్య కాలం ఉత్సాహంగానే గడిచింది.[37] పోలీస్ యాక్షన్ ముగిసిన తర్వాత పది రోజులకు గుల్బర్గా జైలులోని ఖైదీలను విడుదల చేశారు. బయటంతా కర్ఫ్యూ. కాళోజీ మిలిట్రీ కమాండర్‌తో మాట్లాడి ఖైదీలనందర్నీ లారీల్లో గుల్బర్గా రైల్వే స్టేషన్ చేర్చటానికి సహాయపడ్డాడు. గుల్బర్గా నుండి నాంపల్లి చేరిన కాళోజీ వరంగల్లు వెళ్ళ డానికి రైలుకోసం ఎదురు చూస్తున్నాడు. ఖైదీలు విడుదలైన వార్తను, పత్రికలు కాళోజీ నారాయణరావు అని వ్రాయడానికి బదులుగా కోదాటి నారాయణరావు అని వ్రాశాయి. ఆకాశవాణి కూడ అట్లాగే ప్రసారం చేసింది. ఈ వార్తను నాంపల్లి స్టేషన్‌లో కాళోజీ మిత్రుడు వేములపల్లి భాస్కరరావు కాళోజీ దృష్టికి తీసుకరాగా "వాడెలా ప్రచురిస్తే నాకేం ? కోదాటి విడుదల కాలేదని కోదాటికి తెలుసు. నేను విడుదలయ్యానని నాకు తెలుసు. కనుక వాడెలా వ్రాసుకుంటేనాకేం" అని అన్నాడు. కోదాటి, కొమరగిరి, కాళోజీలను ఒకరిని మరొకరుగా భ్రమపడడం, వారు ముగ్గురూ కలిసి ప్రజా ఉద్యమాల్లో ఒక్కరుగా పనిచేయడం వల్ల తరుచూ ఈ పరిస్థితి ఏర్పడేది. ఇంతలో రైలు వరంగల్లు వైపు బయలు దేరింది. క్రిక్కిరిసిన జనం రైల్లో ఎక్కారు. వాళ్ళంతా ముస్లింల యిళ్ళను దోచి రజాకార్ల అకృత్యాలకు ప్రతీకారం తీర్చుకోవడానికి బయలుదేరారు. ఈ విషయం తెలుసుకున్నాడు కాళోజీ. బీబీనగర్ వద్ద రైలు ఆపి ప్లాటుఫారం మీద జనాన్ని సమావేశపర్చాడు కాళోజీ. జనాన్ని ఉద్దేశించి "మీరు ఈ రకంగా ప్రతీకారం తీర్చుకోవడం సబబు కాదనీ, గాంధీజీ ఆత్మ క్షోభి

37. గుల్బర్గా జైల్లో కాళోజీకి మిత్రులు : కర్నాటక జర్నలిస్టులు U. S. దేశాయ్, బాబురావు వర్మ, రంగారెడ్డి తదితరులు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

స్తుందని వాళ్ళందరికీ నచ్చజెప్పి వెళ్ళిపోవలసిందిగా విజ్ఞప్తి చేశాడు ఎంతోమంది జనం కాళోజీమాటకు సమ్మతి తెలిపి వెళ్ళిపోయారు. రైలును ఆపి తనకీ అవకాశాన్ని కలుగజేసినందుకు బీబీనగర్ స్టేషను మాస్టరుకు కృతజ్ఞతలు చెప్పి వరంగల్లు చేరుకున్నాడు కాళోజీ.

1948 సెప్టెంబర్‌లో నిజాం సంస్థానంపై కేంద్ర ప్రభుత్వం "పోలీసు చర్య"[38] జరుపడంతో నిజాం రాజ్యభ్రష్టుడైనాడు. ఫలితంగా

---

38. "నిజాంగారు స్వాతంత్ర్యాన్ని సంరక్షించుకొనుటకు తమకేసును U.N.O. కు 1948 ఆగష్టు మాసంలో తీసుకు వెళ్ళిరి. మోయిన్ నవాజ్ జంగ్ గారి ఆధ్వర్యంలో ఒక ప్రతినిధి వర్గము ఈ సందర్భమున U. N. O. కు వెళ్ళింది. ఈ విధంగా నిజాంగారు భారత ప్రభుత్వముతో తెగతెంపులు చేసుకొనుటకు సంపూర్ణముగా ప్రయత్నించి చేసుకొన్న తాత్కాలిక ఒడంబడికను ఉల్లంఘించడమే గాక దేశసమగ్రతకు భంగం, వాటిల్లు చర్యలకు పూనుకోవడం. భారత ప్రభుత్వానికి తెలియకుండా పాకిస్తాన్‌కు 20 కోట్ల రూపాయిల అప్పు ఇవ్వడం ఇండియన్ యూనియన్ గ్రామాలమీద రజాకార్ల దాడి, రాష్ట్రం వెలుపలి ముస్లింలను, కాందిశీకులను పేరుతో తీసుకొని వచ్చి రాష్ట్రముఖ్యకేంద్రాలలో పునరావాసం చేయించడం. వారితో ముస్లిమేతరుల మీద దాడి చేయించడం, మొదలగు ప్రజా విద్రోహకరమగు చర్యలకు నిజాం పూనుకొనుటచే వారిపై "పోలీసు చర్య" (Operation polo) గైకొనుటకు భారత సైన్యములు 1948 సెప్టెంబర్ 13వ తేదీన రాష్ట్రం లోకి రాసాగెను. భారత సైన్యం రెండు భాగాలుగా చీలి ఒక భాగం విజయవాడ మీదుగా జనరల్ రాజేంద్ర సింహ్జీ అధ్వర్యమున, రెండవది బీదర్ మీదుగా మేజర్ జనరల్ జె. ఎన్. చౌదరి ఆధ్వర్యమున వచ్చుచుండెను. యూనియన్ సైన్యాన్ని మూడునాల్గు రోజులు నిజాంగారి సైన్యమురజాకార్లసహాయంతో అచ్చటచ్చట కొంతవరకు ఎదుర్కొనుట జరిగినది. నాల్గవ రోజు సెప్టెంబర్ 17వ తేదీన మొదట జె. ఎన్. చౌదరి గారు హైద్రాబాద్‌కు చేరగానే నిజాంరాజుగారు లొంగిపోయి శరణాగతులైరి. అంతటితో వారికి రాజ్యభ్రష్టత్వము ప్రాప్తించినది. ఖాసిం రజ్వీ, లాయక్ అలీగార్లు నిర్బంధంలో నుంచబడిరి. రాష్ట్రప్రజలు స్వేచ్ఛా వాయువులను పీల్చ సాగిరి." —యాభై సంవత్సరాల హైద్రాబాద్ - పుట - 389.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సెప్టెంబర్ 18 వ తేదీన స్థానిక ప్రభుత్వం ఏర్పడింది. శ్రీ జె. ఎన్. చౌదరిని మిలిట్రీ గవర్నరుగా నియమించారు. మిలిట్రీ పాలన దాదాపు రెండు సంవత్సరాలు సివిల్ పద్ధతిలో సాగింది. ఈ మిలిట్రీ పాలనలో జరిగిన అవినీతి అక్రమాలను అధిక్షేపిస్తూ కాళోజీ "లంకా పునరుద్ధరణము" అనే చక్కని కథానికను రాశాడు.

ప్రజాస్వామ్య రాజకీయాలు

భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించాక మొదటి సాధారణ ఎన్నికలు 1951-52లో జరిగాయి. ఈ ఎన్నికల్లో కాళోజీ వరంగల్ లోకసభ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసి స్వల్ప ఓట్ల తేడాతో (౯,613) ఓడిపోయాడు.[39] ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ ముఖ్యంగా కరీంనగర్, ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో ఘోర పరాజయం పొందింది. కమ్యూనిస్టుపార్టీ ఘనవిజయం సాధించింది. దీనికి ముఖ్య కారణం

39. "ఈ ఎన్నికల్లో వరంగల్లు లోకసభ నియోజక వర్గం నుండి ముగ్గురు అభ్యర్థులు పోటీ చేసారు. జాతీయ కాంగ్రెసు అభ్యర్థిగా శ్రీ కాళోజీ, కమ్యూనిష్టు పి. డి. యఫ్. అభ్యర్థిగా శ్రీ పెండ్యాల రాఘవ రావు, సోషలిస్టు పార్టీ తరఫున కార్మిక నాయకుడైన శ్రీ సోమయాజులు పోటీ చేసారు. అప్పుడు వరంగల్లు నియోజక వర్గంలో మొత్తం ఓటర్లు 3,65,451 కాగా 1,86,506 (51%) ఓటర్లు ఓట్లు వేసారు. కమ్యూనిస్టు పార్టీ నుండి పి.డి.యఫ్ అభ్యర్థిగా పోటీ చేసిన శ్రీ పెండ్యాల రాఘవరావు 77,264 ఓట్లు సంపాదించుకొని విజేత అయ్యారు. సోషలిస్టు పార్టీ అభ్యర్థి శ్రీ సోమయాజులు 35,951 ఓట్లు సంపాదించుకొని తమ ధరావత్తును నిలబెట్టుకున్నారు. కాగా జాతీయ కాంగ్రెసు అభ్యర్థి అయిన కాళోజీ 78,651 ఓట్లు సంపాదించుకొని విజయానికి చేరువలో ఓడిపోయారు" - District Politics in Andhra Pradesh 'A case study of Warangal' (Mphil thesis)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కమ్యూనిష్టుపార్టీ భూస్వామ్య జాగీర్దారీ విధానానికి వ్యతిరేకంగా ప్రజల్లో భాగమై పోరాడడం. కమ్యూనిష్టులు తమ బానిసజీవితవిధానానికి స్వస్తి చెప్పగలరనే నమ్మకం ఓటర్లలో ఏర్పడటం. మెజారిటీ దృష్ట్యా, సామాజిక పరిస్థితుల దృష్ట్యా ఆలోచించినట్లయితే కాళోజీ పార్టీ తరఫున గాక వ్యక్తిగతమైన పలుకుబడిచేతనే విజయానికి సమీపంగా ఓట్లను సంపాదించుకొన్నాడన్నది నిర్వివాదాంశం. ఇది ఎన్నికల్లో ఓటమే అయినా కాళోజీ పలుకుబడికి తిరుగులేని నిదర్శనం.

1952 లో ఏర్పడ్డ తెలంగాణా రచయితల సంఘానికి కాళోజీ ఉపాధ్యక్షుడుగాను, తర్వాత అధ్యక్షుడుగానూ పని చేశాడు. ఈ సంఘ ప్రభావ ఫలితంగా పల్లెపల్లెలో రచయితల సంఘాలు వెలిశాయి. అనేక సంవత్సరాలుగా మూగవోయిన తెలంగాణా కవిగళాలు విప్పుకున్నాయి. 1954 లో తెలంగాణా రచయితల ద్వితీయ వార్షికోత్సవసభలు జరిగాయి. కాళోజీ అధ్యక్షోపన్యాసం గావిస్తూ "రచయితలు సామాన్య పాఠకుని దృష్టిలో పెట్టుకోవా"లని నొక్కి చెప్పాడు.[40] ఈ తెలంగాణా రచయితల సంఘమే తరువాత "ఆంధ్ర రచయితల సంఘం"గా మారింది.

---

40. "రచయితలూ, పాఠకులు తెలుగుదనాన్ని శంకించడం సాహసం. వారికి అటు సంస్కృతంతోనూ, ఇటు ఇంగ్లీషుతోనూ బానిస సంబంధాలు లేవు. వారు నూటికి నూరుపాళ్ళు తెలుగువారు. అయితే ఇతర రచయితే తెలుగువాడు కాదన్నమాట. తెలుగువాడికి అక్కరకురాని, అర్థకాని, రచన ఎందుకు? ఎవరకు? సంస్కృతంలో పాండిత్యం సంపాదించుకొన్న వాడికి సంస్కృతంపై ఆధారపడిన తెలుగు పుస్తకాలు అక్కర్లేదు. ఇంగ్లీషు వచ్చిన వాడికి ఆ పాశ్చాత్య సాహిత్య ప్రతిబింబాలు పనికిరావు. వాడు నేరుగా ఆ భాషా పుస్తకాలనే చదువుకొంటాడు. పోతే మిగిలింది తెలుగు పాఠకుడు. వాడికా పుస్తకాలు అర్థంకావు. ఇది నేటి సమస్య. దీనిని మన తెలుగు రచయితలు ఆలోచించి రచనలు చేయవలసి వుందని మనవి చేస్తున్నాను." స్రవంతి-1954

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1956 లో ఢిల్లీలో జరిగిన ఆసియా రచయితల సమావేశానికి హాజరయ్యాడు కాళోజీ. శ్రీశ్రీ అధ్యక్షుడుగా, కాళోజీ కార్యదర్శిగా ఏర్పడి అక్కడికక్కడే తయారు చేసిన తెలుగు భాషా సాహిత్య నివేదికను ఆ సభకు సమర్పించారు.

1957 లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం "సాహిత్య అకాడెమి"ని ఏర్పాటు చేసింది. అందులో కాళోజీ కూడా సభ్యుడు. ప్రభుత్వం ప్రతిభగల సాహితీవేత్తలను విస్మరించి తమ అడుగులకు మడుగులొత్తే వారికి అవకాశం కల్పించిందనీ ఈ పరిస్థితికి కాళోజీ 'అంధ పరదేశ అగాధమీ' అనే కవిత ద్వారా నిరసన తెలిపాడు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పర్చిన పారిభాషిక పదకోశ నిర్మాణ సంఘంలో కాళోజీ కూడా సభ్యుడు.

1958 లో ఆంధ్రప్రదేశ్ విధాన పరిషత్తు ఏర్పడింది. దీనికి జరిగిన మొదటి ఎన్నికల్లో కాళోజీ తెలంగాణా ఉపాధ్యాయ నియోజక వర్గం నుండి ఎన్నికయ్యాడు. రెండేళ్ళు విధానపరిషత్తు సభ్యుడుగా కాళోజీ ఏ పార్టీకి చెందని స్వతంత్ర సభ్యుడిగా ప్రతిపక్షానికి, విధానపరిషత్తుకు వన్నె తెచ్చాడు. అక్కడ కూడా తన వ్యక్తిత్వపు ముద్రతోపాటు విలువైన ప్రతిపాదనలెన్నో ప్రవేశపెట్టాడు.[41]

1960 లోనూ 62 లోనూ అసెంబ్లీ నియోజకవర్గం నుండి విధాన మండలికి పోటీచేసి ఓడిపోయాడు కాళోజీ. కారణాలు అన్వేషిస్తే అధిష్టాన వర్గం తాకీదుల వ్యవహారమని తేలింది. ప్రజాస్వామ్యం పార్టీ చేతిలో బంధీ అయినందుకు కుంగిపోయాడు కాళోజీ. వేదికల నెక్కి తాకీదుల

41. కాళోజీ షష్టిపూర్తి అభినందన సంచిక - పుటలు - 63-68.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గుట్టును రట్టు చేస్తూ శక్తి మేరకు పాలకుల నియంతృత్వాన్ని తూర్పార బట్టాడు.

1966 లో జరిగిన ఎన్నికల్లో కాళోజీ కాంగ్రెసు ప్రభుత్వం అవినీతి పాలనను దుయ్యబట్టారు. కాళోజీ 'నా గొడవను' కాహళగా చేసుకొని ప్రత్యామ్నాయ ప్రభుత్వ స్థాపనకై పాటు పడవలసిందిగా ప్రబోధించాడు. ఎన్నికల ఫలితాన్ని బట్టి చూస్తే ఆయన ప్రయత్నం ఫలించలేదు. కాని ఎన్నికల అనుభవం ఆయనకు కవితా వస్తువై ప్రజాస్వామ్య వ్యవస్థ స్వభావాన్ని ప్రజలకు తెలియపరచగలిగింది.

1956 లో జరిగిన "పెద్ద మనుషుల ఒప్పందం"[42] (Gentlemen's agreement)లోని నియమాలను కాలరాచి పాలకులు తెలంగాణా

---

42. 1953 లో భాషా ప్రాతిపదికపై రాష్ట్రాలు పునర్వ్యవస్థీకరణ సంఘం ఏర్పడింది. దీనికి ఫజుల్ అలీ అధ్యక్షుడు. సర్దార్ ఫణిక్కర్, పండిత్ హృదయనాథ్ కుంజ్రు దీనిలో సభ్యులు. ఈ కమీషన్ 1955 లో తన నివేదికను సమర్పించింది. ఈ కమీషన్ తెలంగాణా వెనుకబడ్డ ప్రాంతం కాబట్టి కొంతకాలం ప్రత్యేకంగా వుండడం అవసరమని సూచించింది. తెలంగాణా ప్రత్యేకంగా వుండడంవల్ల మరింత వెనుకబడి పోతుందని కేంద్ర ప్రభుత్వం భావించి ఆంధ్ర ప్రాంతంలో తెలంగాణాను కలుపడానికి ప్రయత్నించింది. 1955 అక్టోబరు 27 న హైద్రాబాద్ రాష్ట్రముఖ్యమంత్రి డా॥ బూర్గుల రామకృష్ణారావుగారు గారు వెంటనే తెలంగాణా, ఆంధ్ర ప్రాంతం సంవిలీనం కావాలని కోరాడు. అయితే ఆయన మంత్రుల్లో ఆరుగురు విశాలాంధ్రవాదులు, కొండా వెంకటరంగారెడ్డి, చెన్నారెడ్డి ఇద్దరు ప్రత్యేక తెలంగాణాకై పట్టుబట్టారు. చివరకు ప్రత్యేక తెలంగాణావాదుల కోరిక మేరకు తెలంగాణాకు ప్రత్యేక రక్షణలు కల్పిస్తామన్న షరతులతో ఆనాటి కేంద్ర హోంమంత్రి గోవింద వల్లభ్ పంత్ సమక్షంలో ఆంధ్ర తెలంగాణా నాయకుల చారిత్మాకమైన పెద్ద మనుషుల ఒప్పందం (Gentlemen's agreement) తో ఆంధ్ర తెలంగాణా సంయోజనం జరిగింది. ఫలితంగా 1956 నవంబర్ 1 వ తేదీన హైద్రాబాద్ రాజధాని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అవతరించింది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రాంతపు మిగులు నిధులను తెలంగాణా ప్రాంతాభివృద్ధికి వినియోగించక ఆంధ్ర ప్రాంతాభివృద్ధికి వాడుతూ వచ్చారు.

ఈ విషయాన్ని తెలంగాణా ప్రాంతీయ సంఘాధ్యక్షులు చొక్కారావు బయట పెట్టాడు. ఈ విషయం తెలుసుకొన్న తెలంగాణా విద్యార్థులు ఆందోళన ప్రారంభించారు. ఖమ్మం విద్యార్థి రవీందర్ రెడ్డి సత్యాగ్రహంతో ప్రారంభమైన ఈ ఉద్యమం ప్రత్యేక తెలంగాణా ఉద్యమంగా రూపొందింది. కాళోజీ తెలంగాణా ప్రజల పురోగతికి ఇక ప్రత్యేక తెలంగాణా తప్ప వేరే మార్గం లేదని ప్రత్యేక తెలంగాణోద్యమంలో పాల్గొన్నాడు. కవితల ద్వారా, ఉపన్యాసాల ద్వారా, కరపత్రాల ద్వారా ప్రత్యేక తెలంగాణోద్యమాన్ని ప్రచారం చేశాడు. ఎంత ఆందోళన జరుగుతున్నా పాలకులు పట్టించుకోక పోవడంతో ప్రజాపతినిధిగా 1969 ఆగష్టు 14 న తెలంగాణా ఏర్పడినట్టు ప్రకటించి అరెస్టయ్యాడు.

1974 లో కాళోజీ షష్టిపూర్తి ఉత్సవాలు హైద్రాబాద్, వరంగల్, పరకాల మొదలైన ప్రాంతాల్లో వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా రెండు "షష్ఠిపూర్తి అభినందన సంచికలు" వెలువడ్డాయి. టి. బాలరాజు "వెలుగు రేఖలు" అనే కవితా సంపుటిని కాళోజీ షష్ఠిపూర్తి కానుకగా సమర్పించాడు.

1975 లో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ విధించిన అత్యైక పరిస్థితి (Emergency) అత్యాచారపర్వంగా తయారైంది. ఈ పరిస్థితికి వ్యతిరేకంగా ప్రజలు చేసే పోరాటాన్ని సమర్థించాడు కాళోజీ. "హింస తప్పనీ, ప్రతిహింస తప్పుకాదనీ" ప్రభుత్వానికి తెలియపర్చాడు. ఈ సంవత్సరంలోనే జరిగిన ప్రథమ ప్రపంచ తెలుగు మహాసభల సన్మాన సభ్యత్వాన్ని, ఆహ్వానాన్ని తిరస్కరించాడు. శ్రీశ్రీ కూడ ప్రపంచ తెలుగు మహాసభల ఆహ్వానాన్ని తిరస్కరించిన వారిలో ఒకరు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1978లో జరిగిన ఆరవ అసెంబ్లీ ఎన్నికల్లో మాజీ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావుతో ప్రతిపక్షాల కోరిక మేరకు స్వతంత్ర అభ్యర్థిగా సత్తుపల్లి నియోజకవర్గం నుండి పోటీచేసి ఓడిపోయాడు. ఆ ఎన్నికల్లో సత్తుపల్లి నియోజకవర్గం ప్రజలదృష్టిని విశేషంగా ఆకర్షించింది.[43] మహాకవి శ్రీశ్రీ కూడా కాళోజీ తరఫున ప్రచారం గావించాడు.[44] జలగం వెంగళరావు స్థానికుడు కావడం, సత్తుపల్లి నియోజక వర్గాభివృద్ధికి ఆయన పాటు పడడం, ఎన్నికల్లో ఆయన గెలిస్తే వెంగళ్రావే ముఖ్యమంత్రి అవుతాడన్న ప్రజల నమ్మకం కాళోజీ ఓటమికి ప్రధాన కారణాలయ్యాయి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కవిపండితులకు జరిపిన సన్మానాల సందర్భంగా కాళోజీని కూడా సన్మానించింది (1982). ప్రభుత్వం "తెలుగు వెలుగులకు సత్కారం" అన్న పేర కాళోజీకి కూడ సన్మానం జరిపి 'కళా సరస్వతి' అన్న బిరుదు ప్రదానం చేసింది (1984).

---

43. "ఆ ఎన్నికల్లో అందరి దృష్టీ సత్తుపల్లి పైననే పడింది. ముఖ్యమంత్రి జలగం వెంగళరావు రంగంలో వున్న సత్తుపల్లి నియోజక వర్గంలో జరుగుతున్న పోటీ ప్రజల దృష్టినేగాక దేశ విదేశీయుల దృష్టిని ఆకర్షించింది. కవిగా, రచయితగా, స్వాతంత్ర్య సమరయోధునిగా ఎంతో గతచరిత్ర గలిగిన శ్రీ కాళోజీ నారాయణరావు ఇండిపెండెంటుగా ఆయనను ఎదుర్కొనడం, కాళోజీకి జనతా, C P.M మద్దతు ఇవ్వడమే ఇందుకు ప్రధాన కారణం." ఈనాడు 23-2-1978.

44. మహాకవి శ్రీశ్రీ కాళోజీ తరఫున ప్రచారం గావిస్తూ "దేశంలో ముగ్గురు నారాయణులున్నారని ఒకరు కాంగ్రెస్ పార్టీని ధ్వంసం చేసిన జయ ప్రకాశ్ నారాయణ్, మరొకరు ఇందిరను ఓడించిన రాజ్ నారాయణ్, ఇప్పుడు ముఖ్యమంత్రిని ఓడించే అవకాశము కాళోజీ నారాయణరావుకు ఇవ్వవలసిందిదా సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేశాడు". విశాలాంధ్ర 18-2-1978.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'విశ్వసాహితీ' సంస్థ పక్షాన కాళోజీకి సన్మానం జరిగింది (1985). ప్రభుత్వంవారు మాడపాటి జయంత్యుత్సవాల సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుడుగా కాళోజీకి సన్మానం జరిపింది (1985). ఇటీవల బూర్గుల రామకృష్ణారావుగారి స్మారక అవార్డు కూడా కాళోజీకి ప్రదానం చేయబడ్డది (1988 మార్చి 13).

ప్రజా విరుద్ధంగా 1984లో రాష్ట్రంలో 'తెలుగుదేశం' ప్రభుత్వం కూలదోయబడినపుడు ప్రజా సదస్సుల్లో వేదికల నెక్కి ప్రతిఘటించాడు కాళోజీ. అదే తెలుగుదేశం ప్రభుత్వం పౌరహక్కుల స్వేచ్ఛకు భంగం కలిగిస్తూ టెర్రరిస్టు బిల్లు, పోలీసు బిల్లు ప్రవేశపెట్టమంటే మేధావులను సంఘటితపర్చి వాటిని ప్రతిఘటించాడు. ప్రజాస్వామ్యంలో ఏ వ్యక్తి అయినా నేరం చేశాడని భావించబడితే అది న్యాయస్థానంలో ఋజువుచెయ్యబడాలి. దాన్నిబట్టి శిక్ష విధించాలి. అంతేగాని అధికారంతో ఆయుధాన్ని చేతబూని నేరారోపణ చెయ్యకుండానే, నేరం ఋజువు కాకుండానే ఏదో ఒక పేరుమీద పౌరులను చంపడం ప్రజాస్వామ్యబద్ధం కాదంటాడు కాళోజీ. హింస తప్పుగానీ, ప్రతిహింస తప్పుగాదంటాడు. ఆనాడు హిరణ్యకశిపుడు ప్రహ్లాదుని హింసించడం తప్పు. ప్రతిహింస చేసిన నరసింహునిదే ఒప్పు, అన్నది కాళోజీ అభిప్రాయం.

ఈ విధంగా కాళోజీ జీవితంలోని ప్రతి సంఘటన ఆ యా ఉద్యమాల్లోని భాగంగా రూపొందింది. మానవత్వానికి కొమ్ముకాస్తూ అన్యాయం పైన కొమ్ము విసుస్తూ అనితర విశిష్టంగా సాగిన కాళోజీజీవయాత్ర ఈ శతాబ్దం ప్రథమార్ధభాగంలోని కల్లోలచరిత్ర. నిజాం నిరంకుశ పరిపాలన అంతమొంది స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా స్వీయ పాలనలోని వైరుధ్యాలను, అధికృత హింసలను నిరసిస్తూనే ఉన్నాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అభిరుచులు వేరైనా, అభిప్రాయాలు వేరైనా అన్నగారి కొండంత అండ కాళోజీకి ఇప్పటికీ ఉంది. ఆ అండయే కాళోజీ గుండె.

డెబ్బయినాలుగుసంవత్సరాల వయస్సులో వీలున్న ప్రతిసమావేశానికి హాజరై ఓ మూలన ఒదిగి కూర్చొని వినే ఈ చారిత్రక సింహం తన ఉనికిని తెలియపరుస్తూనే ఉన్నది. ప్రభుత్వ రాజకీయాల్లో, ఎన్నికల్లో పాల్గొనక పోయినా నూతనప్రజాస్వామిక భావాల పట్ల నిబద్ధతను, ప్రజల పట్ల తన బాధ్యతను పెంచుకుంటూ వస్తున్నాడు. తన ప్రత్యేక స్వభావం దృష్ట్యా ఏ పార్టీలోగానీ, సంఘంలోగానీ సభ్యుడు కాకపోయినా ప్రజా పార్టీలకు, ప్రజా సంఘాలకు మద్దతు ప్రకటిస్తూనే ఉన్నాడు. ప్రజాస్వామ్య విలువలకు, పౌరహక్కులకు భంగం కలిగినప్పుడల్లా పోరాటాల అగ్రభాగాన నిలబడి తన ప్రజ్వలిత కంఠాన్ని విప్పుతూనే ఉన్నాడు. ఇటువంటి వ్యక్తి కవిత్వాన్ని పరిశీలించే టప్పుడు ఆయన స్వభావాన్నీ, ఆనాటి పరిస్థితుల్ని సమన్వయించుకోకతప్పదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"Forwarded free of cost, and with the compliments of the Department of Education, Government of India, New Delhi".

కాళోజీ కవిత్వం

రచనలు - పరిచయం :

కాళోజీ పేరు వినగానే మొదట గుర్తు కొచ్చేది "నాగొడవ". పైకి ఇది కాళోజీ గొడవగానే కనిపించినా ప్రజలందరి గొడవగా పర్యవసిస్తుంది. "ఇది కవి గొడవగానె అనిపించినప్పటికీ చదివిన వారికి తమ గొడవగానే అర్థమౌతుంది".[1] అన్న శ్రీశ్రీ మాట జనం మాటగా స్థిరపడి పోయింది.

కాళోజీ దాదాపు 3000 దాకా కవితల్ని రాశాడు. అవి పది సంపుటాలుగా వెలువడ్డాయి.[2] వీటిలో పది అనువాద కవితలు కూడా

---

1. 'నా గొడవ' మొదటి సంపుటాన్ని ఆవిష్కరిస్తూ అలంపురం సభలో 12-1-53 న శ్రీశ్రీ చేసిన ప్రసంగ భాగం.
2. నా గొడవ తొలిసారిగా 1953 జనవరిలో అచ్చైంది. అదే సంవత్సరం డిసంబర్‌లో రెండో ముద్రణ పొందడం విశేషం. మళ్ళీ పద్నాలుగేళ్ళ తర్వాత అంటే 1967 లో మూడోసారి వెలువడింది. 1966, 67 సంవత్సరాలల్లో కాళోజీ నిరంతరం రాస్తున్న కవితలు ఆరు సంపుటాలుగా వచ్చాయి. పరాభవ వసంతం - పరాభవ గ్రీష్మం - పరాభవ వర్షం - పరాభవశరత్తు-పరాభవ హేమంతం-పరాభవ శిశిరం-1977 లో యువ భారతివారు కాళోజీ కవితా ఖండికల్ని ఏర్చి, కూర్చి "నా గొడవ" పేరుతో ఓ పుస్తకం అచ్చువేశాడు. అత్యాయిక పరిస్థితి రోజుల్ని ప్రతిబింబిస్తూ రాసిన కవితల్తో ఏలూరు సంక్రాంతి మిత్రులు నా గొడవ '1975-77'ను అచ్చువేశారు. ఇవేగాక ప్రత్యేక తెలంగాణోద్యమల నాటి ప్రతిస్పందనల్తో కూడా కాళోజీకవితలు వెలువడ్డాయి. 194౽ లో భారతీయ నావికులు జరిపిన తిరుగుబాటును ప్రతిఫలింపజేస్తూ "పార్థివ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉన్నాయి.[3] అన్నట్లు కాళోజీ కథానికలు కూడా రచించినాడు.[4] ఇంగ్లీషు, మరాఠీ, భాషల్లోని కథానికలకు అనువాదాలు చేశాడు.[5] మరాఠీ సాహిత్యాన్ని గురించి, సాహిత్యానికి - జీవితానికి సంబంధించి మౌలిక మైన వ్యాసాలు ప్రకటించాడు.[6] కాళోజీ అప్పుడప్పుడు పుస్తకాలకు

వ్యయం" కవితా సంకలనం వెలువడింది. 1963 లో భారత్ - చైనా యుద్ధాన్ని ప్రతిఫలింపజేస్తూ జయం భారతదేశానిదే అంటూ "తుది విజయం-మనది నిజం" అనే కవితా సంకలనం కూడా వచ్చింది.

3. కాళోజీ అనువాద కవితలు-1. అశ్రువులు-సానే గురూజీ మరాఠీ కవితకు అనువాదం 2. పురిటి పాప-బెంగాలీ కవితకు అనువాదం, 3. కలం - కత్తి హరీంద్రనాథ్ ఛటోపాధ్యాయ ఇంగ్లీషు కవితకు అనువాదం. 4. అవారా కుక్కలు - ఫైజ్ అహమ్మద్ ఫైజ్ వ్రాసిన ఉర్దూ కవితకు అనువాదం 5. తెరచాటు బాగోతం - రఘునందన సహాయ్ (ఫిరాఖ్) వ్రాసిన ఉర్దూ కవితకు అనువాదం 6. నెత్తురు వరద-ఫైజ్ అహమ్మద్ ఫైజ్ వ్రాసిన ఉర్దూ కవితకు అనువాదం. 7. సంభాషణ-రోమారోలాంగ్ ఇంగ్లీషులో వ్రాసిన "జీన్‌క్రిస్టోఫ్" నవలలో 'గ్రాండ్‌డ్యూక్'కు 'క్రిస్టోఫ్'కు మధ్య జరిగిన సంభాషణను అనుకరిస్తూ వ్రాసిన గేయం.

4. కథానికలు
   1. విభూతి (లేక) ఫేస్ పౌడర్ - 1940.
   2. మనమే నయం - 1940.
   3. లంకా పునరుద్ధరణం - 1948.

5. కథానువాదాలు
   1. 'అపోహ' - ఇంగ్లీషు కథానికకు అనువాదం.
   2. జాజీతీగ - ఆచార్య గోరేగారి మహారాష్ట్ర కథానికకు అనువాదం.

6. వ్యాసాలు
   1. మహారాష్ట్రలో జనపద సాహిత్యం (స్రవంతి 1955).
   2. భారతీయ సాహిత్యాలు - మరాఠీ స్రవంతి - 1955.
   3. సమాజ పూర్వరంగాలలోకి కవి ప్రవేశం - జనధర్మ 12 వ సంపుటం.
   4. జీవితం - సాహిత్యం - రచన - 1970.
   5. మాడపాటి తాతయ్య. మాడపాటి శతజయంతి సంచిక - 1985.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వ్రాసిన పీఠికలు ఆయన బుద్ధి నైశిత్యానికి నికషోపలంగా ఉన్నాయి.[7] అంతేగాక కాళోజీ బ్రెయిల్స్ ఫర్డు 1931 లో వ్రాసిన "రెబెల్ ఇండియా"ను "నా భారతదేశ యాత్రగా" 1941 లో అనువదించాడు. ఖలీల్ జీబ్రాన్ 'ప్రాఫెట్'కు 1968 లో కాళోజీ "జీవనగీత" పేరుతో చేసిన అనువాదం ఎంతో ప్రసిద్ధికెక్కింది. విలువైన కొన్ని అనువాద గ్రంథాలు ఇప్పటివరకూ అలభ్యంగా ఉన్నాయి.[8].

కాళోజీ చిన్నప్పుడు మడికొండలో తండ్రిగారివద్ద, వానమామలై వెంకటాచార్యుల వద్ద చదువుకున్నాడు. అంతేగాక, సుప్రసిద్ధ కవీ, పండితుడూ అయిన పల్లా దుర్గయ్యగారు, ప్రఖ్యాత కవి అయిన వానమామలై వరదాచార్యులవారు సహాధ్యాయులు కావడంవల్ల కాళోజీకి కొంత

---

7. పీఠికలు
   1. ఆత్మవేదన గురించి నా గొడవ - 1957. (పొట్లపల్లి రామారావు ఆత్మ వేదనకు).
   2. అభిప్రాయం - 1962 (చిట్టిమల్లె శంకరయ్య వ్రాసిన ముత్యాల సరాలు - మహాకవి గురజాడ అన్న గ్రంథానికి),
   3. ఆళ్వార్ - 1965 (వట్టి కోట ఆళ్వారు స్వామిగారు వ్రాసిన "గంగు" నవలకు).
   4. ఘుమ ఘుమ - 1966 కల్వల మనోహరరావు వ్రాసిన "క్షణం పూసిన పూవు" అనే కథకు.
   5. స్వాగతం - 1975 (టి. బాలరాజుగారి "వెలుగు రేఖలు" అనే కవితా సంపుటికి ఇది కాళోజీ షష్ఠిపూర్తి కానుకగా సమర్పించబడింది).

8. మహారాష్ట్ర రచయిత 'సానె గురూజీ' భారతీయ సంస్కృతిని. ఏ. సి. ఫడ్కేగారి 'అంజలి' నవలను, "థాట్స్ - ఆఫ్ మార్కస్ అరేలియస్" అనే ఆంగ్ల గ్రంథాన్ని 'వినోబా బాకేవిచార్' అనే హిందీ రచనలను కాళోజీ తెలుగులోకి అనువదించాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సాహిత్య వాతావరణం ఏర్పడింది. తరువాతి కాలంలో అనేక మంది కవిపండితులతో సాన్నిహిత్యం ఏర్పడింది. దానికి తోడు తెలుగు, ఉర్దూ, మరాఠీ భాషలతో పరిచయం ఉండటంవల్ల ఆయా భాషల పత్రికలను అనవరతంగా చదువసాగాడు. సంఘటనల పట్ల ఆవేశం కల్గినప్పుడల్లా చిట్టి, పొట్టి కథానికలను, కవితలను అల్లసాగాడు. దీనికి తోడు కాళోజీ మేనమామ గారైన పండిత సర్దేవ్‌శాస్త్రిగారితో కలిసి ఆర్యసమాజ కార్యక్రమాల్లో పాల్గొనడంవల్ల ప్రజాజీవన దుస్థితిని, నిజాం నిరంకుశ పాలనను అవగతం చేసుకొన్నాడు. నిజాం పాలనలో పౌరహక్కుల కోసం ఆంధ్ర మహాసభ చేపట్టే కార్యకలాపాల్లో చురుకైన కార్యకర్తగా పాల్గొన్నాడు. భారత స్వాతంత్ర్య సముపార్జన కోసం గాంధీగారు అభివృద్ధి చేసిన ఆలోచనా విధానం ఆయనకు నచ్చింది. ఆ విధంగా సాహిత్యాభిరుచికి సామాజికావగాహన తోడైంది.

1931 ప్రాంతంలో కాళోజీకి గార్లపాటి రాఘవరెడ్డిగారితో కల్గిన సాహచర్యంవల్ల కవితారచనకు ప్రేరణ కల్గింది. రాఘవరెడ్డిగారే కవితా రచనకు సంబంధించిన యతి, ప్రాసల ప్రయోగ విధానాల్ని గూర్చి మాత్రా, ఛందస్సుల నడకలను గూర్చి నేర్పాడు. నిరంతర అభ్యాసంతో తన కవితా రచనకు ఒరవడి దిద్దుకొన్నాడు కాళోజీ. ఆనందమో, ఆవేదనో కలిగినప్పుడల్లా వచ్చిన భావాలను కవితా రూపంలో వ్యక్తం చేశాడు.[9] కవిగా కీర్తి గడించుకోవాలన్న కండూతి

---

9. ఆనందమో, ఆవేదనో కల్గినప్పుడు వచ్చిన భావాన్ని వెలిబుచ్చడం జరిగింది. అది ఇతరులకు కాకున్నా, వెలిబుచ్చిన వానికి బాగానచ్చింది. ఇతరులకు కూడా నచ్చితే విశేషం. ఈ విశేషధర్మం కైతకు మాత్రం ఆధారం కాదు. దానికి మూలం..................అందుకే శక్తిని బట్టి సాక్షాత్కారం, బావానుగుణ్యం రూపం.
(1953లో వెలువడ్డ "నాగొడవ" మొదటి ముద్రణకు కాళోజీ పీఠిక నుండి).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కాళోజీకి లేదు. సమకాలీన రాజకీయ వ్యవస్థ పట్ల ప్రజలను చైతన్య వంతం చేయడానికి తాను చేసే ఉపన్యాసాలకంటే కవితలే శక్తివంతంగా ఉపయోగపడతాయని, కవిత్వానికి ఉండే చైతన్యశక్తిని గుర్తించి కవితా రచన సాగించాడు. ప్రజలను కదిలించడానికి తన కవితలను భావస్ఫోర కంగా, జనాకర్షణీయంగా చదివాడు. ఆ రకంగా జనచైతన్య ప్రయోజ నాన్ని ఈడేర్చే ఉపన్యాసానికి ప్రత్యామ్నాయంగా కవితా రచనను తీర్చి దిద్దుకున్నాడు. కవి సమ్మేళనాలను అందుకే వాడుకున్నాడు కాళోజీ.

నిజాం నిరంకుశ పరిపాలనకు ప్రజలు విసిగి, బ్రతుకు చితికి ఎదురుతిరుగుతున్న రోజుల్లో కాళోజీ కవిగా 'నా గొడవ'ను ప్రకటిస్తూ తలెత్తాడు. ఆనాటి సంఘర్షణాత్మకమైన సంక్లిష్ట తెలంగాణా సామాజిక జీవితంలో భాగంగా ఉంటూ పౌరహక్కులకు ఏ స్థాయిలో భంగం కలిగినా ప్రతిఘటించ సాగాడు. బాధితులను చూచి సున్నిత మానవీయ హృదయంతో కన్నీరు కారుస్తూ చలించిపో సాగాడు. ఆ చలనతరంగాలే కవితలుగా రూపుదిద్దుకున్నాయి. ఆ ఆవేదన ఆయన కవితాత్మయై జీవిత మంతా ఒక కవిత్వోద్యమం అయ్యింది. కాబట్టే కాళోజీ కవితకు ప్రజా హృదయ పీఠిక లభించిందంటాడు దాశరథి.[10] కాళోజీ 'నా గొడవ'ను గూర్చి నడుస్తున్న చరితకు 'Running C mmentray' అన్నాడు.[11] నిజమే, కాళోజీ కవిత్వం సమకాలీన సామాజిక చరిత్రకు గచ్ఛద్వ్యా ఖ్యానం. అందుకే కాళోజీ కవితను గూర్చి డా॥ ముకురాల రామిరెడ్డిగారు "కాళోజీ చెబుతూవస్తున్న కథ కాలం ప్రసవిస్తున్న వ్యథ" అంటాడు.[12]

---

10. 1967లో వెలువడ్డ "నాగొడవ" మొదటి సంపుటం మూడో ముద్రణకు దాశరథి వ్రాసిన పీఠిక.
11. కాళోజీతో ముఖాముఖి.
12. కాళోజీ షష్ఠిపూర్తి అభినందన సంచిక (హైద్రాబాద్) లో 'ప్రజాస్వామ్య కవి' అనే డా॥ ముకురాల రామిరెడ్డి గారి వ్యాసం. పుట.... 14.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కవితాదృక్పథం :

ఏ కవి అయినా తన కవిత్వం గురించి ఎక్కడో అక్కడ, ఏదో రూపంలో చెప్పుకోవడం కనిపిస్తుంది. అవి కవిత్వంపైన అతని అభిప్రాయాల్ని, కవిత్వంద్వారా అతడు ఆశించే ప్రయోజనాన్ని, ధ్యేయాన్ని వ్యక్తపరుస్తాయి. కాళోజీ కూడా తన కవిత్వాంశములను, సారస్వత ధ్యేయాలను కొన్ని కవితల్లో వ్యక్తం చేశాడు. కాళోజీ కవితల్ని పరిశీలించడానికి ఈ అభిప్రాయాలు తప్పకుండా తోడ్పడతాయి.

కాళోజీ తన కవితా స్వభావాన్ని గురించి 'నా గొడవ' అనే కవితలో స్పష్టంగా చెప్పాడు. 'గొడవ'కు ఆపద, దుఃఖం, బాధ, పీడ, అల్లరి అనే అర్థాలున్నాయి.[13] ఇవన్నీ సమాజంలో ఉన్నాయి. నిత్యజీవిత సత్యాలతో, జనచైతన్యంతో, డొంకతిరుగుళ్ళు ముసుగులూ లేకుండా రాజీపడక సాగే ప్రవాహం 'నా గొడవ'. ఇది కాళోజీ కవితా నైసర్గిక రీతి. కాళోజీ కవిత్వం పైకి గొడవగానే కనిపిస్తుంది. నిజానికది అందరి వెత. సాహసం దాని జీవగుణం. కోమలంగా ఉండాలనే పట్టుదల ఏమీ లేదు. స్వపరభేదం లేకుండా సమభావంతో ఉవ్వెత్తున ఉబికివచ్చేది. కాళోజీ గొడవకు శ్రోతను ఆకర్షించే శక్తి ఉన్నది. తన కవిత్వంలోని గుణాలను, దాన్ని చూడవలసిన దృష్టిని కాళోజీ చెప్పక చెప్తున్నాడు.

"నా గొడవనునది
కాళోజీ అనునది
నా గొడవనునది
వాగుడు అనిపించునది
వాస్తవముగ వాగుడిది

13. శ్రీ సూర్యారాయాంధ్ర నిఘంటువు-ద్వితీయ సంపుటం - పుట 716.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

... ...
కాలమునకే కాదు మహా
కాలునకును ఏనాడును
'జీ' అనని 'కలేజా'తో
కాళోజీ అనునది
నా గొడవనునది
'నఖరాలు' లేనట్టిది
నాజూకుది కానట్టిది
నా గొడవనునది
అక్షరాల జీవనది
నానా భావన నది
నీనా భావన లేనిది
మన భావన నది
సమ భావన నది
సమ రసభావన నది
ఎదచించుక పారునది
ఎదలందున చేరునది
ఎందరాగబట్టినను
ఎక్కి ఎక్కి వచ్చునది
ప్రతి ఒక్కడు ఓపలేక
లోలోపల ఏడ్చునది
... ...
నా గొడవ అనునది
కాళోజీ అనునది"[14]

14. పరాభవవర్షం - - పేజీలు 1, 2, 3.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కవిత్వం పట్ల కాళోజీకి నిశ్చితాభిప్రాయాలున్నాయి. కవి అయిన వాడికి ఛందశ్శాస్త్రం క్షుణ్ణంగా తెలియాలనీ, వ్యాకరణంలో దొక్కశుద్ధి ఉండాలనీ పండితలోకం భావిస్తుంది. కవిత్వానికి మూలధాతువు భావనా శక్తి లేదా భావావేశం. దీని తర్వాతే మిగిలినవన్నీ. కవి సృష్టిని వ్యాకరించాలి వ్యాకరణం. ప్రయోగశరణంగా ఉండాలి వ్యాకరణం. అది శాసనం కాదు. అనుభవంలోంచి, జీవితంలోంచి పుట్టిన ప్రయోగాలే కాళోజీకి ఇష్టం. వాటిని కవిత్వ ద్రవ్యాల కొలమానాల్తో (అలంకారాలు, యతులు, ప్రాసలు, యాసలు, శ్లేషలు) కొలవరాదంటాడు. అట్లా కొలచే వాళ్ళను విసుక్కుంటాడు.

"వ్యాకరణ సూత్రాలు పెట్టితే భట్టి
కాదెప్పుడు కైతపాకం గట్టి
"అప్పుడప్పుడు వేమన్నదే అయినది
మీ అప్పకవీయం, కౌముది
సరస్వతీ భక్తుల్లారా!
బ్రహ్మనే వెక్కిరిస్తారా!"[15]

కవిత్వం స్వార్థపరత్వానికీ, ధన సంపాదనకీ, పాండిత్యం ప్రదర్శనకీ సాధనం కారాదు. అంతే కాకుండా కాళోజీ కవిత్వమనేది ఎదమెదడుల కలయికతో బుద్ధి హృదయాల సంగమంతో జనించాలంటాడు. అటువంటి కవిత మాత్రమే కలకాలం నిలబడుతుం దంటాడు.

"ఎద మెదడుల కలయికతో
పదం పదం ఖదం త్రొక్క
ఆవేశం, ఆలోచన

15. నా గొడవ మొదటి సంపుటం - పేజీ - 48

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అద్వైత స్థాయి వెలయ
కై తేర్పడు, కలివెలువడు
కలకాలము భువి నిలబడు"[16]

ఆలోచన లేకుంటే జనం బ్రతుకు బండ బారుతుంది. ఆలోచన సంజీవిని వంటిది. జనానికి ఆహారం పునాదియైతే భావుకత శిఖరం, పరమావధి అంటూ కవిత్వ విశిష్టతనూ, ప్రయోజనాన్ని పేర్కొంటూ 'భావుకత' అనే కవితను రచించాడు.

"జగత్తు జనానికి, గుండెకు, నాడికి
కండకు, కంటికి
ఆహారం ఆదీ పునాది
భావుకత శిఖరం, పరమావధి"[17]

వేదనావిష్కరణమే ఉత్తమ కవిత. ఆదికవి వాల్మీకి హృదయ వేదనే శోకమై, శ్లోకంగా వెలువడింది. కవి హృదయ శబలత కవిత్వంలో రూపు కట్టాలి. అదే కవిత్వానికి గీటురాయి. హృదయ భారాన్ని వ్యక్తం చెయ్యటమే కవిత్వ ధర్మంగా భావిస్తాడు కాళోజీ.

"పదముఖముల చిత్రితమగు
ఎద బరువే అమర కవిత
రక్కసి బులుపుల తీర్చెడి
రచన కాగితాల చేటు."[18]

16. పరాభవ వర్షం - పేజీ - 9
17. పరాభవ వర్షం - పేజీ - 19
18. పరాభవ హేమంతం - పేజీ 21

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నీవు కూర్చిన మాట సూటిగ
నీవు పాడిన పాట దీటుగ
నీ వెతలు మలిచిన కతను చెప్పినదా?
నీ మనసు యెరిగిన చిక్కు విప్పినదా?"[19]

ఆవేశం వస్తుగతం కాదు. హృదయ గతం. సన్నివేశమనేది కవి హృదయావేశానికి హేతువు అవుతుంది. కాని, ఆవేశం సన్నివేశనిష్ఠం కాదు. కవి ఆవేశమే స్వీకృత వస్తువును ఉత్తేజమొనర్చి జనచైతన్యం కలిగించడమే కళ అంటాడు కాళోజీ.

"సన్నివేశానికి ఆవేశం నాస్తి
సన్నివేశానికి ఆవేశం జతచేసి
సామాజికునకు ఉత్తేజం
రేకెత్తించే గారడి కళ"[20]

కాళోజీకి కవిత్వం పట్ల కొన్ని నిర్దిష్టమైన అభిప్రాయాలున్నాయి. సాహిత్యలోకంలో చెలామణిలో ఉన్న అభిప్రాయాలతో ఆయనకు సయోధ్య లేదు. రాజీపడడు. కవులు తమ కవిత్వాన్ని పాండిత్య ప్రదర్శనకు, అవకాశవాదానికి వాడుకొంటే కాళోజీ సహించలేడు. ప్రజాచైతన్యమే రచనా పరమార్థమంటాడు. అవకాశాలకై ఆరాటపడే కవులను గబ్బిలాలతోను, యోగ్యతలేకున్నా పొగడ్తలను పొందే పాలకులను మిణుగురులతోనూ పోల్చి విమర్శిస్తాడు.

"మహాంధతలో మహాంధాలకు మహానందము
మహాంధ్రలో మహాకవులకు మంచి గడియలు

---

19. పరాభవ వర్షం - పేజీ - 19
20. నా గొడవ 1975-77 - పేజీ - 65

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

... ...
మహాంధతలో మహాంధాలకు
మిణుగురు పురుగులు మెరయు సూర్యులు
మహాంధ్రంలో మహాకవులకు
మంత్రులందరు మహాపురుషులు
... ...
మహాంధ్రంలో మహాకవులకు
మేత కనువుగ కూత మారును
రోటి కనువుగ పాట మారును
చోటు కనువుగ మాట మారును
నెలవు కనువుగ చెలిమి మారును
... ...
మహాంధ్రంలో మహాకవులకు
వ్యష్టి వైభవ 'ఇష్టి' యిష్టము
మబ్బు వెలుతురు, డబ్బు దైవము
పొగడువారలె తగినవారలు
నేతిబీరలు నీతి గురువులు"[21]

వేమన్న కూడా ఇలాగే ప్రతిస్పందించాడు. కవులకు ఆత్మాభిమానం, ఆత్మగౌరవం అవసరమని వేమన్న ఉద్బోధించాడు. అర్హతలేని అంకితాలు అమ్మకాల్తో సమానం, ఆత్మవిశ్వాసం లేక అధికారానికీ, డబ్బుకీ అమ్ముడుపోయే కవులున్నంతకాలం ఆ బోధకు విలువ వుంది.

తోటకూరకైన దొగ్గలికైనను
తవిటికైన తవిటికుడుముకైన

---

21. నా గొడవ - పరాభవ హేమంత. పుటలు-15,16.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కావ్యములను చెప్పు గండ్యాలు ఘనమైరి
విశ్వదాభిరామ వినురవేమ.[22]

రవి గాంచని చోట కవి గాంచును. అంటే కవి కళ్ళు అంత నిశితమైనవని అర్థం. కవి త్రినేత్రుడే కాదు ఒకరకంగా బహ్వాక్షికూడాను. కానీ ఇప్పటి కవులు ఏకాక్షులుగా ఉంటున్నారనీ, ఆ అక్షి ఏ పక్షాన్నీ చూడక, దాని చూపెప్పుడూ తన స్వార్థంవైపే నిలుస్తుందంటాడు కాళోజీ. ఈ విషయాన్ని కలం పాళీ ఆకారాన్ని దృష్టిలో పెట్టుకొని "కన్నొక్కటి నాలుకలు రెండు" అనే పదచిత్రాల్తో చమత్కరించాడు.

"మన కలానికి కన్నొక్కటి
కలవు నాలుకలు రెండు
పడుపు కూడు మజామెండు
గుటగుట మేసేటప్పుడు
లొటకలు వేసేటప్పుడు
ఉన్న కన్ను కూడ సున్న
జాగ్రత్త! జాగ్రత్త! అన్నా"[23]

ఇక్కడ వ్యక్తిత్వానికి తిలోదకాలిచ్చి తినే కూడును కాళన్న పోతన్నలా పడుపుకూడుతో పోల్చి నిరసించాడు.[24]

---

22. ప్రజాకవి వేమన్న - పుట-11, డా॥ ఎన్. గోపి, హైద్రాబాద్ బుక్ ట్రస్ట్.
23. పరాభవ వర్షం - పుట 48.
24. "ఇమ్మను జేశ్వరాధములకిచ్చి పురంబులు వాహనంబులున్
సొమ్ములు గొన్ని పుచ్చుకొని సొక్కి శరీరము బాసికాలుచే
సమ్మెట వాటులంబడక సమ్మతి శ్రీహరి కిచ్చి చెప్పె నీ
బమ్మెర పోతరాజొకడు భాగవతంబు జగద్ధితంబుగన్"
శ్రీ మదాంధ్ర మహాభాగవతము-ప్రథమస్కంధం-పుట 3

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కృత్రిమమైన శబ్ద చమత్కారాలకు కవితా ప్రయోజనాన్ని బలి చేసే 'పూటగడుచు' గారడీని కాళోజీ సహించలేడు. మహాకవైనా, మామూలు కవైనా మానవతాదృష్టితో కవిత్వం చెప్పాలని కాళోజీ ఆశ.

"కలం గారడీ కైతల
వల లల్లకు
మాట మాటు వైనాల
వేటాడకు
గాలాన్ని దాచెడి ఎర
గా మారకు
మహా కవివి పూట గడుచు
మాటాడకు
... ...
దేహమ్మును మరిచి పరుల
దేహి అనకు
... ...
మానవతకు రాణించెడి
మాట చెప్పు"[25]

జీవితాచరణకు కవిత్వరచనకు మధ్య ప్రత్యక్ష సంబంధం లేని రాతలను తేలికైన బాతాలుగా కొట్టి పారేస్తాడు కాళోజీ. ఇటువంటి వారే అనుభవం లేకుండా విప్లవం, క్రాంతి, శాంతి అంటూ ఫ్యాషన్ మాటలు వాడుతుంటారు.

---

25. నా గొడవ - 1975 - 77 పుట - 53

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"పరిస్థితుల సాకుతో
సత్యమైన నీ జీవిత రంగంలో
నిత్యం దాసాను దాసుడవై
నానా గడ్డి కరుస్తూ
మోచేతి గంజి గతుకుతూ
బాపూ! బాపూ! అన్నా
మావో! మావో! అన్నా
సర్వోదయ మన్నా
విప్లవ మన్నా
క్రోధం, క్రోధం అన్నా
శాంతన్నా, క్రాంతన్నా
వట్టి తాలుకన్నా
తేలికైన బాతాలు
అయ్యో రాత!
రాతకేం ఏమైనా రాయొచ్చు"[26]

కవిత్వానికి కవితా ద్రవ్యాలే కాదు (ఛందస్సు, గుణాలు, రీతులు వగైరా) దానికి జన జీవనాన్ని పాడేశక్తి ఉండాలి. పైకి కనిపించే జీవన ప్రమాణం కాదు ముఖ్యం. మౌళికంగా అది బ్రతుకై ఉండాలి. నడక మాత్రమే కాదు, దానికో లక్ష్యం ఉండాలి. సాహిత్య జీవిత సంబంధాల్ని గూర్చి, సాహిత్య ప్రయోజనాన్ని గూర్చి ఇది కాళోజీ ఉవాచ :

"నేనిప్పుడు రాస్తున్నది
గుణ గణాల్లో ఏదైనా
గేయం మాత్రం కాదు

26. నా గొడవ - 1975 - 77 పుటలు - 54, 55

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నేనిప్పుడు గడుపుతున్నది
స్థాయి పరిణామాల్లో ఏదైనా
బ్రతుకు మాత్రం కాదు
నా వర్తమాన గమనంలో
గతి సౌకర్యం ఎంతున్నా
లక్ష్యం మాత్రం లేదు.''[27]

కాళోజీ నోటిమాటల భాషను ఆదరించే ప్రజలకవే అయినా ఇప్పుడు చలామణిలో ఉన్న శిష్టవ్యావహారికం అనే మాట కాళోజీకి అంతగా నచ్చినట్టు లేదు. శిష్టత అనేది వ్యవహారానికి ఉన్నప్పుడే భాషలో శిష్టవ్యావహారికత సాధ్యమంటాడు.

"మన వ్యవహారానికి లేంది
వ్యవహారంచే భాషకెందుకంటా విశిష్టత?
నుడువుల వశిష్టుల నడవడికి లేంది
వ్యవహారించే భాషకు యాడినుంచొస్తది విశిష్టత"[28]

"కవితా వనితా లతా నిరాశ్రయో న శోభంతి" అన్నది ప్రాచీన సూక్తి. కాని, కాళోజీ మొదటిరెండింటిని వేరుగా చూశాడు. లతకు ఆశ్రయింపు సహజమైన ఆలంబనం. కవిత, వనిత తమ ప్రాపు కోసం ఇతరులను ఆశ్రయిస్తే వీటి వ్యక్తిత్వం కోల్పోవలసి వస్తుందంటాడు. కాళోజీ "తలకాయ లేని తనాన్ని" ఒప్పుకోడు.

---

27. నా గొడవ 1975 - 77 పుట - 61
28. పరాభవ శిశిరం - పుట - 15

KGR-5

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"ఆశ్రిత లత తలెత్తు
ఆశ్రయించిన వనిత తలఎత్తలేదు
ఆశ్రితమై కవిత తావెలయ
కవితల దీయు"[29]

కాళోజీ కవిత్వ ప్రయోజనం ప్రజలే. ప్రజల తరఫున వాదించే కవి వకీలు కాళోజీ. కవిత్వం మనిషి కాకుండా పోతున్న మనిషిని మనిషిగా మార్చాలన్నది ఆయన అభిప్రాయం.

"నాకున్నది కోరిక
నాగొడవ నీకురాసిన ఉత్తరంగా ఉండాలనీ
చదువరులకు కవిత్వంగా ఉండాలని
భావుకులకు మెదడుగా ఉండాలని
మేధావులకు ఎదదగా ఉండాలని
... ...
అమాయకులకు ఆపద గుర్తించేదిగా ఉండాలని
... ...
విచ్చలవిడి ఆంబోతులకు గుదిబండగా ఉండాలని
మనిషిని, మనిషిగా చేసేదిగా ఉండాలని
నాకున్నది కోరిక"[30]

కవిత్వం బండ్ల కొద్ది రాయాలనేవారి కోవకు చెందదు కాళోజీ. ఎంత చెప్పామని కాదు, ఎంత శక్తివంతంగా చెప్పామనేది ముఖ్యం. కవిత్వమనేది కదిలించేదిగా ఉండాలి. కవి కదిలి రాసినప్పుడే అది సాధ్యం. "A Single drop of ink that makes the millions think." అనే మహాకవి 'బైరన్' వాక్యాన్ని తీసుకొని కవిత్వ ప్రయోజనాన్ని గుర్తించే చక్కని గేయాన్ని వ్రాశాడు.

29. పరాభవ వర్షం - పుట-20
30. పరాభవ శిశిరం - పుటలు-10, 11

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"అక్షరరూపం దాల్చిన
ఒకే ఒక్క సిరాచుక్క
లక్ష మెదళ్ళకు కదలిక
అన్నాడు బైరన్
నిజమేనా అది?
మరి నేను ఒలకబోసిన
సిరా సీసల కొద్ది గాదు
పీపాల కొద్ది
ఏ ఒక్క మెదడు కదిలినట్టులేదు
మొదట నా మెదడులో ఉంటేగా కదలిక
మరోడ్ని కదలించ"[31]

ఈ విధంగా కాళోజీ కవిత్వాశయాలు, అభిప్రాయాలు ప్రజోన్ముఖంగా కన్పించడం కన్పిస్తుంది.

సామాజిక సత్యాలు :

కాళోజీ సమాజాన్ని అనేక కోణాల్లో అర్థం చేసుకున్నాడు. సమాజంలోని వైరుధ్యాలను, మానవస్వభావ రీతులను లోతుగా పరిశీలించి ప్రజల భాషలో శక్తిమంతంగా సూక్తులప్రాయంగా చెప్పాడు.

మార్క్స్ సమాజాన్ని ఆర్థిక ప్రాతిపదికగా రెండు వర్గాలుగా విభజిస్తే, కాళోజీ సమాజం రెండు రకాల వ్యక్తుల మధ్య వ్యవస్థీకృతమై ఉన్నదని చెప్పాడు. వారు చతురమతులు, దేబెమొగాలు. దేబెల కష్టం చతురమతులపాలిటి నైవేద్యమని, చతురుడే సమాజంలో అన్నింటా

31. నా గొడవ 1975-79 - పుట 98

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పైచేయిగా చలామణి అవుతున్నాడని శాస్త్రీయ కంఠంతో చెప్పాడు. "నిజం ఆలోచిస్తే కాళోజీ శాస్త్రజ్ఞుడు-శాస్త్రజ్ఞుడు గర్భితమైవున్న కవి."[32]

"కుటిలమతులు దేబెమొగాలు
జగతిలో రెండేరెండు రకాలు
చతురమతుల విలాసం కొరకు
దేబెల సర్వస్వం ముడిసరకు
... ...
శాస్త్రకార్లు శాసనకర్తలు
జనులకు తాళీకట్టని భర్తలు
... ...
చతురునిదే అన్నిట పైచేయి
అతడన్న పగలు కూడ రేయి."[33]

ప్రజాస్వామ్యవ్యవస్థలో కూడా 'అసామ్య' సంఘం కొనసాగుతూ సామాన్యుడే దోపిడీకి గురి చేయబడుతున్నాడంటాడు.

"ప్రజాస్వామ్యం గణరాజ్యం
చతురనాయకమ్మన్యుల భోజ్యం
... ...
పాలితులపై జరిగే శోషణ
పాలకవర్గం చేసే పోషణ
జనులకు సహింపరాని అన్యాయం
శాంతి భద్రతల కాపాడే న్యాయం"[34]

---

32. నా గొడవ ప్రథమ ముద్రణకు దాశరథి వ్రాసిన పీఠిక నుండి.
33. నా గొడవ మొదటి సంపుటం - పుట 17.
34. నా గొడవ మొదటి సంపుటం - పుట 18.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వర్గ సమాజంలో సంపద కొద్దిమంది దగ్గర కేంద్రీకృతమై ఉంటుంది. దాని ఎదుట దారిద్ర్యం మరో ప్రక్క నగ్నంగా నిలబడడం జరుగుతుంది. ఈ వైరుధ్యం నిత్యావసరాల విషయంలోనేగాదు సాంఘిక కళాదిరంగాల విషయంలోనూ కనిపిస్తుంది. ఈ వర్గ స్వభావాన్ని 'వ్యత్యాసాలు' అనే కవితలో చక్కగా విశ్లేషించాడు.

"అన్నపుదాసులు ఒకచోట
ఆకలిమంటలు ఒకచోట
... ...
కమ్మని చకిలా లొకచోట
గట్టి దౌడ లింకొక చోట
... ...
కళాప్రదర్శన మొకచోట
కళారాధకులు ఒక చోట
... ...
పెత్తనమంతింకొకచోట
సత్తువయంతింకొకచోట
అనుభవమంతా ఒక చోట
అధికారంబది ఒక చోట"[35]

కలిమిలేముల తేడాతో నడిచే ఈ లోకంలో కలవానిమాట కల్లైనా చెల్లుబాటు అవుతుంది. లేమివానిమీద లేనిలోపము నెట్టబడి అన్యాయానికి గురి చేయబడుతున్న లోకం స్థితి ఇది అంటాడు.

"కలిమిలేములచేత వెలయుగాదె లోకము
మంచి చెడ్డ జంట పేర్ల మాయలోకము

35. నా గొడవ మొదటి సంపుటం - పుట 7.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కలిమి గల్గువాని తప్పుగనక లోకము
వాని కెపుడు బ్రహ్మరథము పట్టు లోకము
పేదపైన లేని తప్పుబెట్టి లోకము
ఎచట నెత్తిగొట్టి నిల్వనీదు లోకము"[36]

అనాదిగా "సర్వేజనా స్సుఖినోభవంతు" అన్న నినాదం వినవస్తున్నా చతురమతులు ప్రపంచ సముద్రంలో ప్రజామంథరం చుట్టు పథకాల పాముల చుట్టి స్వార్థామృతసిద్ధికొరకే మథనం జరిపారంటాడు

"స్వార్థామృత సిద్ధికొరకు
ప్రపంచ సముద్రం మధ్య
ప్రజా మంథరం చుట్టు
పథకాల పాము చుట్టి
మథనం చేయుచునుందురు
అప్పుడు-ఇప్పుడు-ఎప్పుడు
ఒకే ఒక్క ప్రపంచ నినాదం
ఒక్కొక్కనిదొక్కొక్క ప్రపంచం
'సర్వేజనా స్సుఖినోభవంతు' లక్ష్యం
స్వార్థం, స్పర్థ, ఈర్ష్యలు ప్రత్యక్షం"[37]

నేటి దీపావళి వెలుగుల్లో కూడా కాళోజీ దోపిడీ వ్యవస్థను చిత్రించాడు.

"ఊరి వెలుపలనున్న పూరిగుడిసెల దూరి
లోని చీకటి బాపలేని దీపాలు

36. నా గొడవ మొదటి సంపుటం - పుట 3
37. పైదే - పుట 60

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దోచి దాచినదెంతో దుర్భాగ్యులకు జూప
ధనపూజ చేయించు ధర్మదీపాలు
రక్కసుని చావుచే రంజిల్లె జగమంచు
కోటి వెల్గులు చాటె నాటి దీపాలు
రక్కసుల బాధింప రక్షయే లేదంచు
కోటి రీతుల చెప్పు నేటి దీపాలు"[38]

సమాజంలో నీతి, న్యాయం, ధర్మం నశించి అరిషడ్వర్గమే పరిపాలన చేస్తుంటే ప్రజలు దేబెలవలె చూస్తూ 'మాదేమి పోతున్నది' అని ప్రదర్శించే నిర్లిప్త ధోరణిని నిరసించాడు.

ఎవరిదేమి పోతున్నది?
ఎవరికేమి వస్తున్నది?
పగబూనిన షడ్వర్గం
పరిపాలన చేస్తున్నది.
... ...
గుండాగిరి దాదాగిరి
కోదండము చేతబట్టి
దగాకోరు దుండగీళ్ళు
దర్జాతో ఉన్నప్పుడు
ఖలునే అధినేత, ముఠా
బలునే తమ ప్రియతముగా
మెచ్చి ఎన్ని ఏరి కోరు
ముచ్చులు హెచ్చైనప్పుడు

38. నా గొడవ మొదటి సంపుటం - పుట 10

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మానమన్నదుంటేగద
హాని భయము, భంగపాటు
కష్టారితముంటేగద
కష్టమాయెనన్న చింత.
లూటీ సొమ్మును మన
మేరేటుకు అమ్మితేమి
దొంగ నాణెమునకు బదులు
దొరికినదంతయు ధనమే ॥ఎవరిదేమి॥[39]

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏది జరిగినా అది ప్రజల సంబంధిగానే భావించాలంటాడు.

"మనకేమని అనరాదు
మనది కానిదేమున్నది
దేశము దేశీయులదే
దేశీయులమన్న మనమే"[40]

సమాజాన్ని నిశితంగా అధ్యయనం చేసిన కాళోజీ సంఘజీవి అయిన మానవుని స్వభావాన్ని కూడా లోతుగానే చూశాడు. మాంధాతల కాలంనుండి కూడా మానవ స్వభావంలో మార్పు కనిపించలేదు కాళోజీకి. నాగరికతా పరిణామక్రమంలో సామాజిక అవసరాలు మారినా మానవ స్వభావంలో చెప్పుకోదగ్గ మార్పు రాలేదంటాడు. చిత్తశుద్ధితో కూడిన మానవ వ్యవహారం నెలకొనలేదంటాడు.

39. నా గొడవ పరాభవ గ్రీష్మం - పుటలు 6, 8
40. నా గొడవ పరాభవ వర్షం - పుట 33

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"ప్రపంచ చరిత్ర సాంతము
ప్రకటించు నొక్క విషయము
మాంధాతలనాటినుండి
మార్పులేదు ఈ జగాన
... ...
శల్యరాజు సారథ్యము
కౌరవపతి కౌగిలింత
పూతనసతిపోతపాలు
కంసుమామ గారవంబు
పై మెరుగులులోమరుగులు
విషపునవ్వు వెక్కిరింత
దొంగనవ్వు దొంగేడుపు
ముసుగుల్లో గుసగుసలు"[41]
"వక్రమార్గ వర్తనల ప్రపంచము
సక్రమ బోధలు సలుపు ప్రపంచము
నీతిరహితమై నెగడు ప్రపంచము
నీతి నియమముల నేర్పు ప్రపంచము"[42]

మానవుని మనస్సు జాతి, రీతి, దేశం, వేషం మొదలైన స్వీయ భావాల సంకెళ్ళలో కుంచించుకుపోయి సాటిమనిషిని మనిషిగా గుర్తించి గౌరవించలేనంతగా కుళ్ళిపోయిందంటాడు.

"మానవుని మానవుడు మానవుని మాదిరిగా
మన్నించలేనంత మలినమైనాది

41. నా గొడవ మొదటి సంపుటం - పుట 59
42. పైదే - పుట 5

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మానవుని హృదయంబు మలినమైనాది
జాతియని రీతియని దేశమని వేషమని
విషము గ్రక్కే వింత బిసగ మారినది
మానవుని హృదయంబు మలినమైనాది"[43]
"లంచాలు మంచాలు లాంఛనాలు కంచాలు
మనిషిలోని కుళ్ళు మారురూపాలు
నేతిలోని కంపు నూనెలోని మడ్డి
కూరలోని గడ్డి పాలలోని నీళ్ళు
మనిషిలోని కుళ్ళు మారురూపాలు"[44]

అందుకే నాగరికతా పరిణామక్రమంలో మానవ అవసరాలు మారాయే కానీ మానవుని మనస్తత్వంలో మార్పు రాలేదంటాడు.

"ఏడు మారినా ఈడు ముదిరినా
ఏమి మారినది ఈ లోకంలో?
రాయి రువ్వినా రాకెట్టు విసరినా
గిట్టనివానిని కొట్టుటకే గద!
... ...
ఆకు కట్టినా కోక చుట్టినా
తోచినకాడికి దాచుటకేగద!"[45]

మానవుల వ్యక్తిగత వ్యసనాలు, వ్రతాలు మొదలైన చాదస్తాలు కూడా మానవత్వ వికాసానికి అడ్డుగోడలు కట్టాయంటాడు.

---

43. నా గొడవ మొదటి సంపుటం - పుట 32
44. పైదే - పుట 39
45. పైదే - పుట 22

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"ప్రతి చాదస్తం దేవుడే
ఏదో ఒక రూపంలో గోకుడే
... ...
రాముని భక్తుడైన హనుమడు
కృష్ణుని ఆనవాలు పట్టడు
నస్యం జూస్తే ఏవగింపు
జర్దా రూపంలో గిట్టును కంపు
... ...
ప్రతి రంగాన దీనిదే చిక్కు
గాయానికి కట్టనీదు వక్కు
హాయి, గోకినాకొద్దిహాయి
మంటను లెక్కించని స్థాయి
వ్యసనాలు, మహావ్రతాలు
వ్యక్తిగత చాదస్తాలు"[46]

ఎన్నో పరిష్కారమార్గాలు నానాయిజాల ద్వారా ప్రచారం జరుగుతున్నప్పటికి మానవనైజం మాత్రం మారటంలేదనీ "తాను మునిగిందే గంగ, తాను మెచ్చిందే రంభ" అన్న పోకడే మనిషిఇజంగా చలామణి అవుతున్నదంటాడు కాళోజీ.

"నాది నిత్యనూత్న వికసిత జ్ఞానం
మీది 'బుద్ధిజాడ్య జనితోన్మాదం'
నేనున్నది నిలువదగిన చోటు
అటు నిటు పోయినచో లోటు
నను దాటిన భ్రష్టాచారం

46. నా గొడవ మొదటి సంపుటం - పుట 15.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వెనుకపడిన చాదస్తం
నా కోపం స్వభావసిద్ధం
మీకైనను ఓర్పుండొద్దా?
నాకున్నవి అన్నియు హాబీలు
మీకున్నవి వ్యసనాలవి తగవు.
నాదంతయు up-to-date culture
thus far and no further
... ...
నానా 'ఇజాల' అడుగున చూడ
'నాయిజం'దే అగుపడును జాడ"[47]

అవసరాలను, అవకాశాలనుబట్టి మానవుడు ప్రదర్శించే ద్వంద్వ వైఖరిని నిరసించాడు కాళోజీ.

"వీలున్న ప్రతిచోట విర్రవీగుచు అపర
హిట్లరౌతాను నే హిట్లరౌతాను
తలదన్నువాని కడ తలవంచి దయ యనుచు
గాంధినౌతాను నే గాంధినౌతాను
మంది తప్పులు ఏరి మనసు ఖాతానింపి
వడ్డి కట్టించి వల్లించుతాను
నా తప్పులను దాచ నానారకాలైన
ధర్మసూత్రాలతో దడికట్టుతాను"[48]

మనుషులు పరస్పరం సహజీవనం గడపలేక ప్రతి విషయం లోనూ పోటీపడి కాటులాడుకుంటారని మానవుల పోటీ స్వభావాన్ని చక్కగా విశ్లేషించి చూపాడు.

---

47. నా గొడవ మొదటి సంపుటం - పుట 23
48. పైదే - పుట 45

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"చాపచింపు-సామ్రాజ్యం
కోడిగుడ్డు-కోహినూరు
పాటిమన్ను - ప్లాటీనం
బస్సుసీటు - బ్రహ్మరథం
ఏదేతేం? ఏదైతేం
పోటీపడి కాటులాడ
అడవిమనిషి - ఆచార్యుడు
పసిబాలుడు - పండుముసలి
బిచ్చగాడు -లచ్చిమగడు
తొత్తుకొడుకు - పెత్తందార్
ఎవడైతేం? ఎవడైతేం?
పోటీపడి కాటులాడ
విపణివీథి - తపోవనం
చాకిరేవు - శాసనసభ
సానికొంప - సాధుమఠం
మూత్రశాల - యాత్రాస్థలి
ఎచటైతేం? ఎచటైతేం?
పోటీపడి కాటులాడ"[49]

పై వాక్యాలలో ఒకటి సామాన్యం కాగా రెండోది విశేషం. రెండు విషయాలను జంటగాకూర్చి విషయాలమధ్య అగాధమైన వ్యత్యాసం చూపిస్తూ పోటీపడటంలో మాత్రం మానవుడు సామాన్యుడు గానే ఉన్నాడనే విషయాన్ని సూచిస్తున్నాడు. "ఈ విశ్లేషణ అచ్చముగా కాళోజీ మాత్రమే చేయగలడన్నంత సూక్ష్మముగా చేయబడినది."[50]

---

49. నా గొడవ మొదటిసంపుటం - పుటలు 73, 74
50. నా గొడవ - కాళోజీ (వ్యాసం) సుప్రసన్నం. స్రవంతి 1956.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మానవ జీవితాన్ని ఇంత నిశితంగా దర్శించి స్వేచ్ఛగా, స్పష్టంగా, శక్తిమంతంగా ప్రజలభాషలో చెప్పటం చేతనే కాళోజీ కవితలు ప్రజల నాలుకల కెక్కాయి. కనుకనే కాళోజీ వేమన్న వంటి సమాజకవులకు దగ్గరయ్యాడు.

స్పర్థలతో, స్వార్థాలతో కూడిన లోకంలో చెలిమి కలిమిని కోరుకున్నాడు కాళోజీ. దేవతలెరుగని ఆ దివ్యానుభూతి మానవులమధ్య పండాలని కోరాడు.

"వయసుతో పనిలేదు వరుసతోడను లేదు
కలిమిలేములు రెండు కలిసి సయ్యాటాడు
పండితుడు పామరుని పల్కించి మాటాడు
వ్రతము వ్యసనము కలిసి వర్ధించు పాఠాలు
ఎట్టి వ్యత్యాసమ్మొకించు కడ్డమురాదు
వంచింప పనిబూని పొంచి యుండుటలేదు
తీయతీయగ బల్కి మాయజేయుటలేదు
... ...
నచ్చుజెప్పుటెగాని రచ్చకీడ్చుటలేదు
నీదినాదను భేదభావమే లేదు
సంపూర్ణ సహకార సంఘంబు మైత్రి
... ...
మానవత్వపు మెరుగు మర్త్యలోకపు వెలుగు
దేవత లెరుగని దివ్యానుభవము"[51]
"నువ్వు
నువ్వు గింజంతయినా స్నేహం లేక

51. నా గొడవ మొదటి సంపుటం - పుటలు 36, 37

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నవ్వుతూ 'నేస్తం' అని పలుకరిస్తే
నేను మండే మనసుమీది మూకుడుగా
మొగంపెట్టి ఆలకిస్తే
నువ్వుగింజ వంటి నేస్తం అనే మాట
మాడి మసిగాక మరేమవుతుంది"[52]

ఈనాటి వ్యవస్థలో సహజీవనం తగ్గిపోతూ స్వార్థజీవనం పెరుగుతున్నందుకు కాళోజీ ఆవేదన పడతాడు.

"పగలు ఈగలు
రాత్రికి దోమలు నల్లులు
ప్రస్తుతం నా సహచరులు
ఇన్నాళ్ళు నా సహచరులు
నన్ను సహించినట్లే
ఈనాటి సహచరుల
నేను సహిస్తున్నాను
మెట్టుకు జీవికి జీవుల
సహవాసం తప్పదు
సహజీవనం అంటే
కలిసి బ్రతకడం
కాదు-కసితీర్చుకోవడం"[53]

స్వాతంత్ర్యానంతరం కూడా మానవుని ప్రవర్తనను పరిశీలించి అక్షరబద్ధం చేస్తూవచ్చాడు కాళోజీ. స్వేచ్ఛపేరిట విచ్చలవిడిగా వ్యవహ

52. నా గొడవ 1975-77 - పుట 56.
53. పైదే - పుట 59.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రించే జనానికి స్వాతంత్ర్యమంటే స్వైరవిహారంకాదని బాధ్యతను తెలుసుకొన్న స్వేచ్ఛనే స్వాతంత్ర్యమని గుర్తు చేశాడు.

"స్వాతంత్ర్యంబన సఖుడా
స్వైరవిహారంబు గాదు
స్వైరవిహారుల కెప్పుడు
స్వాతంత్ర్యం బచ్చిరాదు.
బాధ్యత ఎరుగని స్వేచ్ఛ
బానిసత్వ లక్షణము
బాధ్యత ఎరిగిన స్వేచ్ఛ
స్వాతంత్ర్యపు రక్షణము.
... ...
నూటికి ఎనుబదియైదు
మేటి కాపులుండు పుడమి
కూటికి బిచ్చము నెత్తుట
లోటెగాదు సిగ్గుచేటు.
... ...
పనిదొంగలు పరభృతులు
ప్రతి ఐదేండ్ల కొక్కసారి
జనాభాలో చేరువారు
జాతి ధనము కాజాలరు.
విచ్చలవిడి వర్తనంబు
విశృంఖల జీవనంబు
సంఘజీవితమున కెపుడు
సంక్షోభము సంహారము"[54]

54. నా గొడవ పరాభవ వసంతము - పుటలు 21, 22, 23.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనాలోచితవర్తనతో ఫ్యాషన్‌పేరిట విలాస జీవితాన్ని గడిపే యువత అభ్యుదయ నిరోధక వ్యవహారాన్ని, ప్రభుత్వం యువత వ్యవహారం పట్ల ప్రదర్శించే నిర్లక్ష్యవైఖరిని విమర్శించాడు.

"మణికట్టులనంటి వెలయు కాలమానపు బిళ్ళలు
చూడనైన తీరుబడిని నోచుకోని తిరుగుడులు
తిప్పకాయ తిమ్మన్నలు సీతాకోక (ల) చిలుకలు
వేళాపాళాయెరుగని కాలాతీత వ్రతనిష్ఠులు
దేశం లేమిని పెంచెడి దీక్షతలో అతిదక్షులు
అమ్మయ్యో! అభ్యుదయం!!

అన్నియిటు యేడ్చుచుండ
ఎన్నికతో తృప్తిపడుచు
కట్టుదిట్టములు జేసుక
మెలగునట్టి స్థితప్రజ్ఞులు
సాక్షీభూతులు మంత్రులు
అమ్మయ్యో! అభ్యుదయం!!"[55]

"ఇదేం వేషంరా బ్రదర్!
It just suits the weather"[56]

అన్యాయం, అధర్మం, అసత్యం సహజ స్వభావాలుగా మారిన మానవజీవితంలో సత్యం, న్యాయం, ధర్మం, నీతి అంటూ ప్రవర్తించే వారు అవివేకులుగా పరిగణింపబడుతున్నా రంటూ మారిన స్వభావాన్ని వివరించాడు 'కాలం మారింది' కవితలో.

55. నా గొడవ పరాభవ వర్షం - పుటలు 28, 29
56. నాగొడవ పరాభవ శరత్తు - పుట 23

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"ఎవనిమాట ఎవడూ నమ్మని కాలంలో
సత్యం చెప్పటమే ఎదుటివాణ్ణి మోసగించడం
అందరు Wrngo side పోతుంటే
Side పాటించే వాడే అపఘాతాలకు కారకుడు"[57]

దోపిడిని, అవినీతిని, అన్యాయాన్ని ప్రశ్నించలేక మానవులు రాజీపడే ధోరణికి అలవాటుపడిన తరువాత మానవ జీవితం చైతన్య రహితమై స్తబ్దంగా సాగిపోతున్నదంటాడు.

"కసాయి కత్తిమీద
గడ్డం ఆనించి మేకపోతు
కన్నుమలిగింది
... ...
ఎరుకలయ్య చిల్లి మొనమీద
పిట్ట నిద్రపోతున్నది
... ...
చదువులయ్య వల్లెవేస్తున్న మాట
గొంతు పెగలకముందే
ఆవులింతలో మటుమాయమైంది
... ...
లచ్చికి కూడా వచ్చింది నిద్ర
పెద్దమ్మ అప్పటికే గుర్రుపెడుతుంది
అంతా నిద్రపోతున్నారు
యోగానికి సమాధి కుదిరింది
భోగానికి గోరీ జరిగింది

57. నాగొడవ పరాభవ హేమంతం - పుట 52

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రోగానికి రోగం కుదిరింది
బ్రతుక్కి చిట్టిచావు మూడింది
అంతా నిద్రపోతున్నారు."[58]

జరిగినదంతా చూస్తూ కూర్చోడానికి మానవుడు సాక్షీభూతుడు (దైవం) కాదని మననంచేసి మాట్లాడే శక్తి మానవునికుందని తెలుపుతూ పరిస్థితులపట్ల చలించమంటాడు.

"జరిగినదంతా చూస్తూ
ఎరగనట్లు పడివుండగ
సాక్షీ భూతుణ్ణిగాను
సాక్షాత్తు మానవుణ్ణి"[59]

విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్" "Where the mind is with out fear and head is held high..." అని గీతాంజలిలో ఓచోట అంటాడు. మానవుల్లో నిర్భయత, స్వేచ్ఛ, విజ్ఞానాలు పెరిగితే దేశం మేల్కొంటుందంటాడు ఠాగూర్. కాళోజీ మానవులు మేల్కొంటేనే నిర్భయత, స్వేచ్ఛ, విజ్ఞానాలు సాధ్యపడతాయని మానవునిలో మొదట కలగవలసింది చైతన్యమంటాడు. చైతన్యమే మానవ పురోగతిని నిర్ణయిస్తుందంటాడు.[60]

శాస్త్ర విజ్ఞానాన్ని మానవుని జీవన పరిస్థితి అభివృద్ధి పరచడానికి బదులుగా రోదసీయానానికి వినియోగించడాన్ని గర్హించాడు కాళోజి.

---

58. నా గొడవ పరాభవ శిశిరం - పుటలు 7, 8
59. నా గొడవ 1975 - 77 - పుట 4
60. నా గొడవ పరాభవశిశిరం - పుట 18

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"ఇరుగు పొరుగు నిరుకువాడల
మరుగునెరుగని మురుగు యరుగుల
మురికిపేటల నరులుపొరలగ
నరకమనదగు పరిసరాలలొ
ఇంతమందికి ఇన్ని కరువులు
ఇన్నిపీడలు ఇన్ని బాధలు
ఉన్నసంగతి నన్నిరీతుల
నెరిగి విరుగుడు నెరిగి యేమియు
చేయనొల్లక సిగ్గుచెందక
నరుడు దయ్యపు పురటిపోరడు
సూర్యచంద్రుల చుట్టివచ్చిన
రక్తిగట్టదు ముక్తిగిట్టదు."[61]

మానవుడు అణుశక్తిని ఈర్ష్యాభావంతో పరస్పర మానవ సంహారానికి వాడుకొనక పరస్పరం మైత్రీభావాన్ని పెంచుకొని మానవ కళ్యాణానికి ఉపయోగపడేలా చూచుకోవాలని కోరాడు.

"నా నీ మధ్య
మైత్రే వుంటే
మన ప్రాంతాలమధ్య
ప్రాక్పశ్చిమాల మధ్య
డగాలన్ని ఆరిపోయి
అణుశక్తి
ఆయుధాల రూపుదాల్చడం
మానేస్తుంది
అందరికీ అమృతాన్ని అందిస్తుంది"[62]

61. నాగొడవ పరాభవ వసంతం - పుటలు 33, 34
62. పైదే - పుట-31

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఖగోళ రహస్యాలను కనుక్కోటానికి స్పుట్‌నిక్కుల ద్వారా కుక్కలను పంపిస్తుంటే అక్కడ అవి మానవుని ప్రయోగబుద్ధికి నిదర్శనంగా నిర్దాక్షిణ్యంగా ఆహుతి అవుతున్నాయి.[63] కరుణా హృదయుడైన కాళోజీ ప్రాణుల మరణానికి చింతిస్తూ ఖగోళరహస్యాలను కనుక్కోటానికి ప్రాణుల ప్రాణాలను బలిపెట్టడాన్ని నిరసించాడు.

"దూరదృష్టి, దూరశ్రవణ
కారక యంత్రాంగ మహిమ
కావలచేరిన 'లాయిక'
అంతరిక్ష శ్రీదూతిక
చచ్చి బ్రతికినట్టి కుక్క
ఇచ్చుచున్న సందేశము
ఎక్కడైతెనేమి నేను
'కుక్కచావె' చచ్చినాను
నీధోరణి మారకున్న
నీకుకూడ తప్పదదియె
గోళంబుల గోల మధ్య
వేళా కోలము గాదిది
కుక్కబుద్ధి మనిషి తలకు
యెక్కి మురిసిపోవుట గని
తాళలేక తల్లడిల్లుచు
కాళోజీ మూల్గిన ధ్వని"[64]

63. "రష్యావారు మొట్టమొదటిసారిగా అంతరిక్షంలోకి స్పుట్‌నిక్కను పంపుతూ దానిలో 'లైకా' అన్న పేరుగల కుక్కనుకూడా పంపారు. అది అక్కడి వాతావరణానికి తట్టుకోలేక చనిపోయింది. S. P. C. A సంస్థవారు కుక్క మరణానికి ఆందోళనచెంది రష్యా అంతరిక్ష పరిశోధనలను విమర్శించారు." కాళోజీతో ముఖాముఖి.

64. నాగొడవ పరాభవ వసంతం - పుటలు 42,43

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రకృతి ఏకరూపత లేనిది. ఆ విధమైన తన అస్తిత్వ సూత్రాన్ని మానవులపై గూడ ప్రసరింప జేయడానికి ప్రయత్నించినట్టుగా కనబడు తుందంటాడు రోమా రోలా (Romain Rolland)[65] కాళోజీకూడా రోమారోలా అభిప్రాయంతో ఏకీభవిస్తూ ప్రకృతిలోవలె మాన వులు ఎవరికివారు వేరువేరు వ్యక్తిత్వాలను, తీరుతీరు అస్తిత్వాలను కలిగి వుంటారని, అందువల్ల సూత్రాలు, సిద్ధాంతాలు మానవులమధ్య ఏక రూపతసాధించ లేవంటాడు.

"వేరువేరు వ్యక్తిత్వం
తీరుతీరు అస్తిత్వం
అస్తిత్వం వ్యక్తిత్వం
ప్రతి వ్యక్తికి మూలధనం
అందరినీ ఒకే తీరు
చట్రములో బిగియించుట
కానిపని కూడని పని"[66]

సూత్రబద్ధమైన జీవితం మానవుని స్వేచ్ఛ నరికడుతుందని స్వేచ్ఛ లేని జీవితం చైతన్యాన్ని కోల్పోతుందంటాడు.

స్వేచ్ఛను కోల్పోయి అవసరాలకు, అవకాశాలకు వ్యక్తిత్వాన్ని తాకట్టు బెట్టుకొని గడిపే జీవితాలను సహించలేడు కాళోజీ. వ్యక్తిత్వం లేని బ్రతుకు శూన్యమంటాడు.

---

65. "Nature is not uniform, and it would be absurd to try to impose identical law up on the hearts of all men" Romain Rolland.
66. నాడగొప పరాభవ వర్షం - పుట 47

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"ఇవ్వేనా మనబతుకులు?—
ఆత్మహతముకాగహాయి
చిమ్మెడి ఆశల గతుకులు"[67]

అస్తికుడుగా జీవించదలచుకున్నవాడు 'సోఽహం' అంటూనే ఐహిక సుఖాలకోసం పడే ఆరాటాన్ని అధిక్షేపించాడు.

"'సోఽహం' అని జపియిస్తూ
క్షుద్రునివలె జీవిస్తావెందుకు?
ఆత్మ అమరత్వాన్ని ఏకరువు పెడుతూ
ఐహికాలకై తోకాడిస్తా వెందుకు?
'సత్యమేవజయతి జయతి' అంటూ
నిత్యమసత్యాలతో రాజీపడతా వెందుకు"[68]

జీవించడానికి ధనమెంతో ప్రధానమైనప్పటికి అవసరాన్ని మించిన ధనం మనిషి ఆలోచనాశక్తిని నశింపజేసి సోమరిగా మారుస్తుందంటాడు.

"జీ 'విత్తము' చాలకున్న
జీవితమున మజా 'కమ్మి'
జీవితమున మజాఅంతా
జీ 'విత్తము' తోనెకాదు
ప్రమిదను ముంచెడి తైలము
ప్రజ్వలింపలేదొ త్తిని"[69]

---

67. నాడగావ 1975 - 77 - 58
68. నాగొడవ పరాభవశిశిరం - పుట 4
69. నాగొడవ పరాభవ హేమంతం - పుట 12

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గతంలోని చెడును విస్మరించి మంచినీ, వర్తమానంలోని మంచిని మరచి చెడునూ పరిశీలించడం మానవుని కర్తవ్యం కారాదంటాడు.

"మనిషి ఎంత మంచివాడు
చనిపోయినవాని చెడును
వెనువెంటనే మరుస్తాడు
కని మంచిని తలుస్తాడు
మనిషి ఎంత చెడ్డవాడు
బ్రతికున్నవాని మంచిని
గుర్తించడుకాని వాని
చెడును వెతికి కెలుకుతాడు"[70]

గత వైభవాలను కీర్తిస్తూ కూర్చోక భవిష్యత్తులో ఏదో జరుగుతుందని ఎదురుచూడక వర్తమానంలోని పరిస్థితులను చక్కదిద్దుకోవడానికి ప్రయత్నించడమే ప్రస్తుత సమాజంలోని మనిషి కర్తవ్యం కావాలంటాడు.

"వెనుకకు చూస్తే భూతం
కనిపించును చూడకు అటు
లభ్యంకాని భవిష్యం
లక్ష్యిస్తూ రభసపడకు
వర్తమానం వ్యర్థంచేయని
కర్తవ్యం నీదని మరువకు
పశ్చాత్తపులు పూర్వతప్తులు
ప్రస్తుతమెరుగని వ్యక్తులు వ్యర్థులు"[71]

---

70. నాగొడవ పరాభవ శిశిరం - పుట 20
71. నాగొడవ పరాభవ శరత్తు - పుట - 10

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సమస్యలతో సంక్లిష్టమైన బ్రతుకు పోరాటంలో ఆరాటపడకుండా ఎవరోవస్తారని ఏదోచేస్తారని ఆశించకుండా ధైర్యంగా ముందుకు సాగిపోవడమే మనిషి కర్తవ్యం కావాలంటాడు కాళోజీ.

"సాగిపోవుటె బ్రతుకు
ఆగిపోవుటె చావు
....
తొలిగి త్రోవెవడిచ్చు
త్రోసుకొని పోవలయు
బ్రతుకు పోరాటము
పడకు ఆరాటము
బ్రతుక దలచిన పోరు
సుతరాం తప్పదు
చూపదలచిన జోరు
రేపనుట ఒప్పదు"[72]

ఈరకంగా కాళోజీ సామాజిక అసమానతలను మానవ సంకుచిత స్వభావాలను విశ్లేషించి చూపుతూ వాటిపట్ల నిరసన భావాన్ని వ్యక్తంచేసి భాషలోనూ రూపంలోనూ జనానికి దగ్గరగా పలికి వేమనవంటి సమాజ కవులకు దగ్గరయ్యాడు.

ఉద్యమ కవిత్వం :

కాళోజీ ఉద్యమ కవి అని చెప్పడం పునరుక్తి అవుతుంది. అలలుగా తలెత్తే ఏ ఉద్యమానికైనా అనుశృతిగా ప్రతిస్పందించడం కాళోజీ తత్త్వం. కాళోజీ ఉద్యమ కవితలను సౌలభ్యంకోసం ఏడు భాగాలుగా విభజించవచ్చు.

---

72. నాగొడవ మొదటిసంపుటం - పుట 75

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

I. జాతీయోద్యమం

బ్రిటిషువలస పాలనకు వ్యతిరేకంగా జాతీయోద్యమం బయలు దేరింది. తెలుగు కవిత్వంలో జాతీయోద్యమం రెండు పాయలుగా ప్రవహించింది. ఒకటి జాతీయాభిమాన సంబంధి. రెండోది ఆంధ్రాభిమాన సంబంధి. తెలుగులో జాతీయోద్యమ కవిత చిలకమర్తివారి "భరత ఖండంబు చక్కని పాడియావు......" అనే పద్యంతో ప్రారంభ మైందని చెప్పవచ్చు.[73] రాయప్రోలువారి "ఏదేశమేగినా/ఎందుకాలిడినా ......" అనే గేయం వైతాళిక గీతమై ఆంధ్రుల్లో జాతీయాభిమానాన్ని మేల్కొలిపింది. ఈ దేశీయ వాతావరణంలో కాళోజీలోని దేశభక్తిగూడ పురిగొన్నది. అది కవితాత్మకంగా తక్షణం వెల్లడి కావడానికి ప్రేరణ నిచ్చింది సర్ వాల్టర్‌స్కాట్ వ్రాసిన Lay of the last minsirel" అనే గేయం.

"Breathes there the man
with soul so dead
who never to himself hath said
this is my own native land
................................"

---

73. "భరత ఖండంబు చక్కని పాడియావు
హిందువులు లేగదూడలై యేడ్చుచుండ
తెల్లవారను గడుసరి గొల్లవారు
పితుకుచున్నారు మూతుల బిగియగట్టి"
1906 ప్రాంతంలో రాజమహేంద్రవర సభలో బిపిన్‌చంద్రపాల్‌గారి ఉపన్యాసం విని ఉద్రిక్తులై చిలకమర్తి లక్ష్మీనరసింహంగారు వ్రాసి చదివినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ గేయాన్ని చదివి కాళోజీ ప్రభావితుడై[74] 'మాతృదేశం' అనే దేశభక్తి ప్రబోధగేయాన్ని రచించాడు. ఈ గేయంలో కాళోజీ మాతృదేశంపై భక్తిలేనివాడు పరమ నీచుడని, ఏ స్థితిలోనున్నా మాతృదేశం మాతృదేశమేనని, మాతృదేశ విముక్తి కొరకు మరణానికైనా వెనుకాడ కూడదని, పరులవశంలో నున్న మాతృభూమి నరకకూపముకన్న హేయమని తెలుపుతూ దేశ దాస్యశృంఖలాలను ఛేదించుటకు సమాయత్తం కావలసిందిగా ప్రబోధించాడు.

"మాతృదేశము మాటముచ్చట
ముదముగూర్చదు మదికి ననియెడి
పరమనీచుడు ధరణినంతట
కలయవెదికిన కానవగునా?
నీరులేని ఎడారియైనను
వానవరదల వసతియైనను
అగ్గికొండల అవనియైనను
మాతృదేశము మాతృదేశమె.
... ...
లాఠిదెబ్బల లక్ష్యమేమీ
కఠినశిక్షయె కాదుకాదు
చావుకైనను జంకనీయదు
మాతృదేశము మాతృదేశమె.
... ...
స్వర్గమే అపవర్గమేయని

74. ఇది 26-5-1943నాడు రెడ్డి హాస్టల్లో జరిగిన దశమాంధ్ర మహాసభ సమావేశంలో వినిపించబడింది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చాటచెప్పెడు జన్మభూమియె
పరులవశమున నరకకూపము"[75]

II. నిజాం వ్యతిరేకత :

నిజాం వ్యతిరేకోద్యమ కవిత్వం అనగానే వెంటనే గుర్తుకొచ్చే కవులు దాశరథి, గంగినేని, కాళోజీ. తెలంగాణం రైతుదే అని దాశరథి ఎలుగెత్తి చాటితే నిజాం తొత్తుల దురాగతాలను మరచిపోకుండ "కసియారి పోకుండ బుసకొట్టుచుండాలె/కాలంబు రాగానే కాటేసి తీరాలె" అని ప్రజల్లో తిరుగుబాటు తత్వాన్ని రాజేసిన విశిష్ట కవి కంఠం కాళోజీది. నిజాం దమననీతికి, ద్వంద్వవైఖరికి, అరాచక పాలనకు వ్యతిరేకంగా ప్రజలు జరిపే పోరాటాలకు బాసటగా కవితా గానంచేస్తూ ప్రజాగొడవను తన గొడవలో పలికించాడు కాళోజీ.

1945 ప్రాంతంలో నైజాం సంస్థానంలో రజాకారుదళాలు, బ్రిటిష్ ఆధిపత్యంలోనున్న ఆంధ్రప్రాంతంలో బ్రిటిష్ మిలిట్రీదళాలు స్త్రీలపై అత్యాచారాలను నిత్యకృత్యంగా సాగించాయి. ఈ పరిస్థితికి వ్యథచెందిన కాళోజీ ప్రజల మాన ప్రాణాలతో చెలగాటమాడే పరిపాలన ఇకచాలని ఎలుగెత్తాడు. తన కవిత అటువంటి నిరంకుశ పాలనను అంత మొందించాలని కాంక్షించాడు.

"పాలనపేరట పల్లెపల్లెలో
జరిగే పాపము చాలింక
రక్షణకై ఏర్పడ్డ బలగమే
చేసే భక్షణ చాలింక
... ...

75, నాగొడవ మొదటిసంపుటం - పుటలు 1, 2.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క్రైతచేత మేల్కొల్పకున్న
కాళోజీకాయము చాలింక"[76]

1946 ప్రాంతంలో కమ్యూనిష్టుకార్యకర్తలు తెలంగాణ ప్రాంతంలో జాగిర్దారీ విధానానికి వ్యతిరేకంగా పోరాడుతున్నారు. ఆరుట్ల లక్ష్మీనర్సింహ్మారెడ్డి కమ్యూనిజాన్ని ప్రచారంచేస్తూ పెత్తందార్ల దౌర్జన్యాలను ఎదిరిస్తూ, రైతుకూలీల కోసం పోరాడుతూ జనగామ పరిసర ప్రాంతాలల్లో తిరుగుతున్నాడు. అప్పుడొక జాగిర్దారు కుట్ర ప్రకారం లక్ష్మీనర్సింహ్మారెడ్డి ఎక్కిపోతున్న బండిని అడ్డగించి ఆయనపై దౌర్జన్యం చేశారు. ఆ రోజుల్లో నల్లగొండలో భూస్వాముల అణచివేత రైతుకూలీలపై క్రూరంగా సాగుతుంది. రక్షణకై ఏర్పడ్డ పోలీసుదళాలు ఎక్కడికక్కడ భక్షణ చేయడం కాళోజీని కలచివేసింది.

"నల్లగొండలో నాజీవృత్తుల
నగ్ననృత్య మింకెన్నాళ్ళు?
పోలీసందను దౌర్జన్యాలు
పోషణపొందే దెన్నాళ్ళు?
... ...
దొంగలు దొంగలు ఊళ్ళు పంచుకొని
దొరలై వెలిగే దెన్నాళ్ళు?"[77]

అని ప్రశ్నించాడు. జనం తమ బాధల్ని తెలుసుకొని సమైక్యశక్తితో ప్రతిఘటించవలసిందిగా ప్రబోధించాడు.

---

76. నాగొడవ మొదటి సంపుటం - పుట - 26.
77. నా గొడవ మొదటి సంపుటం - పుట 13

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1935 నుండి 1945 వరకు జరిగిన రెండో ప్రపంచయుద్ధంలో ప్రజాస్వామికశక్తులు గెలిచాయి. ఫాసిస్టుశక్తులు మట్టిగరిచాయి. నియంతలు నిహతులైనారు. ప్రపంచ ప్రజలంతా సంబరపడుతున్నారు. ఆ సమయంలో వలసదేశంగా ఉన్న ఇండియా బ్రిటిష్ అధికారుల దోపిడీకి గురౌతున్నది. అందులోనూ తెలంగాణ ప్రాంతం నిజాం నిరంకుశ పద ఘట్టనల క్రింద నలుగుతున్నది. ప్రపంచ నియంతలకే దిక్కులేదు. నీ లెక్కెంత అని కాళోజీ నిజాంను సవాలు చేశాడు. 'బాంచెనయ్యా' అన్న ప్రజలే తేరుకొని నిజాం తొత్తులైన దొరల పీక నులుముతారని నిజాం రాజరికాన్ని హెచ్చరించాడు.

"శస్త్రాస్త్రాలు నిర్మించి సైన్యాలు సమకూర్చి
ఉర్వినంతయు గెల్వ యుద్ధాలు ప్రకటించి
దుష్టశక్తులు పోరి దొర్లిపొయ్యాయి.
దొరల దెబ్బలు తినుచు గురువు సాపెన వినుచు
'బాంచెనయ్యా' యనుచు ప్రణమిల్లు ప్రాణాలు
ఇప్పుడిప్పుడె తెప్పరిల్లుచున్నాయి"[78]

నిజాం రాచరికంలో ప్రజలపై అమానుషచర్యలు, దోపిడీలు, మానభంగాలు నిత్యకృత్యాలుగా సాగుతున్నాయి. నిజాం తనకేమీ పట్టనట్టు రాణివాసంలో హాయిగా కులుకుతున్నాడు. ప్రజలను రక్షించడానికే పాలనగానీ, భక్షించడానికిగాదనీ నిజాం రాజును హెచ్చరించాడు కాళోజీ,

"ప్రజలను హింసించు ప్రభువు మాకేల
వధియింప భక్షింప వనరాజులేడా"[79]

---

78. నా గొడవ మొదటి సంపుటం - పుట 28
79. నాగొడవ మొదటిసంపుటం - పుట - 29.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తెలంగాణ ప్రజల్ని జాగృతం చేస్తూ జమిందారీ విధానంపై తిరుగబడుతున్న కమ్యూనిష్టుపార్టీని నిజాం ప్రభుత్వం నిషేధించింది. అప్పుడు కాళోజీ కవిత్వం వ్రాయడమేకాదు వ్యక్తిగాకూడా కమ్యూనిష్టు పార్టీపై నిషేధాన్ని తొలగించడానికి ప్రయత్నించాడు. ఆ ప్రయత్నంలో భాగంగా స్వామి రామానందతీర్థచేత నిషేధాన్ని తొలగించవలసిందిగా పత్రికాముఖంగా ప్రకటన ఇప్పించాడు. ప్రజాశక్తిపై పందెంవేసిన ప్రభుత్వం తప్పక నశిస్తుందని 'తీర్పు'అనే కవితద్వారా తీర్పు చెప్పాడు.

"ప్రజాశక్తిపై పందెమువేసిన
ప్రభుత్వమేపాటిగ నిల్చున్
... ...
బేజారైన బీదల వోపిక
పెద్దలపై పిడుగై రాలున్
'అయ్య బానిస' అనిన పౌరుడే
అయ్య గొంతుక నట్టే అదుమున్
భస్మమొనర్చే వరముల పొందిన
భస్మాసురుడే భస్మంబాయెన్
కానున్నది కని కాళోజీకవి
కైతలోపల ఘాటుగ చెప్పున్"[80]

కాళోజీ నాగొడవ ద్వితీయ ముద్రణకు 'నమస్క్రియా' అన్న పేరుతో పీఠిక వ్రాస్తూ దాశరథి ఈ గేయాన్ని 'తెలంగాణ సాహిత్య విప్లవానికి మూలస్రోతస్సు'గా అభివర్ణించాడు.

అప్పట్లో అక్కడక్కడ జాతీయ పతాకావిష్కరణ ప్రయత్నాలు కూడా జరిగేవి. 1946 లో వరంగల్లు కోటలో ప్రముఖ కాంగ్రెసు కార్య

80. నాగొడవ మొదటి సంపుటం - పుట - 30.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కర్త హయగ్రీవాచారి ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఎగురవేయడానికి ప్రయత్నించారు. ఈ విషయాన్ని పసిగట్టారు రజాకార్లు. సరిగ్గా పతాకా విష్కరణ సమయానికి అక్కడకు వచ్చారు.ఆ సమయంలో మొగులయ్య అనే యువకుడు అక్కడున్న జనాన్ని ఓ గదిలోఉంచి తానొక్కడే రజాకార్లపై వీరాభిమన్యుడిలా విరుచుకుపడ్డాడు. అధికసంఖ్యలో ఉన్న రజాకార్లు మొగులయ్యను చిత్రవధ చేశారు. మొగులయ్య రక్తాన్ని చేతులకు, బట్టలకు పూసుకొని బీభత్స రూపాలతో బజారువెంబడి నడుస్తు న్నారు. దారిలో ఉన్న శబ్దానుశాసన గ్రంథాలయం అరుగుపైన ఓ పసి బాలుడు ఈ దృశ్యాన్ని కండ్లప్పగించి చూస్తున్నాడు. అంతే రజాకార్లు ఆ పిల్లవాణ్ణి కత్తితోపొడ్చి దారుణంగా చంపారు. దీనికి కాళోజీ నిలువెల్లా చలించిపోయాడు. ఈ రాక్షసప్రభుత్వం ఇంక ఎంతోకాలం నిలువదనే నగ్నసత్యాన్ని "నగ్నసత్యాలు" అనే కవితద్వారా తెలియజేశాడు.

"పట్టపగలే పట్టణంలోపట్టి
పౌరుల కొట్టిచంపిన
దుష్టకూటముతో ప్రభుత్వం
దొంగబేరము చేసినట్లే
దుష్టులకు తావిచ్చి తోడై
శిష్టులను హింసించు తులువల
ఆధిపత్యములోన కులజులు
అనదలై జీవించినట్లే.
కడుపునిండని కాపుకొడవలి
కాసుదొరకని కూలిసుత్తి
కలిసియెత్తిన దొంగ దొరలూ
కంపమెత్తి చచ్చినట్లే,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బూజుపట్టిన రాజ్యభారం
మోయజాలక జానపదులు
రోజుచుండే దేశమేలేడు
రాజురోజులు నిండినట్లే,

కల్లగాదిది, కైతగాదిది
కాలదేవత గర్భవేదన
అరసి, కాళోజీ వచించుట
అనుభవమునకు వచ్చినట్లే"[81]

1947లో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. కానీ నిజాం సంస్థానం మాత్రం ఇంకా రాచరికపు కబంధ హస్తాల్లోనే వుంది. హైద్రాబాద్ సంస్థానం ఇండియన్ యూనియన్‌లీగులో కలవాలని కాంగ్రెసు, కమ్యూనిష్టు ఉద్యమకారులు తీవ్రమైన ఆందోళన లేవదీశారు. చాలాచోట్ల జాతీయ జండాలను ఎగురవేశారు. ఆ ప్రయత్నంలోనే కాళోజీని అరెస్టు అయ్యాడు. కొంతకాలం వరంగల్లు జైల్లో నిర్బంధించి మరికొంతకాలానికి గుల్బర్గా జైలుకు మార్చారు. అప్పట్లో ఉద్యమకారులను, ప్రజలను రజాకార్లు హీనాతిహీనంగా హింసించడం మొదలుపెట్టారు. ఇళ్ళను తగలబెట్టడం, స్త్రీలను చెరచడం, దోపిడీలు చేయడం, హత్యలు చేయడం నిత్యంగా సాగుతున్నాయి. బహిరాంపల్లె సమీపంలో రజాకార్లు నలభై మంది హిందువులపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. గుల్బర్గా జైళ్ళోఉన్న కాళోజీ ఈ విషయాన్ని పత్రికాముఖంగా చదివి ఆవేదన చెందాడు. హింసించే వారికి ప్రతిహింసే తగిన గుణపాఠమని హెచ్చరిస్తూ ప్రజల్ని తిరగబడి ప్రభుత్వ భటుల్ని కాటేయమన్నాడు.

81. నా గొడవ మొదటిసంపుటం - పుటలు 41, 42

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"మన కొంపలార్చిన మన స్త్రీల చెరచిన
మన పిల్లలను చంపి మనల బంధించిన
మానవాధములను మండలాధీశులను
మరచిపోకుండగ గురుతుంచుకోవాలె
కసియారిపోకుండ బుసకొట్టుచుండాలె
కాలంబు రాగానె కాటేసితీరాలె
'సత్యమ్మహింస' యని సంకోచ పడరాదు
... ...
తిట్టిన నాల్కలను చేపట్టి కొయ్యాలె
కొంగులాగిన వ్రేళ్ళ కొలిమిలో పెట్టాలె
కన్నుగీటిన కళ్ళ కారాలు చల్లాలె
తన్నిన కాళ్ళను 'డాకలి'గ వాడాలె
కండ కండగకోసి కాకులకు వేయాలె
కాలంబు రాగానె కాటేసి తీరాలె"[32]

నిజాం పాలనలో ముస్లిం వేషభాషలకే గౌరవాదరాలు వుండేవి. మెజారిటీ తెలుగు ప్రజల వేషభాషలు ఎక్కడో పల్లెటూళ్ళమాటున చోటు చేసుకొన్నాయి. ఎలాంటి సాంస్కృతిక హక్కులు లేకుండా ఉన్న తెలుగువాళ్ళ దీనస్థితిని చూచి కాళోజీ ఆవేదన చెంది స్వీయ వేషభాషలను ఆదరించవలసిందిగా హెచ్చరించాడు.

"ఏ భాషరా నీది ఏమి వేషమురా?
ఈ భాష ఈ వేషమెవరి కోసమురా?
ఆంగ్లమందున మాటలాడగల్గగనే
ఇంతగా గుల్గెదవు ఎందుకోసమురా?

32. నా గొడవ మొదటి సంపుటం - పుట - 33

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సూటు బూటు హ్యాటు షోకుగా దొడుగ
ఘనతేమి వచ్చెరా గర్వమేటికిరా? ॥ఏ భాషరా॥

ఉర్దు మాటలాడి ఉబ్బిబ్బిపడుటకు
కారణంబేమిటో కాస్త చెప్పుమురా?
లాగు షేర్వాణీలు బాగుండు ననుచు
మురిసిపోయెదవంత మురిపమేమిటరా? ॥ఏ భాషరా॥

నీ వేషభాషల నిగ్గుదేలినవన్న
విషయంబు నీవేల విస్మరించెదురా?
నీ భాష దీనతకు నీ వేష దుస్థితికి
కారకుడవీవయని కాంచవెందుకురా? ॥ఏ భాషరా॥

నీ వేషభాషలను నిర్లక్ష్యముగ జూచు
భావదాస్యంబెప్డు బాసిపోవునురా?
నీ భాషయందును నీ వేషమందును
అభిమాన ముడిగిన అసదవీవేరా? ॥ఏ భాషరా॥

దేశభాషలందు తెలుగులెస్స యటంచు
తెలుగుబిడ్డా! ఎపుడు తెలుసుకొందువురా
తెలుగు బిడ్డవురోరి తెలుగు మాట్లాడుటకు
సంకోచపడియెడు సంగతేమిటిరా? ॥ఏ భాషరా॥

తెలుగుబిడ్డవయ్యు తెలుగు రాదంచును
సిగ్గులేక ఇంక జెప్పుటెందుకురా?
అన్యభాషలు నేర్చి ఆంధ్రంబు రాదంచు
సకిలించు ఆంధ్రుడా! చావవెందుకురా? ॥ఏ భాషరా॥[44]

44. నా గొడవ మొదటి సంపుటం - పుటలు 6,7.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ రకంగా కాళోజీ నిజాంకాలపు దురాగతాలను నిశితంగా ఎండగట్టాడు. దానికి కవిగా, వ్యక్తిగా ఆయన ప్రదర్శించిన నిర్భీకత అనితర విశిష్టంగా కన్పిస్తుంది. అందుకే శ్రీశ్రీ కాళోజీని "మహా ప్రజా విశ్వాసాన్ని వెల్లడించే గీతాలు వ్రాసిన లూయీ ఆరగాన్ వంటివాడు"గా పేర్కొన్నాడు.[84]

III. ప్రభుత్వ పాలనా విమర్శ :

నైజాం వ్యతిరేకోద్యమంలో ప్రజల మనిషిగా, ప్రజాకవిగా నిలబడ్డాడు కాళోజీ. స్వాతంత్ర్యానంతరం స్వీయపాలనలో ప్రజా జీవన పరిస్థితి మెరుగవుతుందని ఆశించాడు. కానీ ఆ ఆశ అడియాశే అయింది. వ్యక్తులు మారినా పాలనమాత్రం పాత పోకడలోనే సాగింది. ప్రజా స్వామ్యం ముసుగులో అప్రజాస్వామిక చర్యలు అవ్యాహతంగా సాగుతున్నాయి. కాళోజీకి అవినీతి నాయకుల చర్యల పట్ల స్వపరభేదం లేదు. "జీవితంలోని అనుభవాలు కవిత్వరూపం పొందినప్పుడు అనుభవాల్లో భాగమైన రాజకీయం గూడా కవిత్వ మవుతుంది. కాళోజీ కవిత్వమంతా ప్రజా ప్రయోజనాన్ని ఆశించిందే. ఆయన కవిత్వానికి కేంద్రబిందువు మనిషి. ఆ మనిషిని పట్టిబాధిస్తున్న రాజకీయం, పీడన, ఆకలి, అశాంతి, దారిద్ర్యం, అజ్ఞానం ఇవన్నీ ఆయన కవితావస్తువులే.[85] అందుకే స్వీయ

---

84 "యుద్ధంలో ఫ్రాన్సు కపు లంతా చెల్లాచెదరుగా పారిపోతే లూయీ ఆరగాన్ ఒక్కడే దేశంలో నిలబడి మహా ప్రజావిశ్వాసాన్ని వెల్లడించే గీతాలు వ్రాశాడు. కాళోజీ లూయీ ఆరగాన్ వంటివాడు. అలా ఎవరికీ తెలియకుండా అజ్ఞాతంగానే ఉండి రచన సాగించాడు."

నా గొడవ మొదటి సంపుటాన్ని ఆవిష్కరిస్తూ అలంపురం సభలో 12-1-53 న శ్రీశ్రీ చేసిన ప్రసంగభాగం.

85. '"కలాలు - సంకలనాలు' పేరుతో' వచ్చిన నా గొడవ 1975 - 77' సమీక్షా వ్యాసం నుండి," ఆంధ్రప్రభ; 5-6-88

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పాలనలోని లోటుపాట్లను విమర్శిస్తూ, నిరసిస్తూ ప్రజాశ్రేయస్సే ధ్యేయంగా 'నా గొడవ'ను కొనసాగించాడు.

ప్రజా ప్రతినిధులు భారతదేశ పరిస్థితులకు తగిన పాలనా విధానాన్ని రూపొందుకోలేదు. మొదటిసారిగా పాలనాధికారం చేపట్టిన కాంగ్రెసుపార్టీ నిర్దిష్టమైన లక్ష్యాలను ఏర్పరచుకోలేకపోయింది.[88] నాగపూర్‌లో జరిగిన కాంగ్రెసు సమావేశంలో నెహ్రూ దేశాన్ని కో-ఆపరేటివ్ కామన్‌వెల్తుగా (Co-operative Commonwealth) రూపొందించాలన్నాడు. ఆ తరువాత ఆవడిలో జరిగిన కాంగ్రెసు సమావేశంలో సామ్యవాదరీతి సమాజం (Socialistic Pattern of Society) గా మార్చాలన్నాడు. అనంతరం జైపూర్‌లో జరిగిన కాంగ్రెసు సమావేశంలో ప్రజాస్వామ్యవాద విధానం (Democratic Socialism) సాధించడం ప్రధానలక్ష్య మన్నాడు. ఇవన్నీ దేశీయ పాలనలో అయోమయాన్ని సృష్టించాయి. నిర్దిష్టమైన లక్ష్యశుద్ధిలేని ప్రభుత్వ పాలనను కాళోజీ

---

88 "ఏ రాజకీయ పార్టీ ఆ దర్శాలు, లక్ష్యాలు ఎల్లకాలం ఒకే విధంగా ఉండడం అసహజం. అయితే మౌలిక లక్ష్యాలను విస్మరించడం ఆమోద నీయం కాదు. కాలాను గుణంగా కాంగ్రెసు పార్టీ లక్ష్యాలు కొంత మార్పు చెందాయి. ఆదిలో కో-ఆపరేటివ్ కామన్ వెల్తుగా (Co-operative Commonwealth) భారత దేశాన్ని రూపొందించడం దాని లక్ష్యం. ఇది సామ్యవాదరీతి సహజ (Socialistic Pattern of Society) స్థాపనగా కొంత కాలానికి మారింది. నేడు ఆర్థిక ప్రణాళికల ద్వారా ప్రజాస్వామ్య విధానాన్ని (Democratic Socialism) సాధించడం ప్రధాన లక్ష్యమైంది."

ఆధునిక భారత రాజకీయాలు-పుట-62.

సంపాదకుడు; జి. ఎస్. శర్మ. ఈ పుస్తకంలో ఈ సమాచారం 'The Hindu' September 15, 1966 పత్రిక నుండి సేకరించి అనువాదం చేసి ముద్రించారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అయోమయవాదమని నిరసించాడు. కన్యగా ఉన్న కుంతి దుర్వాసుని మంత్రోపదేశంవల్ల కర్ణుణ్ణి, ధర్మజాదులను కన్నట్టుగా లేతప్రాయంలో ఉన్న నెహ్రూ మేధస్సనెడి కుంతి కమ్యూనిజం దుర్వాసుని మంత్రోప దేశాలు విని ఆ తాత్వికచింతనలో ఆయన క్రమక్రమంగా వివిధ కాంగ్రెసు సమావేశాలల్లో వివిధ రకాలైన తీర్మానాలను ప్రవేశపెట్టాడని దేశీయ పాలనా విధానంపై స్పష్టమైన అవగాహనలేని నెహ్రూ పాలనను అయోమయవాదంగా (Confusionism) నిరసించాడు కాళోజీ.

"మాస్కోలో కన్నెకట్టిన ముడుపు
కర్ణాకర్ణిగ సోకిన దుమారం
దుర్వాసుని వరం
కరాచీ కాంగ్రెసుకైంది కడుపు.

ఆవడిలో వేసిందే గంతు
దిగిందో తరహా సరుకు
ఏర్పడింది సమవాదం గొంతు.

పాములపేటలో మరో జంగ
సహకార సేద్యారంభం
రైతులు గోవిందా అనంగ.
జైపూరులో నిండుపొద్దులపురుడు
గ్రహచారం మారింది జనతకు
ప్రజాస్వామ్య సామ్యవాదోదయం
అయోమయం గందరగోళం."[87]

స్వాతంత్ర్యానంతరం పాలకులు స్వీయప్రయోజనాలను నెరవేర్చు కుంటూ ప్రజలసమస్యలను పట్టించుకోక పోవడంతో ప్రజాజీవనం

---

87. నా గొడవ పరాభవహేమంతం - పుట 11

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

త్రిశంకుస్వర్గమైనందుకు ఆవేదన చెందాడు. ఖాదీ తెరచాటున సాగే నల్ల బజారు నాటకాలను ఆచరణకు రాని వాగ్దానాల బూటకపు వ్యవహారాలను వ్యంగ్యంగా అధిక్షేపించాడు.

"ఎవరనుకొన్నారు? ఇట్లౌనని ఎవరనుకొన్నారు?
త్రివర్ణ పతాక చ్ఛాయలో త్రిశంకు స్వర్గం గలదని
అరచేతిలో స్వర్గం జూస్తూ నరకంలో పడతామని ॥ఎవ॥

తెల్ల ఖాది తెరచాటున నల్లబజారు నాటకమని
దేశోద్ధారణమంతయు వేషాలని, మోసాలని ॥ఎవ॥

కంట్రోలనగనె సరకులు కనబడకుండౌతాయని
నిండిన గోదాముల ముందట తిండిలేక చస్తామని ॥ఎవ॥

చేతకు సిద్ధాంతానికి చీమ, ఏనుగు తేడాయని
వటసావిత్రీవ్రతము వారకాంత చేస్తుందని" ॥ఎవ॥[88]

భారతదేశంలో మొదటిసారిగా సార్వత్రిక ఎన్నికలు 1952 లో జరిగాయి. అవకాశవాదం, ఆశ్రితపక్షపాతానికి కూడా అప్పుడే అంకురార్పణ జరిగింది. ఆ ఎన్నికల్లో కాంగ్రెసుపార్టీ అభ్యర్థుల ఎంపిక విషయంలో తగిన శ్రద్ధవహించడం జరగలేదు. అసమర్థులకు, దేశ రాజకీయాలలో అనుభవంలేనివారికి కూడా అవకాశం లభించింది. ఈ పరిస్థితిని విమర్శిస్తూ కాళోజీ ఇదో కొత్తతరహా చదరంగపు ఆట అని 'క్రొత్తనడక' అనే గేయంలో అధిక్షేపించాడు.

"రాజు పావుకు బదులుగా గాడిదపావు
మంత్రి పావుకు బదులుగా కుక్కపావు

---

88. నా గొడవ మొదటి సంపుటం - పుట 78

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సిపాయిల వంతుకు కప్పలు
గుర్రాలచోట తాబేళ్ళు
ఒంటెలచోట ఏనుగులు పెట్టినాడు
ఇదేమిటంటే
కొత్త కాలానికి కొత్త సిబ్బంది అంటాడు"[89]

అగ్రరాజ్యాలు అణుబాంబులు చేతబట్టుకొని ఇతర రాజ్యాలను బెదిరించి ఆక్రమించే గుత్తాధికారాధిపత్యాన్ని గర్హించాడు కాళోజీ. అణుశక్తిని శాంతియుత ప్రయోజనాలకోసం వాడాలని ఆశించాడు. పంచశీల ఒడంబడికను సమర్థించాడు. పంచశీల తీర్మానం ప్రకారం దేశాల మధ్య పరస్పర దురాక్రమణ నివారణ, పరస్పర ప్రయోజనాలు, శాంతియుత సహజీవనం సాధింపబడ్డాయి.[90] భారతదేశ విదేశాంగ విధానంలో భాగంగా నెహ్రూ రూపొందిన పంచశీలను ప్రశంసించాడు. గాంధీజీ శాంతి విధానాన్ని సమ్మతించాడు

"శాంతి ప్రియుల చేతుల్లో
అణుశక్తి కామధేనువు
ప్రపంచ శాంతికి

89. నా గొడవ పరాభవ వర్షం - పుటలు 34, 35.
90. "యుద్ధాలు వచ్చిన తర్వాత పెద్ద యుద్ధంగా మారకుండా ఆపుచేసే ప్రయత్నం కన్నా అసలు యుద్ధమే రాకుండా ప్రయత్నించడం అత్యావశ్యకమైన విషయం. ప్రపంచ రాజ్యాలు ఒక క్రమబద్ధమైన ప్రవర్తనకు కట్టుబడి ఉన్నచో యుద్ధావిర్భావములను అరికట్టవచ్చునని భారత విదేశాంగ విధానాన్ని రూపొందించిన నెహ్రూ అన్నాడు. పంచశీల నియమావళికి చైనా నాయకులు, నెహ్రూ సహరచయితలు."
అంతర్జాతీయ సంబంధాలు - పుటలు 292, 293
సంపాదకులు - ఆచార్య కె. మధుసూదనరెడ్డి
డా॥ ఎం. సత్యనారాయణ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రజానీకం శ్రేయస్సుకు
పనికొచ్చేది పంచశీలం."[91]

ప్రణాళికల ప్రధానోద్దేశ్యం ఆర్థికాభివృద్ధి సాధించి ప్రజల జీవన ప్రమాణాన్ని మెరుగుపరచడం. ఆ ఉద్దేశ్యంతోనే 1951-52 లో మొదటి పంచవర్ష ప్రణాళికను ప్రారంభించారు. "మొదటి ప్రణాళికకు రెండు ప్రధాన లక్ష్యాలు ఉన్నాయి. రెండో ప్రపంచ యుద్ధం, దేశ విభజనల పర్యవసానంగా ఆర్థిక వ్యవస్థలో ఏర్పడిన అసమతౌల్యాన్ని సాధించడం, ఆర్థిక వ్యవస్థ సర్వతోముఖాభివృద్ధి సాధించడం ద్వారా అంతవరకు ఉన్న ఆర్థిక, సాంఘిక వ్యవస్థ స్వరూపాన్ని మార్చడం."[92] కానీ ప్రణాళికా సంఘం మొదటి ప్రణాళికలో దేశంలో లభించే భౌతిక వనరుల గురించి సరియైన అంచనా వేయలేదు. అందువల్ల ప్రణాళికను అమలు పరచడానికే పెద్ద మొత్తం ఖర్చుకాగా సాధించిన ప్రగతి అతిస్వల్పం.[93] అందుకే ప్రణాళికా రచనా వైఫల్యాన్ని అధిక్షేపిస్తూ కాళోజీ దీనిని వజ్రాల తూకానికి తాలకొనే వ్యాపారమన్నాడు.

"కాడెద్దుల రాజ్యంలో
అర్థశాస్త్ర విజయశ్రీ

91. నా గొడవ పరాభవ వర్షం - పుట 17
92. ఆర్థికాభివృద్ధి - ప్రణాళికా రచన - పుట 114
93. "ప్రణాళికా రచనా విషయంలో పేర్కొనదగిన లోపమేమంటే ప్రణాళికా సంఘం దేశంలో లభించే భౌతికవనరుల గురించి సరైనఅంచనా వేయడానికి బదులుగా ప్రణాళికను అమలుపరచడానికి కావలసిన ద్రవ్య వనరులకే ఎక్కువ ప్రాముఖ్యాన్ని ఇచ్చింది. అందువల్ల భౌతికవనరుల విషయంలో కొరత ఏర్పడి ప్రణాళికా కార్యక్రమాలు అనుకొన్న విధంగా సాగలేదు."
ఆర్థికాభివృద్ధి - ప్రణాళికా రచన - పుట 244

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మిరియాల పాటు ఖర్చు
పుచ్చిన జొన్నల సేద్యం
వజ్రాల తూకానికి
తాలుకొనెడి వ్యాపారం
బంగారం సరియెత్తుకు
కాలని ఇటుకల బేరం"[94]

ప్రభుత్వం సాహిత్యాభివృద్ధికి పాటుపడడం మంచిదే. కానీ సాహిత్య పరిచయం లేనివారికి అవకాశాలు కల్పించడం గర్హనీయమైన విషయం. 1956లో సాహితీపరులంతా కలిసి సాహిత్య సేవాభావంతో 'అఖిలాంధ్ర సారస్వత పరిషత్తు'ను స్థాపించారు. ఇది తెలిసి ప్రభుత్వం వారు రచయితలను తమ అధీనంలో పెట్టుకోవాలనే ప్రయత్నం చేశారు. ఆఘమేఘాలమీద 1957లో 'ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి'ని ఏర్పాటు చేశారు. మద్రాసులో ఆంధ్రప్రభ సంపాదకులుగా పనిచేస్తున్న నార్ల వెంకటేశ్వరరావుగారి సలహామేరకు సభ్యుల్ని నియమించడం జరిగింది. ప్రతిభాసంపన్నులైన సాహితీమూర్తులకు, విద్వాంసులకు అందులో స్థానం లభించలేదు. కాళోజీ కూడా సాహిత్య అకాడమీకి ప్రభుత్వం తరఫున నామినేటెడ్ సభ్యుడైనప్పటికీ సాహితీవేత్తలకు స్థానంలేక, అర్థమే పరమార్థంగా భావించే అవకాశవాదులతో నిండినదనీ అకాడమి ఏర్పాటును 'అంధపరదేశ అగాధమి'గా అధిక్షేపించాడు,

"బియ్యం పప్పు ఉప్పు చింతపండు
ఇయ్యదియే 'సాహిత్యం' ఇక వండు
ఆర్థికమౌ సాహిత్యానికి దారి
సార్థకమౌ సాహిత్యం పరారి."[95]

94. నా గొడవ పరాభవ హేమంతం - పుట 69
95. నా గొడవ పరాభవ వసంతం - పుట 55

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అవినీతిని సమర్థించడం ఏ రకంగానూ ప్రభుత్వ విధానం కారాదు. ప్రభుత్వం అవినీతికి కొమ్ముకాసినప్పుడు నిజాయితీ ఉన్న ఏ రచయిత అయినా మౌనంగా ఉండలేడు. 1958లో రెండోసారి జరిగిన విధానసభ ఎన్నికల్లో వి. బి. రాజు (వల్లూరి బసవరాజు) అవినీతికి పాల్పడి ఎన్నికల్లో గెలిచాడని ప్రత్యర్థి అయిన వందేమాతరం రామ చంద్రారావు వి. బి. రాజు ఎన్నికను సవాలు చేస్తూ కోర్టులో రిట్ వేశాడు. విచారణలో ఆయన ఎన్నిక రద్దు అయ్యింది. ఫలితంగా ఆయన శాసనసభ సభ్యత్వాన్నీ, మంత్రి పదవిని కోల్పోయాడు. అప్పుడు ఆయనను కాంగ్రెసు కమిటీ ముఖ్య కార్యదర్శిగా నియమించారు. ఒక వ్యక్తి అవినీతికి పాల్పడ్డాడని కోర్టు తీర్పు చెబితే అటువంటి వ్యక్తిని దేశాన్ని పాలిస్తున్న పార్టీకి సంబంధించి ఒక రాష్ట్రంలో కార్యదర్శి పదవిని కట్టబెట్టడం శోచనీయమని పాలకుల ఆశ్రితపక్షపాతాన్ని సహించ లేని కాళోజీ 'దొంగగొడ్డు గంగిరెద్దు'గా మారిందని 'దొంగగొడ్డు-గంగిరెద్దు' అనే కవితలో అన్యాపదేశంగా అధిక్షేపించాడు.

"చాకలి మాటకు సీతను
సాగనంపి చింతల్లగ
చేతగాని రాములమా?
నేతలము భూతలమున
... ...
మోసాలకు నేతగాడు
కాసంతయు వెనుదీయడు
నీతి రాజనీతిలోన
నేతిబీరలోని నెయ్యి.
... ...
గండాలను దప్పించుచు
గుండాలను రక్షింపగ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'స్వాహా'కార సంఘంలో
సహకారము సర్దుబాటు"[96]

అవినీతిని, అన్యాయాన్ని సహిస్తూ ఊరుకోరాదంటాడు కాళోజీ. చేతనైన మేరకు దాన్ని ప్రతిఘటించడం దేశ పౌరులుగా మన కర్తవ్యంగా భావించాలంటాడు.

"మనకేమని అనరాదు
మనది కాని దేమున్నది
దేశము దేశీయులదే
దేశీయులమన్న మనమే"[97]

రాష్ట్రాదాయం బడ్జెట్ ద్వారా పంపిణీ చేయబడుతుంది. కానీ బడ్జెట్ విధానం అంకెల గారడిగా మారిందనే విమర్శలున్నాయి. 1958లో కాళోజీ విధానమండలి సభ్యుడుగా ఉన్నప్పుడు విధానసభలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం జరిగింది. అప్పుడు ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి. ఆ బడ్జెట్ లేని ఖర్చు పద్దులను చూపింది. ఉత్పత్తిగాని సరకు బరువును ఊహల్లో తేల్చిచెప్పింది. ఇది గమనించిన కాళోజీ ఈ అంకెలు కామ రూపులని (కోరిన రూపాన్ని ధరించేవి) కాసుమాయలని (పైసల మాయ అనీ, కాసు బ్రహ్మానందరెడ్డి మోసమనీ; శ్లేష) వ్యంగ్యంగా బడ్జెట్ స్వరూపాన్ని బయలుపరిచాడు.

"ఆదాయము చూపుటకై
అట్టే ఎదిగెడి అంకెలు
తుట్టిని చూపెట్టుటకై

96. నా గొడవ పరాభవవర్షం - పుటలు 31, 32, 33
97. నా గొడవ పరాభవ వర్షం - పుట 38

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అట్టే ఒదిగెడు అంకెలు
'కామరూపు' లీ అంకెలు
'కాసుమాయ' లీ అంకెలు
... ...
ప్రజకంతకు 'కనుకట్టు'
ప్రతిపక్షుల ఆటకట్టు
కాటులాట కెగపెట్టు
'కటుమోషను' లకు పట్టు
'కాసు' ఆటలోని గుట్టు
కాళోజీ పసిగట్టు"[98]

ప్రజల క్షేమాన్ని కాంక్షించి ప్రభుత్వం సంక్షేమపథకాలు చేపడుతుంది. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎంత శాశ్వతమైనవో చరిత్ర నడిగితే చెబుతుంది. బలహీన వర్గాల గృహనిర్మాణాలు, చెరువుల ఆనకట్టలు ఎంత గట్టిగా నిర్మింపబడ్డవో కూలిన గృహశకలాలు తెగిన గట్ట నిర్మాణాలు సాక్ష్యాలు. 1959లో కండె ప్రాజెక్టుకు నాటి P.W.D. శాఖా మంత్రి ప్రారంభోత్సవం చేసిన విషయం పిక్టోరియల్ వార్తా వ్యాఖ్యగా 'ఆంధ్ర ప్రదేశ్' అనే మాస పత్రికలో ముద్రింపబడింది. అదే పత్రిక చివరి పుటలో కడెం ప్రాజెక్టు కొట్టుకు పోయిన వార్తా విశేషాలు ప్రకటింపబడ్డాయి. ప్రభుత్వం గడచిన రెండు వందల సం॥రాల్లో ఇంతటి భారీవర్షాలు కురవలేదని తమపనితీరును సమర్థించుకొంది. జాతిపిత కిష్టమైన రామభజన చేస్తూ స్వార్థ పోషణ చేసుకొనే పాలకుల అవినీతిని, దోపిడిని, నిర్లక్ష్య వైఖరిని రామనామ కీర్తన బాణిలోనే అధిక్షేపించాడు కాళోజీ.

98. నా గొడవ పరాభవ హేమంతం పుట - 28

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"రఘుపతి రాఘవరాజారాం
రాం త్రోవకు రానేరాం
పతిత పావన సీతారాం
పతితుల మార్గాన్నె పోతాం ॥రఘు॥

... ...
ఆనకట్ట మట్టితొ పోద్దాం
వాన మీద తప్పును తోద్దాం
హాహా కారాలను విందాం
హాయిగ త్రేనుస్తు పోదాం" ॥రఘు॥[99]

ప్రజాక్షేమమే ప్రజాస్వామ్య. ప్రభుత్వ లక్ష్యం కానీ నేడు ప్రజా దోపిడీ నిత్యకృత్యంగా సాగుతుంది. పాలకులు, పాలకుల పంచన చేరిన వంచకులు ప్రజల సొత్తును కాజేస్తున్నారు. పార్టీల్లో చేరిగానీ, కొత్త పార్టీలు పెట్టిగానీ కొత్త కొత్త పద్ధతుల్లో ప్రజా దోపిడి సాగిస్తున్నారు. గాంధీ నామ స్మరణతో కొంగ జపాలు చేస్తున్నారనీ, బడానాయకులను ఆశ్రయించి చోటా నాయకులు తమ తమ నాయకత్వాలకు పాదులు తవ్వుకుంటున్నారనీ కాళోజీ భక్తి మార్గంలో సాగించే భుక్తి మార్గాన్ని భక్తిగేయబాణితో నిరసించాడు.

"ప్రజా సేవన పేరబ్రతకండి
తిన్నంగ మీరు
ప్రజల సొమ్మును మీదెయనుకొండి
సులభమైన భుక్తి మార్గము
సులువుగా పైకొచ్చు మార్గము ॥ప్రజా॥

99. నా గొడవ పరాభవ గ్రీష్మం - పుటలు 11, 13

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆరితేరిన వాని జూడండి
మెల్లంగ వాని
తీరుతెన్నుల ననుకరించండి
అక్షరాలు నేర్వకుండనె
లక్షలను గడియించు మార్గము ॥ప్రజా॥

ఉన్న సంస్థను ఆక్రమించండి
లేకున్న మీరో
చిన్న సంస్థను లేవదీయండి
పైరవీలకు సుగమ మార్గము
పదవులను ఇప్పించు మార్గము ॥ప్రజా॥

గాంధి పేరుతొ భజన చెయ్యండి
వీలైతె తోడుగ
ఖాది వేషముదాల్చి తిరుగండి
చిల్లిగవ్వ చేతలేకనె
చల్లగా బ్రతికేటి మార్గము" ॥ప్రజా॥[100]

కొందరు పాలకులు తమ పబ్బాలను గడుపుకోవడానికి బూటకపు ఉపన్యాసాలివ్వటం అందరికీ తెలుసు. జనం దినదినగండంగా బ్రతుకు నెంతో భయంతో గడుపుకొంటున్నా జనానికి ఏ విషయంలోనూ భయం లేదని కొంత మంది నాయకులు అభయవాక్కులను, ఆచరణలేని బోధ నలను చేస్తుంటారు. పథకాల పేరిట ప్రణాళికాబద్ధమైన పురోగతి జరుగు తుందంటూనే ప్రణాళికాబద్ధంగా తమ ఆస్తుల అంతస్తులను పెంచుకుం టుంటారు. ఇలాంటి పాలకులున్న ప్రభుత్వంలో పురోగతి నేతిబీరకాయే అంటాడు కాళోజీ.

100. నా గొడవ పరాభవ గ్రీష్మం - పుటలు 9, 10

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"నేస్తం మనకేమి భయం
నేతలు ఇవ్వగ అభయం
... ...
సత్యమేవ జయతి జయతి
నిత్య మసత్యాల జగతి
ప్రగతి జనాభాల ప్రగతి
ప్రజలకు ఇక కాలుడే గతి ॥నేస్తం॥
... ...
వాస్తవానికే మున్నది
నాస్తి జగత్తంత నాస్తి
కనుల గనక కాళోజీ
కనులు మూసుకొనుటె నయం" ॥నేస్త॥[101]

పాలకుల పాలనా వ్యవహారాన్ని చూచి భరించలేని కాళోజీ ప్రజాహిత హృదయం "కనులు మూసుకొనుటె నయం" అని బాధగా మూల్గుతుంది.

గాంధీజీ స్వాతంత్ర్య సంపాదనే కాంగ్రెసుసంస్థ ధ్యేయమన్నాడు. స్వాతంత్ర్యానంతరం కాంగ్రెసును రాజకీయ పార్టీగా మార్చకూడదని భావించాడు. కానీ గాంధీజీ రాజకీయవారసుడైన నెహ్రూ కాలంలో కాంగ్రెసు రాజకీయపార్టీగా మారింది. సహజంగానే అనుకూలురకు అవకాశాలు లభిస్తాయి కదా! గాంధీజీ "ధనవంతుల ధర్మకర్తృత్వ దీక్ష ధనహీనులకు శ్రీరామరక్ష" కావాలన్నాడు. కానీ పాలనలో దీనికి రూపం రాలేదు. పౌర హక్కులు క్రమంగా హరించబడ్డాయి. కర్రు, కలప, సూది, సలాక ప్రభుత్వ ముద్ర లేక కదలలేకపోతున్నాయి. విరహం,

101. నా గొడవ పరాభవ హేమంతం - పుట 30

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రణయం, వివాహ వేదిక ఒకటేమిటి మానవ కార్యకలాపాలన్నీ ప్రభుత్వాధీనాలే కాసాగినాయి. పంచవర్ష ప్రణాళికల పేరిట అపరిమితమైన అప్పులు తెచ్చి ప్రాజెక్టులు నిర్మిస్తుంటే అధికారుల, కాంట్రాక్టర్ల దోపిడీకి సాక్షంగా వాటికి గండ్లుపడుతూనే ఉన్నాయి. అప్పులపాలై పోయింది దేశం. ఆర్థికమాంద్యంతో గుర్రు పెడుతుంది జనజీవితం. బ్రతుకును క్లిష్టతరం జేసెడి విజ్ఞానం వృద్ధికాసాగింది. మానవుని మనుగడకు శాంతి కరువై పోతున్నది. శాంతిని చేకూర్చవలసిన విజ్ఞానం గ్రహాలతో ఆడుకొంటుంది. అణుబాంబులు భస్మాసురులై అడుగడుగున జనానికి భయాన్ని కల్గిస్తు న్నాయి. ఇలాంటి పరిస్థితికి చలించిపోయిన కాళోజీ "ప్రభుతా మకరి గ్రసిత ప్రజాగజేంద్రుని మొరను" 'దేశపుగోడు'గా వినిపించాడు

"బాపూ! నువ్వేడున్నావు బాపూ
చూపూ మాకెవ్వడున్నాడు కాపు?
నీవు పుట్టిన రోజని అంటారు నేడు
నేను చెప్పదలచినాను దేశపు గోడు.
... ...
రాజకీయాలకు పెద్దైన నీవారసు
వాజన్నలకు నేత దేశం బేవారసు.
కలుగజేస్తున్నాడు 'అపును'ల కవకాశాలు
'కాదు'ల ప్రాణాలకు బిగించి పాశాలు.
చెట్టు పేరు చెప్పి అమ్ముతున్నాడు పండ్లు
గిట్టకున్నా కొంటున్నాము లేవు కండ్లు.
స్వాతంత్ర్యం వచ్చి దాటినాయి ఏండ్లు పన్నెండు
బానిసత్వము నుండి బయటపడలే దెవండు.
... ...

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"ధనవంతుల ధర్మకర్తృత్వ దీక్ష
ధనహీనులకు శ్రీరామ రక్ష"
హే రామనామాంతుడ! నీవన్నావా మాట
అనాదిసత్యం సనాతన మాపాట.
సర్వం దైవాధీనం నువ్వున్నప్పుడు
సర్వం ప్రభుత్వాధీనం యిప్పుడు.
కర్రు, కలప, కలం, సూది, సలాక
కదలవు పడంది ప్రభుత్వ పతాక.
వివాహం, విరహం, ప్రణయంయావత్తు
వివాదాల వేదిక ప్రభుత్వం సొత్తు.
... ...
అప్పులపాలై పోయింది జనత
తప్పులకుప్పై పోయింది ప్రభుత.
... ...
నాడు నీనాడు ప్రజాసేవ ప్రవృత్తి
నేడు అయికూచున్నది దొంగ వృత్తి.
... ...
బ్రతుకును క్లిష్టతరం జేసెడి విజ్ఞానం
మూలమును క్లిష్టతరం జేసెడి వ్యాఖ్యానం.
... ...
కనిపెట్టిన అణుజ్వాల గోళాలపీడ
కాటేస్తానంటున్నది కనిపెట్టినవారిని కూడ.
... ...
నీ గొడవ అర్థంగా లేదానాడు
నా గొడవ నేడు వినేవాడు కూడాలేడు.
... ...

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రభుతా మకరి గ్రసిత ప్రజాగజేంద్రుని మొర
ప్రాణంబుల్ తావుల్ దప్పినాయిరా దొర."[102]

పోతన భాగవతంలో మకరికి జిక్కి జీవన్మరణ స్థితిలోనున్న గజేంద్రుని మొరను విష్ణుమూర్తికి విన్పించాడు.[103]

అలాగే కాళోజీ ప్రభుతామకరి గ్రసిత ప్రజా గజేంద్రుని మొరను బాపూ జయంతి సందర్భంగా వినిపించాడు.[104]

ఒక దేశం ఇతర దేశాలతో సంబంధ బాంధవ్యాలను ఏర్పరచుకోవడం ప్రతి దేశానికి అవసరం. దానినే విదేశాంగ విధానం అంటారు. మనది అలీన విధానం.[105] పొరుగు దేశాలైన పాకిస్తాన్, చైనాలు భారత

---

102. నా గొడవ పరాభవ శరత్తు - పుటలు - 2,3,4,5,6,7

103. "లావొక్కింతయులేదు ధైర్యము విలోలంబయ్యెఁ బ్రాణంబులున్
తావుల్దప్పెను మూర్ఛవచ్చెఁదనువున్ డస్సెన్ శ్రమంబయ్యెడిన్
నీవే తప్ప నితఃపరంబెఱుంగ మన్నింపదగుం దీనునిన్
రావే యీశ్వర! కావవే వరద! సంరక్షింపు భద్రాత్మకా"!!

104. ఈ కవితను కాళోజీ 1960 సం॥రము అక్టోబర్ 2 నాడు బాపూజీ జయంతి సందర్భాంగా ఏర్పాటుచేసిన కవిసమ్మేళనంలో విన్పించాడు.

105. "సైనిక కూటములలో చేరకుండా స్వతంత్రమైన విదేశాంగ విధానం అవలంబించడమే అలీన విధానం. విదేశీవ్యవహారాలనిర్వహణలో స్వాతంత్ర్యాన్ని స్వేచ్ఛను కలిగివుండడమే అలీనవిధానం. ఏ కూటములలోనూ చేరకుండా అన్ని దేశాలతోనూ స్నేహంగావుంటూ అంతర్జాతీయ సంబంధాలలో ఉద్రిక్తతలను సడలపరుచు ప్రభావాన్ని కలుగజేసే విధానము అలీన విధానంగా పేరు పొందింది".

అంతర్జాతీయ సంబంధాలు - పుట-262
సం॥ ఆచార్య కె. మధుసూదన్ రెడ్డి
డా॥ యం. సత్యనారాయణరావు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దేశ ప్రాంతాన్ని తమకు చేతనైనంత మేరకు ఆక్రమించాయి.[106] అయినా పాలకులు 'హిందూ-చీనీ భాయీ భాయీ', 'హిందూ-పాక్ భాయీ భాయీ' అన్నారు. భారతదేశ భౌగోళిక స్వరూపంపైన స్పష్టమైన, నిర్దుష్టమైన దృష్టిలేని విదేశాంగ విధానాన్ని, పొరుగు దేశాలతో మనకు భయంలేదని పలికే పాలకుల నిర్లక్ష్యవైఖరిని అధిక్షేపించాడు కాళోజీ.

"భారత-చీనా, భారత-పాకుల
దౌత్యము-బాంధవ్యాలు సలామత్.
... ...
పడగల వైరం తోకల మైత్రి
నానుడి వేడివాడి సలామత్.
ప్రభుత్వాలకు 'నీతి' సలామత్
ప్రజలందరికి 'భీతి' సలామత్
సరిహద్దులపై పటాల ములకు
మాటు సలామత్ వేట సలామత్
... ...
భాయీ భాయీ మాటసలామత్
పిడికిలిలో గ్రెనేడు సలామత్
... ...

106. కాశ్మీర్ సంస్థానాన్ని బలవంతంగా పాకిస్తాన్‌లో చేర్చుకొనుటకు సాయుధ గిరిజనులను కాశ్మీరు భూభాగంపైకి పంపి దండయాత్ర ప్రారంభించి పాకిస్తాన్ కాశ్మీరులో మూడింట ఒక భాగం ఆక్రమించింది." అంతర్జాతీయ సంబంధాలు - పుటలు 294,295.

"జమ్ము కాశ్మీర్ రాష్ట్రంలోని లధక్ ప్రాంతంలో 'అక్సాయిచిన్' అనే భాగాన్ని తనదని చైనా ఆక్రమించుకొంది." అంతర్జాతీయ) - పుట 299.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'రాన్ ఆఫ్ కచ్' వియ్యాలు సలామత్
కాశ్మీరము కయ్యాలు సలామత్
... ...
వహ్వారే వారే వహ్వారే
నవ్వే వారందరు బేజారే"[107]

ప్రాచీన కవులు శరత్కాల చంద్రుణ్ణి ప్రణయ, విరహభావాలకు ఉద్దీపన భావంగా వాడుకున్నారు. ఆధునిక కవులు ప్రజా జీవనబాధను వినిపించారు. శ్రీశ్రీ శరచ్చంద్రునికి మానవుని ప్రోగ్రెసు-నాన్‌ప్రోగ్రెసు రిపోర్టును వినిపించాడు.[108] కాళోజీ శరచ్చంద్రునికి అవినీతి పాలన రిపోర్టును వినిపించాడు. ఈ దేశం ధనవంతుల గుత్తాధిపత్యంలో చిక్కుకున్నదని, ఇక్కడ వనరులన్నీ పాలకులకు దత్తత చేయబడ్డాయని, ఇది పర్మిట్, కోటా, లైసెన్సుల రాజ్యమని, ప్రభుత్వం నుండి ప్రణయందాకా అంతా కల్తీ అని, ఇది హక్కులకు దిక్కులేని రాజ్యమని, ప్రేమకు తావులేని దేశమని, గుండాలపై చర్యను హింసగా భావించే అహింసా ప్రభుత్వమని కాళోజీ సమకాలీన ప్రభుత్వ వ్యవహారాలను అధిక్షేపిస్తూ శరత్కాలచంద్రునికి వినిపించాడు.

"ఇక నీతో ఏం చెప్పేది? జాబిలీ!
ఇది పర్మిట్, కోటా, లైసన్సుల రాజ్యం
సామంత నాయకుల మొనాపలీ
కుబేరుల, కుబేరాల గుత్తాధికారం
అన్ని సోర్సులు, రీసోర్సులూ
ఓటు సరఫరాదార్ల కైవసం.

107. నా గొడవ పరాభవ శరత్తు - పుటలు 11, 12, 13, 14.
108. శ్రీశ్రీ ఖడ్గసృష్టి - పుట 10

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఏమి చూచి ముచ్చటపడమంటావు హిమాంశూ!
ప్రభుత్వం నుండి ప్రణయందాకా అంతా కల్తీ
అడుగడుగునా పరాభవం
హక్కులకు దిక్కులేదు
మక్కువలకు ఆస్కారంలేదు అవకాశంలేదు
గుండాలపై చర్య తీసుకోవడం హింస
... ...
వికసించని సుమగంధం దోపిడీ జరుగనిచోటూ
పకపక నవ్వేపాపం అలజడి వినబడని చోటూ
ఎక్కడైనా చూస్తే ఒట్టని
చుక్కలు నీ సాక్షిగా చెబుతున్నవి విను!"[109]

ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజా జీవన సంక్షేమం ముఖ్యం. కానీ అధికారుల భక్షణకు, అవినీతిపరుల రక్షణకు శ్రీరామ రక్ష జరుగుతుందని పాలకుల అవినీతిని విమర్శించాడు.

"రాజ్యాంగము సవరణలకు
పంచతంత్ర కౌటిల్యము
... ...
ఎన్నికల్లో నిలిచి కాయ
ఓటు సరఫరాదారులు
... ...
ఎన్నిక ఖర్చుకు లెక్కకు
మించిన చీకటి మూటలు.
అవినీతిని తరిమివట్టు

109. నా గొడవ పరాభవ శరత్తు పుటలు - 44, 45.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

న్యాయము కాళ్ళకు బంధము.
ప్రియదర్శిని నడవడికి
సిండికేటు పిడివాదము.
... ...
స్వాహాకార సంఘాలకు
సబ్సిడీల సంభావన.
... ...
నల్ల బజారు లాభాలకు
తెల్లటోపి శ్రీరామ రక్ష"[110]

ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయాలుంటాయి. అవి ప్రజాకీయాలు (ప్రజలసంబంధమైనవి) కావాలని ఆశిస్తాడు కాళోజీ. కాని నేతలకు రాజరికాలనీతి అలవడింది. అది పంచ తంత్ర కుతంత్రాల బాపతుది. ప్రజాస్వామ్య దేశంలో ప్రజాస్వామ్యసిద్ధాంతం ప్రకారం రాజనీతి కన్న ప్రజాభీతి వారికి అవసరం.

"ప్రజాకీయాలీనాటికి
ప్రయోగదశకు రాలేదు.
... ...
నేతలకు అలవడింది దండిగ రాజనీతి
అది రాజరికాల నాటిది
పంచతంత్రం బాపతుది
రాజనీతికి బదులు నేతకు
ఉండవలసింది ప్రజాభీతి."[111]

---

110. నా గొడవ పరాభవ హేమంతం - పుటలు - 53, 54.

111. నా గొడవ పరాభవ హేమంతం - పుటలు-56,57.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జనం గొర్రెల్ని అధికారపార్టీ గొల్లన్నలు ఏలుతున్నారంటాడు. గొల్లన్నంతా తన మంచికే చేస్తాదనుకోవడం గొర్రెకు రివాజు. పాలక గొల్లన్నలంతా తమ మంచికే పాటుపడ్తా రనుకుంటాయట జనం గొర్రెలు. ప్రతిపక్షం మందకుక్కఅరుపును పిచ్చిమొరుగు డనుకుంటుందట అధికారపార్టీ. విచక్షణాజ్ఞానం లేని జనం గొర్రెదాటు వ్యవహారాన్ని అన్యాపదేశంగా అధిక్షేపించాడు 'గొర్రెదాటు' అనే కవితలో కాళోజీ.

"గొల్లన్నయాతనంతా తనకోసమే అనుకుంటాది గొర్రె
గొల్లన్న కొలిచే మల్లన్న తానే అనుకుంటాంది గొర్రె
మోసంలోపడి మోచ్చం చూస్తాంది గొర్రె

మందలపడి మురుస్తాంది గొర్రె
తెగ బలుస్తాంది గొర్రె

గొల్లన్నే గొర్ల పాణాలు నిలుపుతాడనుకొంటాంది గొర్రె
గొల్లన్నపై పంచపాణాలు నిలుపుకుంటాంది గొర్రె
గొల్లన్న పాదాలపడి పాణాలు పదలాలనుకుంటాంది గొర్రె

మందలపడి మురుస్తాంది గొర్రె
తెగబలుస్తాంది గొర్రె

గొర్రె దాటు కనుకట్టు నిలుపుకుంటాంది గొర్రె
మంద కుక్కది పిచ్చి మొరగుడను కుంటాంది గొర్రె
దాని దౌడలు దగ్గరపడితే హాయనుకుంటాంది గొర్రె

మందల పడి మురుస్తాంది గొర్రె
తెగబలుస్తాంది గొర్రె"[112]

---

112. నా గొడవ పరాభవ శిశిరం - పుట-3,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అవినీతికి కేవలం పాలకులే బాధ్యులు కారు. వారిపాలనలో పనిచేస్తున్న వివిధశాఖల ఉద్యోగులు కూడా భాగస్వాములే. నేటి వ్యవస్థలో అవినీతి తన విశ్వరూపం ప్రదర్శిస్తోంది. ధర్మసంస్థాపనార్థం శిష్ట రక్షణకు దుష్ట శిక్షణకు భగవంతుడు యుగానికో అవతారంగా దశావతారాలెత్తాడు. నేటి సమాజంలో స్వార్థపోషణార్థం దోపిడీ మూకుమ్మడిగా దశావరాలెత్తిందంటాడు కాళోజీ. జీతభత్యాలతో పాటు లంచాలు దిగమింగి డొక్కలు తేలేసిన ప్రభుత్వోద్యోగులను మత్స్యావతారులుగాను, పరిపాలనా కవ్వానికి వీపిచ్చిన అధికారులను కూర్మావతారులుగాను, ప్రభుత్వం సొమ్మును దిగమింగడంలో ప్రసిద్ధి పొందిన గ్రామాధికారులను అశుద్ధం తినే వరాహావతారులుగాను, నరులై అధికారం చేపట్టి సింహాలవలే పీడకులైనవారిని నరసింహావతారులుగాను, క్షాత్ర ధర్మాన్ని నిర్మూలించి భారతాన్నేలిన బ్రిటిష్ వైస్రాయులను పరుశురామావతారులుగాను, పైసా బిచ్చంతో అధికారం సంపాదించి ప్రజల తలలపై తాండవం చేసే రాజకీయ నాయకులను వామనావతారులుగాను, స్వార్థం మాటున దాగి ప్రత్యర్థుల హతమార్చేవారిని రామావతారులుగాను, పగటి కన్నాలను, చీకటి పన్నాగాలకు తోడ్పడుతూ అధికారం దుర్వినియోగం చేసేవారిని కృష్ణావతారులుగాను, మానవులను బలిగొంటూ అహింసా సూత్రాలనే వల్లించే కుహనా పాలకులను బుద్ధావతారులుగాను, వస్తువులను కల్తీచేసి స్వార్థాన్ని పోషించుకొంటూ రేపటి మాటే లేదని చెప్పే వ్యాపారస్థులను కల్క్యావతారులుగాను చిత్రిస్తూ అధికారుల దోపిడీని దశావతారాలకు సమన్వయించి చూపాడు 'దశావతారాలు' అనే కవితలో కాళోజీ.[113]

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏ పౌరుడైనా నేరం చేస్తే రాజ్యాంగ బద్ధంగా న్యాయ సమ్మతంగా శిక్షించాలి. అంతేగాని అధికార దుర్వినియోగానికి పాల్పడి చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని అన్యాయంగా ప్రవర్తిస్తే

113. నా గొడవ పరాభవ శిశిరం - పుట-27.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సహించలేడు కాళోజీ. పౌర హక్కుల కోసం పోరాడే పౌరులపై అణచి వేత చర్యల పేరిట జరిపే ప్రజాస్వామ్య విరుద్ధమైన చర్యలను ఎప్పుడూ నిరసిస్తూ వచ్చాడు కాళోజీ. 1972 లో వెంగళరావు హోం మంత్రిగా ఉన్నప్పుడు పౌరహక్కుల కోసం పోరాడేవారిపై పోలీసులు చట్ట విరుద్ధ మైన చర్యలకు పాల్పడ్డారని భావించి పోలీసుల చట్ట విరుద్ధ చర్యలను, వాటిని సమర్థించే కౌటిల్య కళ్ళ పత్రికలను వ్యతిరేకించాడు కాళోజీ.

"గుండె లేని ప్రభుత్వం
గుండా హోం మంత్రి
రాకాసి చేష్టలకు
కాళ్ళూ చేతులు పోలీసులు
దేశానికి గుండె వంటి ప్రజలను
చీల్చి తొక్కేస్తరు.
కౌటిల్యపు కళ్ళ పత్రికల కిదంతా
'దౌర్జన్య ప్రజ్వలనము
శాంతి భద్రతల రక్షణ
ప్రజాస్వామ్య పాలన' "114

మనది పేరుకు మాత్రమే ప్రజాస్వామ్యం. ఆచరణలో ప్రజల దోపిడీకి పబ్లిక్ సెక్టర్. నల్లబజారు నాటకాలకు, కల్తీ వ్యాపారాలకు, లంచగొండి వ్యవహారాలకు, సరుకుల కరువుకు, ధరల పెరుగుదలకు, సారా వ్యాపారాలకు ప్రభుత్వ యంత్రాంగమే కారణమంటూ నిర్ద్వంద్వంగా ప్రకటించాడు కాళోజీ.

114. నా గొడవ 1975-77 - పుట-9.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"నల్లబజారు నాటకాలకు
ప్రభుత్వము రంగము రంగస్థలము
కలితీ మందుల కార్ఖానాలకు
అండదండలు అధికారులవి
లంచగొండులకు లంజెదిబ్బలకు
ఆసరంతా ఆఫీసర్లది
సరుకు కరువుకు ధరల పెరుగుకు
సరకారోరిదే ఘరానా కీరితి
... ...
వారె వహ్వారే ప్రభుత్వం
పేరుకు మాత్రం ప్రజల ప్రభుత్వం
ప్రజల దోపిడికిది పబ్లిక్ సెక్టర్"115

ప్రజ్ఞయే మానవుని శక్తి (Knowledge is Power) అంటారు పెద్దలు. నేటి వ్యవస్థలో తెలివి ప్రమాదకర మంటాడు కాళోజీ. ప్రభుత్వ రహస్యాలను తెలుసుకొని బయటపెట్టే పత్రికా రచయితలకు, రచయితలకు, కవులకు ప్రభుత్వం తలపెట్టే ప్రమాదాలను గమనించమంటాడు. రాజ్యాంగబద్ధమైన వాక్స్వాతంత్ర్యం, పత్రికా స్వాతంత్ర్యం అధికారుల పదఘట్టనల క్రింద నలుగుతుందంటాడు కాళోజీ.

"ఏకలితిలో ఏమంత్రున్నదో
కెలికితివా కస్సంటడు
వెలికితీస్తె బుస్సంటడు
మాటెత్తితె కాటేస్తడు

115. నా గొడవ 1975 - 77 - పుటలు - 10, 11.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తెలివి ప్రమాదం ప్రళయం
శాంతి భద్రతలకు భంగం"[116]

దేశద్రోహులకు ప్రభుత్వం అండదండ లుండుట క్షమించరాని నేరం. దేశసంపద స్వార్థపరుల, దేశద్రోహులైన అధికారుల సహాయంతో నల్లబజారులో ఘరానా దొంగల ద్వారా రవాణా జరుగుతుంది. ఇటువంటి ప్రయత్నంలో భాగంగానే రైల్వేశాఖకు చెందిన ఓ ఘరానా వ్యక్తి ప్రభుత్వాధికారుల సహాయంతో ఉక్కును దొంగరవాణా చేయడం ప్రారంభించాడు. ఊహించకుండా అతడు పట్టుబడ్డాడు. ఈ వార్త 14-10-1974 ఇంగ్లీషు వార్తాపత్రిక 'దక్కన్ క్రానికల్'లో ప్రచురితమైంది.[117] ప్రతికా ముఖంగా ఈ వార్తను చదివిన కాళోజీ హృదయం గాయపడ్డది. స్వార్థంతో దేశలక్ష్మిని ఫణమొడ్డే అవినీతి పాలనను, కర్తవ్యనిర్వహణకు పాటుపడ్డ పోలీసుల ధైర్యాన్ని అక్షర బద్ధం చేశాడు.

"ఎన్నాళ్ళకు పోలీసులు
ఇంతైనా జేసినారు
అందుకు వారికి సలాము
బోవెన్ పల్లిలో ఘనుడు
ఎన్నేళ్ళ బట్టి
బంగారం వంటి ఉక్కు
దొంగ సరకు
బాహాటంగా నల్లని
బేరాలకు వాడు తాండో

116. నా గొడవ 1975-77 పుట - 11.

117. Deccan Chronicle - Date 14-10-1974 I Page.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఎవరికెరుక?

... ...

ఎంత మంది సి. ఎం. లో
ఎంత మంది మినిస్టర్లో
ఇటువంటి లాభసాటి
బేరాలా బేహారీల
అంతర్వాహిని దార్లు
స్త్రీ చరిత్ర రహస్యాలు
పురుషుని భాగ్యం సోర్సులు
దేవతలకే తెలియవంట"[118]

రాజకీయ నాయకులు చెప్పేదొకటి చేసేదొకటి. పైకి రాజ్యాంగానుసారం నటిస్తూనే కుటిలవిధానాలు ఆచరిస్తుంటారు. ఇందిరాగాంధీ పాలన ఈ పరిస్థితికి అద్దం పట్టిందని కొందరి అభిప్రాయం. పాలన సవ్యంగా సాగాలంటూనే ప్రజాదోపిడి సాగిందంటారు. తమ పద్ధతితో ఏకీభవించనివాని పీకనొక్కబడిదని, ప్రచారసాధనాలనన్నింటిని తమ ప్రచారంకోసమే వాడుకోవడం జరిగిందని కాళోజీ ఇది అసలు సిసలైన ఫాసిజమని ఇంతకంటే 'మార్షల్‌లా' నయమని నియంతృత్వ పోకడలు కలిగిన పాలనను నిరసించాడు.

"ప్రచార మహిమ - మహత్తు
అన్ని సాధనాలు చేపట్టిన సత్తా
ఎదురూ బెదురూ లేని అధికారం
ఓట్లు రాబట్టుకునే చాతుర్యం
పైకంతా రాజ్యాంగానుసారం

118. నా గొడవ 1975 - 77 పుట - 34.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఏకీభవించనోని పీకనొక్కు సిద్ధాంతం
అసలు సిసలైన ఫాసిజం
ఇంతకన్నా 'మార్షల్ లా' నయం"[119]

1975 లో దేశంలో ఆంతరంగిక అత్యవసరపరిస్థితి (Internal Emargency) ప్రకటింపబడింది. దీని పర్యవసానంగా ప్రాథమిక హక్కులు రద్దయ్యాయి. రాష్ట్రప్రభుత్వాల కార్యనిర్వాహణ విషయాలు కేంద్రప్రభుత్వ శాసనాలకు కట్టుబడ్డాయి. ప్రధాని మాటకు అడ్డు లేకపోయింది. అధికృత హింసతో ప్రచార సాధనాలన్నింటిని వశపరచుకోవడం జరిగిందని, ఎదురుతిరిగినవాని పీక నొక్కబడ్డదని, కాదంటే కటకటాల వెనుకకు నెట్టివేయబడ్డారని అత్యవసర పరిస్థితిలో సాగిన నియంతృత్వ పోకడలను ధైర్యంగా నిరసించాడు కాళోజీ.

"నేనెవరో చెప్పగలరా
ఏకీభవించనోని పీకనొక్కు సిద్ధాంతం
నా సిద్ధాంతము నమలుజరుపు
అధికారము నాకున్నది
నా మాటను మెప్పించెడి
అందరితో ఒప్పించెడి
ప్రచారసాధనాలు
భూగోళం స్థాయిలోన
నాకు గలవు.
నేనంటే దాదాపు అందరికీ అదురు బెదురు
నా అండన ఉంటేచాలు అందరికీ హాయి సుఖము
నా మాటకు ఎదురు చెప్పకుంటే చాలు

119. నా గొడవ 1975-77 - పుట-99.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గౌరవము, మర్యాద
నేనెవరో చెప్పగలరా?"[120]

కాళోజీ కవితలద్వారానే కాక కరపత్రాలద్వారా కూడా అవినీతి పాలనను నిరసిస్తూ వాటిని ప్రజలకుపంచాడు.[121] 1978లో ముఖ్యమంత్రి చెన్నారెడ్డి పాలనలో జరిగిన అవినీతిని, పోలీసుల దౌర్జన్యాన్ని ప్రతిఘటిస్తూ కాళోజీ కరపత్రాన్ని రచించి నిర్భయంగా ప్రజలకు పంచి పెట్టాడు.

"ఓట్లకు బుట్టి ఓటర్లనె
షాట్లతో మలిపేస్తావా
మతామనిషి మర్రిచెన్నా
ముఖ్యమంత్రివా నీవు.
... ...
ప్రజల మాన ప్రాణాలను
కబలించే పోలీసుల
సమర్థించు మతాతత్వ
పెత్తందారీనాయక
మర్రిచెన్నా ఏమంటవ్?
కాళోజీ అడుగుతాండు"[122]

ఈ రకంగా నిర్దిష్టమైన లక్ష్యశుద్ధిలేని అసమర్థపాలనను, అవినీతిని, ఆశ్రిత పక్షపాతాన్ని, దోపిడీని, దౌర్జన్యాన్ని, ప్రజాస్వామ్యబద్ధంకానీ

120. నా గొడవ 1975-77 పుటలు 97, 98
121. కరపత్రం - తే॥ 8-4-1978 కాళయుక్త ఉగాదినాడు.
122. పైదే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పాలకుల చర్యలను, ఆచరణశూన్యమైన పాలకుల ఉపన్యాసాలను, ఒకటేమిటి సమకాలీన సమాజంలో ప్రజాస్వామ్యబద్ధంకాని చర్యలన్నింటిని పసిగడ్తూ నిశితంగా ఎండగట్టాడు. "ప్రజలకోసం ప్రజోద్యమాలను, రాజకీయ దశలను కవిత్వీకరించాడు కాళోజీ"[123] "వేమన్న తనకాలం నాటి మత వ్యవస్థలోని మాలిన్యాన్ని, మతాచార్యుల మాయవేషాలను బట్ట బయలుచేస్తే కాళోజీ వర్తమాన సమాజంలోని రాజకీయ నాయకుల గుట్టు రట్టు చేశాడు. వేమన్న - మతం = కాళోజీ అని చెప్పవచ్చు"[124]

IV. ఓట్ల కవితలు :-

ప్రజాస్వామ్య వ్యవస్థకు ఎన్నికలు పునాదిరాళ్ళ వంటివి.

ప్రజాస్వామ్య దేశంలో పరిపాలనాధికారం మెజారిటీ ఓట్ల ద్వారా నిర్ణయించబడుతుంది. ప్రజాపాతినిధ్యం వహించకోరే వారు ఓట్లు రాబట్టుకోవడానికి అడ్డదారులు తొక్కుతుంటే కాళోజీ సహించడు. ప్రజలకు ఓటు విలువను తెలియజేస్తూ కవితలు వినిపించాడు. గెలుపొందిన ప్రజా ప్రతినిధులు అధికార దుర్వినియోగం చేస్తుంటే, ఎన్నికలు జరిగినప్పుడల్లా ఓటర్లను అభ్యర్థుల వ్యక్తిత్వాలను గుర్తించి, సక్రమ రీతిలో ఓటు హక్కును వినియోగించుకొని, నిజమైన ప్రజా ప్రతినిధులను ఎన్నుకొని ప్రజాస్వామ్య పరిరక్షణ చేయవలసిందని ప్రజలకు పిలుపునిచ్చాడు.

1949 లో పోలీసు యాక్షన్ తరువాత స్టేట్ కాంగ్రెస్ ప్రత్యేక సంస్థగా ఏర్పడింది. పట్టీ కాంగ్రెసుకూ, తాలూకా కాంగ్రెసుకూ ఎన్నికలు ప్రకటించారు. ఆ సమయంలో కాళోజీ అభ్యర్థుల ఉపన్యాసాలు

123. తెలంగాణ రైతాంగ పోరాటం-ప్రజాసాహిత్యం పుట 217 డా॥ జయధీర్ తిరుమలరావు

124. ప్రజాకవి వేమన - పుటలు 412, 413 డా॥ ఎన్. గోపి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మోసపోక గుణాలను గణించి సరైనఅభ్యర్థులను గుర్తించి ఓటేయ మన్నాడు. ఓటు వేయడం అంటే పిల్లలాట కాదు. ప్రజలు తమకు కావలసిన వస్తువులను కొనుగోలు చేస్తున్నప్పుడు సరుకు నాణ్యతను పరిశీలిస్తారు. మన్నికను ఆలోచిస్తారు. అలాంటప్పుడు ప్రజా స్వామ్యానికే ప్రాణతుల్యమైన ఓటును సరియైన రీతిలో వినియోగించాలి. "ప్రజా స్వామ్యంలో పౌరుని అజాగ్రత్త నియంతృత్వ వ్యవస్థలో నియంత క్రూర పాలన కంటే ప్రమాదకరమైనది"[125] అని అరిస్టాటిల్ చెప్పాడు. పార్టీ పేరుతో నిజాయితీ లేని అభ్యర్థులను ఎన్నుకోవడాన్ని కాళోజీ "చెరకు తీపని వంట చెరకు నమిలేమా"? అని ప్రశ్నిస్తాడు. గుడ్డిగా ఓట్లు వేసి తర్వాత తలబాదుకుంటే ప్రయోజనం శూన్యమని ఓటు విలువను తెలియ చేశారు. 'ఓటిచ్చునప్పుడె' అనే కవితలో కాళోజీ-

"ఓటిచ్చు అధికారమున్నట్టివారు
ఎన్నికల సమయమున తిన్నగా వినుడు
మట్టి బానలు కొనిన కొట్టి చూచెదము
సరకు కొన వీధెల్ల తిరిగి చూచెదము
... ...
ఓటు వేయుట పిల్లలాట యెట్లగును?
అభ్యర్థులై ఓటులడిగేటి వారు
ఏమేమి జేసిరో ఎటువంటి వారో
... ...
చెరకు తీపని వంట చెరకు నములుదురా?

---

125. భారత ప్రభుత్వము - రాజకీయాలు - పుట 244.
సం॥ ఆచార్య కె. కమునాథక్ తెలుగు అకాదమి ప్రచురణ - రెండవ ముద్రణ 1987.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పురుషులెవ్వారు కాపురుషులెవ్వారు
గుర్తించి ఓటులను గురిపింపవవలయ
ప్రాణతుల్యము ప్రజాస్వామ్యమున ఓటు
వినియోగ పరచుటకు అనువైన ఘడియ
ఏతెంచె నేతెంచె నిన్నాళ్ళకైన
అనుచుంటి నీ మాట అనుభవము కొద్ది
ఓటిచ్చునప్పుడే ఉండాలె బుద్ధి
ఎన్నుకొని తలబాదు కొన్న నే మగును?
తర్వాత ఏడ్చినను తప్పదనుభవము"[126]

తదనంతరం జరిగిన ఎన్నికల సందర్భాల్లో కూడా వివిధ పార్టీల వారు ఉపన్యాసాల ద్వారా, కరపత్రాల ద్వారా, పత్రికలద్వారా తమ తమ పార్టీలవారు తమ ఎన్నికల ప్రచారంలో ఉపయోగించుకునేంతగా ఈ కవిత ప్రచారానికెక్కింది.

1951 - 52 లో మొదటి సార్వజనీనఎన్నికలు జరిగాయి. కాంగ్రెసు పార్టీ వాళ్ళు, కమ్యూనిష్టుపార్టీ వాళ్ళు స్వాతంత్ర్యోద్యమ కాలం నాటి నినాదాలతో ప్రచారంచేయసాగారు. కాళోజీ స్వాతంత్ర్యోద్యమ కాలంనాటి నినాదాలకు కాలం చెల్లిపోయిందని నేటి సామాజికావసరాలను తెలుసుకొని నినదించడం శ్రేయస్కరమన్నాడు.

"మందులు పాతవివాడిన
వెనుకటి దేవుల వేడిన
పరిణామము వింటుసున్న
ఫలితము లేదుర అన్న

126. నా గొడవ మొదటి సంపుటం - పుట - 54.

CC-0. In Public Domain..Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

... ...
కట్టాలిక క్రొత్త యెర
దించాలొక క్రొత్త తెర
పాత ఆట రక్తి కట్టదు
పాత సరకుధర గిట్టదు
మారాలిక లేబుల్ ప్యాకింగ్
మారాలిక స్టేజుల సెట్టింగ్
ఏడు తిరిగిన పంచాగాలు
చూపవు తిథివారాలు"[127]

1967 నాటికి మూడు పర్యాయాలు జరిగిన సార్వజనీన ఎన్నికల్లో కాంగ్రెసుపార్టీ మెజారిటీ సంపాదించి అధికారంలోకి వచ్చింది. కాడెద్దుల చిహ్నంతో గెలిచిన కాంగ్రెసు రైతుల సమస్యలను పట్టించుకోలేదు. పైగా అవినీతికి ద్వారాలు తెరిచి అక్రమాలకు ఆలవాలమైంది. నాల్గో పర్యాయం (1967లో) జరుగనున్న సాధారణ ఎన్నికల్లోనైనా కాంగ్రెసు పార్టీకి ఓట్లు వేయక ప్రజాస్వామ్య పరిరక్షణకు, రైతు సంక్షేమానికి పాటుపడే పార్టీని ఎన్నుకోవలసిందిగా కాళోజీ ప్రజలకు పిలుపునిచ్చాడు.

"ఓ ఓటరుకాపన్నా!
ఎద్దుల తప్పేమిలేదు
కాడి పెట్టుకున్నందుకే
మురిసిపోయి దేబెవోలె
ఓట్లు మేపి పంట మాట
మరిచి నీవు పస్తుంటివి
బలిసి రేగి కాడెద్దులు
జంట వీడకుండ మేసి

127. నా గొడవ మొదటి సపుటం - పుటలు - 55, 56

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రంకె వేస్తు తిరుగుచుండె
ఏనాడైనను కాడికి
బండో, గొర్రో నాగలో
కట్టిన పాపాన పడక
గోమాతకు ధవుడనుకొని
కాడెద్దుల పూజ జేసి
నైవేద్యాలంద జేసి
ఉత్సవాలు జరుపుకుంటు
ఊరేగింపులు తీస్తూ
పౌరపాటు, గ్రహపాటు
అలవాటు అన్నట్టుల
మూడుసార్లు ఓట్లేసి
స్వర్గానికి ఉట్టి కట్టి
లొటక లేస్తు చస్తుంటివి
అయ్యో! ఖర్మం అంటూ
నెత్తంతా బాదుకుంటు"[128]

"ఎన్నికలు స్వేచ్ఛాపూరితంగానేగాక నిష్పక్షపాతంగా జరుపవలె. ఎన్నికలపై ఏవిధమైన పరిమితులు, ఆంక్షలు విధించరాదు. దీనితోపాటు ఎన్నికల్లో పక్షపాత ధోరణి, అవినీతి, లంచగొండితనం మొదలైన వాటికి తావు యివ్వరాదు" [129] కనుకనే కాళోజీ ప్రజాస్వామ్యానికి ప్రాణభూతమైన ఓట్లను సక్రమరీతిలో స్వేచ్ఛగా స్వచ్ఛందంగా వినియోగించనీయకుండా అక్రమమార్గాలకు, అవినీతి విధానాలకు పాల్పడి

---

128. నా గొడవ పరాభవ వర్షం - పుటలు 42, 44
129. భారత ప్రభుత్వము - రాజకీయాలు - పుటు 244

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సాయుధ పోరాటానికి అవకాశం కల్పించవద్దని అభ్యర్థులను హెచ్చరించాడు.

"ఎత్తులతో జిత్తులతో ఆధిపత్యముతో
ఎన్నికల పరువును మషి చేయకండి
రాజ్యాంగమున కనుగుణ్యశీలముతో
రాణించి వోటులను నాటనీయండి
స్వచ్ఛంద శక్తితో కురిసిన వోట్ల
స్వారస్య మొకసారి బలకనీయండి
చెప్పలేదనకండి చెప్పనీయండి
చెప్పుదెబ్బలదాక రానీయకండి
ఓట్లతిన్నని బాట కడ్డురాకండి
షాట్లతో మిము దింపపురికొల్పకండి"[130]

"క్విట్ ఇండియా" ఉద్యమాన్ని దృష్టిలో పెట్టుకొని గాంధీజీ తెల్లవారి పరిపాలనను తొలగించవలసిందిగా భారత ప్రజలకు "Do or Die"అనే నినాద మిచ్చాడు. మూడు సార్లుఎన్నికల్లో గెలిచి జనులకు ఏమీ చేయని కాంగ్రెసు పార్టీని 1967లో నాల్గోసారి జరుగనున్న ఎన్నికల్లో ఓడించవలసిందిగా "Quit Power" అనే నినాదంతో గద్దించాడు. ఈ విషయమై మహాత్మునివలె కాళోజీకూడ "Do or Die" అని ప్రజల్ని హెచ్చరించాడు. పరతంత్ర పాలనను తొలగించడానికి స్వాతంత్ర్యోద్యమ నాయకులు జరిపిన పోరాటాన్ని కళ్ళార చూసిన కాళోజీ స్వాతంత్ర్యానంతరం జనులకు పరాభవం కలిగించిన అధికారపార్టీయైన కాంగ్రెసును తొలగించవలసిందిగా ఉద్బోధించాడు.

130. నా గొడవ పరాభవ వర్షం - పుట 44

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"Do or Die !' అని జనాన్నీ
'Quit India!' అది మనని పరాభవించే బలగాన్నీ
హెచ్చరించిన మొనగాడొకండుండేవాడు ఈ దేశంలో
'బాపూ!' అని పిలువబడేవాడు
నలుబదిరెండు, ఆగష్టులో ప్రేల్చాడొక శాంతిబాంబు.
అతని పేరు గాంధీ
అతని పేరనే మళ్ళీ అదేమాట అనుచుండిరి
ఆగస్టు నలుబదిరెండు స్మృతికని
'Do or Die' అని జనాన్ని
'Quit Power' అని మనని పరాభవించే బలగాన్ని
పరాభవ సంవత్సరం ముగిసేనాటికి
ప్రజాస్వామ్య పరాభవం తొలగాలని
హెచ్చరిస్తున్నాను జనాన్ని
హెచ్చరిస్తున్నాను ప్రభుత్వాన్ని
'Do or Die' !
Quit Powr !
ఓటర్లూ
ఏమైనా చేయండి! లేకుంటే చావండి!
ఎన్నికల్లో మీ ఓట్లను సక్రమంగా వాడండి
గుత్తాధికారమంత చేజిక్కిన ముఠాబలం
గద్దె జారితేగానీ ప్రజాస్వామ్యం బ్రతకదు[131]
... ..."

1952 నుండివరుసగా మూడుసార్లు ఎన్నికల్లో గెలిచిన కాంగ్రెసు పార్టి దాని మనుగడకోసం, ఎన్నికల్లో గెలవడంకోసం, పలుకుబడికోసం,

131. నా గొడవ పరాభవ శరత్తు పుటలు 57, 58

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అవకాశాలకోసం ప్రజాస్వామ్య విధానాలను కాల రాచింది. ఈ పరిస్థితికి కారణభూతురాలైన ఇందిరను కాళోజీ 'వటసావిత్రీ పూజల వార కాంతగ" అధిక్షేపించాడు. అవినీతికి ఆలవాలమైన కాంగ్రెసు పార్టీకి, దళారులకు, నల్లబజారు వ్యాపారస్తులకు, దోపిడీదారులకు, అవకాశవాదులకు ఓటువేయక అటువంటివారిని మట్టికరిపించాలని కాళోజీ ప్రజలకు పిలుపునిచ్చాడు.

"వట సావిత్రీ పూజల వారకాంతకా ఓటు?
పార్టీ పథకాల డాబు దలారీలకా ఓటు?
సారా కూరాపోరే
బేరాలకా మన ఓటు?
నల్ల బజారు భవనాలకు
వల్లె వేయ నా ఓటు?
స్టేటు బ్యాంకు నోటుకాయు
కూటమికా మన ఓటు?
లూటీ చేయగ పర్మిటు
చీటీయా మన ఓటు?
ప్రజాస్వామ్య అంత్యక్రియల
సామగ్రియా మన ఓటు?
వేటకాని పని సులువుకు
మాటు మంచెయా ఓటు!
పౌరమతము సున్నజేయు
నేతా గిరికా ఓటు?"[132]

132. నా గొడవ పరాభవ హేమంతం - పుట - 18

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఎన్నికల ప్రచారంలో గుండాయిజం. డబ్బును పంచి ఓట్లు కొనడం. ప్రత్యర్థులకు ఓట్ల వేయడానికి సిద్ధపడ్డ ఓటర్లపై అధికార పార్టీ అభ్యర్థులు కాల్పులు జరుపడం జరిగింది. రాజ్యాంగబద్ధమైన పౌర హక్కుల పరిరక్షణ కరువైనందుకు కాళోజీ చలించి పోయాడు.

"నాదేశాన్ని పాలించేదీ
నా జాతిని రక్షించేదీ
నా శక్తిని పోషించేదీ
నా ఓటును శాపించేదీ
గుండాలా? తుపాకి గుండ్లా?
సట్టా వ్యాపారం దిండ్లా?
ప్రజాస్వామ్య లక్షణ రక్షిత
భారత రాజ్యాంగం కండ్లా?
ఇంతేనా ఈ దేశం గతి?
ఓటర్లకు పోయిందామతి?
సహ్యమగునా అభిమానక్షతి?
వరమా? ఏమిటి మనకీ దుస్థితి?"[133]

1967 ఎన్నికల ప్రచారంలో తారసిల్లిన పరిస్థితి ఈ నాటికి కూడ ఎన్నికల ప్రచారంలో అదివార్యంగా సాగడం శోచనీయం.

జాతి క్షేమాన్ని మరిచి ప్రజావసరాలను విస్మరించి అధికార మదాంధతతో గతం గరం మసాలలు చల్లి సీట్లు గెలువడమే సర్వస్వ మనుకున్న కాంగ్రెసు పార్టీ 'నమ్మినాన బోస్తే పుచ్చి బుర్రయిన' పార్టీగా కాళోజీ అధిక్షేపించాడు.

133. నా గొడవ పరాభవ హేమంతం - పుట - 72

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"నమ్మినాన బోస్తే పుచ్చే బుఱ్ఱయింది పార్టీ
జాతి క్షేమం మరిచి ముఠాకు బందీ అయింది పార్టీ
కాడెద్దుల చిహ్నంతో పూర్తిగా మొద్దయింది పార్టీ
అధికారం చేపట్టి మదాంధతకు గురైంది పార్టీ
సీట్లు గెలువటమే సర్వస్వమను కుంటున్నది పార్టీ
రాజ్యం ప్రజల దన్నమాటే మరిచింది పార్టీ
రాజ్యాంగం అస్తిత్వాన్ని ఎరగనంటున్నది పార్టీ
ఎన్నికలంటే యుద్ధం అంటున్నది పార్టీ
బాపూజీ పేర మళ్ళీ కాడెద్దులకు
పట్టం కట్ట మంటున్నది పార్టీ
అధికారం చెలాయించుకునే బలం
తమకే ఉందంటున్నది పార్టీ
ప్రత్యర్థుల ప్రభుత్వాన్ని ఎన్నడం
ఆత్మహత్యంటున్నది పార్టీ"[134]

పోలీసు యాక్షన్ తర్వాత 1949లో ఓటు విలువను తెలియజేస్తూ కాళోజి "ఓటిచ్చునప్పుడే" అనే కవితను రాశాడు. ఎన్నికల రంగంలో ఆకవిత చిరస్థాయిగా నిలిచిపోయింది. మళ్ళీ పదిహేడేండ్ల తర్వాత కాళోజి 1967లో జరుగుతున్న ఎన్నికల్లో ఓటు శక్తిని తెలియజేస్తూ ధర్మ సంస్థాపనకు కురుక్షేత్ర యుద్ధ రంగంలో కృష్ణుడు వినిపించిన భగవద్గీత వలె ప్రజాస్వామ్య సంస్థాపనకు ఓటు గీతను వినిపించాడు.

"ప్రజామతము అనాది
అది నేతాగిరికి పునాది

134. నా గొడవ పరాభవ శిశిరం - పుట - 26.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆకతాయి ఆగడాల
నాపు, అణుచు, డాలు, కత్తి
అరాజకాల 'అయిసుబర్గు'
కరిగించెడి కొలిమి తిత్తి
భారత రాజ్యాంగ సూర్య
కిరణము వాక్కొక్క ఓటు
పదవీ మత వ్యామోహిత
గణపతి, తలపోటు ఓటు"135

ఈవరకే మూడుసార్లు జరిగిన ఎన్నికలు జరిగాయి. ప్రజా ప్రాతినిధ్యం వహించే అభ్యర్థుల వ్యక్తిత్వాలను అంచనా వేసుకోక గుడ్డిగా ఓట్లు చేయడం జరిగింది. దానితో ప్రజాస్వామ్యం అసమర్థుల చేతుల్లోనూ అవకాశవాదుల కోరల్లోనూ, దోపిడీదారుల చేతుల్లోనూ బందీ అయ్యింది. నాల్గో పర్యాయం జరుగనున్న (1967) ఎన్నికల్లోనైనా ఓటర్లు అభ్యర్థుల మంచి చెడ్డలను గుర్తించి సరైన అభ్యర్థులను ఎన్నుకోవలసిందిగా కాళోజీ ఓటర్లకు తెలిపాడు.

"అభ్యర్థి ఏ పార్టీవాడనికాదు
ఏపాటివాడో చూడు
ఎన్నుకుంటే వెలగబెట్టడంకాదు
ఇందాక ఏంచేశాడో చూడు
ఇప్పుడు కట్టే ముడుపులుకాదు
ఇందాక చెల్లించింది చూడు
పెట్టుకునే టోపీకాదు
పెట్టిన టోపీచూడు

135. నా గొడవ పరాభవ హేమంతం - పుట - 77

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఎగరేసిన జండాకాదు
చాటున ఆడించిన దండాచూడు
మనిషిని చూడు, చరిత్రనుచూడు
నడువలుకాదు, నడవడి చూడు"[136]

పరాభవ సంవత్సరాంతంలో (1967) జరిగే ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగింపబడి పరాభవసంవత్సరంతో పాటు స్వేచ్ఛగా ప్రజాస్వామ్యం పరాభవ తొలగిపోవుటకై కాళోజీ "నా గొడవ"ను విని పించాడు.

"పరాభవంతోపాటు
ప్రజాస్వామ్య పరాభవము తొలగిపోవ
సక్రమముగా ఎన్నికలు
జరుగుటకే నా గొడవ"[137]

గూడుపుఠాణీ కోట అయిన కాంగ్రెసు పార్టీని పరాజయం గావించి ప్రజాస్వామ్య పరిరక్షణకై కొత్తపార్టీని అధికారంలోకి తెస్తారని ఆశించారు.

"గూడుపుఠాణీ కోటల కూల్చేడి
ఓటుల వూటల చిమ్మును తప్పక
పదవుల కోరలు ఊడిన నేతల
మోరలు చూడగ ముచ్చట తప్పక
... ..."

---

136. నా గొడవ పరాభవ శిశిరం - పుట - 13
137. నా గొడవ పరాభవ హేమంతం - పుట - 68

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పెత్తందారీ పడగలు చితుపగ
వోటుల బడితెలు ఆడును తప్పక
భ్రాంతి ప్రభావము తొలగించుటకని
క్రాంతి భానుడుదయించును తప్పక"[138]

ఎన్నికల ఫలితాలను బట్టి చూస్తే కాళోజీ ఆశయం ఫలించలేదు. కాంగ్రెసు పార్టీయే మెజారిటి సాధించి అధికారాన్ని చేపట్టింది. పాలకుల అధికార దుర్వినియోగాన్ని అర్థం చేసుకొని తన ఓటు గీత తాత్పర్యాన్ని బోధపరచుకోని ప్రజల మనస్తత్వానికి కుంగిపోయాడు కాళోజీ.

ఓట్ల కవితల్లో ప్రజల శ్రేయస్సుకు కాపలా కాసే Watch Dogలా పని చేశాడు కాళోజీ. నిద్రమత్తులో మునిగిపోయిన ప్రజలకు వైతాళికుడిగా గొర్రెతలకాయలకు అదిలింపులా కవిత్వం చెప్పాడు. ఈ కవితల్లో కాళోజీని కేవలం కాంగ్రెసుకు వ్యతిరేకిగా అర్థం చేసుకుంటే పప్పులో కాలేసినట్టే. కాంగ్రెస్సో, కమ్యూనిస్టో మరెవడో కాళోజీ గొడవ అదికాదు. ఎవడైనా సరే మూడుసార్లు గద్దె నెక్కిస్తే నువ్వేం చేశావు? మూడుసార్లు గద్దె నెక్కించి నువ్వేం బావుకున్నావు? ఇవి కాళోజీ చారిత్రక ప్రశ్నలు. మళ్ళీ మోసపోతావా? ఆలోచించమనీ, ఓటు విలువ తెలియని నిరక్షరాస్య అసంఖ్యాక జనావళిని ఉద్దేశించి వారి భాషలోనే, వారి కష్టసుఖాల అవగాహనా మాధ్యమంలోనే జాగృతం చేశాడు.

V. ప్రజాస్వామ్య పరిరక్షణ :

భారతదేశం 1950 లో సర్వసత్తాక ప్రజాస్వామిక రిపబ్లిక్ (Soverign Democratic Republic) గా రూపొందించబడింది. దీని ప్రకారం రాజ్యాంగంలో ప్రజలకు సమానత్వపు హక్కు, స్వాతంత్ర్యపు

138. నా గొడవ పరాభవ శిశిరం - పుట-11.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

హక్కు, దోపిడీని నివారించే హక్కు మొదలైన ప్రాథమిక హక్కులు (Fundamental Rights) సంక్రమించాయి. స్త్రీ పురుషుల జీవన భృతికి సమానావకాశాలు, దేశసంపదను ప్రజలకు సమానంగా పంచడం, కార్మిక సంక్షేమం, ప్రజలందరికీ పని, విద్య, ప్రజాజీవన ప్రమాణాన్ని పెంచడం మొదలైన నిర్దేశక సూత్రాలు (Directive Principles) నిర్దేశింపబడ్డాయి.

మనం ప్రజాస్వామ్య వ్యవస్థను ఏర్పరచుకొన్నా పాలకుల పుణ్యమా అంటూ ప్రజల కడగండ్ల గొంగళ్ళు ఎక్కడివక్కడే ఉన్నాయి. ఏండ్లు గడిచినా ప్రాథమిక హక్కులకు రక్షణలేకపోవడం, నిర్దేశక సూత్రాలనుబట్టి ప్రజాజీవన ప్రమాణం పెరుగక పోగా పాతపీడనపోయి కొత్త దోపిడీ ఎదురైంది. హద్దులుమీరిన దౌర్జన్యాలు అలాగే కొనసాగు తున్నాయి. ఏ దౌష్ట్యాలయినా అకస్మాత్తుగా నశించవు. దానికి ఎన్నో ఉద్యమాలు అవసరమవుతూ ఉంటాయి. కాళోజీ ప్రజాస్వామ్య పరిరక్షణకై నిజాం అనంతర ఉద్యమాలన్నింటితో కూడా భుజం కలిపాడు. గొంతూ కలిపాడు.

కొత్త నాయకుల కొత్త రకం దోపిడీని ప్రతిఘటించని ప్రజలను జూచి నివ్వెరపోయాడు. నిస్వార్థంతో, త్యాగంతో పరాయి పాలనలోని దోపిడీని ఎదిరించిన నా వారంతా ఏమయ్యారని ప్రశ్నించాడు.

"ఏరీ! వారు నా వారలు
ఆ నాటి ఆ శూరులు ?
వీరేనా! నా వారలు
ఆ నాటి ఆ శూరులు ?
పెత్తందారీ బలాల
చిత్తు జేయబూని నోరు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'పిల్లల కోడట్లు' ఎగసి
దేగ తలను తన్ని నోరు
'ఈనినావు' రోషంతో
పూని పులిని డాసినోరు
ఏరీ! వారు నా వారలు
వీరేనా! నా వారలు
వీరేనా! ఆ శూరులు?"[139]

"ఆనాటి రజాకార్ల
రూపుమాపినట్టి నేను
ఈనాటి రజాకార్ల
'నాయక్' నై వెలుస్తుంటి
ఎందులకని? ఏమైనది? నాకేమైనది?
ఎడదమేక, మెదడు నక్క—
మనసు తోడేలు, కుక్క—
మాదిరిగ బ్రతుకుచుంటి ?
ఇంతకన్న ఏదో ఒక
పశువునైతె మేలుకద"[140]

నియంతృత్వానికి అవకాశమివ్వక, దోపిడీకి తావివ్వక, ప్రజల భావాలకు స్వేచ్ఛ, హక్కులకు రక్షణ కల్పించడమే ప్రజాస్వామ్య వ్యవస్థ ధ్యేయం కావాలంటాడు.

139. నా గొడవ పరాభవ వర్షం - పుట-5.
140. నా గొడవ 1975-77 - పుటలు-72, 73.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"ప్రజాస్వామ్య మంటేమిటి ?
ప్రజా రాజ్యమంటేమిటి ?
... ...
మానవత్వానికి మనుగడ
దానవత్వానికి ఎదదడ
గుండాతనానికి దగడు
గూడుపుఠానికి బెగడు
... ...
సంరక్షిత పౌరమతము
స్వాతంత్ర్యమునకు హితము
హక్కుల కాపాడు కోట
మక్కువ వికసించుతోట"[141]

స్వాతంత్ర్యం పేరుకే వచ్చిందా? బానిసత్వ లక్షణాలు పోలేదు. రాజ్యాంగం సమకూర్చిన ప్రజాస్వామ్యం పేరుకే ప్రజాస్వామ్యమా? అది ప్రజలను దోచుకునే 'జాలరివలగా' మారిందా? అంటూ మనవారి పరిపాలనను 'అరిపాలన'గా వర్ణించాడు కాళోజీ.

"బానిసత్వ లక్షణాలు
పోని స్వరాజ్యం బోడిది
బోడితలకు అరువు అప్పు
పూల జడల శోభింపవు.
ప్రజాస్వామ్య ప్రథాబద్ధ
రాజ్యాంగం సమకూర్చిన
మూల భూత సూత్రాలను

141. నా గొడవ పరాభవ వర్షం - పుటలు-24, 25.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జాలరి వలగా మారిచి
'జగన్నాథ రథచక్రాల్'
సాగకుండ రహదారుల
భూమిపుండ్ల ప్రాజెక్టుల
ముళ్ళడొంకల బ్లాకుల
ఏర్పాటుకు సుపటిష్ట
పార్టీ బలగం బలాల
సహమత సంఘీభావన
మహిమతోడ వర్ధిల్లెడి
పరిపాలన అరిపాలన
ఉరి ఊయల లాలన.[142]

సామాజికార్థిక సమతను కాంక్షించి బయలు దేరిన ఉద్యమాలు వాటి సిద్ధాంత రాద్ధాంతాల మధ్య బేధాభిప్రాయాలతో విడిపోయి చల్లారి పోతున్నాయి. ఉద్యమకారుల అనైక్యతను ఆసరాగా చేసుకొని పాలకులు ఉద్యమాల్ని అణచివేసి హాయిగా అవినీతిని, అధికృత హింసను కొన సాగిస్తున్నారు. పరిస్థితిని అంచనా వేసుకొన్న కాళోజీ ఉద్యమకారులు సమైక్యభావంతో అవినీతి చీకట్లను పారద్రోలవలసిందగా కోరుతున్నాడు.

"ప్రమిదలు కోటానుకోట్లు
వత్తులు కోటాను కోట్లు
శాంతి జ్యోతి వెలిగింపగ
సమిధలు కోటాను కోట్లు
చీకట్లను పారద్రోల
చేష్టలు కోటానుకోట్లు

142. నా గొడవ పరాభవవర్షం - పుట 39

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వెలిగీ వెలుగకమున్నే
విరుగబడి చల్లార్పగ
మిడుతలు కోటానుకోట్లు
... ...
కారణంబు గానలేక
'కారకుడని' ఒకరినొకరు
కసిరి కొనుచు కాటులాడి
ప్రమిదెలు పగులగొట్టినాము
వత్తులు లాగేసినాము.
చిలిపి చేష్టలాపండి
స్నేహంగా మెలగండి
చిన్నగ అన్నారెవరో
మిన్నులనుండో ఏమో
స్నేహంగా ఉంటే ఇంతటి
చీకటి ఉండేదేనా?
స్నేహంగా ఉంటే వత్తులు
నిలిచి వెలుగకుండేవా"[143].

కాళోజీ కవితల ద్వారానే కాకుండా కరపత్రాల ద్వారా కూడా ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రయత్నించాడు. ఈ ప్రయత్నంలో భాగంగానే రచించింది "ఆగష్టు పదిహేను మహోత్సవం అంత్యక్రియలు

143. నా గొడవ పరాభవ వసంతం - పుటలు - 58, 60.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

స్వాతంత్ర్య సరోవరంలో సూతకస్నానం త్రయోదశస్వాతంత్ర్యోత్సవం 1959" అనే కరపత్రం.[144] స్వాతంత్ర్యానంతరం శవంగా మారిన కాంగ్రెసు పార్టీ పన్నెండేళ్ళపాటు కుళ్ళి కంపుకొడుతూ దేశ వాతావరణాన్ని కలుషితం చేస్తున్నదనీ ఆ కుళ్ళిన శవాన్ని నేడే (15ఆగష్టు1959) దహనం చేసి అంత్యక్రియలు నిర్వహించి సూతకం పోవడంకోసం స్వాతంత్ర్య సరోవరంలో స్నానం చేయాలంటాడు. ఇదే 15 ఆగష్టు 1959 స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకొనే పద్ధతి అంటూ ఈ కరపత్రంలో పేర్కొన్నాడు కాళోజీ. కాంగ్రెసు పార్టీ వాళ్ళను శవారాధకులుగా పేర్కొంటూ మూఢభక్తికి తిలోదకాలివ్వవలసినదంటూ 'నేడే మూఢభక్తికి విసర్జన' అని ప్రకటించాడు. ఈ కరపత్ర రచన ద్వారా కాళోజీ అధికారపార్టీయైన కాంగ్రెసు పట్ల తన నిరసనను ప్రకటించాడు. ఈ కరపత్రరచనం తాపీ ధర్మారావుగారి 'సూరిమరణం' లేక 'బండిరాపల్లకి' అనే నాటికను గుర్తు చేస్తుంది.[145]

కాళోజీ అనుభవంలోకి వచ్చే ప్రతి విషయానికి స్పందిస్తాడు. పరాభవనామ సంవత్సర గ్రీష్మర్తువులో భరించలేని ఎండలు కాసాయి. పరాకాష్ఠనందుకొన్న ఉష్ణోగ్రతను పాలకుల అక్రమవర్తనకు ప్రతీకగా తీసుకొని పరాభవ గ్రీష్మం అనే కవితను రచించాడు. అన్యాయాల్ని, అక్రమాల్ని సహిస్తూ బ్రతికే జనమున్నంతకాలం అవి కొనసాగుతూనే ఉంటాయి. బానిస జీవిత విధానం నుండి జనం మేల్కొని ప్రజలపాలిటి గ్రీష్మాతపమైన అన్యాయాల్ని ఎదుర్కొమంటాడు కాళోజీ.

144. ఇది ఎనిమిది పేజీల కరపత్రం, 1959 ఆగష్టు 15న ప్రచురింపబడ్డది. కాంగ్రెసు పార్టీని వ్యంగ్యంగా విమర్శిస్తూ కాళోజీ రాయగా స్వతంత్ర పార్టీ కన్వీనర్ ఆర్.వి.సుబ్బారావు దీనిని విడుదల చేశారు.

145. కొత్త పాళీ - పుటలు-63-87; తాపీ ధర్మారావు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"మిరుమిట్లు గొలిపే వెలుతురిది
చిమ్మచీకట్లను వ్యాపింప జేసేది.
సిమెంటు భవనాల కాచేది
పూరి గుడిసెల దగ్ధం చేసేది.
ఆతతాయి రాళ్ళరాయళ్ళ
'మోతుబరీ' పీతిరిపాతర్ల
మురుగుళ్ళ పదును జోలికిపోక
కసితో ముడ్డెండిన జనుల
మంచినోటి గోలెపుటడుగుల
దాకా నాకేసేది గ్రీష్మాతపం
పరాభవం పొయ్యేదాకా
తప్పదు మనకీ పరాభవం
పరాభూతులు చావనంతవరకు
తిరుగబడి పోరేవరకు
పరాభవం తప్పదు."[146]

పాలకుల అవినీతి అంతులేనిదైనప్పుడు ప్రజలు తిరుగబడుతునారు. కొత్త వ్యవస్థకోసం ఎదురుచూస్తారు. ప్రజాస్వామ్యంలో అధికారంలో ఉన్న పార్టీ మెజారిటీని కోల్పోయి కొత్తపార్టీ అధికారంలోకి రావడం జరుగుతుంది. 1952 నుండి 1966 వరకు మూడుసార్లు జరిగిన సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెసుపార్టే మెజారిటీ సాధించి అధికారంలోకి వచ్చింది. క్రమంగా కాంగ్రెసు పాలనలో అవినీతి పేరుకొని పోయింది. చట్టాలను చుట్టాలు చేసుకొని పబ్బం గడుపుకోవడం మొదలైంది. నల్ల బజారు జోరుగా సాగింది. విచ్చలవిడితనం హెచ్చింది. అందుకే కాళోజీ

146. నా గొడవ పరాభవగ్రీష్మం - పుటలు 18, 19

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1967లో నాల్గోసారిజరుగనున్న సార్వత్రిక ఎన్నికలల్లో కొత్తప్రభుత్వాన్ని అధికారంలోకి తేవాలని నాగొడవను వినిపించాడు.

"ప్రజలే ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవలసింది
లేవండి ! లేవండి ! ! జాగ్రత్తపడండి
మళ్ళీ అనలేదనకండి కాళోజీమాట వినండి
మళ్ళీ ఒక దుమారంగా రేగండి
మళ్ళీ ఒక ఉప్పెనగా లేచి దూకండి
మళ్ళీ ఒక తిరుగుబాటు చేయండి
నిర్భయులు కండి, నీతిని నిలువద్రొక్కుకొండి
అవినీతిని గద్దెదించండి. లేవండి! లేవండి!!"[147]

కాళోజీ అవ్యాహతంగా తన గొడవను వినిపించినా, ప్రజా వేదికల నెన్నింటినో ఎక్కి ఉపన్యసించినా ప్రజల్లో మార్పు రాలేదు. ఓటర్ల తీర్పును బట్టిచూస్తే 1967 సార్వజనీన ఎన్నికల్లో కూడా కాంగ్రెసు పార్టీయే మెజారిటీ సాధించి అధికారాన్ని చేపట్టింది. హింస, దోపిడీ, అవినీతి కార్యక్రమాలు యథేచ్ఛగా సాగనారంభించాయి. ఫలితం లేదని గ్రహించిన కాళోజీ తిరుగుబాటు చేయవలసిందిగా ప్రజలకు పిలుపునిచ్చాడు. ప్రజలు తిరుగుబాటుచేస్తూ ఉదయిస్తున్న బాలభానులవలె తల ఎత్తుక తిరుగుతూ మార్చ్ ఆన్ చెయ్యమన్నాడు.

"దోపిడీ, దౌర్జన్యానికి కారకులగు
దుష్టుల, దొంగల ముఠాల
రక్షించెడి అధినేతల
అసహ్యించి, కసిబూని

147. నా గొడవ పరాభవ వర్షం - పుట - 58.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రూపుమాపు ధీమాతో
బ్రతుక దలచినట్టి
మనిషి బ్రతుకు తిరుగుబాటు"[148]

అశాంతికి నిలయమైన పరిస్థితిలో పాలకులు ప్రజల్ని శాంతి యుతంగా ప్రవర్తించమని పదే పదే జోకొడ్తుంటారు. సమాజంలో దౌర్జన్యం, దోపిడీ, అవినీతి, ఆశ్రిత పక్షపాతం తాండవిస్తున్నప్పుడు శాంతికి తావెక్కడుంటుంది? జీవితమే దుర్భరమైన సమాజంలో ప్రజలు శాంతితో వర్తించడం సాధ్యపడదు. అందుకే కాళోజీ ఇలాంటి సమాజాన్ని చక్కదిద్దుకోవడానికి సత్యాగ్రహమో, సాయుధ రణమో చేపట్టమంటాడు. అంతేకాక సత్యాగ్రహాలతో చక్కబడని పాలనలో అవసరమయితే సాయుధ రణమే శరణ్య మంటాడు.

"శాంతిగ మెలుగుట మంచిదెకాని
శాంతి పరిస్థితి కలదా? సఖుడా!
సత్యాగ్రహమా? సాయుధ రణమా?
చప్పున ఏదో తేల్చుము సఖుడా!
సత్యాగ్రహమున దుశ్శాసనులను
సంభవమా సరిదిద్దుట సఖుడా!!"[149]

మనిషికి కనీసావసరాలైన కూడు, గూడు, గుడ్డ కరువైనప్పుడు ప్రభుత్వం రూపొందించే శాసనాలు, చెప్పే నీతులు, చేసే ప్రవచనాలు అతని బ్రతుకు పోరాటాన్ని ఆపలేవంటాడు.

---

148. నా గొడవ 1975-77 పుట. 8
149. నా గొడవ 1975-77 పుట. 24

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శాసనాల ఏనుగులూ కంచెలూ
నీతుల కందకాలు గోతులూ
ప్రవచనాల బార్బ్‌డ్ వైర్లూ
'షూట్ ఎట్ సైట్' హెల్లిష్ ఫైర్లూ
కంచం మంచం అందని మనిషికి
అడ్డంకులు కాజాలవు; నేస్తం!"[150]

ఏ వ్యవస్థలోనైనా ప్రజల హక్కులకు భంగం కలిగినప్పుడు తమ హక్కులను కాపాడుకోవడానికి ప్రజలు తిరుగుబాటు చెయ్యడం తప్పని సరి. ఇది చరిత్ర చెప్పిన సత్యం. అందుకే "Voilence leads to Counter Voilence" అంటాడు థొరో. పాలకులు ప్రజల హక్కులకు న్యాయం చెయ్యడానికి బదులుగా తమ హక్కుల రక్షణకోసం తిరుగబడే ప్రజలపై హింస జరిపితే ప్రతిహింస సహజంగానే పుట్టుకొస్తుంది. అందుకే హింసను చేపట్టిన హిరణ్యకశిపునిపై నరసింహుడు చేసిన ప్రతిహింస సరియైనదే అంటూ సాంప్రదాయిక విశ్వాసాన్ని చెప్పి ప్రతి హింసను సమర్థిస్తాడు కాళోజి 1974 ప్రాంతంలో ప్రజల హక్కులకు భంగం వాటిల్లింది. ప్రజలు తమ హక్కులను కాపాడుకోవడానికి తిరుగబడితే ప్రభుత్వం హింసనుపయోగించి ఉద్యమాన్ని అణిచివేసింది. ఆ పరిస్థితుల్లో ప్రతిహింస తప్ప వేరే మార్గం లేదంటాడు కాళోజి.

"ఆపుదూడ రాజ్యంలో
అధికృతహింసేపాలన
అన్యాయం నిత్యకర్మ
అయినప్పుడు విసిగి రేగి

150. నా గొడవ 1975-77 పుట. 10

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రతి హింసను చేపట్టిన
ప్రతి నరుడూ నరసింహుడే
మాంధాతల మాటైతేం
మావ్‌సేటుంగ్ సూక్తయితేం
మానవుని జన్మహక్కు
మర్యాదను కాపాడగ
ప్రతి హింసను చేపట్టిన
ప్రతి నరుడూ నరసింహుడే
దితిపుత్రుల నెదిరిపోర
తిరుగుబాటు చేయు హక్కు
మాంధాతల ధర్మపథము
మర్మము, కాళోజీ మతము"151

అధికార బలంతో అధికృత హింస చెలరేగితే ప్రజలు తిరగబడి ప్రతిహింస చేయడం తప్పనిసరి అవుతుం దంటాడు కాళోజీ.

"ఒసే ప్రభుత్వమా!
దోపిడీ వర్గాలను నువ్వు అదుపులో పెట్టజాలనపుడు
పీడిత వర్గాలను నేను తిరగబడమంటే తప్పా?
బ్లాకుమార్కెటుదారుల నల్లబజారు కుబేరుల
నువ్వు ఉరిదీయలేనప్పుడు
ప్రజానీకాన్నే కసిదీర్చుకొమ్మనడం తప్పా
... ...
చెప్పు
ప్రతి హింస తప్పెట్లేనో చెప్పు

151. నా గొడవ 1975-77 పుటలు. 28, 29

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

హిరణ్యకశ్యపుని పొట్ట చీల్చిన
నరసింహుడు చేసిందే ప్రతిహింస
నువ్వు చేస్తున్నది హిరణ్యకశ్యపుని అధికృత హింస
నాది అక్షరాధికారం"[152]

కాళోజీ సాంప్రదాయకమైన విశ్వాసాలను ఆధునిక అవసరాల కనుగుణంగా సమర్థించి చెప్పడం కనబడుతుంది. ప్రాచీనకాలంలో కూడా హింస నరికట్టడానికి ప్రతిహింస తప్పనిసరియైన మార్గమని మన పురాణాలు ఘోషిస్తున్నాయి. అందుకే హింసా హిరణ్యకశ్యపులు పుట్టిన సమాజంలో ప్రతిహింసను చేపట్టే నరసింహులు పుట్టడం అనివార్య మంటాడు కాళోజి.

మానవ సంక్షేమాన్ని కాంక్షించే ఏ ఉద్యమానికైనా స్వాగతం పలుకుతాడు కాళోజి. మనవాడు చెప్పిన మాటైనా, మావో చెప్పిన మాటైనా అది మానవ సంక్షేమాన్ని కాంక్షించే దైతే సమాదరణీయమే.

"ఇంటి తేలును చితపడానికి
పరాయి చెప్పయితేం
మనం బరికాళ్ళనున్నప్పుడు
కాటెయ్య పడగెత్తిన నాగన్నల
వట్టి చేతుల శుద్ధబుద్ధావతారాలకు
అందుబాటులో ఉన్న
హోచిమిన్ గుతుపైతేం
మావో తుపాకి మడిమైతేం"[153]

---

152. నా గొడవ 1975 - 77 - పుటలు 8,9
153. నా గొడప 1975 - 77 - పుట 13

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సమాజంలో జరుగుతున్న దోపిడీకి విసిగి వేసారిపోయింది జనం. దోపిడీదార్ల భరతంపట్టడానికి సమాయత్తమౌతూ సాయుధ సన్నద్ధులవుతున్నారని దోపిడీదార్లను హెచ్చరించాడు కాళోజీ.

"నేటిసామాన్యుడు
తన తల తాకట్టుబెట్టి
తన రెక్కల కష్టం దోపిడీకి బలిపెట్టి
పడివుండ నిరాకరిస్తున్నాడు
... ...
అంతే కాదు
మన బొర్రల చీల్చి
మన బుర్రల చిదిపి
మన బొక్కసాల బద్దలుకొట్టి
హాయిగా బ్రతుకుదామని
సాయుధ సన్నద్ధుడౌతున్నాడు"[154]

7896

పాలకుల అధికృతహింసతో విసిగిన ప్రజలు విప్లవ వహ్నిని రేపడానికి సిద్ధంగా ఉన్నారు. కావల్సిందల్లా మేధావులు దాన్ని మండించడమే. ప్రజలు విప్లవానికి సుముఖంగా లేరను మాటలు ఒట్టి కల్ల బొల్లి మాటలంటాడు కాళోజీ.

"ప్రజల మేలును మరువక
పదిలపరిచి జంకు బిడియము
త్యజియించి, కష్టమోర్చి

---

154. నా గొడవ 1975 - 77 - పుటలు - 21,22

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆతతాయుల ఢీకొనువాడొకడుంటే చాలు
విప్లవవహ్నిని రేప
... ...
కాలి కాల్చగ ఎండివరుగైన
దినుసు సిద్ధమెప్పుడు దీన
బనుల మనుసులోని విసుగు"[155]

1975 ప్రాంతంలో దేశంలో అత్యైకవపరిస్థితి విధింపబడి పౌర హక్కులు కాలరాయబడ్డాయి. మీసా, నాసా చట్టాల క్రింద ఎంతో మంది జనం నిర్బంధింపబడ్డారు. కసాయి పాలన పదఘట్టనలో నలిగిన జనంలో పిలుపు లేకుండానే తిరుగుబాటు సహజంగానే సృజింపబడుతుందన్నాడు కాళోజీ.

"ప్రహ్లాదుల సత్యాగ్రహము
పరిహాసం పాలైనప్పుడు
నచ్చ జెప్పితే హిరణ్యకశిపుడు
నొచ్చు కుంటున్నప్పుడు
అధికృత హింసాకాండే
పరిపాలన అయినప్పుడు
ప్రతిహింస తప్పదు
నరసింహుడు ఏదో
ఓరూపు దాల్చి
అవుదూడ గుర్తు
హిరణ్యకశిపు రాజ్యాన్ని
... ...
అంతమొనర్చక తప్పదు

155. నా గొడవ 1975-77 పుటలు 25, 26

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

... ...
తిరుగుబాటు ఈ పరిస్థితిలో
తానే పుట్టుకొస్తుంది
'సృజన' ఆపబడదు
గుండెలోని కసే
'పిలుపి'స్తుంది
ఆయుధం పట్టిస్తుంది
'పిలుపు' తనంతతానే
అందుతుంది
'మీసా మైసమ్మ' మోసం సాగదు
తిరుగుబాటు ఆగదు"[156]

ప్రజాస్వామిక దేశంలో అప్రజాస్వామ్య చర్యలు బాహాటంగా కొనసాగుతుంటే ప్రజల మొరను వింటూ భాగవతంలోని మకరికర గ్రస్తుడైన గజేంద్రుని మొరను ఆలకిస్తూ కూర్చున్న భగవంతుడిలా మౌనంగా ఉండసాగింది రాజ్యాంగం. ఎంతకూ ఉలుకక పలుకక వుంటే బాధాగ్రస్తుడైన గజేంద్రుడు అసలు భగవంతుడనే వాడు ఉన్నాడా లేడా అన్న సందేహంలో పడతాడు.[157] అలాగే ప్రజా బాధాతప్తుడైన కాళోజీ ప్రజామొరను ఆలకింపని ప్రజాస్వామ్య బద్ధ రాజ్యాంగం ఉందా లేదా అన్న సందేహం వ్యక్తం చేస్తాడు.

---

156. నా గొడవ 1975-77 పుటలు 30, 31

157. "కలడందురు దీనులయెడఁ
గలఁడందురు పరమయోగి గణములపాలన్
గలఁడందురన్ని దిశలను
గలఁడు కలండనెడువాడు కలఁడో లేఁడో?"
శ్రీమదాంధ్ర మహాభాగవతం అష్టమ స్కంధం - పుట 95

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"కలదందురు లోక సభను
కలదందురు వూర వూర పంచాయితిలో
కలదు ప్రభుత్వమున అందురు
కలదు కలదన్నది
ప్రజాస్వామ్య మనెడు వింత
కలదో? లేదో?
... ..."158

మకరికర గ్రస్తుడైన గజేంద్రుని ఆర్తనాదానికి చలించి ఆనాడు విష్ణుమూర్తి గజేంద్రుని కాపాడాడు. మరి ఈనాటి హింసాయుత పాలనలో ప్రజలు 'లా' ఒక్కింత లేకుండైనారు. 'ఆర్డరు' విలోలమైనది. 'క్రమములు' తావులు దప్పినవి. రాజ్యాంగము మూర్ఛిల్లినది. ఇక సంరక్షింప వలసింది ప్రజాక్రోధ విష్ణుమూర్తే నంటాడు కాళోజీ. మేధావులు, ప్రజలు సమైక్యంగా పిలుపునిచ్చాడు.

'లా' వొక్కింతము లేదు
'ఆర్డరు' విలోలంబాయె
'క్రమముల్' తావుల్దప్పెను
మూర్ఛిల్లె రాజ్యాంగమున్
రావే 'ధీ' 'క్రోధశ్రీ'
సంరక్షించు పౌరాత్మకా"159

కాళోజీ ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజాస్వామ్య విలువలకు ప్రజల హక్కులకు భంగం కలిగినప్పుడల్లా ప్రతిస్పందించి, అధికారుల

158. నా గొడవ 1975-77 - పుటలు 13, 14

159. నా గొడవ 1975-77 - పుట 38

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అధికృతహింసను ప్రతిఘటిస్తూ ప్రజాస్వామ్య పరిరక్షణకై పాటుపడ వలసిందిగా 'నా గొడవ'ను వినిపిస్తూ వచ్చాడు.

IV యుద్ధ కవితలు :

పరాయి దేశంతో స్వదేశంతో స్వదేశానికి యుద్ధం వాటిల్లినప్పుడు దేశంలో వివిధ ప్రాంతాల మధ్య వైషమ్యాలు ఏర్పడినప్పుడు ప్రజల్లో ఆందోళన, దేశభక్తి భావం జాగృతం కావడం సహజం. ఇటువంటి పరిస్థితుల్లో కవులు మరింత బలంగా ప్రతిస్పందిస్తారు. జాతీయతను, సమరోత్సాహాన్ని కలిగిస్తూ ఆవేశ కవిత్వం రాస్తారు. దీనినే యుద్ధకవిత్వం అనవచ్చు.

'పంచశీల' ప్రాతిపదికగా విదేశాంగ విధానానికి కట్టుబడ్డ చైనా 1962లో భారతదేశాన్ని వెన్నుపోటు పొడిచింది. హఠాత్తుగా సంభవించిన చైనాదాడికి భారతదేశం విస్మయావేదనలతో ఎదురు దాడికి సిద్ధపడ్డది. ఈ సమయంలో రాజమహేంద్రవరంలో జరిగిన రచయితలసమావేశంలో నాటి కేంద్ర సమాచార ప్రసారాల శాఖామంత్రి బెజవాడ గోపాలరెడ్డి ప్రసంగిస్తూ ''సరిహద్దు సంఘర్షణను గురించి ఉత్తేజకరమైన రచనలు తెలుగులో రాలేవన్నారు''[160] నిజానికి ఇండియా - చైనా సరిహద్దు పోరాటాన్ని గూర్చి ఆనాటికే కొన్ని రచనలు వెలువడ్డాయి[161] ఆ సమా

---

160. "సరిహద్దు సంఘర్షణకు గురించి ఉర్దూ, పంజాబీ, మరాఠీ, హిందీ, బెంగాలీ రచయితలు ఉత్తేజకరమైన సాహిత్య నిర్మాణం చేశారు. కానీ తెలుగు రచయితలు చేయలేదు."

ఆంధ్రజ్యోతి దినపత్రిక 28-1-1963

161. 'విముక్తి' నవల-మాధురి-అకాడమీ పబ్లికేషన్సు-విజయవాడ
'నన్నుపిలిచింది' నవల-వినుకొండ నాగరాజు-పంచశీల పబ్లికేషన్సు, విజయవాడ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వేశంలో సభ్యుడుగా వున్న కాళోజీ మంత్రిగారి మాటలను సవాలుగా తీసుకొన్నారు[162] ఒట్టి మాటలతోనేగాక గట్టిమేలు తలపెట్టి "తుదివిజయం - మనది నిజం" అనే యుద్ధకవితా సంకలనాన్ని వ్రాశారు. సాధారణంగా ఉపన్యాసధోరణిలో ప్రబోధాత్మకంగా సాగుతుంది కాళోజీ కవిత్వం. ఈ కావ్యం సాహిత్య సౌరభాన్నికూడా కలిగి తనను కదలించిందని అచంట జానకీరామ్ పేర్కొన్నారు.[163] ఇందులో పదకొండు కవితలున్నాయి.

కావ్యంలోని మొదటి గేయం 'రక్తపుప్పలి'. మొదటి గేయం శీర్షికలోనే ప్రత్యేకతను సాధించాడు కాళోజీ.[164] చైనాకు సంబంధించి

'భారత విజయం' - నాటిక-బులుసు వెంకటేశ్వర్లు-వి బి. అండ్ సన్స్, కాకినాడ

'వెన్నుపోటు' పద్యకావ్యం-నల్లూరి వెంకటరత్నమాచార్యులు-సాహిత్య సేవా సనదం - గుంటూరు

'శత్రుంజయము' పద్యకావ్యం - కేతవరపు వెంకటరామకోటిశాస్త్రి

162. "తెలుగులో ఉత్తేజకరమైన రచనలు రాలేవా? లేక వచ్చిన రచనలు మంత్రివర్యుల దృష్టికి రాలేదా? మొదటి మాట నిజమైతే ఆంధ్ర రచయితలకు సిగ్గుచేటు. రెండో మాట నిజమైతే మంత్రిగారి మాట మన రచయితలకు ఇన్సల్టు." ఆంధ్రజ్యోతి 28-1-1963

163. ఆంధ్రజ్యోతి 28-1-1963

164. "ఉప్పలి అంటే మొండి చెయ్యి ఆకారంలో వుండే కుక్క గొడుగు. రక్తపుప్పలి అంటే ఎర్రని రంగులో మొండి చెయ్యి ఆకారంలోఉండే కుక్క గొడుగు. మూఢ విశ్వాసాలను అనుసరించి ఉప్పలి మొలిస్తే అనర్థదాయకమని ఇంటిని వదిలిపెడతారు. ఒకవేళ రక్తపుప్పలి మొలిస్తే వాడనే వదిలిపెడతారు. కుక్కగొడుకు దుర్వాసన వుండదు. ఉప్పలికి దుర్వాసన వుంటుంది. రక్తపుప్పలికి మరీను.రాజకీయ రచయితలు మావ్‌సేటుంగ్‌ను 'The Star over Cnina' అని పేర్కొన్నారు. చైనాకు సంబంధించినంతవరకు మావ్‌సేటుంగ్ 'అరుణతార' అయినా యుద్ధ సమయంలో ఇండియాకు 'రక్తపుప్పలి' అని పేర్కొన్నాను." కాళోజీతో ముఖాముఖి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నంతవరకు 'అరుణతార' అయిన మావ్ సేటుంగ్‌ను భారతీయుల పాలిటి రక్తవుప్పలిగా పేర్కొన్నాడు. గేయంలో మావ్ సేటుంగ్ దుర్బుద్ధిని, చౌఎన్‌లై ఛలమును, భారతీయుల పౌరుషాగ్నిని వివరించాడు.

"చైనా చీకట్లు బాప
వెలసినట్టి అరుణతార
ఎరుపుచుక్క కిరణం
మన పాలిటి రక్త వుప్పలియై
మొలుస్తుందని అనుకోలేదు వారు.
... ...
చాచా నెహ్రూతో
యతి కుదిరినవాడు
ప్రాసలో బెడిసిందని
మిడిసి మీదపడతాడని
అనుకోలేదు వారు
... ...
వానికి నరక చతుర్దశినాడు పొలిమేరల్లో
ఏదో విపరీత బుద్ధి పుట్టింది
హద్దుమీరి వచ్చేస్తున్నాడు
దేశంలోకి
... ...
ఈనాడు
ఈనాడులో కృష్ణులు, సత్యలు
లేరనుకుంటున్నాడు
జాతిలో ముసలం
పుట్టిందనుకుంటున్నాడు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మనప ర్తన వానికా
భ్రమ కలిగించింది
వాని భ్రమ తొలగించాలే
ఆ భ్రమ తొలగించిననాడే
మనకు దీపావళి
అందాక మనకు ప్రతిరోజు
నరక చతుర్దశికి పూర్వదినం"[165]

ప్రాణాలకు తెగించి దేశ రక్షణకోసం పోరుతున్న సైన్యాన్ని అభినందించే కవిత జై సేనా జైహింద్.[166]

"చిరకాలము మైత్రిపేర
సరిహద్దుల చేరవచ్చి
ప్రాకారము దాటుచున్న
పగటి దొంగలను మన
పొలిమేరల బైటిదాక

---

165. త్రుది విజయం-మనది నిజం-పుటలు 2, 3,4

165. "1966లో మాజీ ప్రధాని కీ॥శే॥ లాల్‌బహదూర్‌శాస్త్రి గారు 'జై జవాన్ జై కిసన్' అని నినాదమిచ్చాడు. కాళోజీ అంతకుముందే 1962 లోనే 'జై సేనా జైహింద్' అనే నినదించిన క్రాంతదర్శి. ఇందులోని 'జై సేనా' అనే పదంలో శ్లేషకూడా వుంది. కాళోజీ వాళ్ళ బంధువు గవిచర్లవాసి స్వర్గీయ డి. రాజాగారి కుమారుడు 'జయసేన' సైన్యంలో చేరి సరిహద్దు రక్షణకోసం చైనాతో యుద్ధం చేస్తున్నాడు. ఆయనకు జయమగుగాక అనేది కూడా దీంట్లో సూచితము. మరో అర్థం భారత సైన్యానికి జయమగుగాక అని" కాళోజీతో ముఖాముఖి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పొడిచి తరిమి వేయుచున్నా
జై సేనా! జై హింద్" 167

భారతదేశానికి ముప్పు వాటిల్లినప్పుడు భిన్నత్వంలో ఏకత్వాన్ని ప్రదర్శించేతత్వం భారత జాతికి సహజమనీ జాతియావత్తు ఐకమత్యంతో యుద్ధాన్ని ప్రతిఘటించవలిసిందిగా కోరాడు - కాళోజీ.

"భారతీయ సముదాయము
బాహ్య జీవిత విధాన
వివిధత్వము వైచిత్ర్యము
వేషభాష సంప్రదాయ
మందెకాని నిజము జూడ
ఆంతర్యము నందు
అంత ఏకత్వమే
భారతమాత స్వరూపము
భారతాంబ స్వరూపము
జనుల భావైక్యతలోనున్నది
జనుల ఆత్మైక్యతలో నున్నది."168

చైనీయులు మాక్‌మెహన్ సరిహద్దు రేఖను దాటి ఆక్రమించవలసినంత ప్రాంతాన్ని ఆక్రమించి యుద్ధ విరమణకు సిద్ధపడ్డారు. కాళోజీ చైనీయులబలాన్ని ఎలుగెత్తి చాటుతూ మాక్‌మోహన్ గీత కావలకు చైనీయులను తరిమిగాని భారతీయసైన్యం యుద్ధవిరమణ చేయకూడదన్నాడు.

167. తుది విజయం - మనది నిజం - పుట 7
168. పైదే పుట - 9, 10

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"చవన్లై ఫలకాపటములుబై!
ఛాఛా! ఛీఛీ......
ప్రహరి నుండి ఇంటిగోడల దాక
తంతూ తరుముతూ వచ్చి,
హఠాత్తుగ రణవిరమణ అంటే
మేము ఒప్పుకుంటామా?
ఛా ఛా ఎంత మాట?
మాకు రణవిరమణ
నిన్ను పొలిమేరదాట
తన్ని తరిమిన నాడే!
నలుబది నాలుగుకోట్ల
గొంతులు ఎలుగెత్తి నీవు
చేసిన రణవిరమణకు
యిచ్చే సమాధానం ఇంతే
ముందునడువు బైటికి
మాక్‌మెహన్ గీతకావలికి
నడుపవా? తన్ని బైటికి పంపిస్తాం"[169]

కళాకారుల నుద్దేశించి కాళోజీ అష్టపదుల జావళీల ఆలాపనకిది సమయముకాదని, కొండచాళ్ళ మంచు మీద కొంకర్లు బోవుచలిలో వీరోచితంగా వైరి సేనలతో పోరాడుతున్న భారతీయసైనికుల కండబలమునకు గుండెబలము చేకూర్చెడి కళలను తీర్చిదిద్దమని ప్రబోధించాడు.

"కుసుమాలకు గూడ అమ్మ
కొసల పదును పెట్టువారు

169. తు. విజయం - మనది నిజం - పుట 11

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కలమును కుంచెను మెత్తని
కత్తిజేసి వాడలేరా?
వాత్స్యాయన నిగూఢాల
వాస్తవ మెరిగిన ఘనులు
వర్తమాన పరిస్థితుల
స్వరూపాల నరయలేరా?
పగటిదొంగ సమూహాల
పొగరణచే మొనగాడా
సరిహద్దుల కాపాడే
సైనికుడా! వినుము వినుము.
కొండవాళ్ళ మంచు మీద
కొంకర్లు బోవు చలిలో
వీరోచితముగ నీవు
వైరులతో పోరుచుండ,
కలముకుంచె కదలికలును
కలవి, శక్తిత్రయము గలవి
ప్రతినబూని అహర్నిశలు
బలము గూర్చు నీ గుండెకు
తంజావూరే రాజుల
తరహా లాలసమాని
సమయోచిత వీరావే
శమునుబూని పూనింపగ
కలము కుంచె కదలాడెను
గళము తోడుగా పాడెను
... ..."[170]

170. తుది విజయం - మనది నిజం - పుట 17

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనాదిగా శత్రుదుర్భేద్యమై, భారతదేశ రక్షాకవచమై భారతీయులను విదేశీదాడుల నుండి కాపాడిన హిమాలయాలను చైనీయులు ఆక్రమిస్తున్నారు. జాతియావత్తు సమైక్యభావంతో కదనరంగానికి కాలుదువ్వవలసిందని కాళోజీ ఎలుగెత్తిచాటాడు.

"ఇల పుట్టిన నాటినుండి
ఇలవేల్పుగ నిల్చిమనల
ఇరుగు పొరుగు దుండగాల
కొరగా కుండగ కాచిన
హిమవంతున కాపదయట
ఎంతమాట ? ఏమిటి కథ
పద పద పద ఆదుకొనగ
పద పద పద కాపాగడ"171

వంచనతో 'పంచశాల' పై సంతకాలుచేసి చీనీ - హిందూ భాయీభాయీ అన్న చవనులాయి ద్రోహియని, మున్ముందుగా చైనీయులు విజయం వైపు పయనిస్తున్నా తుదకు భారతీయపౌరుషాగ్ని ముందు తలవంచి 'పాహిపాహి' అనక తప్పదని కాళోజీభాయి తుది విజయం మనదేనన్నాడు.

"'భాయి' మాట బలేమాట వాటినావు భాయీ!
భాయంటే భాయేనని భ్రమసిపోతిమోయీ!
రామాయాణార్థంలో పడి రభస పడితిమోయీ!
వాల్మీకీయము కాదిది వ్యాస ప్రోక్తమోయీ!
భాయీమాట పన్నాగము పన్నినావు భాయీ!
... ...

171. తుదివిజయం-మనది నిజం- పుట-20

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సరసాలు హద్దుమీరి, విరసాలైనాయి
తొలి గెలుపును జూచి తూలి సోలి పోకుమోయి
ముందున్నది ముందున్నది ముసిళ్ళ పండుగోయీ
నిజము గెలిచి తీరు తుదకు వేచిచూడు భాయి
అంతిమ విజయము మాది ఆగి చూడుమోయి
గజదొంగల గుంపు తుదకు గడ్డికరుచు భాయీ!
పాదాలపడి అనెదవు పాహి పాహి పాహి!!

కల్లగాదు, కథగాదు
కలగాదిది భాయీ!
కానున్నది కనగలిగిన
కాళోజీ పలుకుస్థాయి!!"[172]

సైనికుల పౌరుషాగ్నిని రగిలించే కవితలే గాక రక్షణనిధికి సహాయ మందించిన త్యాగమూర్తుల దాతృత్వస్వభావాగ్నిని కూడా కొనియాడాడు కాళోజీ. యుద్ధం జరుగుతున్నప్పుడు సైనికసహాయార్థం రక్షణ నిధి ఏర్పాటు చేయబడింది. పకోడీల అమ్మకంతో భారంగా బతుకును ఈడుస్తున్న ఫూల్‌దేవి రోగంతో కొడుకు మంచాన మృత్యువుతో పోరాడుతున్నా లెక్కచేయక తాను కూడ బెట్టుకొన్న నూటనలభై రూపాయలను రక్షణ నిధికి అందించిన వార్తను కాళోజీ పత్రికా ముఖగా చదివి ఆశ్చర్యపడి ఆమె సహాయాన్ని అభినందించాడు.[173]

"దధీచి తోబుట్టువు
దాదమ్మా ఫూల్‌దేవి! పూలదేవీ!!

172. తుదివిజం-మనదినిజం-పుటలు-22,23,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కన్నకడుపు వెన్నపూస
మార్దవాలు కలదానివి
అంబవు! వజ్రపు గుండెగల
చండివి నీవేనమ్మా!
... ...
నీ రెక్కల కష్టంతో-నీకు-
మంచాన మూల్గుతున్న
నీ కొడుకుకు-
చేయిచాచు అవమానము లేని
బ్రతుకు సాగించెడి
శక్తి నీకున్నది
శక్తి స్వరూపిణివి-నీవేనమ్మా!
... ...
ఆకస్మిక అవసరాల కని
దాచిన నూటానలుబై రూకలు
నీ సర్వస్వం-జాతి రక్షణ నిధికి
ఇచ్చేసినావా తల్లీ
ఇవ్వవు మరి?
నీ సంతానము - మంచాన మూల్గుతున్న
మా అన్నేనా? కాదు కాదు

---

173. "దేశవిభజన ఫలితంగా శరణార్థియై రోగిష్టి అయిన కొడుకును వెంట వేసుకొని భారత రాజధానీ నగరం ఢిల్లీలో రోడ్డు మీద బజ్జీలు, పకోడీలు అమ్ముకుంటూ బ్రతుకును ఈడుస్తూ కొడుకును పోషించుకుంటూ పైసా పైసా కూడబెట్టుకుంటున్న ఫూల్‌దేవి అనే ఆమె రక్షణ నిధికి తాను కూడబెట్టుకొన్న యావదాస్తి 140 రూపాయలు విరాళంగా ఇచ్చిందని వార్త"

తుదివిజయం-మనదె నిజం-పుట-24

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మేమంతా నలుబదికోట్లు
నీ సంతానమే!
నిజముగ భారత మాతవు
నీవేనమ్మా తల్లీ!"[174]

ఆ విధంగానే ఏటూరినాగారం కోయదొర దానశీలాన్ని శ్లాఘించాడు.[175] రామాయణకాలంనాడు రామునికి తోడ్పడ్డ ఆదివాసి సంతతివానిగా అతణ్ణి కీర్తించాడు.

"రావణు బలగము నెదురగ
రామన్నకు లచుమన్నకు
సాయపడిన కోయదొరల
సంతతివాడా? అతడు
ఔనౌను ఔను అతడె
... ...
నేడు చౌఎన్‌లై పటాలాల
నాపుటకై కట్టబడెడు
కోటగోడ కూడ అతడె"[176]

అలాగే కాశీలో నివసిస్తూ తనకున్న ఒంటెద్దును కూడా రక్షణనిధికి అందించిన శివ్వన్న త్యాగానికి కూడా అక్షరరక్ష కట్టాడు.

---

174. తుది విజయం - మనది నిజం - పుటలు 24, 26.
175. గోదావరినడిఒడ్డున బేచిరాగు చిట్టడువుల మధ్య ఉన్నది ఏటూరినాగారం. రక్షణనిధికి సహాయమిచ్చిన కోయదొర వృద్ధుడు, అంధుడు, కర్షకుడు. మూడేండ్లు కూడబెట్టుకొన్న ఆస్తినంతా రక్షణనిధికి అందించాడు.
176. నా గొడవ పరాభవ హేమంతం - పుట 62

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"కాశీలో నివసించెడు జాపువాడు
ఒంటెద్దు బాయిగాడు
వాని పొలము వల్లకాడు
శివ్వన్న వాడు
భారతాంబ సంరక్షణ సంకల్పము బూనినాడు
తన నందీశుని జాతి కొరకు దానంబొనరించినాడు."[177]

భారతదేశం యావత్తు సమరసన్నాహమై పౌరుషంతో పడగెత్తి లేచిందని చెప్పే "హరహరహర మహదేవ" కవిత ఈ యుద్ధకవితా సంకలనానికి శంఖనాదం లాంటిది. సమర సమాయత్త ప్రమథగణ సంరంభసంవారాన్ని సూచిస్తుంది. పురాణప్రతీకలతో అచేతనాలకు చేతనత్వాన్ని ఆరోపించి నడిపించిన ఈ కవిత శ్రీశ్రీ 'అవతారం'ను స్ఫురింపజేస్తుంది.[178] కదనరంగానికి అంతరంగాన్ని సిద్ధంచేసే కవిత ఇది.

"కన్యకుమారీ కన్నులు
రుద్రాక్షలు-ఎందులకని?
—ఉత్తర దిశలో ఉరుములు!
ధనుష్కోటి
టంకారము-ఏమిటి కథ
—వాయవ్యములో అరుపులు!
రామేశ్వరు కలవరింత
కనుల మెరుపు ఏమిటి? జరిగిందేమిటి?
—ఈశాన్యములో ఆక్రందన!

177. నాగొడవ పరాభవ హేమంతం-పుట-84.
178. శ్రీశ్రీమహాప్రస్థానం-పుట-24.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భూకైలాసము పరుగులు
ఉత్తరదిశ ఎందుకు? ఏమైనది?
—కైలాసములో కుదుపులు!

మీనాక్షి రక్తాక్షిగ
మారినది ఎందుకు
మధురలో జరిగిందేమిటి ?
—అస్త్రాద్రిలో ఆర్తి

కామాక్షి కన్నులలో
క్రోధాగ్నులు-కారణమేమిటి?
—ఉదయాద్రిలో అవమానము

చాముండీ రణచండిగ
హుంకరించె-కాలము మూడినదెవనికి
—మంచుకొండపై పిడుగులు

కలకత్తా కాళి
మహిషాసుర మర్దనియై
మన్ను మిన్ను దద్దరిల్ల
గర్జించెను-అపుడే కలి
పాపము పండినదా?
—ఆతతాయి పొలికేక

భవానీ కనుకొలకుల
నెత్తురుచుక్కలు
గణపతయ్య క్షేమమేనా?
—ఆతతాయి తొలిగెలుపు

'పర్వతి' పార్వతియై
కదలి పోవుచుండె
కొంగుతో కన్నులద్దు కొనుచు
హిమవంతుని ఇంట అంత కుశలమే కద?
—మహిషాసురు మలిగెలుపు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లేపాక్షి బసవయ్య
లేచి కాల్దువ్వుచుండె
రోషముతో బుసలుకొడుతు
జరిగిన దోషం బేమిటి?
ఎవడు దోషి? కలడెచ్చట?
కలిఘోరము ఘోరకలి
కలి కలి కలి! ! !

అది యేమిటి ఆ
నందీశ్వరు గంగడోలు నిండ
రక్తపు చారలు
— గిల్లె నెవ్వడు?
తోకనిండ ఆకాట్లేమిటి?
కొరికెనెవ్వడు?

హర హర హర మహదేవ
ధ్యాన ముద్రలో వుంటివ?
ముక్కంటికి లెక్కేమని
చెక్కు చెదర కున్నావా?

అందుకేనా హద్దులేని
ఆతతాయి దుండగాలు
కొరకాసుని చేతబూని
కొరివి దయ్యముల గంతులు
కొసరు కంట ఒక్కసారి
కసరి చూపు విసరితివా? ప్రళయమెకద?
హర హర హర మహదేవా
హర హర హర మహదేవా"[179]

179. తుదివిజయ-మనదినిజం-పుటలు-28, 29, 30

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సాహిత్య విలువలతో ఉంటూనే ప్రబోధంతో ప్రకాశించిన రచన 'తుది విజయం - మనది నిజం'. సమరయోధుల కండ బలానికి గుండె బలమును చేకూర్చిన అక్షర రక్ష.

1965లో పాకిస్తాన్ కాశ్మీరు పై దురాక్రమణ ప్రారంభించింది. కాళోజీ మళ్ళీ మరో కురుక్షేత్రం జరిగి ఆయూబ్ దుర్యోధనుల తొడలు విరిగి భుట్టోదుశ్శాసనుల తలలు పగలడం తథ్యమని శత్రుమూకలను హెచ్చరించాడు 'మళ్ళీ మహాభారతం' అనే కవితలో.

"మళ్ళీమళ్ళీ కాశ్మీరము పై దురాక్రమణ
ఐ. రా. స. సంధిపరామర్శ
కాల్పుల విరమణ ఒప్పందం
విరమణ ఒప్పందం కాల్పులు
భారత ధర్మరాజుల ఓర్పులు
మావ్‌సే తుంగ్ పాచికల పేచీలు
అయూబ్ దుర్యోధన దురాశా దురభిమానం
భుట్టో దుశ్శాసన దురావేశం
మళ్ళీ దుర్యోధనుల తొడలు విరుగక తప్పదు
దుశ్శాసనుల ఎదలు పగులక తప్పదు
మళ్ళీ కురుక్షేత్రయుద్ధం తప్పదు
మళ్ళీ మహాభారతం తప్పదు"[180]

పాకిస్తాన్ పై భారతీయ సైనికులు సాధించిన విజయాన్ని దీపావళి సంబరాలకు సమన్వయిస్తూ వ్రాసిన కవిత 'నరకాసురుని మూర్ఛ.'

---

180. పరాభవ హేమంతం-పుట 75

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భారతీయ విజయ దీపాగ్ని మలిపెయ్యడానికి పాకిస్తాన్ సైనిక మిడత లెంత ప్రయత్నించినా క్రమంగా విజయపరంపరలో దీపం ప్రక్కన మరెన్నో వీరసైనిక దీపాలు ప్రజ్వలిస్తుండగా మిడతలు సమిధ వలె కాలిపోయాయంటూ భారత సైనిక విజయపరంపరను సూచించాడు. భారత విజయోత్సవానికి చిహ్నంగా దీపావళి సంబరాలలో మతాబులు, బాణసంచాలు పేలుతూ హర్షాతిరేకం చెలరేగిందంటాడు.

"'నా చుట్టూ ఇంకా చీకట్ల ముట్టడే'
అంటున్నది వెలుతురు.
'కొంతైనా ఊపిరి సలపటానికి చోటు దొరికింది తొందర—
—పడకు
అంటున్నది దీపం
మా చోటంతా ఆక్రమించు కొన్నదీ వెలుతురు
కిరణాలు మమ్ము తరిమికొడుతున్నాయి
ఇదంతే ఈ దీపందే దౌర్జన్యం
దాన్ని మలిపేస్తా" అంటున్నై చీకట్లు
మిడతల దండు దిగుతున్నది వెలుతురులోకి
దీపకలికపై వాటి 'నిగా'
పొంచుండి గంతేస్తున్నాయి
కాలి కూలి చస్తున్నాయి
... ...
దీపం ప్రక్కన మరెన్నో దీపాలు
మిడతలు సమిధలై పోతున్నాయి
జ్వాలా తోరణంగా వుంది దీపావళి
... ...[181]

181. నా గొడవ పరాభవశరత్తు-పుటలు 21, 22

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇంతే గాక 1946లో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా భారతీయ నావికులు జరిపిన తిరుగుబాటుకు స్పందించి "పార్థివవ్యయం" అనే సుదీర్ఘ గేయాన్ని వ్రాశాడు కాళోజీ.

రెండో ప్రపంచ యుద్ధకాలంలో భారతదేశం బ్రిటన్‌కు వలస దేశం. బ్రిటిష్‌వారు రెండో ప్రపంచయుద్ధంలో భారతీయ సైనికులు తమకు తోడ్పడితే యుద్ధానంతరం భారతదేశానికి స్వాతంత్ర్యం ప్రకటిస్తా మన్నారు. మాతృదేశ విమోచనం కంటే మించింది లేదని కాంగ్రెసు ఆ దేశం మేరకు భారతీయ సైనికులు ఆ యుద్ధంలో తిండీ, గుడ్డకు కరువౌతూ కూడా ప్రాణాలకు తెగించి బ్రిటన్ తరపున పోరాడారు. యుద్ధంలో బ్రిటన్ విజయం పొందింది. బ్రిటిష్‌వారు భారతదేశానికి స్వాతంత్ర్యం ప్రకటింపకపోగా భారతీయ సైనికులకు తెల్ల సైనికులతో సమానమైన జీతభత్యాలు కూడా ఈయలేదు. యుద్ధప్రతిఫలంగా ఆర్థిక మాంద్యం ఏర్పడింది. అనేక మంది ప్రజలు ఆకలి కేకలతో అసువులు కోల్పోయారు. ప్రజా జీవనం దుర్భరమైంది. బ్రిటిష్ వాళ్ళు ప్రకటించిన వాగ్దానాలు వాళ్ళ సామ్రాజ్య రక్షణకు, స్వార్థపోషణకేనని భారతీయ సైనికులు గ్రహించి ధైర్యంగా తిరగబడ్డారు. 'క్విట్ ఇండియా'యే తమ లక్ష్యమని ప్రకటించారు.

... ...

స్వాతంత్ర్య పోరాటంలో పాలుపంచుకొన్న కాళోజీ సైనికుల తిరుగుబాటుకు హర్షించాడు. పార్థివ సంవత్సరంలో జరిగిన సైనికుల తిరుగుబాటును వ్యయనామ సంవత్సర ఉగాదికి (1946) "పార్థివ వ్యయంగా" కవితా బద్ధమొనర్చి వినిపించాడు. 74 చరణాలు వున్న సుదీర్ఘ కవిత ఇది.

"యుద్ధకాలమునందు ఉబ్బించి ఉబ్బించి ఉత్సాహపరిచారురా
పాలకుల పాలితుల భేదాలికుండవని ప్రకటవలు చేశారురా।

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఫాసిస్టు వ్యతిరేక ఆటలతొ పాటలతొ బానిసల రేపారురా!
పాలకులు ఎలుగెత్తిచాటిన మాటలను పాలితులు నమ్మారురా!
యుద్ధంబు గెల్వగనె దాస్యంబు బోవునని ఉబలాట పడ్డామురా!

ఆ పదల పాలైన పాలకుల కొరకెంతొ ఆరాట పడ్డామురా!
తిండి గుడ్డకు కూడ కరువౌట దేశంబు దీనతకు గురియాయెరా!
... ...
మీ ఇంటి వెలుగుకై మా క్రొవ్వుకాలింది మీవత్తి వెలిగిందిరా!
... ...
కోరికలు తెలుపుటకు ప్రతినిధులు వెళ్ళగా కూతలే కూశారురా!
... ...
నావికుల సమ్మెకు "తిరుగుబాటను" గొప్ప నామంబు నిచ్చారురా!
... ...
గడియలో బాంబేసి బుగ్గి జేసెదమంచు గర్జనలు చేశారురా!
సానుభూతిని జూప సమకూడ ప్రజలను చంపిపారేశారురా!
... ...
'క్విట్ ఇండియా' మంచి మాటలతో గాకున్న కీడు తప్పదు మీకురా!
... ...
పరుల పరిపాలనకు తలయొగ్గి జీవించు బావతే ఇక లేదురా!
కాళోజి మాట ఇది కలగాదు కథగాదు కాలమే పలికించెరా![182].

ఈ విధంగా కాళోజీ ప్రజల జీవన యుద్ధానికైనా, సరిహద్దుల్లో సాయుధయుద్ధానికైనా కదిలిపోయి కవితలు రాస్తాడనటానికి ఈ యుద్ధ కవితలు ప్రతీకలు.

182. పార్థివవ్యయం-పుటలు 2,3,4,6

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

VII. ప్రత్యేక తెలంగాణ

ప్రాంతీయాందోళనలు మన దేశానికి కొత్తకాదు. ఏ ప్రాంతానికైనా దాని ప్రత్యేకతలు దాని కుంటాయి. నిజాం పాలనలో నిస్తేజమై ఆర్థికంగా సాంస్కృతికంగా వెనుకబడివున్న తెలంగాణా "పెద్ద మనుషుల ఒప్పందం" (Gentle men's Agreement) ద్వారా ఏర్పరచుకొన్న కొన్ని ప్రత్యేక రక్షణలతో ఆంధ్రప్రదేశ్ లో లీనమైంది.[183]

---

183. "భారతదేశంతో రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ సంఘం జస్టిస్ ఫజల్ అలీ నాయకత్వాన ఏర్పాటుచేయబడింది. ఆ నివేదిక భాషా ప్రయుక్త రాష్ట్రాలను ఏర్పరచవలెనని సిఫారసు చేస్తూ హైదరాబాద్ రాష్ట్రానికి సంబంధించినంతవరకు రాష్ట్రాన్ని మూడు భాగాలుగా (మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణా) విభజించవలెనని సూచించింది. కర్ణాటక జిల్లాలను మైసూరు రాష్ట్రంలోనూ, మరత్వాడా జిల్లాలను మహారాష్ట్ర రాష్ట్రంలోనూ కలుపవలెనని, తెలంగాణా తొమ్మిది జిల్లాలను కొన్ని ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పరచి 1957 ఎన్నికల తర్వాత ఎన్నికైన విధానసభ సభ్యుల 2/3 వంతు మెజారిటీ ఆమోదంతో ఆంధ్ర జిల్లాలతో కలిపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పరచవలెనని సూచించింది. కాని కమీషన్ సిఫారసులకు భిన్నంగా ఆంధ్రుల ఒత్తిడివల్ల, కొద్దిమంది తెలంగాణా నాయకుల ప్రభావంవల్ల 1956 "పెద్దమనుషుల ఒప్పందం"తో రాజ్యాంగములోని 371 వ నిబంధన ననుసరించి తెలంగాణా ప్రాంతానికి కొన్ని ప్రత్యేక రక్షణలతో పాటు ఒక ప్రాంతీయ సంఘం ఏర్పాటు చేపట్టవలెనని కేంద్రప్రభుత్వం నిర్ణయించి అమలు పరచగా 1956 నవంబర్ 1 న ఆంధ్రప్రదేశ్ అవతరించింది.

పెద్దమనుషుల ఒప్పందంలోని అతిముఖ్యమైన నిబంధనలు

a) తెలంగాణా ప్రాంత విధాన సభ్యులు తెలంగాణా ప్రాంతీయ సంఘానికి సభ్యులుగా ఉండగలరు. ప్రాంతీయ సంఘం తెలంగాణా అభివృద్ధి నిమిత్తం విధానాలు రూపొందించి రాష్ట్రప్రభుత్వానికి సిఫారసు చేయవలె.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చిత్తశుద్ధిలేని నాయకులవల్ల ఈ ఒప్పందం ఘోరంగా విఫలమైంది. తెలంగాణా ప్రాంతాభివృద్ధికి, సాంస్కృతిక భావాలకు, భాషకు కూడా దెబ్బ తగిలింది. స్థూలంగా ఈ నేపథ్యంలో తెలంగాణా ఆందోళన ప్రారంభమైంది. వేలాదిమంది వీధుల్లోకి ప్రత్యేక తెలంగాణాలోనే తమకు న్యాయం జరుగుతుందనే ఆశను వ్యక్తం చేశారు. ఈ ఉద్యమంలో కొన్ని అనారోగ్యకరధోరణులు తలెత్తినా ఇది ఈ ప్రాంతంవారి మనోభావాలకు అద్దంపట్టింది. వందలాదిమంది ఈ ఉద్యమంలో మరణించారు. ఎందరో కవులు ఈ ఉద్యమంతో ప్రభావితులై తీవ్రంగా ప్రతిస్పందించారు. వారిలో కాళోజీ అగ్రగణ్యుడు.

ఈ ఉద్యమంపైన కాళోజీ దాదాపు నాలుగుపదుల కవితలు రచించాడు.[184] అవి ఉద్యమవెల్లువలోని కల్లోల కెరటాలు. ఈ కవిత

---

b) తెలంగాణా మొత్తం ఆదాయంలో కొంత రాష్ట్రింపై వ్యయం కాగా మిగులు నిధులు తెలంగాణా ప్రాంత అభివృద్ధి నిమిత్తం వ్యయం చేయవలె.

c) కొన్ని ప్రభుత్వ ఉద్యోగాల నియమాలకు తెలంగాణా ప్రాంతంలో 15 సం॥రాల నుండి నివసించే వ్యక్తులనే నియిమించవలె. (ముల్కీ-నిబంధనలు)

d) తెలంగాణా ప్రాంతీయుని ముఖ్యమంత్రిగా లేదా ఉప ముఖ్యమంత్రిగా నియమించవలె.

వీటిలో కొన్నింటికి రాజ్యాంగ రీత్యా గుర్తింపు కూడా లభించింది. 1956 నుంచి 1969 వరకు తెలంగాణా, ఆంధ్ర ప్రాంతాలు ఆంధ్ర ప్రదేశ్‌లో కొనసాగాయి.

భారత ప్రభుత్వము-రాజకీయాలు-పుట-297.

184. ఈ కవితల్ని రత్నమాలగారు సేకరించి వ్రాసుకొన్న నోట్సు నుండి సేకరించాను. వారికి కృతజ్ఞతలు. వాటిలో వీటి ప్రచురణ వివరాలు దొరకలేదు. కాబట్టి వాటి రెఫరెన్సులు స్పష్టంగా పేర్కొనడం సాధ్యం కాలేదు. కానీ కాళోజీతో జరిపిన ముఖాముఖి చర్చలో ఆయా కవితలు ఏ ఏ సందర్భాలల్లో రచించడం జరిగిందో తెలుసుకోవడం జరిగింది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లన్నింటిలో కళోజీది ఒకే కంఠం. అది ఈ ప్రాంతం వారికి జరిగిన అన్యాయాలకు ప్రతీఘాతంగా నినదించిన ఆక్రోశకంఠం. ఈ కంఠంలో ప్రాంతీయాభిమాన ధ్వనులకంటె స్వార్థ రాజకీయవేత్తల వివక్షకు ప్రతిగా వెలువడిన గర్జనలు వినిపిస్తాయి.

కాళోజీ తెలంగాణా వాడైనందువల్ల ప్రత్యేక తెలంగాణాను కోర లేదు. అందుకు కొన్ని స్పష్టమైన చారిత్రక కారణా లున్నాయి. "పెద్ద మనుషుల ఒప్పందం" ప్రకారం పాలకులు తెలంగాణాప్రాంత మిగులు నిధులు తెలంగాణా ప్రాంతాభివృద్ధికి వాడలేదు. పైపెచ్చు అవి ఆంధ్ర ప్రాంతాభివృద్ధికి తరలించబడ్డాయనే భావం ప్రబలింది. తెలంగాణాలో నిరుద్యోగులకు ఉద్యోగాలు దొరకటంలేదనే అసంతృప్తి నెలకొన్నది. నకిలీ ముల్కీలద్వారా చాలామంది ఆంధ్ర ప్రాంతంవారు ఉద్యోగాలు సంపాదించారనే సంగతి ప్రబలింది. తెలంగాణా ఎన్జీవోలకు ప్రమోషన్లు రాలేదు. సంవత్సరాలు గడిచినా సీనియారిటీలిస్టే తయారు కాలేదు.[185]

---

185. "1967 లో బ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రి అయ్యేనాటికి చాలా విషయాలు మరుగున పడ్డాయి. పెద్దమనుషుల ఒప్పందం జరుగుతున్నదో లేదో చూడవలసిన ప్రాంతీయ సంఘం నామమాత్రమైంది. అప్పటికే అచ్యుతరెడ్డి, హయగ్రీవాచారి గార్ల అధ్యక్షతన రెండు సంఘాలు పని చేశాయి. చొక్కారావు అధ్యక్షుడు అయిన తరువాత ఒప్పందాన్ని భగ్నంచేసిన కొన్ని విషయాలు వెలికి తెచ్చాడు. 15 సంవత్సరాలు గడిచినా సీనియారిటీ జాబితా సిద్ధం కాలేదు. అసమానతలు, అక్రమాలను తెలంగాణా వారు బయటపెడుతూ వచ్చారు. తెలంగాణా నిధులు కొన్ని ఆంధ్రాకు తరలించారనేది ప్రధాన ఫిర్యాదు అయింది. తెలంగాణా ప్రభుత్వోద్యోగులలో కొన్ని ఫిర్యాదులతో కూడిన అలజడి ప్రారంభమైంది"

ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు - పుట - 115.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తెలంగాణా భాషయాసను తక్కువగా చూసే కొందరు అజ్ఞానులవల్ల ఈ ప్రాంతం వారి అహానికి దెబ్బతగిలింది. ఈ పరిస్థితులల్లో కాళోజీ తెలంగాణా సర్వతోముఖాభివృద్ధికి ప్రత్యేక తెలంగాణా తప్ప అన్యధాశరణం నాస్తి అన్నాడు.

"ప్రాంతం వారి రక్షణ
పనికిరాదు అన్నప్పుడు
ప్రత్యేకంగా రాజ్యం
పాలుకోరడం తప్పదు.
ముఖ్యమంత్రి ఆదర్శం
ముతాతత్వ మైనప్పుడు
*ముల్కీమంత్రులు సైతం
*ప్ర. మ. కీ. బంట్లు అయినప్పుడు ॥ప్రత్యే॥

*బూర్గునాటి ఒప్పదం
బుట్టదాఖలైనప్పుడు
విన్నపాలు విజ్ఞప్తులు
వినునాథులె లేనప్పుడు
తెలంగాణా సిబ్బందిది
'త్రిశంకు' గతి అయినప్పుడు ॥ప్రత్యే॥

'జాసచాన' వయ్యారం
యాస కంటు అయినప్పుడు
మాండలికపు మర్యాదలు
మాటలు చేదైనప్పుడు

---

* ముల్కీమంత్రులు—తెలంగాణాప్రాంతంనుంచి విధాన సభకు ఎనికై మంత్రి పదవి పొందినవారు.

* ప్ర. మ.—ప్రధానమంత్రి

* బూర్గునాటి ఒప్పదం-పెద్దమనుషుల ఒప్పందం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బాలానందం కోస్తా
బాలల సొమ్మైనప్పుడు. ॥ప్రత్యే॥

తెలంగాణా రాళ్ళసీమ
వెలిపాలై ఉన్నప్పుడు
పక్షపాత బుద్ధిలేని
పాటిచేత లేనప్పుడు. ॥ప్రత్యే॥

రెండున్నర జిల్లాలదె
దండి బాస అయినప్పుడు
తక్కినోళ్ళ నోళ్ళయాస
తొక్కిపెట్ట బడ్డప్పుడు. ॥ప్రత్యే॥

మోచేతి గంజి గతికి
మోసము చేసెడి నేతలు
ప్రజల మెప్పు కోలుపోయి
ప్రమాదాల పాలగుదురు
ప్రాంతంవారీ రక్షణ
పనికిరాదు అన్నప్పుడు. ॥ప్రత్యే॥"

నమ్మి పెత్తనమిచ్చినందుకు తెలంగాణా మిగులు నిధులను తెలంగాణా ప్రాంతాభివృద్ధికి వాడకపోగా ఆంధ్రప్రాంతాభివృద్ధికి కేటాయించాడు అనాటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి. ముఖ్యమంత్రి వ్యవహారాన్ని కాళోజి బట్టబయలు చేశాడు 'నిర్వాకం' అనే కవితలో.

"నమ్ముకొని పెత్తనమిస్తే
నమ్మకము పోగొట్టుకుంటివి.
కుప్పకావలివుండి కట్టలు
తప్పదీస్తివి ముద్దెరేస్తివి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సాటివాడు చేరదీస్తే
నోటినిండ మన్నుకొడ్తివి.
చిలిపి చేష్టలు చేసి యిప్పుడు
చిలుక పలుకులు పలుకుచుంటివి"

ఇంతింతై ఉద్యమం తీవ్రతరమైంది. ఆందోళనకారులపై లాఠీచార్జీలు, కాల్పులు జరిపించి ప్రభుత్వం. అధికారబలంతో జులుం సాగించే ముఖ్యమంత్రి వైఖరిని 'కలం-బడితె-రూపాయి' కవితలో నిరసిస్తూ పౌరుల్లో పౌరుషాగ్నిని రగుల్కొల్పాడు కాళోజీ. ఇందులో కలాన్ని అధికారానికీ, బడితెను సైన్యానికి, రూపాయిని ధనానికీ ప్రతీకలుగా వాడాడు.

"కలం-బడితె-రూపాయి
కొలువు దీర్చి కూర్చున్నయి
కసిగ మనల జూస్తున్నయి
మసిగ మనల జేస్తున్నయి
కసాయి కోత కోస్తున్నయి
కాల వేసి రాస్తున్నయి.
కలం-బడితె-రూపాయి
వలలు పన్ని పడుతున్నాయి
భయము జెంద జేస్తున్నయి
ధరలు గట్టి కొంటున్నయి.
కబంధుని చేతుల్లో
కలం-బడితె-రూపాయి
కలిసి కట్టు వ్యాపారము
గొలుసు కట్టు వ్యవహారము
సులువుగ సాగిస్తున్నయి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

... ...
ఇంత జరుగుతుంటె
అంత ఓరుస్తు కూర్చున్న
మనమెవరము ?
మనమెవరము ?
పౌరులమా ?
పురుగులమా ?"

1969లో తెలంగాణలో భూకంపం వచ్చింది. ప్రత్యేక తెలంగాణ ఏర్పడడానికే పుడమితల్లి పురుటినొప్పులు పడుతుందనీ, ఉద్యమ కృష్ణులు జైళ్ళల్లో ఎదుగుతున్నారనీ, త్వరలోనే కంసుని వంటి ముఖ్య మంత్రిని గద్దె దించుతారనీ కాళోజీ వ్యంగ్యంగా చమత్కరించాడు.

"తెలంగాణ బలము జాడ
ఇల కడుపున మెదలుతాంది
ప్రజల శక్తి ప్రజ్వలించి
ప్రభల ప్రసారిస్తున్నది.
తెలంగాణ పుట్టి ఎదిగి
బలము జూప దలుస్తోంది
ప్రజల రాజ్య ప్రాభవమును
ప్రదర్శింప జేస్తున్నది.
తెలంగాణ కృష్ణుడి వలె
మొలుస్తోంది జైలులోన
బ్రహ్మానందుడు కంసుడు
బలుస్తాండు జేలివతల"

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తెలంగాణా ఉద్యమంలోని పలువర్గాలు ఉద్యమాన్ని తీవ్రతరం చేయదలచి ప్రజాసమితిగా ఏర్పడ్డాయి. డా॥ యం. చెన్నారెడ్డి నాయకత్వం స్వీకరించాడు. ఉద్యమం ముమ్మరమైంది. ప్రధాని ఇందిరాగాంధి తెలంగాణకు జరిగిన అన్యాయం దృష్ట్యా అష్టసూత్ర పథకాన్ని ప్రకటిం చింది. కానీ ఆ పథకం తెలంగాణా నాయకులను తృప్తిపరచలేదు ఆందోళన నిరవధికంగా సాగి సమ్మెలు, ఊరేగింపులు, హింసాకాండ, ఆస్తుల నష్టం మొదలైనవి సాగాయి [186] కాళోజీ కూడా అష్టసూత్ర పథకాన్ని వ్యతిరేకించాడు. దానిని ఫిరదౌసి చచ్చినాక గజ్నీమహమ్మద్ ప్రకటించిన కానుకగా అధిక్షేపించాడు. ప్రత్యేక తెలంగాణా ప్రకటనమే తెలంగాణీయులకు న్యాయం చేకూర్చగలదన్నాడు.

"ఫిర్దోసీ చచ్చినాక
గజ్నీ మహమూద్ కానుక
ఎందుకమ్మా ? ఎందుకమ్మా ?
ఏపీనుగు శోభకమ్మా ?
ప్ర.మ. శ్రీమతి గాంధీ
ప్రకటన ఎందులకమ్మా ?
... ...
అష్టసూత్ర ప్రణాళిక
అరిష్టాల బాపతమ్మా !
తెలంగాణా వేర్పాటే
తెలుగోరికి శుభమమ్మా !
... ...
ఒప్పందాలను నమ్మి
ఒప్పుకొంది చాలమ్మా !

186. భారత ప్రభుత్వము-రాజకీయాలు పుట-298

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఎవరి ప్రాంతం వారిని
ఏలనియ్యి ఇందిరమ్మా !
వేరు వేరుగ వుంటే
పోరు ఉండబోదమ్మా !
తేగేదాక బిగియిస్తే
తెగును తాడు గదనమ్మా !"

ఈ సమయంలోనే (1970లో) లోక్‌సభను రద్దుపరిచి మధ్యంతర ఎన్నికలు జరిపించుటకు ఆదేశాలు జారీ చేశాడు. ప్రధాని తెలంగాణా నాయకులతో సంప్రదించి 1977లో జరిగే విధాన సభ ఎన్నికల తర్వాత ఒకవేళ ఎన్నికైన విధానసభ సభ్యుల్లో 2/3 వంతు మెజారిటీతో ప్రత్యేక తెలంగాణా కావలెనని కోరితే ప్రత్యేక రాష్ట్రం ఏర్పరచగలమని హామీ ఇచ్చి కాంగ్రెసుపార్టీకి మధ్యంతర ఎన్నికలల్లో సహాయం చెయ్యమని కోరింది. కానీ తెలంగాణా ప్రజాసమితి ప్రధాని ప్రతిపాదనను అంగీకరించలేదు. ప్రజాసమితి సభ్యులు 1977 వరకు వేచి ఉండటానికి ఇష్టపడలేదు. ప్రజాసమితి రాజకీయ పక్షంగా తెలంగాణాలోని 14 నియోజక వర్గాలలో పోటీ చేసింది.[187] ఎన్నికల ప్రచారంలో ఉద్యమం మరింత తీవ్రరూపం దాల్చింది. లాఠీచార్జీలు, కాల్పులు, హత్యలు యథేచ్ఛగా సాగుతున్నాయి. కాల్పులకు భయపడకుండ ఓటర్లు గుండె నిబ్బరంతో వ్యవహరించి ప్రత్యేక తెలంగాణాను కోరే ప్రజాసమితి విజయానికి పాటుపడమన్నాడు కాళోజీ.

"ఓట్లు ఓట్లు ప్రజాస్వామ్య
ఓట్లన్నీ ఒకవైపు
షాట్లు షాట్లు ఫాసిస్టుల
షాట్లన్నీ మరో వైపు

187. భారత ప్రభుత్వం - రాజకీయాలు - పుట-298

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఓట్లేమో వేరువేరు
రాజ్యాలు అంటున్నాయి.
షాట్లేమో ప్రేలిప్రేలి
ఓట్లను మలిపేస్తున్నాయి.
షాట్లు ప్రేలి అయిపోతే
ఓట్లు మిగిలి పాలిస్తే
ఆంధ్ర-తెలంగాణ వేరు
రాజ్యాలై రాణిస్తే
జైజైజై తెలంగాణ
జైజైజై ఆంధ్ర
డయ్యర్, ఖాసింరజ్వీ
డౌను, డౌను, డౌను, డౌను."

తెలంగాణ ప్రజాసమితి పర్వతాలనుకున్నవారిని పెళ్ళగించి వేసి 14 లోక సభ స్థానాలను గెలుచుకొని లోక సభలో ఎనిమిదో పెద్దపార్టీ అయ్యింది.

అనంతరం 1972లో విధాన సభ ఎన్నికలు జరుగనున్నాయి. లోకసభ ఎన్నికలల్లో ప్రజాసమితి విజయాన్ని చవిచూసిన ప్రధాని ఇందిరాగాంధి ప్రత్యేక తెలంగాణోద్యమాన్ని విరమింపజేయడానికి ప్రజా సమితి నాయకులతో చర్చలు జరిపింది. చర్చల ప్రతిపాదనలతో ప్రజా సమితి నాయకులు ఏకీభవించి కాంగ్రెసులో కలిసిపోయారు. స్వార్థానికి ప్రత్యేక తెలంగాణోద్యమాన్ని బలిపెట్టారు. ప్రత్యేక తెలంగాణాను పట్టు బట్టిన కొంతమంది ప్రజాసమితి నాయకులు ప్రధాని ప్రతిపాదనలతో ఏకీ భవించలేదు[188]. ఫలితంగా ప్రజాసమితిలో చీలిక ఏర్పడింది. ఎన్నికల్లో

188. భారత ప్రభుత్వము-రాజకీయాలు. పుట-298

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అసమ్మతివర్గం సంపూర్ణ తెలంగాణ ప్రజాసమితిగా రూపొంది అభ్యర్థులను పోటీకి నిలబెట్టింది. కానీ ఫలితం శూన్యమే. అనేకమంది అభ్యర్థులు ఎన్నికల్లో ఓడిపోవడమేగాక ధరావతులు కూడా కోల్పోయారు. ఇందిరా గాంధీ విభజించి పాలించు సూత్రం ఫలించింది. పచ్చి స్వార్థపరులు, పుచ్చిన శీలవర్తనులను లొంగదీసుకొన్న ప్రధాన్ని ఉపాయాన్ని 'దండి ఉపాయం' అనే కవితలో అక్షరబద్ధం చేశాడు కాళోజీ.

"వెనుకటికో అమ్మగారు
విచారించి విచారించి
పందిరి చుట్టూర మడి
బట్ట అరకట్టిందట.
కాకరకాయల దొంగా
తాకడు మడి బట్టనుచు.
ఢిల్లీలో ప్ర. మ. నేడు
పల్లీయుల రక్షణ కని
కథలో అమ్మగారివలెనె
కడుతాంది మడిబట్టలు
ప్రదేశాల రాజ్యాల పందిళ్ళకు
ప్రదేశాల దొంగదొరల నడిగిమరీ.
అవినీతికి బిరుదుపట్ట
అందుకొన్న మహామహులు
ఎన్నికల్లో హీనహేయ
సన్నాసులు దురాచార్లు
అధికార దండధరులు
అధమాధమ వర్తనులు
ప్రస్తుతం ప్ర. మ. పిలుపు
పాత్రులగుట దారుణమ్ము."

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1972 విధానసభ ఎన్నికల్లో కాంగ్రెసు పార్టీ ఘనవిజయం సాధించింది. ఫలితాలను దృష్టిలో పెట్టుకొని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ ఆంధ్రప్రదేశ్ విభజనను ప్రజలు కోరడంలేదని తెలిపింది. ప్రత్యేక తెలంగాణోద్యమ విషయమై "నథింగ్ ఇజ్ కన్‌సీడెడ్-నథింగ్ ఇజ్ డినైడ్" అని ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్ విభజనకై కొంత మంది ముఠానాయకులు ప్రయత్నిస్తున్నారనీ, అలజడులకు, సమ్మెలకు, ఆందోళనకు ప్రభుత్వం జంక బోదనీ వివరించింది. ప్రధాని ప్రకటించిన ఈ విషయాలనన్నింటినీ 'ఇందర ఉవాచ' అనే కవితలో వివరించాడు కాళోజీ.

"'నథింగ్ ఇజ్ కన్‌సీడెడ్-నథింగ్ ఇజ్ డినైడ్'
ఏది ఇవ్వబడలేదు-ఏది కాదనలేదు.
రాష్ట్రాల విభజనధోరణి-రాజ్యానికే ముప్పుదెచ్చు.
నిర్ణయాధికారమంత-నిక్కచ్చిగ ప్రభుత్వంది.
ప్రతిపక్షులది గాదు-రహదారులలో తేలదు.
అలజడులకు లొంగినది-అసలు ప్రభుత్వంకాదు
కాంగి రేసుగడియించెను-కనివిని ఎరుగని విజయము
ఎన్నికైన రాజ్యంయిది-తన్నుకుపోలే దెవ్వరు
పోకిరి వ్యవహారాలకు-బూటక ఆర్భాటాలకు
బంద్‌లకు స్ట్రయికులకు-భయపడనూ నేనస్సలు
నాలుగు నెలల అలజడంత-నాకెరుకే అసలేమిటో
కొంతమంది నాయకులతొ-ఇంతవరకె మాట్లాడిన
ఇంక కొంతమందితోడ-ఇంకా మాట్లాడుతాను
ఆం. ప్ర. రా. సంబంధిత-అంశాలన్నిటిపైన
సమగ్రంగ చర్చిస్తా-శాంత పరిస్థితిలోన
అందాకా ఆవిషయం-అసలే ఎత్తను పలుకను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

... ...
బలవంతం జబర్దస్తి బాపతు ప్రకటనలున్నై
... ...
సమగ్రాంధ్ర కావాలను-జనుల అభిమతమ్ము బైట
పడకుండా ఆపినారు-ప్రాంతమందు దుండగీళ్ళు
నెమ్మదిగా నిశ్చలంగ-నిర్ణయానుసారంగా
కేంద్ర ప్రభుత్వం తనఖీ-చేస్తున్నది అంతా
ఆం. ప్ర. రా. నాయకులు- ఆవుదూడ గుర్తువారు
తప్పుడు త్రోవలపడిన-తప్పును గుర్తించినారు
... ...
ముల్కీ ఎన్నికలదాకా-మామాటే చెల్లవలెను
... ..."

ఇదిలా వుండగా 1971లో ప్రధాని ప్రకటించిన పంచసూత్ర పథకంలోని ముల్కీ నిబంధనలు రాజ్యాంగ బద్ధమేనని 1972 లో సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. ఈ తీర్పు తెలంగాణ వారి ఉద్యోగపు హక్కుపై తుది తీర్పుగా ప్రకటించారు ముఖ్యమంత్రి పి. వి. నరసింహా రావుగారు. ఉద్యోగ నియామకాలల్లో ముల్కీ నిబంధనలు పాటించాలని తెలంగాణీయులు ఉద్యమించారు. దీనికి ప్రతిగా ముల్కీ నిబంధనలను రద్దు చేయాలని ఆంధ్రోద్యమం బయలుదేరింది. తమ తమ ప్రాంతాభి వృద్ధులకోసం విడిపోవడానికి ప్రత్యేక తెలంగాణోద్యమం, ప్రత్యేక ఆంధ్రోద్యమం ఉధృతమైంది. అందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించ లేదు. ఉద్యమకారులపై అణిచివేత చర్యలు ముమ్మరమయ్యాయి. ఎంతో మంది యువకులు చనిపోయారు. మంత్రులు, విధాన సభ సభ్యులు ఎంతోమంది రాజీనామాలు చేశారు[189].

---

189. "ఈ సందర్భంలో ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఆంధ్ర మంత్రులతోనూ, తెలంగాణా మంత్రులతోనూ వేరువేరుగా సంప్రదింపులు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విడిపోయి బాగుపడుదామని కోరుకునే పౌరులపై జరిగే అణిచివేత చర్యల్ని ఖండించాడు. "జాజిరి జాజిరి జాజిరిజాజా/ఆవూదూడా కాంగ్రెసు బాజా" అనే కవితలో కాళోజీ. ఇది జానపదగేయ బాణీలో వ్రాయబడ్డ గేయం.

"జాజిరి జాజిరి జాజిరి జాజా
ఆవూదూడా కాంగ్రెసు బాజా
... ...
పీకులాటకు తెగదెంపొద్దట
పడిపడకున్నా కలిసుండాలట
విడిపోతేనే చెడిపోతామట
శ్రీమతి గాంధీ శ్రీరంగ నీతులు. ॥జాజిరి॥

జరుపడం మొదలు పెట్టారు. ఆంధ్ర ప్రాంతం అట్టుడికినట్టు ఉడికిపోయింది. తెలంగాణా మంత్రులు ఆంధ్ర మంత్రులు ఇచ్చిన వాగ్దానాలను పురస్కరించుకొని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ పంచసూత్ర పథకాన్ని ప్రకటించారు. అందుకు ప్రజలు ఆమోదించలేదు. ప్రత్యేక రాష్ట్ర డిమాండు ఎక్కువైంది. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రానికి అనుకూలంగానూ ప్రధాని పంచసూత్ర పథకానికి వ్యతిరేకంగానూ ప్రజాభిప్రాయం బలపడటాన్ని చూసి 9 మంది ఆంధ్ర మంత్రులు. బి. వి. సుబ్బారెడ్డి, బత్తిన సుబ్బారావు, వి. కృష్ణమూర్తి నాయుడు, కాకాని వెంకటరత్నం, సాగి సూర్యనారాయణ రాజు, పి. బసిరెడ్డి, చల్లా సుబ్బారాయుడు, డి. మునుస్వామి, మూర్తిరాజు- కాంగ్రెసు అధ్యక్షునకు తమ రాజీనామా లేఖ లందజేశారు. కాల్పులను కళ్ళారాచూసి విపరీతమైన మనస్తాపానికి లోనై 1972 డిసెంబర్ 24 వ తేదీన కాకాని గుండె బ్రద్దలై చనిపోయారు".

ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు - పుట-30

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

... ...
పదరా పదరా పోదాం పదరా
తెలంగాణ సాధిద్దాం పదరా
దొంగల దూరం కొడదాంపదరా
వేరే రాజ్యం చేద్దాం పదరా ॥పదరా॥
షాట్లకు బెదరక బెదరక పదరా
హిరణ్యకశిపుడు హడలగ పదరా
నరసింహుడవై ముందుకు పదరా ॥పదరా॥
... ...
వేర్పడు దామని ఇద్దరి కుంటే
కాదను వారిని కాలదన్నమా
వేరే రాజ్యం చేయబూనమా" ॥పదరా॥

ఉద్యమం దావానలంలా చెలరేగింది. ఉన్నతాధికారి సంఘం రాష్ట్రంలో అధ్యక్షపాలనను సూచించింది. ముఖ్యమంత్రి పి.వి. నరసింహా రావు రాజీనామా చేశారు. రాష్ట్రంలో 1973 జనవరి 1వ తేదీన రాష్ట్రపతిపాలన ప్రవేశ పెట్టబడింది. రాష్ట్రపతి పాలనలో రాష్ట్రానికి అదనపు సైనిక దళాలు రప్పించబడ్డాయి. ఆందోళనకారులపై విచ్చలవిడిగా కాల్పులు జరిగాయి. గవర్నరు, అతని సలహాదారుల సూచనమేరకు రాష్ట్రపాలన జరిగింది[190]. పౌరుల అభిప్రాయం లెక్కలోకి తీసుకొనబడలేదు. ఉద్యోగుల కోర్కెలు కాలరాయబడ్డాయి. ఈ పరిస్థితిని నిరసిస్తూ కాళోజీ "రాష్ట్రపతి పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం" అనే కవితలో రికార్డు చేశారు.

---

190. "ఆంధ్రప్రదేశ్‌లో విధింపబడిన రాష్ట్రపతి పాలనలో గవర్నర్ సలహాదారులుగా H. C. సారీన్, V. K. రావు నియమింపబడ్డారు." ఆంధ్రప్రదేశ్ రాజకీయాలుపుట-30

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రాష్ట్రపతి పాలనలో
ఆంధ్రప్రదేశ్ రాజ్యము
రాణిస్తున్నది క్షేమగ !

హెచ్. సి. యస్, వి. కె. ఆర్
ఏదంటే అదే న్యాయము
సి. పి. ఐ. సమగ్రతకు
సిద్ధము వేదిక వేడుక
రంగా, తెన్నేటి, గౌతు
లచ్చన్నల ఆటకట్టు !
శ్రీరాములు దండంత
బేజారై రాజీపడగ !
కాంగిరేసు వదలలేని
ఘనుల మార్పు ఎంతలోన ?

సి. పి. ఐ. కాంగిరేసు
ఎటుజేరితె దేశం అటు
తక్కినోరు ప్రజలు కారు
నొక్కితె మూస్తరు నోరు.

దేశము ఎల్లలకిప్పుడు
ఏ దేశము భయములేదు
సైనికదళాలు ఎప్పుడు
సై అంటే సై అంటున్నయి.

ఆంధ్రంతట షూటింగ్
అభ్యాసము మూడునెల్లు
అలజడిదారులు అందరు
అదుపులోకి వచ్చినారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తిరుగబడిన నక్సలైట్లు
విరుగడయ్యి పోయినారు.
అయిదు జిల్లాలనుండి
అదనపు సైన్యము తరలెను
రా. పా. లో ఆ. ప్ర. రా
రాణిస్తున్నది భేషుగ"

తరువాత కొంతకాలానికి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ తెలంగాణా ఆంధ్ర నాయకులమధ్య సామరస్య పూర్వకమైన అవగాహనను ఏర్పరచి ఇద్దరికి ఊరట కలిగించే విధంగా నూతన షట్సూత్ర పథకాన్ని ప్రకటించింది[191]. అసంతృప్తితోనే ఆంధ్ర తెలంగాణోద్యమాలు సమసిపోయాయి. రాష్ట్రసమైక్యతను కాపాడడంలో ప్రధాని విజయం సాధించింది. 320 రోజుల తరువాత 10 డిసెంబర్ 1973న రాష్ట్రపతిపాలన

---

191. నూతన షట్సూత్ర పథకంలోని సూత్రాలు :-

1. ముల్కీ నిబంధనలు, తెలంగాణ ప్రాంతీయ బోర్డు రద్దు.
2. నాన్‌గెజిటెడ్ ఉద్యోగాలు, తహశీల్‌దారు ఇత్యాది ఉద్యోగాలకు జరిగే ప్రత్యక్ష నియామకాల్లో స్థానిక అభ్యర్థులకు ప్రాముఖ్యం ఇవ్వాలి.
3. ఉద్యోగులయొక్క సర్వీసులకు సంబంధించిన షికాయతులను పరిశీలించడానికి ఉన్నతాధికారితో కూడిన ఒక ట్రిబ్యునల్ (High Power tribunal) ఏర్పాటు చేయడం జరుగుతుంది.
4. మూడు ప్రాంతాలకు సంబంధించిన ఉపసంఘాలతో కూడిన రాష్ట్రస్థాయి ప్రణాళికా బోర్డును ఏర్పాటు చేయడం జరుగుతుంది.
5. తెలంగాణా ప్రాంతంలో విద్యావకాశాల అభివృద్ధికోసం కేంద్ర విశ్వవిద్యాలయం ఏర్పాటుచేయడం జరుగుతుంది. ఈ విశ్వవిద్యాలయంలో జరిగే ప్రవేశాలలో స్థానిక అభ్యర్థులకు ప్రాముఖ్యం ఇవ్వడం జరుగుతుంది.
6. పై సూత్రాలకు ఆచరణయోగ్యత కలిగించడానికి రాజ్యాంగ సవరణ చేయడం జరుగుతుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ముగిసింది. నూతన ముఖ్యమంత్రిగా జలగం వెంగళరావు పదవీ బాధ్యతలను చేపట్టారు.

అభివృద్ధికి దూరమైన తెలంగాణా ప్రాంతం ప్రత్యేక తెలంగాణాగా ఏర్పడితేనే అభివృద్ధి చెందుతుందని ఆశించాడు కాళోజీ. కుటిల మతులు, స్వార్థపరులు, రాజకీయ స్పర్థలు గల వ్యక్తుల వల్ల ప్రత్యేక తెలంగాణా సిద్ధించకపోగా ఉద్యమాగ్నిలో విద్యార్థులు, యువతలు ఆహుతులైనందుకు, నష్టంవాటిల్లి నందుకు కుంగిపోయాడు కాళోజీ.

మొత్తం మీదా ఉద్యమమేదైనా, ఉద్యమించే తీరువేరైనా కాళోజీ ఉద్యమశీలమే ఇక్కడ ప్రస్ఫుటంగా కనబడుతుంది.

స్మృతి కవితలు

మరణించిన వారి స్మృతులను కవితా రూపంలో వ్యక్తంచేస్తే అవి స్మృతి కవితలు. స్మృతి కవితను ఇంగ్లీషులో ఎలిజీ' (Elegy) అంటారు.

ఆంగ్ల సాహిత్యంలో 'ఎలిజీ'కి విస్పష్టమైన లక్షణాలు విధింపబకపోయినా అందులోని వస్తువు విషాద భావాన్ని ప్రతిఫలించేదిగా కన్పిస్తుంది. సంకుచితార్థంలో అది మరణించిన వ్యక్తుల జ్ఞాపకాలుగా, శోకపూరితంగా ఉంటుంది.[192]

స్మృతి కావ్యముల వైవిధ్యమును దృష్టిలో పెట్టుకొని ఆచార్య సి.నారాయణరెడ్డిగారు తమ "ఆధునికాంధ్రకవిత్వము సంప్రదాయములు-

192. "In a narrow Sence an elegy is a Song of lamentation for the dead". The oxford compansion to English literature.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రయోగాలు" అనే సిద్ధాంత వ్యాసంలో నాలుగు భాగాలుగా విభజించారు. "1. దేశనాయకస్మృతి! ఇందు రాజకీయ సాంఘిక కళాదిరంగాలల్లో ప్రసిద్ధులైనవారిని గూర్చినవి వచ్చును. 2. సతీస్మృతి: అగ్నిసాక్షిగా వివాహమాడిన ఇల్లాలి మరణముపట్ల వ్రాసినవీ వర్గములో చేరును. సుతాదికస్మృతి. పుత్రుడులేక పుత్రిక మరణానంతరం వ్రాసినవిందులో చేరును. 4. ఆప్తస్మృతి: సోదరీసోదరులు, మిత్రులు మున్నగువారి నిర్యాణముతో వెలువడిన రచన లిందు చేరును."[193]

కాళోజీ సాహిత్య, రాజకీయ సాంఘిక కళాది రంగాల్లో ప్రసిద్ధులైన వ్యక్తుల మరణవార్తవిని ఆవేదనచెంది వ్రాసిన కవితలు, వారి వారి జయంతులకు వర్ధంతులకు వ్రాసిన సంస్మరణ కవితలు స్మృతి కవితల కింద పరిశీలించడం జరుగుతుంది.

1946 లో నేతాజీ సుభాస్‌చంద్రబోస్ అస్తమయ వార్త విన్న కాళోజీ దిగ్భ్రమచెందాడు. "పట్టపగలే పొద్దుగూకిందా?" భూమికి భారమయ్యే క్షుద్రజీవులు, పిరికిపందలు లక్షలకొలది వుండగా వీరునకే మరణమేలా! అని బాధపడ్డాడు. చావును గూర్చిన సందేహమే లేనివానికి చావే లేదంటాడీ గేయంలో కాళోజీ.

"బానిసత్వపు కారుచీకటి
పారదోలగ నుదయమొందిన
భారతజాతీయ జీవిత భానుడా!
ఓ బోసుబాబు!

193. ఆధునికాంధ్ర కవిత్వము: సంప్రదాయాలు - ప్రయోగాలు-పుటలు 451; 452.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పట్టపగలే ప్రొద్దుగూకినదా ? ఆ
పాడు చావుకు కండ్లు గుట్టినవా ?
పేరు పూరులేక పృథ్వికి
భారమైన క్షుద్ర జీవులు
పిరికిపందలు వేలు లక్షలు
చిరంజీవులుగా చరింపగ
వీరుడా నీకింత వేగిరమా? లేక
కరుణలేని కాలనిర్ణయమా ?
... ...
చచ్చు పనులను చేయలేదని
చచ్చువాడవు కానె కావని
చావలేదని చావులేదని
చాటిచెప్పుచునుండ హృదయము, ఈ
చచ్చు వార్తల నమ్మమంటావా ? స్వామీ
వచ్చి దర్శనమివ్వ నంటావా ?''194

బ్రతుకును పూజించిన ఆల్బర్ట్ ష్వీట్జర్ మరణానికి చింతిస్తూ వ్రాసిన కవిత ఆల్బర్ట్ ష్వీట్జర్. ష్వీట్జర్‌ది "బ్రతుకు పూజనీయం" (Revence to life) అనే సిద్ధాంతం. బ్రతుకులో ఆస్తి అంతస్థులు కావు ముఖ్యం. బతుకేదైనా అది పూజనీయం. బతుకే భగవంతుడు అనేది ష్వీట్జర్ వాదం. ష్వీట్జర్ అనేక రంగాల్లో డాక్టరేట్ పొందిన మేధావి. ఆఫ్రికన్ కాంగో అడవుల్లోని ప్రజల బతుకులను బాగుపరచ బోయి అవస్థపాలై అస్వస్థుడై అమరత్వం పొందిన మానవతావాది ష్వీట్జర్.

194. నా గొడవ మొదటి సంపుటం-పుటలు 52, 53.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'ష్వైట్జర్' కవితలో కాళోజీ కాంగో అడవుల అందాన్ని, అక్కడి ప్రజల అమాయకత్వాన్ని, ష్వైట్జర్ సేవాపరాయణతను చిత్రించాడు. ష్వైట్జర్‌ను "ప్రపంచానికి బ్రతుకుబాటను చూపి అమరత్వం సాధించిన మానవుడు"గా స్మరించాడు.

"ప్రకృతి కన్నెరికము పోగొట్టుకొననిచోట
వికృతి దుర్వాసుల మంత్రోపదేశాలు పారనిచోట
... ...
బ్రతుకు పాఠాలు వల్లింప
నాగరికత పాపాలకు ప్రాయశ్చిత్తం చేసికొన
ఆదిమానవులలో ఒకడై
బ్రతుకును పూజిస్తూ బ్రతికి
మానవసేవయే మాధవసేవగా యెంచి
ప్రపంచానికి బ్రతుకుబాటను చూపిస్తూ
అమరత్వం సాధించిన మానవుడు
ఆల్బర్ట్ ష్వైట్జర్"[195]

1948లో గాంధీజీ గాడ్సే తూటాలకు హతుడైనాడు. అహింసా యుద్ధంతో భారత స్వాతంత్ర్యానికై పోరాడిన గాంధీజీ మరణం కాళోజీకి వేదనను కలిగించింది. ఆయన మరణానికి చింతిస్తూ 'వసుధనీడ' అనే స్మృతి కవిత రాశాడు.

ప్రజాహృదయ పరివర్తనకు పాటుపడుతూ, పేదల తరఫు వకీలుగా పనిచేస్తూ, లౌకిక మోహాలకు అతీతంగా జీవనం గడిపిన గాంధీజీ మరణం స్వార్థపరులు తమ పీడ విరగటంగా, వారి అదృష్టంగా భావించి

195. నా గొడవ పరాభవ వసంతం - పుటలు 27, 28.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వుంటారంటాడు. స్వార్థపూరితలోకంలో నిస్వార్థజీవిని గూర్చిన ఆలోచన ఇదే నంటాడీ కవితలో కాళోజీ.

"స్వార్థం
జీవిత సారం
ప్రాణి కాధారం
లేని సంసారం
గొప్పదని చాటెడి
అలౌకికు డంతమగుట
అదృష్టం."[196]

ఇదే గాక గాంధీజీ వర్ధంత్యుత్సవాలను జయంత్యుత్సవాలను పురస్కరించుకొని గాంధీజీ సిద్ధాంతాలను, ఆశయాలను పేర్కొంటూ నేటి స్వార్థపూరిత రాజకీయ వాతావరణాన్ని అధిక్షేపిస్తూ గాంధీజీపై అనేక సంస్మరణ కవితలను రచించాడు[197]. వాటిలో 'ఓ గాంధీ' అనే గేయం చాలా ప్రసిద్ధమైంది. బాపూజీ తలంపులకు తలవంపులై చెట్టు పేరుతో కాయలమ్ముకునే అగస్త్యభ్రాతలైన రాజకీయనాయకులను అధిక్షేపించాడు.

"ఇంకేమి కావాలె?
ఇంకేమి కావాలె ?
బ్రతికినన్నాళ్ళు నిను
బాపు అని పిలిచితిమి

197. "పుట్టిన గిట్టిన దినాలు" నా గొడవ పరాభవ హేమంతం-పుట 76
"వర్ధంతి" నా గొడవ 1975-77 పుటలు 96, 97
''బాపూజీ సంస్మరణ గేయం'' 'అర్చన' (కవితా సంపుటి) 1971
"ఓ బాపూ" నా గొడవ పరాభవ వర్షం-పుట 7
"జయంతి" నా గొడవ 1975-77-పుట 89

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చచ్చిపోయిన నిన్ను
జాతిపిత జేసితిమి ॥ఇంకేమి॥
పెక్కు భంగుల నిన్ను
చెక్కి నిలవేసితిమి
వేడ్కతో ఇంటింట
వ్రేలాడదీసితిమి ॥ఇంకేమి॥
నీ పేరుతో టోపి
నిత్యమైపోయింది
నీ సూత్ర భాష్యమే
నిల్లువెల్ల దాచినది ॥ఇంకేమి॥
నీ నీడ మాటునవె
మా మాట పలికితిమి
నీ అడుగులను జూపి
మా అడుగువేసితిమి"[199] ॥ఇంకేమి॥

కాళోజీ తనకు కవితా గురువై గురులఘువులు నేర్పిన గార్లపాటి రాఘవరెడ్డిగారి స్మృత్యంకంగా 'గురులఘువులు' అనే కవితను రచించాడు. గురులఘువుల కలయిక ఛందస్సై కవితకు తోడుగౌతుంది. రాఘవ గురువు గురులఘువుల ప్రసాదంతోనే తనలో కవితా రచన పెరిగిందని పేర్కొన్నాడు.

"గురువునందు లఘువుల చేరిక కలయిక
లఘువులందు గురువు జాడ పోలిక
లఘుగురువు సుప్రసాదిత
రఘురాఘవ శక్తి ప్రసక్తి"[200]

---

199. నా గొడవ పరాభవ వసంతం-పు. 37
200. నా గొడవ మొదటి సంపుటిలో అంకితగేయం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నిజాం కాలంనాటి కల్లోల రాజకీయ సాంఘిక పరిస్థితుల్లో సాంస్కృతికోద్యమ సైనికుడుగా పనిచేసిన సురవరం ప్రతాపరెడ్డి 1953లో కీర్తిశేషుడయ్యాడు. ఆయన సంస్మరణ దినాన్ని పురస్కరించుకొని 'మరుపురాని మనిషి' అనే స్మృతి గీతాన్ని రచించాడు కాళోజీ. సురవరం కాళోజీలది ఆత్మీయమైన అనుబంధం. కాళోజీనిర్భీకత, పాలకుల అవినీతిని నిలదీసి అడిగే తత్వం, ఆయన కవితల్లోని ప్రజా చైతన్య స్వభావం సురవరాన్ని ఆకట్టుకొన్నాయి. కాళోజీ కవితలు అనేకం సురవరం 'గోలకొండ'లో ముద్రింపబడ్డాయి.

ఈ కవితలో కాళోజీ సురవరం సాంఘిక, సాహిత్య సేవను స్మరించాడు. నిజాంకాలంనాటి తెలంగాణ ప్రజల బక్కచిక్కిన ప్రాథమిక హక్కులకోసం పోరాడినవానిగా, హైందవ ధర్మవీరులను ప్రకటించినవానిగా, హిందువుల పండుగల చారిత్రకతను వివరించినవానిగా, అక్షరాల గోలకొండను కట్టినవానిగా, లక్ష్యం నెరవేరేవరకు విశ్రమించనివానిగా, కవి గళాలను ప్రకటించినవానిగా, తన గొడవ ప్రకటనకు సూత్రధారుడుగా వెరసి 'మరుపురాని మనిషి'గా సురవరాన్ని పేర్కొన్నాడు.

"ప్రాథమిక సత్వాల
పథము జూపిన మనిషి
... ...
ధర్మవీరుల గాథ
తవ్విపోసిన మనిషి
హిందువుల పండుగల
ఎంచి చెప్పిన మనిషి
గోలకొండను అక్ష
రాల కట్టిన మనిషి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క్రుకత్తుల పదును
కలములో గల మనిషి
లక్ష్యమును సాధించు
అక్షరాల మనీషి
... ...
కోడిపుంజై వెలుగు
జాడ జూపిన మనిషి
... ...
కష్టాల కోరుకొని
నష్టాల కోర్చుకొని
ప్రజల పక్షముజేరి
బ్రతుకు బ్రతికిన మనిషి
మరుపురాని మనిషి
మరపురాని మనిషి
మనుసులో ఏలాంటి
మబ్బులేని మనిషి
కదిలించి ఎందరినో
కవుల జేసినవాడు
కవుల మాటలకెంతో
కదిలిపోయినవాడు
'నా గొడవ' ప్రకటింప
నాంది అయినావాడు
కీర్తి శేషుడను మాటకు
గీటురాయి అయినవాడు
ఏ పాపమెరుగని
పాపయ్య పట్టేలు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పాపాల గోడలను
పడగొట్టినాడు"[201]

1960 లో గ్రంథాలయోద్యమ పితామహుడు గాడిచర్ల హరి సర్వోత్తమరావు అమరత్వం పొందాడు. ఆయన ఉద్యమజీవితాన్ని స్మరిస్తూ 'ఆంధ్రులపాలిటి దేవుడు' అనే స్మృతి గీతం రచించాడు. ఇది మాదాల వీరభద్రరావు రాసిన 'శ్రీహరి సర్వోత్తమ జీవితము' అనే గ్రంథానికి పీఠికాభరణంగా తొలిపుటలో చోటు చేసుకొంది.

హరి సర్వోత్తమరావు వందేమాతరం, వయోజనవిద్య, గ్రంథాలయాది ఉద్యమాలల్లో నిర్వహించిన అరువదేండ్లకృషిని అక్షరబద్ధం చేశాడీ కవితలో.

"వందే మాతరమనగనె
వచ్చితీరు యెవని పేరు ?
వయోజన విద్యనగనె
వచ్చి తీరు యెవని పేరు ?
గ్రామ గ్రామమున వెలిసెడి
గ్రంథాలయ మెవనికి గుడి ?
అరగని తరగని వాడవని
అక్షర దానం బెవనిది ?
అరవదేండ్లు ప్రజలకొరకు
అరిగిన కాయం బెవనిది
తలబరువును మోయలేక
తనువు చాలించె నెవడు ?

201. స్రవంతి-1857.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తరతరాలు ఎవనిమేలు
తరలుచు పొరలుచు వుండును ?
అందరి కెవనితో పొత్తు
అఖిలాంధ్రం బెవనిసొత్తు
ఏ స్థాన కవిని నేనో
ఆస్థానాధీశు డెవడు ?
వయోవృద్ధుడగు యువకుడు
వాస్తవ జీవిత మతనిది
హరి సర్వోత్తము డాతడు
ఆంధ్రుల పాలిటి దేవుడు"[202]

అనుభూతివాదకవితాప్రతినిధిగా, శైలీరమ్యతలోను, ఉక్తి విధానంలోనూ తనదైన ప్రత్యేక మార్గాన్ని సంతరించుకొన్న దేవరకొండ బాల గంగాధర తిలక్ 1966లో హఠాత్తుగా పరమపదించాడు. ఆ వార్త కాళోజీని కలచివేసింది. తిలక్‌ను స్మరిస్తూ 'తమ్ముడూ' అనే స్మృతి కవిత రచించాడు.

ఈ కవితలో కాళోజీ తిలక్ శరీరాకృతిని, వ్యక్తిత్వ విశిష్టతని, రచనారీతిని వివరించాడు. తిలక్ అస్తమయంతో కవితాక్షేత్రం బీడు పడ్డదని విషాదాన్ని వ్యక్తం చేశాడు.

"ఎంత తొందరపడ్డావోయ్ తిలక్
నేను చచ్చినా నీమాటలబడి బ్రతుకుతా
ననుకున్నాను తమ్ముడూ !
నీ ఎదలో అతి నాజూకైన ఒక మూల
నాకు విడిదిగా ఉండేది

202. శ్రీహరి సర్వోత్తమ జీవితము-తొలిపుట-మాదాల వీరభద్రరావు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

... ...
ఊహలకందని లోకాన్ని చూదామని వెళ్ళావా ?
... ...
మల్లెపువ్వువంటి శరీరం
అంతకన్న తెల్లని ముస్తాబు
నలుబదిదాటినా దేవతల ప్రాయం నిగనిగ
దబ్బపండు కాంతి తళ తళ
మనిషి పూలరంగడు
మనసు 'సదాబహార్'
నడక 'మస్తానా'
నడవడి 'వస్తాదానా'
రచన కవిత పాదాల పారాణి, పాపట బొట్టు
శారద నుదిటి తిలకం
రసికతకు రాణింపు, ధ్వనికి గుబాళింపు
'ట్రాన్సుపరెంటు చీకటి'
వానికి వాడే సాటి
... ...
దేవరకొండ క్రుంగింది
బాలగంగాధరుడు మాయమైనాడు
కవికులతిలకుడు లేడు
కవి క్షేత్రం పడ్డది బీడు"[203]

ప్రజా సంక్షేమాన్ని కాంక్షించి పోరాటం సలిపే ఏవ్యక్తి అయినా కాళోజీకి ఆరాధ్యనీయుడే. సంకుచితభావాలకు అతీతంగా కాళోజీ హృద

203. నా గొడవ పరాభవ వర్షం-పుటలు 50, 51, 52

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యం ఆలోచిస్తుంది. 1968 లో మానవహక్కులకోసం పరితపించి, ఉద్యమించి, హతుడైన మార్టిన్ లూథర్ కింగ్ మరణవార్తను పత్రికా ముఖంగా చదివి 'మార్టిన్ లూథర్ కింగ్' అనే స్మృతి కవితను రచించాడు.

లూథర్ బోస్టన్ యూనివర్సిటీలో డాక్టరేట్ కోసం అధ్యయనం చేస్తూ 'ఫ్రీడం మార్చ్' అనే ఉద్యమం ద్వారా నీగ్రో ప్రజల హక్కుల కోసం పోరాటం సాగించాడు. ఆ సమయంలో అతి ప్రమాదకరమైన జీవితం గడుపుతున్న మార్టిన్ను సాహసించి కొరెట్టాస్కాట్ అనే యువతి వివాహ మాడుతుంతి. విలేఖరులు అతి ప్రమాదకరమైన జీవితం గడుపుతున్న మార్టిన్ను మీరెందుకు సాహసించి వివాహమాడారని ఇంటర్వ్యూలో అడుగుతారు. ప్రాణాలకు తెగించి నీగ్రోజాతి విముక్తి కొరకు పోరాడుతున్న ఆ మహనీయుని జీవితంలో భాగస్వామినిగా పాలు పంచుకోవాలనే ఉద్దేశ్యంతో వివాహమాడానని చెబుతుంది కొరెట్టాస్కాట్. కొద్దికాలానికే మార్టిన్ K K K2* సంస్థ ఏజెంట్లచేత హత్య చేయబడ్డాడు.

ఈ కవితలో కాళోజీ కొరెట్టాస్కాట్ను నీలగళుని సతియైన సర్వమంగళతో పోల్చాడు. క్షీరసాగర మథనంలో ప్రభవించిన హాలాహలం హానికరమని ఎరిగికూడా సర్వమంగళ లోక కళ్యాణంకోసం తన పతిని హాలాహలాన్ని పానం చేయవలసిందిగా అనుజ్ఞ ఇచ్చినట్టుగా పోతన భాగవతంలో వర్ణించాడు.[204] అలాగే మార్టిన్ సతి కొరెట్టా

---

* K K K2 = K K K Ky Klux Klas అమెరికాలో నీగ్రోల హక్కుల కాలరాయ వెలసిన రహస్య సంస్థ.

204. "మ్రింగెడువాడు విభుండని, మ్రింగెడిదియు గరళమనియు మేలని ప్రజకున్ మ్రింగుమనె సర్వమంగళ, మంగళ సూత్రంబునెంత మది నమ్మినదో" శ్రీ మహాభాగతము-అష్టమస్కంధము-పుట 117

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

స్కాట్ కూడా తనపతి ప్రాణాంతకమగు మార్గంలో సంచరిస్తున్నాడని తెలిసికూడా నీగ్రోప్రజల స్వేచ్ఛకోసం తన పసుపుకుంకుమలను ఫణంగా పెట్టడానికి సిద్ధపడ్డదంటాడు. హంతకుణ్ణి దూషిస్తూ అతడు ఇంతపని జేస్తాడని కన్నతల్లిముందే ఊహించివుంటే పొత్తిళ్ళలోనే అతని గొంతు నులిమి ఋతుస్నానం చేసే దంటాడు. అతని కన్నయ్యను చంపిన విలుకాడికి, గాంధీజీని చంపిన గోడ్సేకి వారసుడుగా పేర్కొంటాడు.

"అమ్మా! మార్టిన్ సతి
సాక్షాత్ సర్వమంగళస్మృతివి
... ...
సహ ధర్మము నెరవేర్చుచు
పతిని ప్రాణాంతకమగు మార్గముబట్టిన నడువజేసినావు
... ...
ఎవడో ఆ కొంగరంగు బోయవాడు
మార్టిన్ లూథర్ కింగ్ అను పేరుతో
రెక్కార్చుచున్న శాంతి క్రౌంచము గూల్చెను
కన్నయ్యను చంపినట్టి విలుకాడా?
గోడ్సే గోత్రీకుడా?
... ...
భూతల స్వర్గము కూలిన
కనుల పండుగా వానికి?
రంగుల తేడా మాసిన
బ్రతుకు హంగు లేనివాడా?
ఎవడు వాడు?
తోటి మానవుడు బానిసకాకుంటే
మజా లేదా?

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఏ పిశాచి పురుడో అది!
(కన్న తల్లి నను క్షమించు
నీ సుపుత్రు భవితవ్యం నీవెరుగవు
ఎరిగి వుంటె ఆనాడే
పొత్తిళ్ళలోనే గొంతు నులిమి
ఋతు స్నానం చేసుందువు)"[205]

వియత్నాం దేశస్థుడైన విప్లవవీరుడు హోచిమిన్ 1969 లో అస్తమించాడు. ప్రపంచపరిణామంలో మరో ప్రముఖపురోగతికి కారణమైన మహా నాయకుడు కామ్రేడు హోచిమిన్.[206] ఆ వీరుని మరణానికి భారతదేశం పదిహేను రోజులపాటు జాతీయ జండాను అధికారరీత్యా అర్ధావనతం చేసి సంతాపం ప్రకటించింది. హోచిమిన్ బ్రతికున్నంతకాలం ఆయన నీడ పడ్డవారిని కూడా తిరుగుబాటుదారులుగా పేర్కొన్న భారత ప్రభుత్వం అధికార రీత్యా సంతాపాన్ని ప్రకటించడం ఆశ్చర్యంగా తోచింది కాళోజీకి. తన సంశయాన్ని ప్రకటిస్తూ, హోచిమిన్ తిరుగుబాటు తత్వాన్ని స్మరిస్తూ 'హోచిమిన్' అనే స్మృతి కవిత రచించాడు.

---

205. నా గొడవ 1975-77, పుటలు-49,50,51.

206. "మహామనీషి హోచిమిన్ విప్లవ నాయకుడు. 1917 లో రష్యాలో సోషలిస్టు విప్లవము, తర్వాత 1949 లో చైనాలో సోషలిస్టు విప్లవ విజయము, ఆ తరువాత ఫ్రెంచి, అమెరికా సామ్రాజ్యవాదుల దురాక్రమణను ఎదుర్కొని సుమారు ముప్పైఏండ్లు మానవచరిత్రలోనే అపురూపమైన ధైర్య సాహసాలు, త్యాగాలు చేసి సోషలిస్టు వియత్నాంను సాధించి ప్రపంచ పరిణామంలో మరో ప్రముఖ పురోగతికి కారణమైన మహానాయకుడు కామ్రేడ్ హోచిమిన్." మహామనీషి - హోచిమిన్" పుస్తకానికి పుచ్చలపల్లి సుందరయ్య రాసిన ముందుమాట నుండి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"నీ జాడను అనుసరించు
జాడనీడ కూడపడిన
మా పొలిమేరలు వోపలేవు
పడనీయము, హోచిమిన్!
నీవలె తలెత్తినోరి
ప్రాణాలను నమిలేస్తూ
నీ పేరిట తలవంచెను
ధర్మచక్ర ముద్రాంకిత
ధ్వజము నేడు, హోచిమిన్!"207

1982 లో వరంగల్లులో పోతన పంచశతీ స్మారకోత్సవాలు జరిగాయి. ఆ సందర్భంగా దాశరథి అధ్యక్షతన కవిసమ్మేళనం ఏర్పాటు చేయబడ్డది. కాళోజీ ఆ కవి సమ్మేళనంలో పాల్గొని రాజరికాన్ని ధిక్కరించిన పోతన వ్యక్తిత్వాన్ని, తద్వార సమకాలీన రాజకీయస్థితిని వివరిస్తూ 'పోతన జీవన గీతం' అనే శీర్షికతో ఛందోబద్ధ కవితలు వినిపించాడు.

"పోతన! నీ కాలములో
పూతన చనుబాల రాజు పోషణమేనా?
రోత జనించుట చేతనె
బూతులతో రాజవరుల బూజించివా?
... ...
రాజ్యము పేరుకు ప్రజలది
పూజ్యము రాజ్యాంగ మహిమ, బుద్ధిగరిమతో

207. నా గొడవ 1975-77 - పుట-24.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భోజ్యమైన యీ వసుధన
వాజ్యముతో గెలిచి సతతము పాలింపవలెన్"[208]

జనతా నాయకుడుగా ఎమర్జెన్సీని ప్రతిఘటించిన జయప్రకాశ్ నారాయణ్ స్వర్గస్థులైనప్పుడు కాళోజీ రచించిన మినీ కవిత చాలా ప్రసిద్ధి కెక్కింది. ఇది మంచి మినీ కవితకు ఉదాహరణ.

"పుట్టుక నీది
చావు నీది
బతుకంతా దేశానిది"

మూడు ముక్తసరి వాక్యాల్లో మూడు ముప్పైల నిస్వార్థ జీవితాన్ని చిత్రించాడు కాళోజీ.

ఈ విధంగా కాళోజీ తన ఉద్యమోపజీవితంలో అగ్రగాములుగా ఉన్న పెద్దలు, తోటి కవులు, నిజాయితీగల రాజకీయనాయకులు అస్తమించినపుడు వారి వ్యక్తిత్వాలనూ, అందించిన సేవలనూ సంస్మరిస్తూ సమకాలీన సామాజిక, రాజకీయ పరిస్థితులను వివరిస్తూ స్మృతి గీతాలను రచించాడు.

ఆర్ద్ర వీచికలు :

కాళోజీ సామాజికదురన్యాయాలపట్ల నిరసన గర్జనలు వినిపించిన ప్రజాకవి. గర్జించినవాడు వర్షిస్తాడు కూడ. అందుకే కన్నీటి మాధుర్యాన్ని గురించి, ఆవేదనల గురించి, ప్రణయాన్ని గురించి ఆర్ద్ర భావాలతో స్వీయ స్పర్శతో కవిత్వం చెప్పాడు కాళోజీ. వీటిని 'ఆర్ద్ర వీచికలు' అనే శీర్షిక క్రింద చర్చించడం జరిగింది.

208. పోతన పంచశతస్మారిక - 1982 వరంగల్లు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క్రౌర్య, కౌటిల్య, కపటాల్తో కూడుకొన్న లౌకిక వ్యవహారాల మధ్య కాళోజీ భావుకమైన అనుభవాన్ని, ఆనందాన్ని పొందలేక పోయాడు. అందుకే ఆయన లౌకిక వాసనల కతీతమై దివ్యమైన సువాసనలు గ్రోలే దేవసర్పమై జన్మించాలని ఆరాటపడ్డాడు,

"నాదాల మునిగి ఆనందాలదేల
వాసనల దీర్చు సువాసనల గ్రోల
జన్మించెదను దేవసర్పమై నేను"[209]

కాళోజీ దివ్యానుభూతిని ఆశిస్తున్నాడంటే సమాజానికి దూరంగా వెళ్ళాడని అర్థంకాదు. లోకంలో అటువంటి అనుభూతిని పొందలేక పోతున్నామే అని ఆయన భావం. మనిషిగా లోకంలోని సుఖదుఃఖాలను అనుభవించి సంపూర్ణమైన మానవానుభవాలను పొందుతూ స్వేచ్ఛగా జీవించాలనేది కాళోజీ ఆశయం. "ఇచ్ఛయే తన ఈశ్వరుడని కచ్చితముగా నమ్మేతత్వం" ఆయనది. సంతసముగ జీవించే యత్నంలో ఎంతటి సౌఖ్యానికైన ఇతరులను పీడించని గుణం కాళోజీది.

"చెమ్మ గిలని కనులు బ్రతుకు
కమ్మదనమును చాటలేవు
చెమ్మగిలని కనులు బ్రతుకు
కమ్మదనమును చూడలేవు.
దప్పితీర గ్రోలనిదే
విప్పారదు మనసు మబ్బు.
... ...
నవ్వగలను ఏడ్వగలను
నరుడ నేను నరుడ నేను

209. నా గొడవ మొదటి సంపుటం తొలిపుటలో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనుభూతియె ఎరుగనట్టి
అమరత్వమునేగోరను.
... ...
చవులుదీర బ్రతుకు బ్రతికి
చావదలచినాను నేను
చావురాక మున్నె పిరికి
చావు చావలేను నేను.
... ...
ఆశలన్నియు యుడుగునట్లు
హాయిగ జీవించుతాను
ఇచ్ఛయె నా ఈశ్వరుడని
కచ్చితముగ నమ్ముతాను
... ...
సంతసముగ జీవింపగ
సతతము యత్నింతుగాని
ఎంతటి సౌఖ్యానికైన
ఇతరుల పీడింపలేను"[210]

ఆర్ద్రితాభావం, అవినీతికి పాల్పడకపోవడం, అక్రమాలను సమర్థించకపోవడం, అవకాశవాదానికి తలవొగ్గక పోవడం అనే గుణాలు తన్నంటి ఉన్నంతవరకే తన బ్రతుకు కొనసాగాలంటూ నిర్మల జీవితాన్ని ఆశించాడు కాళోజీ.

210. నా గొడవ మొదటి సంపుటం - పుటలు 65, 66, 67

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"నేను బ్రతికే వుంటాను
నా పరాయితనం పోగొట్టే ఆర్ద్రిత
చెలిమి చెలిమెలో
చిందుననాళ్ళు ॥నేను బ్రతికే॥

... ...
ఆతతాయి వాతావరణంలో కూడా
నాషడ్వర్గం తన శీలాన్ని
కాపాడుకున్ననాళ్ళు ॥నేను బ్రతికే॥

తోడు వాద్యాల
తప్పుడు చప్పుళ్ళకు
సమశ్రుతిగా
నా గాత్రం
పెకలననాళ్ళు ॥నేను బ్రతికే॥

కంచం మంచం రెండే
సర్వమ్మను వాదానికి
నా తెలివి తేటలు
తలవొగ్గ
నిరాకరించిననాళ్ళు ॥నేను బ్రతికే॥
... ..."[211]

ఆవేదనే కాళోజి ఆత్మ. లోకంలోని అన్యాయాలకు, అక్రమాలకు బాధపడే స్వభావం ఆయనది. పరిష్కార మార్గం చూపలేకపోయినా పరుల కష్టాలకు సానుభూతిని, అన్యాయాల పట్ల నిరసనను పలికే హృదయం ఆయనది..

211. నా గొడవ పరాభవం వర్షం - పుటలు 1, 2.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"అవనిపై జరిగేటి అవకతవకలు జూచి
ఎందుకో నాహృదిని ఇన్ని ఆవేదనలు
పరుల కష్టము జూచి కరిగిపోవును గుండె
మాయమోసము జూచి మండిపోవును ఒళ్లు-
పతితమానవుని జూచి చితికిపోవును మనసు
ఎందుకో నా హృదిని ఇన్ని ఆవేదనలు
తప్పు దిద్దగలేను దారి జూపగలేను
తప్పు జేసినవాని దండింపగా లేను
కష్టపడువారలను కాపాడగా లేను
ఎందుకో నా హృదిని ఇన్ని ఆవేదనలు
అవకతవకలు నేను సవరింపలేనపుడు
'పరుల కష్టాలతో పనియేమి మాక'నెడు
అన్యులను గనియైన హాయిగా మనలేను
ఎందుకో నా హృదిని ఇన్ని ఆవేదనలు"[212]

కాళోజీ హృదయం కరుణాత్మకమైంది. కరుణానికి హృదయ ద్రవీకరణశక్తి ఉంది. కరుణను రసరాజమన్నాడు భవభూతి[213].. కాళోజీ కళ్ళు కన్నీటిలోతును కన్నవి. ఆయన కలం అశ్రువులలో దాగిన సర్వజగదనుభవాన్ని ప్రకటించింది.

---

212. నా గొడవ మొదటి సంపుటం-పుట 11; ఈ కవితను వ్రాయటానికి Gold Smith వ్రాసిన "City Night Peace" అనే వ్యాసం ప్రేరణ అని కాళోజీ చెప్పాడు.

213. "ఏకో రసః కరుణ ఏవ నిమిత్త భేదాత్
భిన్నః పృథక్పృథగివాశ్రయతే వివర్తాన్
ఆవర్త బుద్బుద తరంగమయాన్ వికారాన్
అంభోయథా సలిలమేవ హితత్సమస్తమ్"
భవభూతి ఉత్తరరామచరితం-3:అంకం-పుట 213

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"కన్నీటిలో ఎన్నెన్నో కలవు
కన్నీటిని గన కన్నులు కలవు
మసిబారిన ఎడదల రుసరుసలు
కసితీరని పడగల బుసబుసలు
విసుగెత్తిన జీవుల విసవిసలు
పసి గొంతుల నలిగిన పిసపిసలు
రస మూరెడి చూపుల గుసగుసలు"[214]
... ...

"ఆకళ్ళు కళలు ఆకళ్ళు
ఆకళ్ళు కళల ఆకళ్ళు
ఆకళ్ళ కలలు ఆకళ్ళు
పువ్వుల్లో ముళ్ళు ఆకళ్ళు
దేవుళ్ళ గుళ్ళు ఆకళ్ళు
దయ్యాల నెగళ్ళు ఆకళ్ళు
బ్రతుకుల బయళ్ళు ఆకళ్ళు
బ్రతుకుల దళ్ళు ఆకళ్ళు"[215]
... ...

స్నేహశీలి అయిన కాళోజీ ఒంటరి కాడు. తాన కష్ట సుఖాల్లో పాలు పంచుకొనే స్నేహ ప్రపంచం తనచుట్టూ ఉన్నదంటాడు.

"ఏ స్థితిలో ఉంటేమి ?
ఎచట నుంటేనేమి ?

214. నా గొడవ మొదటి సంపుటం-పుట 61
215. నా గొడవ పరాభవశిశిరం-పుట 28.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఒంటరిని నేగాను
జంటగా నావెంట
కంట తడిబెట్టుకొను
దంట నాకున్నాది
బ్రతుకు బరువులు తరిగి
బంతిగా నున్నాది
పోని కష్టాలేవి పోకుంటెనేమి ?
రాని సౌఖ్యాలేవి రాకుంటెనేమి ?''[216]
... ...

కాళోజీ 'సంధ్యారూపం' అనే కవితలో ప్రియురాలి కలయికకై ఆరాటపడే ప్రియుని హృదయావేదనను రమ్యంగా వర్ణించాడు.

"ఏనాళ్ళ ఎడజాటొ
ఏనాటి గ్రహపాటొ
తొలిచూపు త్రోపుతో
తొలిగె నన్యతలన్ని
చిరకాల పరిచయపు
చిహ్నముల్ పొడసూపె
మెదడు కంతయువింత
ఎదకెల్ల విదితంబు
సామీప్యమేగాని
సామాన్య మెరుగని
వెలుగు నీడల జంట
పలె నుంటి మిన్నాళ్ళు
... ...

216. నా గొడవ మొదటి సంపుటం-పుట 80

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నేను నీవూ కలియ
నేనెవరో నీవెవరా ?
ఎరుగు సామర్థ్యంబు
ఏరికుండును సఖుడ ?
సంధ్య రూపమునెంత
క్షాళించి చూచినను
దినమేదొ రాత్రేదొ
కనుగొన తరమౌన ?
... ..."217

'కన్ను పడినంతనే కడదొల్గిదాగెదవు' కవితలో ప్రియురాలి పట్ల ప్రియుడు వ్యక్తపరిచే వలపు భావాలను, సరసనిష్ఠురోక్తులతో తనవైపు తిప్పుకొనే ప్రియుని గడసరితనాన్ని వర్ణించాడు.

"పాపినా నావంత పాపిష్టి కండ్లా?
కన్నుపడినంతనే కడదొల్గి దాగెదవు
... ...
నాజాడ గనుదాక నాట్యాలు చేసెదవు
సిగ్గొచ్చి నవ్వెదవు చిలిపిగా కుల్కెదవు
నాజాడ గనినంత నడుము జవ్వాడగా
బెదరి బెదరీ జూచి బిరాబిరా పోయెదవు
... ...
అగుపడని అందాలు ఆనందమెట్లొసగు
అగుపడిన మాత్రాన అందానికేమౌను
అన్యుడను గాబట్టి అంతగా భయమున్న
ఆదరించక నన్ను అంటరాదనవచ్చు"218 ॥పాపినా॥

217. నా గొడవ మొదటి సంపుటం - పుటలు 69, 70.
218. పైదే పుటలు - 76, 77.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"చెలిమి" కవితలో కాళోజీ విషాద విహ్వాల విహంగమమై విరహార్తుడు ఆలపించే ప్రణయ జీవితంలోని చెలిమిని వినిపించాడు.

"ఆత్మీయ వియోగ బాధ
అణువు చిట్లి పలుకు గాధ
ఏ స్నేహమున మసలి ఇంత వెలిగితిమో
ఆ స్నేహమును బాసి ఆరిపోదామా ?
... ...
ఏ త్రోవ నడిచినను ఏ మ్రోల నిలిచినను
అడుగువేసిన నాటి ముడి మనల వీడదట
ఈనాటి మన నడత పేనుచున్నది కలత
బిడియ మేసిన గడియ ఎడమొగము పెడమొగము
గడియ కాలపు నగము పడినవ్వుటకు జగము
కడజేరగా లేక మిడుకులాడెడి మనము
నా యెడద నిలిచిన నీ యెడద గురుతు
ఆనాటి ఆ గురుతు నేనెటుల మరుతు"[219]

సైగ చేయ వీలులేని మూగనుడుల జాలినడకలను ఆయన ప్రేయసి చెమ్మగిల్లిన కన్నులలో చదివాడు.

"చెమ్మగిల్లిన కన్నులలో
కమ్మలెన్నో చదివినాను
ఒలికి పారలేని బాధ
పలుకు జారనీని గాధ
చిలికి బయటపడెడి గుట్టు

219. నా గొడవ 1975-77 పుటలు 82, 83.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బలిమి నెటులో దాచినట్టు
చెదరలేదు ప్రేమ పటము
ప్రిదులలేదు ప్రీతి ఘటము
ఎదుట ఉంతు ఎడదపలక
చదువుకొనుము చెలిమి వాలక
చెమ్మగిలిన కన్నులలో
కమ్మలెన్నో చదివినాను"[220]

ప్రణయ జీవితంలోని విషాద మాధుర్య భావాలను 'నావరకును నేను' అనే కవితలో వ్యక్తీకరించాడు.

"భావార్ణవంబులో
నావరకు నేను
మునకలేసి యెంతో
మురిసి పోతాను
మన మిరువురము కలిసి
కొనిన సమయాల
ఆటలూ-పాటలూ
మాటలూ-పనులూ
ఎపుడెపుడు ఏవేవి
ఎటుల జరిగినవో
పదిల పరిచాను
స్మృతిచేత వానినే
వెతికించు తాను

220. నా గొడవ మొదటి సంపుటం - పుటలు 63, 64.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వెతికించి మనసులో
అతికించు తాను
తలచుకొని తలచుకొని
ఉలికి పడుతాను"[221]
... ...

'జంట సింగిణులు' కవితలో చంటిపాపని పెదవులను ఇంద్ర ధన్సులుగా భావించి శైశవ జీవితంలోని మాధుర్యాన్ని వర్ణించాడు. పసిపాపని పెదవుల్లో దానిమ్మగింజలో దాగిన ఎరుపు, కన్నతల్లిపాల కమ్మదనాలు, ముసిముసినవ్వుల కుసుమాల సొంపు, అందచందాలొల్కు ఆనందఝురులు ఉన్నాయంటాడు.

"దానిమ్మగింజలో దాగిన ఎరుపు
లేత అరటాకుపై పూతల నునుపు
... ...
కన్నతల్లీపాల కమ్మందనాలు
గోదుగ్ధ ధారల గోర్వెచ్చదనము
... ...
ముసిముసినవ్వుల కుసుమముల సొంవు
అందచందాలొల్కు ఆనంద ఝురులు
చంటిపాపని పెదవి జంట సింగిణులలో
అన్నిచేరి ఆటలాడుతున్నాయి"[222]

విశ్వబ్రహ్మ బ్రహ్మాండాన్ని నిర్మిస్తాడు. బాలలు బొమ్మరిండ్లను నిర్మిస్తారు. గతా గతములు తెలియని బాలలకు బొమ్మరిండ్లే బ్రహ్మాం డాలని, బాలలే విశ్వబ్రహ్మలని తెలియజేస్తాడు 'విశ్వబ్రహ్మ' కవితలో.

221. నా గొడవ మొదటి సంపుటం-పుట 71
222. నా గోడవ మొదటి సంపుట 31

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"బ్రహ్మాండానికి
బదులుగ గట్టితి
బొమ్మరిల్లని
రొమ్ములు విరిచే
చిలిపి తల్లికీ
జేజేలు... ... ...
భూత భవిష్యత్
ఖ్యాతికి జడియక
లేములు లేని
నోములు నోచే
సిద్ధహస్తకు
జేజేలు......"[223]

'వయసు' కవితలో యవ్వనదశ మానవుని ప్రవర్తనపై కలిగించే పరివర్తనను వివరించాడు.

"ఉన్నవంకల దిద్ది పోయేటి మిషతో
లేని వంకల తెచ్చిపెట్టేటి వయసు
... ...
ఆకాశ హర్మ్యాలనందు ఆశలతో
అవనిపై కాల్మోప లేనట్టి వయసు
గడియలో లోకాల కరిగించు గర్వాన
కనురెప్పపాటులో కరిగేటి వయసు
... ...
కంటి చూపుల వాడి కవ్వాల నాడించి
గడుసు గుండెల లోతు కన్నెట్టు వయసు

223. నా గొడవ పరాభవ వర్షం - పుట 13.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'మాట మంతీ' లేక మంత్రాలు లేక
మానసాంబుధులనే మధియించు వయసు"[224]

ముదిమి జవసత్వాలుడిగిన జీవచ్ఛవం గాదనీ జీవితానుభవసారం చిత్రితమైన శిథిల కళాఖండమని చెప్పాడు "ముదిమి" అనే కవితలో కాళోజీ. ముదిమి జీవన క్రొన్నెలకు నిత్య బహుళ చతుర్దశి అంటాడు.

"నేనొక కళాపూర్ణ శిథిలాన్ని
నేనొక శిథిల కళాఖండాన్ని
శరీర చరిత్ర ఫలితాలీ ఎముకలు
స్పర్శ జ్ఞాన పూరితాలీ ముడుతలు.
కలలు దీర బ్రతికినదీ ముఖము
కలలు కరిగిన మదికి ఆముఖము
... ...
జీవన చంద్రునికి ముదిమి నిత్య బహుళ చతుర్దశి"[225]

మానసిక వ్యాపారము ననుసరించే మనిషి కార్యకలాపాలు జరుపుతాడని తెలుపుతాడు 'మనసు' కవితలో.

"మానసిక ఖేలనల స్థానమీ జగము
మానసిక ఖేలనలకేన? ఈ జగము
... ...
మహిని చిత్రాలన్ని మనసు చిత్రాలే
మహిని పేచీన్ని మనసు పేచీలే"[226]

---

224. నా గొడవ మొదటి సంపుటం - పుట 44.
225. నా గొడవ పరాభవ హేమంతం - పుట 49.
226. నా గొడవ పరాభవ వసంత-పుట 25

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గౌరీపూజకు సంబంధించి తెలంగాణా ప్రాంతంలో ఆచరణలో ఉన్న పండుగ బ్రతుకమ్మపండుగ. దీనిని 'బొడ్డెమ్మ పండుగ' అని కూడా పిలుస్తారు. ఆశ్వయుజ మాసారంభంనుండి అంటే నవరాత్రుల దినములలో స్త్రీలు ఉత్సాహంతో ఈ పండుగ చేసుకొంటారు. రకరకాల పూలను తెచ్చి అందంగా పళ్ళెంలో పేర్చి బ్రతుకమ్మను తీర్చుతారు. తర్వాత దానిచుట్టూచేరి లయాత్మకమైన చప్పట్లతో 'బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో' మొదలైన మకుటాల్తో కూడిన పాటలు పాడుతారు. బ్రతుకును ప్రసాదించే అమ్మ బ్రతుకమ్మ అనేది ఈ పండుగలోని అంతరార్థం. అయితే కాళోజీ బతుకునే బతుకమ్మగా వర్ణించాడు 'బతుకమ్మా! బతుకు' అనే కవితలో.

"పసుపు కుంకుమల వసతులదేలుచు
పారాణిలో మారాణిగ పారుచు
ఆలమందల గొంతుల 'అంబా'డుచు
దాంపత్యపు దివ్వెల వెలయించుచు
బతుకమ్మా ! బతుకు !!"[227]

ప్రకృతిలో ఉన్న హెచ్చుతగ్గులన్నీ ప్రకృతిని సమతాస్థితిలో ఉంచడానికే ఏర్పడ్డాయంటాడు 'బాలెన్సు' కవితలో.

మంచుపర్వతాల సవాళ్ళకు
అగ్గి కొండల కుంపట్లు
కొండకొసలకు జవాబుగా
కడలి కడుపు లోతులు
సముద్రాల అలలతో పోటీపడు
ఎడారుల ఎండమావులు
... ..."[228]

227. నా గొడవ పరాభవ శరత్తు-పుట 35
228. నా గొడవ పరాభవ హేమంతం పుట-7

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వెలుగు చీకటి కడుపులోనే పుడుతుంది. అందుకే కాళోజీ తిమిరాన్ని జ్యోతిని కనే తల్లిగా భావిస్తాడు 'తిమిరజ్యోతి' కవితలో.

"పండువెన్నెల దాల్చి
ప్రసవ వేదన తోడ
నెలవంక కనబోవు
నిండు పొద్దులరేయి
... ...
తిమిరాల కడుపులో
తేజాలు జనియించు
అమావాస్య నిశికంత
హడలేల బెగడేల"[229]

స్వార్థమే ధ్యేయంగా శాశ్వతము గానట్టి సంపదలను సమకూర్చుకొనుచు పాలకుల ఆదరణ పొందువారు జీవించియున్న సమాజంలో మానవ సేవ వదలి పరలోకంలో స్వర్గసుఖాలను ఆశించి పరమాత్మను సేవించువారు అల్పాత్ములనీ స్వార్థ భావన వీడి, దైవ చింతన లేక, పాలకుల ఆదరణకై ప్రాకులాడే ఆశలేక తాము జీవించి యున్న లోకంలో మానవసేవ సేయు ఉత్తములే మహాత్ములని చెప్తాడు 'అల్పాత్ములు - మహాత్ములు' అనే కవితలో.

మానవునకు ఆహారం జీవనాధారం. ఆహార పదార్థాలను ఉత్పత్తి చేసేవాడు కర్షకుడు. అందువల్ల సమస్తమైన మానవ వృత్తులు, ప్రవృత్తులు కర్షకుని కష్టం పైనే ఆధారపడ్డాయంటాడు.

229. నా గొడవ పరాభవ హేమంతం - పుట 51.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"నర్తకుని నాట్యాలు గాయకుని గానాలు
వాదిత్రుని వాద్యాలు శిల్పకుని శిల్పాలు
చిత్రకుని శిల్పాలు అంగనల అందాలు
కర్షకా! నీ కర్రు కదిలినన్నాళ్ళే
... ..."230

వస్తువులన్నింటిలో తేలికైనది తాలు. ఆ తాలుకంటే కూడా తేలికైనది బాతాలు అని. ఆ బాతాల కంటే బాతాలపోతు మరీ తేలికని బాతాలపోతులను అధిక్షేపిస్తాడు.

"తాలు తేలిక
తాలుకన్న బాతాలు తేలిక
బాతాలకన్న తేలిక మరేదీ లేదంటే
నేనున్నానని చెవులు కోసుకునే
వాడొస్తాడు ముందుకు"231

పుకార్లు ఎంతటి వైపరీత్యాన్నైనా సృష్టించగలవు. సాధారణంగా పుకార్లను స్వార్థపరులు, ఆత్మవిశ్వాసం లేనివారు, పౌరుషం లేనివాళ్ళు సృష్టిస్తారు. ఈ పుకార్లు బ్రతుకెండిన సామాన్యుని ద్వేషానికి అగ్గి రాళ్ళంటాడు కాళోజీ.

"పుకార్లు కూడా అపౌరుషేయాలు
పేడిమూతుల అయాచిత సందేశాలు
అమాయకుల కర్ణ గర్భితాలు

230. నా గొడవ మొదటి సంపుటం - పుట 12.
231. నా గొడవ పరాభవ శిశిరం - పుట 22.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అయోమయం జిహ్వాచాపల్యాలు
కాకమ్మ వార్తా వాహినులు
ఎండివరుగైన సామాన్యుని ద్వేషానికి
అగ్గి పెట్టించే రాష్ట్ర"[232]

ఈ విధంగా కాళోజీ సుతిమెత్తని హృదయం దేనిని ముట్టినా తడి తగులుతుంది. ఆ తడిలోంచి గోర్వెచ్చదనం స్పర్శిస్తుంది. ఉద్యమం గురించి చెప్పినా ఉత్తుత్తిగా చెప్పినా అగాధమైన మానవీయ స్పర్శ ఆయన ప్రత్యేకత. సౌందర్యం, సమభావం, సంవేదన, స్నిగ్ధభావ చిత్ర వర్ణరంజితం. ఇట్లా ఏది చెప్పినా కాళోజీ స్వీయ ముద్రతో వడబోత లోంచి క్రిందికి దిగిన ఆవేదన కవితామృతసారమే కాళోజీ.

అభినందన మందారాలు :—

సామాజిక, అర్థిక, రాజకీయ, సాహిత్య, కళాది రంగాల్లో విశిష్ట సేవలందిచిన వారికి అభినందన సభలు జరుగుతాయి. ఆ సభల్లో వారి సేవలను కొనియాడడం జరుగుతుంది. కాళోజీ కూడా సమర్థులైన వారికి సన్మానాలు, అభినందన సభలు జరిగి నప్పుడు అక్షరాభినందనలు తెలి పాడు. ఈ అభినందన కవితలు కూడా అతిశయోక్తులు లేదా వాస్తవిక రమ్యంగా ఉంటాయి. సమకాలీన సామాజిక సంఘటనలను ప్రతి ఫలింప జేస్తూ అక్కడక్కడ చురకల్లాంటి అధిక్షేప కవిత లుండడం కూడా గమనార్హం.

1943 లో వరంగల్లులో శబ్దానుశాసన గ్రంథాలయ వార్షికోత్స వాలు జరిగాయి. ఆ సందర్భంగా కవి సమ్మేళనం ఏర్పాటైంది. దానికి రాయప్రోలు సుబ్బారావు అధ్యక్షులు. నిజాంవ్యతిరేకోద్యమం ముమ్మ

232. నా గొడవ పరాభవ శిశిరం - పుట 23.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రంగా జరుగుతున్న రోజులవి. తెలంగాణా ప్రాంతంలో వుంటూ తెలుగు శాఖాధిపతిగా పనిచేస్తూ తెలంగాణా ప్రజల పోరాటంలో పాలు పంచుకోలేదనే విమర్శ రాయప్రోలుపై అ రోజుల్లో ఉండేది. ఈ సందర్భంగా కాళోజీ రాయప్రోలును అధిక్షేపిస్తూ 'కోకిలా' అనే గేయం వినిపించాడు.

తెలంగాణ లేమామిడి చెట్టు మీద కూర్చొని మావి చివుళ్ళను మేస్తూ గొంతెత్తి పాడే రావిప్రోలుకవి కోకిలా ఆమావి గున్నల మాటే మరుస్తున్నావా అని అధిక్షేపిస్తాడు.

లే మావి చివురులను లెస్సగా మేసేవు
ఋతు రాజు వచ్చెనని అతి సంభ్రమముతోడ
మావి కొమ్మల మీద మైమరచి పాడేవు
తిన్న తిండెవ్వారిదే కోకిలా !
పాడు పాటెవ్వారిదే కోకిలా !
పేరు ఊరూలేని పిచ్చుకవు; దయదలచి
చేరదీసి నిన్ను గారవము చేసినా
మావి గున్నల మాట మాటవరుసకు నైనా
ఎన్నడైనను తలచితే కోకిలా !
ఏప్పుడైనను పాడితే కోకిలా !"
... ...[233]

ఆంధ్ర మహాసభ వేదికద్వారా తెలంగాణ ప్రజల సాంఘిక చైతన్యానికి నడుం కట్టిన ఆంధ్ర పితామహ మాడపాటి హనుమంతరావుగారి షష్ఠిపూర్త్యుత్సవాలు 1946 లో హైద్రాబాద్‌లో జరిగాయి. ఈ సందర్భంగా కాళోజీ 'కానుక' అనే అభినందన గేయాన్ని రచించాడు.

---

233. నా గొడవ మొదటి సంపుటం. పుట 46

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ గేయం ద్వారా కాళోజీ మాడపాటి ఆంధ్రోద్యమ నిర్మాణ కృషిని ప్రశంసిస్తూ, కాంగ్రెసువారు, కమ్యూనిస్టులు విభేదాలు మంచి కలిసి పనిచేయాలనే పిలుపు నిచ్చాడు.

''తాతకు అరువది యేండ్లు నిండెనని
తందనాలు పాడండోయ్
తాత యొనర్చినమేలు తలుచుకొని
తాండవ నృత్యము చేయండోయ్
... ...
ఆంధ్ర మహాసభ పేర అందరకు
అమరతరువు అయినాడండోయ్.
... ...
ఆంధ్ర పితామహు నాధిక్యంబును
అవనినంతా చాటండోయ్
... ...
తలకొక దారి తంటా దెచ్చుట
తథ్యమటంచును తలచండోయ్
దారులు చేరని మనలో మనము
తన్నులాడుట తగదండోయ్
కామరేడులు కాంగ్రెసు వాదులు
కలిసిన కానిది లేదండోయ్
తాత పేరిటనైనను మనుమల
తంటాబాసిన చాలండోయ్
... ...''[234]

234. ఆంధ్ర పితామహ మాడపాటి హనుమంతరాయ షష్ఠిపూర్తి సంచిక - హైద్రాబాద్ - 1946.

KGR-15

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1963 లో శ్రీశ్రీ వరంగల్లు వచ్చిన సందర్భంగా ఏర్పాటు చేయబడిన సాహిత్య గోష్ఠిలో కాళోజీ "ఏ శ్రీ ఈ శ్రీశ్రీ" అనే అభినందన కవిత వినిపించాడు.

ఈ కవితలో కాళోజీ శ్రీశ్రీ ని సామాన్య మానవుడుగా బ్రతుకుతూ, సామ్యవాదాన్ని కోరి, సామాన్యుని బతుకు బాధను గానం చేసిన ప్రజల సిరిగా, ప్రజా క్రోధశ్రీగా పేర్కొన్నాడు.

"మనవంటివాడు సామాన్యుడు
మనవలె బతుకుతున్న వాడు
... ...
సామాన్యుని జీవితాన్ని
'వడ్డించిన విస్తరిగా'
చూచు కోర్కె వున్న వాడు
... ...
ఎండిన డొక్కకు కూడు
తడిసిన నెత్తికి గూడు
దిసమొల గప్పగ వలువ
సామాన్యుని కోరికలు
తీరుజాడ కోరువాడు
... ...
మానవులకే భూలోకంబున
స్వర్గము నిర్మాణము చేయు
గట్టి సంకల్పమున్న వాడు
... ...
వచ్చినాడు మన వూరికి
వచ్చినాడు మన శ్రీ శ్రీ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఏ శ్రీ ఈ శ్రీ శ్రీ
బమ్మవంటి పంజరాన
బందీగా వున్న శ్రీయా ?
హరిపురమున పామునీడ
చెరబట్టి యున్నట్టి శ్రీయా?
హరుగళమున పాముకట్ల
ఉరిబడి యున్నట్టి శ్రీయా?
ఈ శ్రీ కాడా శ్రీశ్రీ
ప్రజల సిరి ఈ శ్రీశ్రీ
ప్రజాక్రోధ శ్రీ ఈశ్రీశ్రీ"[235]

1965 లో వావిలాల గోపాల కృష్ణయ్య షష్ఠిపూర్తి ఉత్సవాలు జరిగాయి. అంకెలతో, ఆధారాలతో, ఉపమానాలతో, ఉదాహరణాలతో అనర్గళంగా ఆనకట్ట మీదనుంచి ప్రవహించే జలప్రవాహంలా సాగే వావిలాల ఉపన్యాసాలకు అధికారంలో వుండే ఏ పార్టీకైన గుండెదడ పుట్టేది. అలాంటి తన మిత్రుడైన వావిలాలను రాజకీయాధికార గజ రాజమును అదుపులో పెట్టగల మావటీడుగా అభినందించాడు కాళోజీ.

"రాజకీయాధికార
గజరాజము మదమణచగ
శాస్త్రబద్ధ అంకుశంబు
సంధించెడు మావటీడు"[236]

1970 లో శ్రీశ్రీ షష్ఠిపూర్త్యుత్సవాలు విశాఖపట్నం ప్రిన్సిపాల్ స్టేడియంలో జరిగాయి. శ్రీశ్రీ కవిత్వమెంత బలమైందో ఆయన

---

235. శ్రీశ్రీ సన్మాన సంచిక - విశాఖపట్నం - 1970.
236. నా గొడవ పరాభవ శిశిరం - పుట 16.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వ్యక్తిత్వమంత బలమైంది కాదనే అభిప్రాయం ప్రచారంలో వుంది. కాళోజీ ఈ షష్టిపూర్త్యుత్సవాల సందర్భంగా వ్రాసిన 'శ్రీశ్రీ' అనే అభినందన కవితలో మానవ సంక్షేమానికి కవిత్వాన్ని అంకితం చేసిన శ్రీశ్రీ కవిత్వమే మనకు ప్రధానం కానీ ఆయన వ్యక్తిగతజీవితం అప్రధానమన్నారు.

"నీవు కోరేది సర్వమంగళమైనప్పుడు
నీ ముడుపు దేవుడెవడైతే మాకేందుకు
నీవు రాసి పారేసిన కవితలు గుబాళిస్తున్నప్పుడు
నువు తాగి పారేసిన సీసాల కంపు మాకెందుకు
మెప్పించే భావనాబలం నీకున్నప్పుడు
నీ భావాల కులగోత్రాలు మాకెందుకు ?
తెలుగువాడిని వాడే ప్రతిభ నీకున్నప్పుడు
తెగిపడుతున్న దుష్టాంగాలపై జాలెందుకు "[237]

కవిత్వానికి జీవితానికి సాన్నిహిత్యాన్ని ఆశించే కాళోజీ ఇలా వ్రాయడం వింతగా తోచవచ్చు. కానీ శ్రీశ్రీ అపారమైన ప్రతిభముందు ఆయన వ్యక్తగత జీవితంలోని బలహీనతలూ వైరుధ్యాలూ దిగదుడుపు అని తాత్పర్యం.

1973 లో జరిగిన వానమామలై వరదాచార్యుల షష్టిపూర్త్యుత్స వాల సందర్భంగా 'సంగడికాడా' అనే గేయం రచించాడు. కాళోజీ వాన మామలై చిన్ననాటి సహాధ్యాయులు. ఒకే గ్రామానికి చెందినవారు. కలిసి మెలిసి కవితాచర్చలతో కాలం గడిపినవారు. ఈ కవితలో కాళోజీ మని షికీ మనిషికీ మధ్య అంతరం పెరుగుతున్న ఈ కాలంలో చిన్ననాటినుండి

237. నా గొడవ 1975-77 పుట-53.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పెరుగుతూ వస్తున్నవారి స్నేహం చిరకాలం అలాగే కొనసాగాలని కోరాడు.

"సంగడి కాడా ! వరదా !
మన సంగడి ఇప్పుడిదా ?
ఈ అంగడి లోకంలో
మన సంగడి వరముకదా ?"[238]

1975 నుండి ఆంధ్ర పత్రిక (దిన పత్రిక) హైద్రాబాద్ నుండి వెలువడడం మొదలైంది. ఈ సందర్భంగా కాళోజీ కాలక్షేప కథనాలను గాక జనులవ్యథను ప్రకటించేదిగా ఆంధ్ర పత్రిక అభివృద్ధి పొందాలని అభినందించాడు.

"ఆంధ్రపత్రికా ! నీవు
కాశీనాథుని ఆత్మజవు
దేశద్ధారకుని శ్రమజవు
... ...
తెలుగు భారతివి
చూస్తున్నావా నేటి దేశం స్థితి ?
దేశొద్ధారకుని కలలకు పట్టినగతి ?
చేకూరుస్తావా అతనికి అపరగతి ?
వస్తున్నావట అపర దేశోద్ధారక
అవతారందాల్చి తెలంగాణ గుండియనుండి పెల్లుబికి
భారతి తీరు తెన్నులు తీర్చి దిద్దుతావా ?
తీరుస్తావా వెత ?

238. అభినవ పోతన షష్టిపూర్తి సన్మాన సంచిక-వరంగల్లు 1973

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చూడదలచింది నా గొడవ
అందుకే నీకు స్వాగతం"[239]

కాళోజీ, కొమరగిరి, కోదాటి ముగ్గురు మూడురకాల వ్యక్తిత్వాలను కలిగివున్నప్పటికి ప్రజాసేవలో ఏకాభిప్రాయం కలవారై! 'నారాయణత్రయంగా' ప్రసిద్ధిపొందారు.వీరు ముగ్గురు మాడపాటి ఆంధ్ర మహాసభ బడిలో, గాడిచర్ల గ్రంథాలయోద్యమం వాడిలో, తెలంగాణ అలజడిలో ఏకతాభావంతో ప్రజోద్యమాల పక్షాన నిలిచారు.

1975 లో హైద్రాబాదులో జరిగిన కోదాటి షష్ఠిపూర్తిని పురస్కరించుకొని వ్రాసిన 'మేము ముగ్గురం' అనే అభినందన కవితలో ఏకతా భావంతో పనిచేసిన స్నేహ స్వభావాన్ని వివరించాడు.

"కాళోజీ కోదాటీ కొమరగిరి
వేరు వేరు వ్యక్తిత్వం ప్రత్యేకత
'నారాయణత్రయం' అనే
ఉమ్మడి పేరు ప్రతిష్ట
... ...
మాడపాటి నడవడిబడి
గాడిచర్ల అలజడివడి
ఈనాటికి ఉద్యమాల
ఏలుబడే ముగ్గురిపై.
తెలంగాణ గడ్డమీద
వెలసిన ప్రజోద్యమాల
ప్రజల పక్షమున జేరి
పెనవేసుక మెలగినాము.

239. ఆంధ్రపత్రిక-27-3-1975

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నైన్‌టీన్‌థర్టీ లగాయతు
ఈనాటికి ఈ ప్రాంతం
ఇతిహాసాని కొకింత
ఇతి వృత్తము మా బ్రతుకులు.
... ...
మేటి ప్రజలపాటి మాట
చాటి చెప్ప గుండె బలం
అన్యాయాన్నెదిరించెడి
ధైర్యం మా మూలధనం.
ఏకరాశి జనితులవలె
మా ముగ్గురి వ్యవహారము
ఏక గర్భవాసులవలె
మా ముగ్గురి సాంగత్యము.
... ...
జీవితమున అందుకొన్న
ఉమ్మడి కానుక స్నేహము
షష్టిపూర్తి సంబరాల
పంచెడి కానుక స్నేహము."[240]

వ్యక్తులనే గాక పాలకులఅవినీతికి ప్రతిఘటన తెల్పే నిరసనోద్యమాలను గూడ అభినందించాడు కాళోజీ. 1975 ఏప్రిల్ 6న భారత దేశం అంతటా ఎమర్జెన్సీ నిరసనదినం పాటించడం జరిగింది. ఆ సందర్భంగా జయప్రకాశ్‌నారాయణ్ ఆంధ్రప్రదేశ్‌కు వచ్చాడు.

240. కోదాటి షష్టిపూర్తి సంచిక-హైద్రాబాద్ 1975.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జనకంటక అధికారం కన్నువిప్పటకై ప్రజాకోటి ప్రదర్శించే సంఘర్షణే నిరశన అనీ, అత్యవసరపరిస్థితికి ఎదురు నిల్చిన జనతా జనార్దనుడైన జయప్రకాశ్‌కు జయమగుగాక యని కాళోజీ నిరసనదినానికి అత్యవసర పరిస్థితికి ఎదురుగా నిల్చిన జయప్రకాశ్‌కు 'యువపోరాటం' అనే కవిత ద్వారా అభినందన తెల్పాడు.

"అన్యాయాన్నెదిరిస్తే నా గొడవకు సంతృప్తి
అన్యాయ మంతరిస్తే నా గొడవకు ముక్తి ప్రాప్తి
ఆరవ ఏప్రియల్ నేడు అత్యాచారము నిరసన
భారతమంతట ప్రభుత్వ భ్రష్టాచారము నిరసన ॥అన్యా॥
ప్రజాకోటి మౌనముద్ర ప్రదర్శించు ఘన నిరసన
జనకంటక అధికారము కనువిప్పగ ప్రదర్శన ॥అన్యా॥
... ...
జనతా జనార్దనుని విరాటరూప సందర్శన
పౌరాత్మక పోరాటం, ప్రకటించెడిదీ నిరసన ॥అన్యా॥
జయప్రకాశ్ నారాయణ జైజై జనతా జనార్దన
జైజైజై జననాయక జై భారత పౌరాత్మక ॥అన్యా॥
... ..."[241]

1975 లో తెన్నేటి విశ్వనాథంగారి 71 వ పుట్టినరోజు ఉత్సవం విశాఖపట్నంలో జరిగింది. ఆ సందర్భంగా కాళోజీ తెన్నేటి తిరుగుబాటు స్వభావాన్ని అభినందిస్తూ 'నరుడా' అనే కవిత రచించాడు.

తెన్నేటి నిజాయితీపరులైన రాజకీయవేత్తలకు ప్రతీక. "నైతికంగా తప్పు అయ్యింది, రాజకీయంగా కూడా ఒప్పుకాదు" (What is

241. విశ్వజ్యోతి-1975.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

morally wrong cannot be politically right) అని విశ్వసించినవారిలో ఆయన అగ్రగణ్యులు. ఆయనను అవినీతి, దౌర్జన్యాలతో కూడిన పరిపాలనకు తలవొగ్గక తిరుగుబాటుచేసి సహాయనిరాకరణ, సత్యాగ్రహోద్యమాలల్లో పాల్గొన్నవానిగా అభినందిస్తూ స్వతంత్ర భారతంలో అవినీతిపాలన జరుగుతున్నందుకు ఆవేదన వ్యక్తం చేశాడు.

"విశ్వనాథుడా! నరుడా!
అవినీతి దౌర్జన్యంతో
కూడిన పరిపాలన
ఒత్తిడికి తలవొగ్గక
తిరుగుబాటు
అసహకారోద్యమము
సత్యాగ్రహవ్రతమునిష్ఠ
సత్యాహింసలతోటి
జాతిపిత ప్రయోగాలు
ఏబదేండ్ల పోరాటము
దానికి నీ సహకారము
ఫలితము మాకు స్వరాజ్యం
... ...
అవినీతి అబద్ధాలు
అడుగడుగున జరుగుచుండ
ఆనాడు పోరాడుచు
కన్నకలలు ఇవియేనా?
విశ్వనాథుడా! నరుడా!"[242]

242. నా గొడవ 1975-77 - పుట 100

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ రకంగా కాళోజీ అభినందన కవితలు వాస్తవరమ్యంగా ఉంటూ సమకాలీన సాంఘిక పరిస్థితులను, ఆలోచనలను ప్రతిబింబిస్తాయి.

అనువాద కవితలు

కాళోజీకి మరాఠి మాతృభాష. ఉర్దూ, ఫార్సీ, ఇంగ్లీషులు వచ్చు. ఆయా భాషలలోని రచనలను నిరంతరం చదివే అలవాటుంది. తన మనసుకు నచ్చిన కవితాఖండికలను అప్పుడప్పుడు అనువదించాడు. వెతికినంతవరకు ఏడు అనువాద కవితలు లభ్యమయ్యాయి.

ఎదుటివాని కష్టానికి కన్నీళ్ళుకార్చే స్వభావం కాళోజీది. 'అశ్రువులు' అనే కవిత ఆయన అంతరంగాన్ని ప్రతిబింబించే అద్దం లాంటిది.[243] మానవునిలోని సంతోష, విషాదాలకు ప్రతీకలు అశ్రువులు. సంతోష విషాదాల సమాహారంతోనే మానవుని, జీవితం పరిపూర్ణ మౌతుంది. 'అశ్రువులు నన్నెపుడు ఆదుకొని ఉండాలె' అంటాడు సానె గురుజీ. దుఃఖించే హృదయమే మానవత్వం చూపగలదనే కాళోజీ దృక్పథానికి అనుకూలమైన కవితఇది.

"అశ్రువులు నన్నెపుడు
ఆదుకొని వుండాలె
అశ్రువులె లేనట్టి
అసువులేలా నాకు
కన్నీటి కొరకునే
నెన్నైన వదలెదను
కన్నీరు కలదేని

243. 'అశ్రువులు' అనే కవిత సానెగురుజీ మరాఠీ కవితకు అనువాదం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఎన్నెన్నెన వున్నట్లె
కన్నీరు పులకించు
కన్నీరు నవ్వించు
కన్నీరు బ్రతికించు
కన్నీరు కదలించు"[244]

పాతతరం వారు ప్రస్తుతంలో వున్న కుళ్ళును శక్తిమేరకు తొలగించి దాని స్థానంలో కొత్తతరానికి అవకాశం కల్పించి ఆదర్శంగా నిలిచి పోవాలనే భావాన్ని వ్యంజింప జేసేది 'పురిటిపాప' అనే కవిత.[245]

"... ... ...
భూమిపై పడిన పాపని సజీవనేత్రాలలో
వాని పరిచయపత్రము చదువుకొన్నాను
క్రొత్త శిశువు వచ్చినాడు
వానికై సీటు ఖాళీ చేయాలె
పాడుబడ్డ ప్రపంచంనుండి
చెత్త చెదారము వీపున వేసుకొని నేను వెళ్ళిపోవాలె
... ..."
తర్వాత నేను చరిత్రనైపోతాను"[246]

సంఘంలోని దౌష్ట్యాన్ని, కౌటిల్యాన్ని అంతమొందించటానికి కవి కలం కత్తి కావాలని ప్రబోధించే కవిత' కలం - కత్తి'.[247]

---

244. నా గొడవ పరాభవ వసంతం - పుట 19.
245. ఇది బెంగాలీ కవితకు అనుబంధం.
246. నా గొడవ పరాభవ వర్షం-పుట 23
247. 1954 లో ఇంగ్లీషు స్వతంత్రంలో ప్రచురింపబడ్డ హరీంద్రనాథ్ చటోపాధ్యాయగారి "The Gods Look on" అనే ఇంగ్లీషు కవితకు అనుసరణ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"గౌరవముతో బ్రతుకు గడుపుటకెకాదు
ఊర్చుటకుని వీలుండవలెనన్న
గుండాలచేపట్టి చెండాడుటకును
మెత్తనగు నాపాళి కత్తికావలెను
ఇంతకునుదప్ప గత్యంతరములేదు"[248]

సమాజంలోని పీడితులు తమ స్థితికి కారణాలను తెలుసుకొన్న రోజున వారు తిరుగుబాటుచేసి పీడకుల ఎముకలను నమిలేస్తారని తెలిపే కవిత 'ఆవారాకుక్కలు.'[249] ఈ కవితలో పీడితులకు ప్రతీక 'ఆవారా కుక్కలు' అనే శీర్షిక.

"ఏ పనీ లేక
వాడవాడలా తిరిగే ఆవారాకుక్కలు
బిచ్చపు దేవులాటే వరంగా పొందిన దీనులు
... ...
ఎవడైనా
వాటికి కాస్తా
వాటి అవమానకరమైన బ్రతుకు
గుర్తింపజేస్తే
భయంతో ముడుచుకున్న వాటి తోకల్ని గిల్లి
కాస్తా తిక్కరేగిస్తే
తిరుగుబాటు"[250]

248. నా గొడవ పరాభవహేమంతం - పుట 8.
249. ఫైజ్ అహమ్మద్ ఫైజ్ వ్రాసిన ఉర్దూ కవితకు అనువాదం.
250. నా గొడవ 1975-77-పుటలు 11, 12.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పాలకుల తెరచాటు బాగోతం తెర తొలగనంతవరకే సాగుతుంది. తెర తొలగిన మరుక్షణాన పాలకుల బండారం బజారుపాలుకాక తప్పదని పాలకులను హెచ్చరించె కవిత 'తెరచాటు బాగోతం'[251]

"గర్భగుడికి అడ్డమున్న తెరనెత్తకు
తెరమాటున పూజలందు బండరాయి
బడుగు ప్రజల కంటబడిన
బండారము బయటపడును"[252]

ప్రజల బాధ తీరుటకు పోరాటంతప్ప వేరే మార్గ ముండదని ప్రజాపోరాటంలో ప్రవహించే నెత్తురువరదే ప్రజావ్యథను తీర్చుతుందని చెప్పే కవిత నెత్తురు వరద.[253]

"తెలుసును పోరాటమ్ము కఠినమని
తలలు పగిలి నెత్తురులు పారునని
మనలను మన వెతలన్నిటినీ
తన్నుక పొయ్యే వరద-వరమే కద !"[254]

రోమారోలాంగ్ వ్రాసిన నవలల్లో 'జీన్‌క్రిస్టోఫ్' ఒకటి. ఇందులో గ్రాండ్‌డ్యూక్‌కు క్రిస్టోఫ్‌లకు రచయితకు స్వేచ్ఛను గూర్చి జరిగే

251. 'ఫిరాఖ్' అనె కలం పేరుగల ప్రొఫెసర్ రఘునందన్ సహాయ్ 'గుల్ కారియన్' పుస్తకములోని ఉర్దూ కవితకు అనువాదం.
252. నా గొడవ 1975-77-పుట-16
253. ఇది ఫైజ్ అహమ్మద్ ఫైజ్ వ్రాసిన ఉర్దూ కవితకు అనువాదం.
254. నా గొడవ 1975-77 - పుట 45

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సంభాషణ ప్రధాన ఇతి వృత్తము. వారి సంభాషణసారాన్ని అనుకరిస్తూ వ్రాసిన కవిత 'సంభాషణ'.

గ్రాండ్ డ్యూక్ నిరంకుశరాజు. క్రిస్టోఫ్ ఆస్థాన గాయకుడు. గ్రాండు డ్యూక్ తనపైగానీ, తన వంశంపైగానీ తనపాలనపై గానీ వ్యతిరేకత తెలుపుతూ రాసే రచయితలను,పాడే గాయకులను చిత్రవధకు గురిచేసి చంపుతానని హెచ్చరిస్తాడు. అ సందర్భంలో క్రిస్టోఫ్ నిర్భయంగా తాను బానిసను కానని, తొత్తు కొడుకును కానని నా ఆలోచనను ప్రకటించే స్వేచ్ఛ నాజన్మహక్కు అని ప్రకటిస్తాడు. అభిప్రాయ భేదానికి తావు లేకుంటే సభ్యప్రపంచమే సున్న అనే జీవిత సత్యాన్ని చాటుతాడు క్రిస్టోఫ్.

"డ్యూక్—

నా అనుజ్ఞలేని దెవడూ
వ్రాయగూడ దేదియును
నా దయతో బ్రతుకువాడు
ప్రతివాడూ నా దయతో బ్రతుకువాడు
ఎవ్వడును నా విషయం
నా వంశం మర్యాదకు
వెంట్రుక వాసైన సరే
లోటు వాటిలు రాత
భంగము చేకూర్చు కూత
వెల్లడించి బ్రతుకలేడు
ఖబడ్దార్
జాగ్రత్త!
... ...

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క్రిస్టోఫ్ —

"నీ బానిసను కానునేను
తొత్తుకొడుకు నసలేకాను
నాఇష్టం వచ్చినట్టు
నామనసుకు నచ్చినట్టు
మాట్లాడుతా, రాస్తా, ప్రకటిస్తా
నరుడనేను, నరుడనేను
మనిషి బ్రతుకు బ్రతుకుతాను
నా ఆలోచన నాది
అభిప్రాయ భేదానికి
అవకాశం లేకున్నా
సభ్యప్రపంచంసున్నా
... ...[255]

"ఇచ్ఛయే నా ఈశ్వరుడని
ఖచ్చితముగ నమ్ముతాను
ఇచ్ఛవచ్చినట్లునేను
ఆచరించి తీరుతాను"[256]

అనే కాళోజీ హృదయం సహజంగా క్రిస్టోఫ్ ఆలోచనలపట్ల తాదాత్మ్యాన్ని పొందింది.

---

255. నా గొడవ 1975-77 - పుటలు 102, 103.
256. నా గొడవ మొదటి సంపుటం - పుట 67.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జీవనగీత (1968) :

ఇది ప్రసిద్ధ లెబనాన్‌కవి ఖలీల్ జిబ్రాన్ 'The Prophet'కు అనువాదం.[257] ఏల్చూరి సుబ్రహ్మణ్యంగారి ప్రేరణ కాళోజీని ఖలీల్ జిబ్రాన్ రచనలను అధ్యయనం చేయడానికి పురికొల్పింది.[258]

---

257. "ఖలీల్‌జిబ్రాన్ లెబనాన్‌లో 1883 లో జన్మించాడు. మాతృభాష అరబ్బీ. క్రైస్తవ మతస్థుడు. 1903 లో అరబ్బీలో 'The Spirits Rebellious' ప్రకటించాడు. దానిలోని విప్లవభావాలకు ఆయనను దేశం నుండి బహిష్కరించారు. జిబ్రాన్ ఫ్రాన్సు వెళ్ళి తత్వశాస్త్రం, సంగీతం, చిత్రకళలల్లో పరిజ్ఞానం సంపాదించాడు. 1912 నుండి అమెరికాలో స్థిరపడి పారమార్థిక తాత్విక చింతనలో కాలం గడిపి 1913 లో చని పోయాడు. 'బార్బరాయంగ్' అనే అమెరికన్ రచయిత్రి 'The man from Lebanon' అనే పేరుతో జిబ్రాన్ జీవిత చరిత్ర రచించింది. 48 ఏండ్లు బ్రతికిన జిబ్రాన్ అనేక రచనలు చేశాడు. 1. గార్డెన్ ఆఫ్ ది ప్రాఫెట్, 2. ది వాండరర్, 3. మ్యాడ్ మ్యాన్, 4. సౌండ్ అండ్ ఫోమ్, 5. జీసెస్ ది సన్ ఆఫ్ మ్యాన్, 6. ఎర్త్‌గాడ్స్, 7. టియర్స్ అండ్ లాఫ్టర్, 8. సెల్ఫ్ పోర్ట్రైట్, 9. ది వాయిస్ ఆఫ్ ది మాస్టర్, 10. ది బ్రోకెన్ వింగ్స్, 11. నింప్స్ ఆఫ్ ది వ్యాలీ, 12. దాట్స్ అండ్ మెడిటేషన్, 13. ది సీక్రెట్స్ ఆఫ్ ది హార్ట్, 14. ఫోర్ రన్నర్ మొదలగునవి. అతడు బ్రతికున్న నాటికే ప్రపంచంలో పాతిక భాషల్లో అతని రచనలు స్థానం సంపాదించుకొన్నాయి. భారతీయ భాషల్లో హిందీ, తమిళం, మళయాళం, మరాఠీ, గుజరాతీ, బెంగాలీ, ఉర్దూ భాషల్లో అతని రచనలకు అనువాదాలొచ్చాయి. తెలుగులో Prophet కు అనువాదంగా కాళోజీ జీవనగీత మాత్రం వచ్చింది."

'ఖలీల్‌తో కలయిక' పేరులో జీవన గీతకుకాళోజీ వ్రాసిన ముందుమాట నుండి.

258. "1953 డిసెంబర్‌లో 'నా గొడవ' రెండో ముద్రణ ఎడిటింగ్ హైద్రాబాద్‌లో ఏల్చూరి సుబ్రహ్మణ్యంగారిట్లో సాగుతోంది. 'చెలిమి' అన్న గేయాన్ని చదివి సుబ్రహ్మణ్యంగారన్నారు.— "మీరు ఖలీల్ జిబ్రాన్ రచనలు బాగా చదివినట్లున్నారు" అని "అతనెవరు?" అన్నాను నేను. "అదేమిటి ఖలీల్ జిబ్రాన్నెరుగరా?" ఎంతో ఆశ్చర్యంగా అడిగారు ఏసుగారు. "ఎరుగనన్నాను" నేను. అప్పుడు వారు తమ వద్దనున్న

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

The prophet ను రాయడానికి జీబ్రాన్ ఎంత శ్రమపడ్డాడో అనువాదం చేయడానికికూడా అంత శ్రమించాడు కాళోజీ.[259]

'ది ప్రాఫెట్' అనే పుస్తకాన్ని వెతికితెచ్చి నాకు ఇచ్చారు. నాటినుండి జిబ్రాన్ రచనలను ఎడతెగకుండా చదువుతూ మిత్రులకు వినిపిస్తూ వచ్చాను.

జీవనగీతకు కాళోజీ ముందుమాట నుండి.

259. "ఖలీల్ జిబ్రాన్ చాలా చిన్న వయస్సులోనే The Prophet ను అరబ్బీ భాషలో వ్రాసి తల్లికి వినిపించాడు. It is all right, but yet green (బాగానే వుంది కానీ ఇంకా పసిగా వుంది) అందట ఆ కన్నతల్లి. ఖలీల్ మళ్ళీ తన కావ్యాన్ని దిద్దుకున్నాడు. తల్లికి వినిపించాడు. మళ్ళీ అదేమాట తల్లిది. ఈ విధంగా ఏడుసార్లు పదేండ్లపాటు వ్రాసి తల్లికి వినిపించాడు. ఏడోసారికి విని తృప్తిపడింది తల్లి. ఖలీల్ ఆనందపడ్డాడు. అరబ్బీభాషలో అచ్చైయింది prophet. తరువాత ఇంగ్లీషులో కూడా తానే అనువదించదలచి ఏండ్ల తరబడి ప్రయత్నించి 1923లో ఇప్పుడు మనకు లభ్యమౌతున్న Prophet ను ముద్రించాడు ఖలీల్. పిమ్మట ఎన్నో భాషల్లో అనువాదం పొందింది Prophet. ఇంగ్లీషులో వందలసార్లు అచ్చైవుంటుంది. ఒక్క ఇంగ్లీషులోనే Prophet ప్రతులు 20 లక్షలకు పైగా అమ్ముడుబోయి ప్రతివారం 5,000 ల ప్రతులు అమ్మబడుతున్నాయని అమెరికా ఆంగ్ల వారపత్రిక 'టైం' (13-8-65) కథనం. Prophet కు ప్రాశస్త్యం పెరిగి "The little black book", "Bible black book" అనే పేర్లు వచ్చాయి.

కాళోజీ 1953 నుండి 1968 వరకు అదేపనిగా ఖలీల్ జిబ్రాన్ రచనలు చదువుతూ, ప్రచారంచేస్తూ, అనువదిస్తూ వచ్చాడు. వ్రాసిన వ్రాతప్రతులు పోగొట్టుకోవడం, మళ్ళీ రాయడం, మిత్రులకు వినిపించడం, కుదరలేదంటే మళ్ళీ అనువదించడం ఇలా పదిహేనేండ్ల పర్యంతం ప్రయత్నించి 1968 నాటికి 'బ్రతుకుబాట'గా Prophet ను అనువదించాడు. శశాంక దీనికి జీవనగీత అనే పేరుపెట్టాడు. యువభారతి - హైదరాబాద్ వారు దీన్ని 1968లో ప్రచురించారు."

జీవనగీతకు కాళోజీ ముందుమాట నుండి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

Prophet క్రైస్తవ మత తాత్విక ప్రవచనాల (దాదాపు బైబిల్) ప్రాతిపదిక మీద కట్టబడ్డ అక్షరాల గోపురం. ప్రేమ రాహిత్యంతో సత మత మౌతున్న జగత్తుకొక సందేశం. ఐహిక జీవితపు ఆలోచనల నుండి దృష్టి మరల్చి ఆధ్యాత్మిక జీవితానికి దారి చూపించే మార్గం.

ఆర్ఫలీజు పట్టణాన్ని ఆల్‌ముస్తఫ కాలజ్ఞాని. జీవితంనుండి విముక్తి కోసం ఎదిరి చూస్తున్న ఆల్‌ముస్తఫను ఆశ్రమ సన్యాసిని ఆల్ మిత్ర తదితరులు మానవ జీవితానికి సంబంధించిన ప్రేమ, వివాహం, సంతానం, దానం, ఆహారం-నీరు, శ్రమ, సుఖ దుఃఖాలు, ఇళ్ళు-వాకిళ్ళు, వస్త్రాలు, క్రయ విక్రయాలు, నేరం-శిక్ష, శాసనాలు, స్వాతంత్ర్యం, వివేకం, ఆవేశం, వేదన, విద్య, మైత్రి, కాలం, శబ్దం, మంచి-చెడు, సౌందర్యం, ధర్మం, ప్రార్థన, మృత్యువు మొదలైన విషయాల గురించి వివరించవలసిందిగా కోరుతారు. ఆల్‌ముస్తఫ తాను జీవిత దార్శనికత నుండి పొందిన అనుభవాల ఆధారంగా వారి ప్రశ్నలకు ఒక్కొక్కటిగా సమాధానం చెప్పడం వెరసి బ్రతుకు బాటను వినిపించడమే Prophet. వాటిని తెలుగులో వినిపించింది కాళోజీ జీవనగీత.

Prophet లో చెప్పేవన్నీ నీతులూ ధర్మాలే అయినా మొత్తం మీద ఆ చెప్పే పద్ధతిలో హృదయాన్ని స్పందింప జేసే అందమూ మనస్సును ఆకట్టుకొనే శక్తీ రూపకాలంకారాలద్వారా సాధించే కవితా సౌందర్యమూ భావగాంభీర్యాన్ని సిద్ధింపజేసే పదగుంభనం జిబ్రాలో ఉన్నాయి.

ప్రేమను గురించి తెలియజేస్తూ ఆల్‌ముస్తఫ ప్రేమ ప్రేమచేతనే సాధింపబడుతుందంటాడు.

"Love gives naught but itself
And takes naught but from itself

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

Love possesses not nor would it be possessed
For love is sufficient unto love"260

దీనికి కాళోజీ అనువాదం—

"ప్రేమ ఇచ్చునది ప్రేమయె
ఇవ్వలేదు ఇంకేదియు
ప్రేమతీసుకొను ప్రేమయె
తీసుకొనదు ఇంకేదియు
ప్రేమ వశము చేసుకొనదు
వశము కాదు తానెప్పుడు
ప్రేమకు ప్రేమయెచాలును"261

విడివిడిగా వుంటూనే కలిసి పలికే వీణతీగల రాగాలవలె ఎవరి వ్యక్తిత్వం వారి కుంటూనే కలిసి సాగే రెండు జీవితాల ప్రస్థానమే వివాహ మంటాడు జిబ్రాన్.

"Even as the strings of a lute are alone
though they quiver with the same
music"262

దీనికి జీవనగీతలో

వీణతీగలు రాగమందున ఏక మయ్యును
దేనికయ్యది వేరువేరుగ నిలిచియుండును
స్వీయకంపనము తోడపలుకును''263

అని అనువాదం.

260. The Prophet-page 12; Jaico publishing house 1983.
261. జీవనగీత - పుట 14. యువభారతి - హైద్రాబాద్ 1968
262. The Prophet - Page 19
263. జీవనగీత - పుట 17

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శ్రమ విలువను గూర్చి తెలియజేస్తూ ముస్తఫ సాకారమైన ప్రేమయే శ్రమ అంటాడు.

"Work is love made visible
And if you cannot work with love
but only with distaste
It is better that you should leave your work
And sit at the gate of the temple
And take alms of those who work with
Joy" 264

దీనికి జీవనగీతలోని అనువాదం—

"శ్రమ యనగా సాకారంబైన ప్రేమ
ప్రీతియుక్త కార్యాచరణంబు మీకు చేతగాక
నిరసన భావంబుతోనే మీరు పనులు చేయుచున్న
అంతకన్న మీరు మీ కార్యకలాపాలు వదలి
ప్రీతి గలిగి శ్రమ లోర్చుచు గడియించిన దాన కొంత
ఆనందముగా దానం బొనరించెడి భక్తుల కడ
దేవాలయప్రాంగణమున బిచ్చమెత్తుకొనుటమేలు" 265

ఈ రకంగా ఆర్ఫలీజుపట్టణవాసులకు బ్రతుకు బాటను వినిపిస్తాడు ఆల్‌ముస్తఫ.

అనువాద ప్రక్రియలో కావ్యానువాదం కష్టంతో కూడుకొన్న పని. అందులోనూ ఒక ఆధ్యాత్మిక కావ్యానువాదం మరీను. అనువాదకునికి రెండు భాషల్లోనూ సాధికారముండాలి. మూల కావ్యంలోని రచనా బిగువును పసిగట్టగలగాలి. అవసరమైతే మూలానికి వన్నె పెటాలి.

---

264. The Prophet - Page 35
265, జీవనగీత - పుట 29

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనౌ చిత్యాన్ని పరిహరించి ఔచిత్యాన్ని పోషించగలగాలి. ఈ రకంగా తుల నాత్మకంగా చేసిన సమీక్షలో కాళోజీ జీవనగీత ఘాటైన విమర్శకు గురి అయ్యింది. "మూలములోని అర్థమూ భావమూ ఆదిలోనే గాలికి పోయి నాయి. మూలంలోని గంభీరమైన నీతి అంతకుముందే అంతరించింది. మూలవాక్య నిర్మాణంలోని తూగూ పదబంధంలోని పొదుపూ అసలు సోదిలోకే రాలేదు. మిగిలిందేమిటంటే కాళోజీ-అసలు సిసలైన కాళోజీ-మూలానికి సంబంధించిన సకల బంధనాలు తెంచుకొని పైకెగసి, ఆత్మ శక్తి విభావంతో వీరవిహారం చేసే కాళోజీ" అంటాడు జీవనగీతను సంవేదనలో సమీక్షిస్తూ రాచమల్లు రామచంద్రారెడ్డిగారు ![266] జిబ్రాన్ ప్రాఫెట్‌లో అందాన్ని (Beauty) గూర్చి—

> "How shall you speak of her
> except she be the weaver of your speech"
> (The prophet - page 87)

అనివుంటే దీనికి కాళోజీ అనువాదం—

> "ఎంతవరకు అందము
> మీ వాణి యందు ప్రవేశించి
> పదములతోణికిసలాడదో
> అంతవరకు మీరు దాని
> రూపు రేఖనే పలుకుల వర్ణింతురు." (జీవనగీత-పుట 73)
> దీనికి తెలుగులో—
> "సౌందర్యం గురించి మీరెలా మాట్లాడగలరు
> ఆమె స్వయంగా మీ మాటలు అల్లినప్పుడు తప్ప"

అనివుంటే మూలానికి న్యాయం జరిగే దంటాడు రారా.[267]

---

266. సంవేదన - ఏప్రియల్ 1968; పుటలు - 109,110.
267. పైదే - పుట 105.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"సాధారణంగా ఇలాంటి కవితామయమైన తాత్విక గ్రంథాన్ని ఒక భాష నుండి వేరొక భాషకు తేవడం చాలా కష్టమైన విషయం. ఒక విధంగా పరకాయప్రవేశం జరిపించడమే. కాని పరకాయం కూడా పూర్వకాయపు చైతన్యజ్వాలాతీవ్రతను భరించగలదై వుండాలి. ఇంగ్లీషు గ్రంథం చదువని వారు తెలుగు మాత్రమే చదివినవారు తమ ఎదుట జిబ్రాన్ భావపరంపరను సాక్షాత్కరించుకో గలిగితే ఈ రచన సార్థకమౌతుంది. చాలాచోట్ల కాళోజీ మూలరచనలోని భావాన్ని వివరించాడు. కొద్దిచోట్ల పదానువాదమే చేశాడు. మూలంలోని సంక్షిప్తత చాలాచోట్ల లేదు. అయినా అనువాదం సరళమైన భాషలో ఎక్కువ మందికి సన్నిహితం చేయడానికి ఆయన ప్రయత్నం చేశాడు. ఖలీల్ జిబ్రాన్ను తెలుగు దేశానికి ఇంత సన్నిహితం చేసినందుకు కాళోజీ నిజంగా అభినందనీయుడు".[268]

ఇంతకు మించి రాగద్వేషాలకు అతీతంగా తులనాత్మక అధ్యయనం చేసినప్పుడు జిబ్రాన్ భావాలు - కాళోజీ అనువాదానికి సంబంధించిన ఔచిత్యానౌచిత్యాలు మనకు స్పష్టమౌతాయి. అందుకు ప్రత్యేకంగా పరిశోధనే అవసరమౌతుంది.

నా భారతదేశ యాత్ర :

ఇది H. N. బ్రెయిల్స్‌ఫర్డు స్వాతంత్ర్యోద్యమ కాలంలో ఒక సంవత్సరం పాటు భారతదేశాన్ని పర్యటించి 1931 లో వ్రాసిన 'Rebel India' అనే యాత్రాచరిత్రకు అనువాదం.[269] ఇందు పద్నాలుగు ప్రకరణాలున్నాయి. గాంధీజీ అహింసాయుత స్వాతంత్ర్య పోరాట

268. జనధర్మ - వరంగల్లు 14-3-1968. కోవెల సుప్రసన్నాచార్యులు వ్రాసిన వ్యాసం.

269. దీనిని దేశోద్ధారక గ్రంథమాల వారు 1941 లో ప్రచురించారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విధానం అంచెలంచెలుగా కళ్ళకు కట్టినట్టుగా ఇందులో వర్ణింపబడింది. సందర్భానుసారంగా భారతీయ సాంఘికజీవనవిధానం కూడా వివరించాడు బ్రెయిల్స్‌ఫర్డు.

మొదటి ప్రకరణంలో జాతీయ కాంగ్రెసు ప్రజల్లో కలిగించిన చైతన్యం, గాంధీజీ నాయకత్వ ప్రభావం, రెండో ప్రకరణంలో మతసామరస్యం, చరఖా, ఉప్పు, విదేశీవస్తు బహిష్కరణోద్యమాలు, మూడో ప్రకరణంలో ప్రజా ఉద్యమాలపై పోలీసుల అమానుష చర్యలు, నాల్గో ప్రకరణంలో భారతీయ గ్రామీణజీవన విధానం, ఐదో ప్రకరణంలో కార్మికుల జీవనం, ఆరో ప్రకరణంలో భారతదేశంలో కలుగుతున్న సాంఘిక చైతన్యం, ఏడో ప్రకరణంలో గాంధీజీ ఆశ్రమం కేంద్రంగా నాయకుల ఉద్యమజీవితం, ఎనిమిదో ప్రకరణంలో సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సంఘం వారి కార్యకలాపాలు, తొమ్మిదో ప్రకరణంలో జవహర్‌లాల్ నెహ్రూతో రచయితకు ఏర్పడ్డ పరిచయం, పదో ప్రకరణంలో భారతదేశ ఆర్థికవ్యవస్థ, పదకొండో ప్రకరణంలో రాజకీయ దృక్పథం, పన్నెండో ప్రకరణంలో గుండ్రబల్ల సమావేశాల నిర్ణయాలు, పదమూడో ప్రకరణంలో మత సంఘర్షణలు, పద్నాల్గో ప్రకరణంలో భారతదేశ భవిష్యత్తుపై బ్రెయిల్స్‌ఫర్డు ఆలోచనలు వివరింపబడ్డాయి.

విప్లవాత్మకమైన, నిర్మాణాత్మకమైన ప్రత్యేక ఘట్టమేదీ లేకుండా భారతదేశ భవిష్యత్తులో పెద్దమార్పు అసంభవ మంటాడు బ్రెయిల్స్ ఫర్డు. బహుశా మహాత్ముడు ప్రారంభించిన ఉద్యమం అటువంటిదేనేమో అనే సందేహాన్ని వ్యక్తం చేస్తాడు. కాంగ్రెసులోనే బీదలరక్తం పీల్చునట్టి ధనికులు వేరూనుకోవడాన్ని ఈయన గుర్తించాడు పెట్టుబడి దారులు భారత ప్రజల సంపత్తిని దోచుకున్నంతకాలం దారిద్ర్యాన్ని, ఆర్థిక దుస్థితిని, రాజకీయ, సామాజికదైన్యాన్ని దేశం అనుభవిస్తూనే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వుంటుందని సూచించాడు. పురాతనమైన కుసంప్రదాయాలు, మూఢ విశ్వాసాలు నిర్మూలించబడకపోతే దారిద్ర్యం అంతరించదంటాడు. తిరుగుబాటుచేసిన భారతదేశంలో శ్రమఫలితాలు రైతులకు లభించనంత వరకు ఉద్యమం ఆగకుండా సాగుతూనే ఉంటుందని సూచించాడు.

బ్రెయిల్స్‌ఫర్డు ఒక సంవత్సరకాలం మాత్రమే భారతదేశాన్ని పర్యటించినప్పటికి భారతీయ స్వాతంత్ర్య పోరాటాన్ని, సామాజిక జీవన విధానాన్ని అనేక కోణాలతో పరిశీలించి నిష్పాక్షికంగా రాశాడు.

భారత స్వాతంత్ర్య పోరాటపు తీరుతెన్నులు భావిభారత పౌరులకు తెలియాలనే ఉద్దేశ్యంతో దేశోద్ధారక గ్రంథమాల వారు చేసిన సూచన మేరకు కాళోజీ ఈ మాత్రం చరిత్రను తెలుగులోకి అనువదించాడు. అవసరమైనచోట్ల ఫుట్‌నోట్సులు ఇవ్వడం ఈ అనువాదంలోని ప్రత్యేకత.

ఈ రకంగా కాళోజీ తన అభిప్రాయాలకు సన్నిహితమైన భావాలు ఇతర భాషల్లో కనబడ్డప్పుడు వాటిపట్ల తాదాత్మ్యం పొంది వాటిని తెలుగు పాఠకలోకానికి అందించాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కథానికలు

ఆధునిక కాలంలో కథానిక జనరంజక సాహిత్య ప్రక్రియగా ప్రసిద్ధి పొందింది. కథానిక అనే పదం ఇంగ్లీషులోని "Short Story" అనే పదానికి సమానార్థకంగా వాడడం జరిగింది. మన ప్రాచీన సాహిత్యంలో కూడ కథానికను ఒక సాహిత్య ప్రక్రియగా పేర్కొనడం జరిగింది.[1] దానికి మన లాక్షణికులు లక్షణాలను కూడా నిర్దేశించారు.[2] అయినా కథానిక ఒక నిర్దిష్టమైన సాహిత్య ప్రక్రియగా పాశ్చాత్య సాహిత్య ప్రభావంతోనే స్థిరపడి వృద్ధిపొందింది. గురజాడ అప్పారావు రచించిన 'దిద్దుబాటు' (1910) ను తొలి తెలుగు కథానికగా పరిశోధకులు నిర్ణయించారు.

"ఒక రకమైన ఎత్తుగడ, నడకతీరు, ముగింపు, పాత్రచిత్రణ, వస్తువిన్యాసవైశిష్ట్యం, ఏదో ఒక జీవిత సత్యప్రతిపాదన, అన్నింటినీ మించి వస్త్వైక్యం కలిగి విజ్ఞానమో, వినోదమో, వికాసమో కలిగించగల

---

1. "ఆఖ్యాయికా, కథా, ఖండకథా, పరికథా, తథా
కథానికేతి మన్యంతే గద్య కావ్యంచ పంచధా".

సాహిత్యశిల్ప సమీక్ష - పుట 347

2. "భయానకం, సుఖతరం, గర్భేచ కరుణో రసః
అద్భుతోఽన్తే సుకౢప్తార్థా, నోదాత్తాసా కథానికా."
(అన్ని కావ్యములకు వలెనే దీనికిని ఆది మధ్యాంతములు ఉండెడి వనియు, ఆదియందు ఉద్వేగమును కలిగింపని భయానక రసమును, మధ్యమున కరుణ రసమును, అంతమున అద్భుత రసమును కలిగి అనుదాత్తమైన ఇతి వృత్తము కథానికావస్తువగు ననియు స్పష్టపరుప బడినది)

సాహిత్యశిల్ప సమీక్ష - పుట 348

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చిన్న కథే 'కథానిక'. దానికుండే లక్షణాలు ఏడు. అవి: 1. సంక్షిప్తత, 2. ఏకాంశవ్యగ్రత, 3. నిర్భరత, 4. స్వయంసమగ్రత, 5. సంవాద చాతుర్యం, 6. ప్రతిపాద్యప్రవణత, 7. ప్రభావాన్వితత."[3]

ప్రజాకవిగా లబ్ధప్రతిష్ఠుడైన కాళోజీ ఉత్తమ కథకుడు కూడా. మొదట్లో ఆయన కథానికలే వ్రాశాడు. కాళోజీ కథానిక ప్రక్రియనే చేపట్టివుంటే ఈనాడు ఉత్తమ కథకుల వరుసలో నిలచివుండేవాడే. వాటి బీజాలు ఆయన వ్రాసిన బహుకొద్ది కథానికల్లో ఉన్నాయి. కాని అన్యాయాలను, ప్రజల గొడవను చూచి ఆవేదనపొందే ఆయన కలం సహజంగానే కవితా రచనకు చేరువైంది.

కాళోజీ ఇంటర్మీడియెట్ చదువుతున్నప్పుడే (1934) 'చిట్టి సంసారాలు' అనే కథానికను రాశాడు.[4] ఆ తరువాత ఆయన ప్లీడరీ చదువడానికి హైద్రాబాద్ వచ్చాడు ఆ సమయంలో తనతోపాటు ప్లీడరీ చదువుతున్న వెల్దుర్తి మాణిక్యరావు, వెంకటరాజన్న అవధాని, గంటి లక్ష్మీనారాయణలతో పరిచయ మేర్పడింది. వీరు నల్వురూ కలిసి 'వైతాళిక సమితి' అనే సాహితీ సంస్థ స్థాపించారు. కాళోజీ, వెల్దుర్తి, అవధాని కలిసి కథలు వ్రాసేవారట.[5] అవేవీ లభ్యం కాలేదు.

3. తెలుగు విజ్ఞాన సర్వస్వం - 6 వ సంపుటంలో బొడ్డపాటి కుటుంబరాయ శర్మగారి వ్యాసం - పుట 609
4. ఈ కథానిక లభ్యం కాలేదు.
5. ''1935-36లో కాళోజీ 'వకాలత్' చదవడానికి హైద్రాబాద్ వచ్చినాడు. వెంకటరాజన్న అవధాని కూడ అందుకే వచ్చినాడు. నాకూ బుద్ధిపుట్టింది. గంటి లక్ష్మీనారాయణ గంటు పడ్డాడు. నలుగురం రోజూ కలిసేది. చేతుల్లో 'ఖానూన్' పుస్తకాలున్నా, మాట్లాడేది లోకాభిరామాయణం. "వైతాళిక సంఘం" అని ఓదాన్ని స్థాపించినాము. 'కాళోజీ, వెల్దుర్తి, అవధాని' అని ముగ్గురం కలిసి కథలు రాసేది. ఈ పద్ధతి నాటికి నేటికి సరికొత్తదనే చెప్పాలి.''

   శ్రీ కాళోజీ నారాయణరావు షష్టి పూర్తి అభినందన సంచిక 1974 హైద్రాబాద్ - పుటలు 84, 85

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కాళోజీని కథకుడుగా రంగంపైకి తెచ్చింది ఆనాటి 'అణా గ్రంథమాల'.[6] 1940లో ఈ గ్రంథమాల కాళోజీ కథలను ప్రకటించింది.[7] ఇందులో మూడు కథలున్నాయి. 1. విభూతి (ఫేస్‌పౌడర్) 2. మనమే నయం, 3. లంకాపునరుద్ధరణం. కాళోజీ కవితకు సహజ ధోరణులైన వ్యంగ్యం, హాస్యం, అధిక్షేపం, నిరసన ఈ కథానికల్లో కూడా కన్పిస్తాయి. కాళోజీ స్వయంగా కథానికలను రాయడమేగాక ఇతర భాషల్లోని కథానికలను కూడా తెనిగించాడు. రెండు దొరికాయి. 1. అపోహ (ఇంగ్లీషు కథానికకు అనువాదం. 'శోభ' 1947 జూలై) 2. జాజితీగ (మహారాష్ట్ర రచయిత ఆచార్య గోరేగారి కథానికకు అనువాదం. 'శోభ' 1947 ఏప్రిల్)

ఇక ఆయన కథానికల్లోని ఇతివృత్త వైవిధ్యాన్నీ, నిర్వహణ విధానాన్ని పరిశీలిద్దాం.

స్వీయ కథానికలు :

విభూతి లేక ఫేస్ పౌడర్ :- ఈ కథానిక 1940 లో "అణా కథలు" అనే గ్రంథంలో ముద్రితమైంది.[8] పారిజాతాపహరణానికి ప్యారడీగా వ్రాసిన కథానిక ఇది. ఆధునిక నాగరికతలో అలంకారాలలో

---

6. "1939 లో కె.సి. గుప్త, వెల్దుర్తి మాణిక్యరావు ప్రజల్లో రాజకీయ విజ్ఞానం కలిగించాలనే ఉద్దేశ్యంతో 'అణా గ్రంథమాల'ను ప్రారంభించారు. అనేక పుస్తకాలను ప్రచురించి అణాకొక పుస్తకం చొప్పున ప్రజలకు అందించారు."

శ్రీ కాళోజీ నారాయణరావు షష్టి అభినందన సంచిక పుట - 85

7. 1940 లో అణాగ్రంథమాల వారు 'అణా కథలు' అనే పేర వెలువరించిన కథానికా సంపుటిలో కాళోజీ కథానికలను ప్రచురించారు.

8. అణా కథలు - అణా గ్రంథమాల, హైదరాబాద్.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రధాన భాగమైన ఫేస్‌పౌడర్ మీద ఇదొక వ్యంగ్యరచన. శివుడు రాసుకొనే విభూతే ఫేస్ పౌడర్‌గా భూలోకంలోకి వచ్చిందని ఈ కథానికలో చమత్కారంగా సూచిస్తాడు. శివుడి దగ్గర్నుండి విభూతిని భూమి మీదకు తీసుకరావడానికి స్వర్గం నుంచి పారిజాతవృక్షాన్ని పెకిలించుకు వచ్చిన కృష్ణుడికే చెల్లుతుందని, కృష్ణుడు పారిజాతాన్ని తీసుకురావడానికి ప్రేరణ ఇచ్చిన సత్యభామ ఇక్కడ విభూతి తీసుకురావడానికి కూడా ప్రేరణ అయ్యిందని కాళోజీ చిత్రిస్తాడు. శ్రీకృష్ణుడు కృష్ణయ్యగా, సత్యభామ సత్యమ్మగా ఈ కథానికలో ప్రవేశిస్తారు. సత్యమ్మ తన అలంకారం కోసం ఫేస్ పౌడర్ కావాలని కృష్ణయ్య మీద వత్తిడి తీసుకువస్తుంది. దానికి గుత్తా యజమానిగా వున్న శంకరయ్య దగ్గరి నుండి ఫేస్ పౌడర్‌ను సంపాదించేందుకు కృష్ణయ్య ఆలోచనలు చేస్తున్నట్లు కథానికలో మొదటి భాగం నడుస్తుంది.

రెండో భాగంలో శంకరయ్య తన ఇంట్లో బూడిద ఫ్యాక్టరీ నిర్వహిస్తుంటాడు. కృష్ణయ్య ఆ ఫ్యాక్టరీ నుండి ఆ బూడిదను భూలోకానికి తీసుకురావాలంటే అప్పుడక్కడ శంకరయ్య వుండకూడదు. అతన్ని అక్కడ ఉండకుండా చేయడం కోసం మామగారైన దక్షుడికి శంకరయ్యకు వున్న మనస్పర్థలని నిమిత్తంగా ముందుకు తీసుకువస్తాడు మామగారింట్లో జరిగే పెండ్లికి శంకరయ్య వెళ్ళడానికి ఇష్టపడకపోవడం, పుట్టింటి మీది ప్రేమతో పిలువకపోయినా పార్వతమ్మ వెళ్ళి అవమానం పొంది తిరిగిరావడం, శంకరయ్య కోపంతో ఇల్లువదలి పోవడం, భర్త ఇంట్లో లేకపోవడం చూచి ఆయనను వెదకడానికి పనివాళ్ళను పంపి తానూ బయలుదేరుతుంది. ఆ కారణంగా బూడిద ఫ్యాక్టరీ దగ్గర కావలాదారులు ఎవరూ లేకపోవడం, ఆ అదును చూచి కృష్ణయ్య అక్కడకు వెళ్ళి పౌడర్ తయారుచేసే "ఫార్ములా"ను తీసుకురావటం ఈ కథానికలో వరుసగా జరిగే సంఘటనలు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సాధారణంగా నారదుడు లేని పురాణ కథలు ఏవీ ఉండవు. అందులోనూ పారిజాతపుష్పాన్ని కృష్ణుడి దగ్గరకు తీసుకువచ్చి, మొత్తం చెట్టునే పెకిలించుకురావటానికి కారకుడయ్యింది నారదుడే. ఈ కథానికలో కృష్ణయ్య ఫేస్‌పౌడర్‌ను సంపాదించుకురావడానికి కూడా నారదుడే కారకుడౌతాడు. ఒక ప్రణాళిక ప్రకారం పార్వతమ్మను భర్త వద్దన్నా పుట్టింటికి పోయేటట్లు చేయడం, శంకరయ్యకు కోపాన్ని పెంచి అతన్ని ఫ్యాక్టరీ వదలి పోయేటట్లు చేయడం వెనుక నారదుని హస్తం ఉంది. ఆ రకంగా ఫేస్‌పౌడర్ అపహరణానికి తగిన వాతావరణం సిద్ధం చేసి ఆ విషయం కృష్ణయ్యకు తెలియజేస్తాడు.

కృష్ణయ్య ద్వారా శంకరయ్య విభూతి అలంకారార్థమైన ఫేస్ పౌడర్‌గా భూలోకం చేరుకోవడం ఈ కథానికకు ముక్తాయింపు.

మనమే నయం : ఈ కథానిక కూడా "అణా కథలు" అనే గ్రంథంలోనే ముద్రితమైంది. జీవకారుణ్య సంఘాలు జంతువులకు కలిగే కష్టాలను గురించి ఆలోచించి వాటి నిరోధానికి ప్రయత్నిస్తుంటాయి. జంతువుల క్షేమం గురించి ఆలోచించే సంఘాలలో పనిచేసేవాళ్ళు మనుషుల క్షేమాన్ని గురించి పట్టించుకోవడం కనబడదు. పెద్ద పెద్ద ఉద్యోగాలు చేసేవాళ్ళు, జంతువులను గూర్చిన అవగాహన లేనివాళ్ళు అదొక హాబీగా జంతువుల సంక్షేమంకోసం సంఘాలుగా ఏర్పడు తుంటారు. ఈ సంఘాలు ఎంత బూటకపు సంఘాలో కాళోజీకి తెలుసు. ఈ సంఘాల స్వరూపస్వభావాలను విమర్శించి నిరసించటంగా "మనమే నయం" అన్న కథానిక వ్రాశాడు.

జీవకారుణ్య సంఘాల పట్ల తనకున్న అనుమానాలను, వాటి నిష్ప్రయోజకత్వాన్ని రెండు ఎద్దుల దృష్టికోణం నుండి చూపిస్తాడీ కథానికలో.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జీవితమంతా బరువులాగుతూ, చాకిరీ చేస్తూ వుండే జంతువులకు S. P. C. A. * (Society to prevent cruality on Animals సంస్థవార్షికోత్సవం రోజున ఆటవిడుపు లభించింది. అలంకారాలు చేయ-బడ్డాయి.బాజా బజంత్రీలతో, ఉన్నత ప్రభుత్వోద్యోగులతో,ధనవంతులతో కలిసి ఆ రోజు జంతువులు ఊరేగాయి. ఆ ఉత్సవమంతా ముగిసిన తర్వాత జంతువులు తమ తమ నివాసాలకు (పశుశాలలు) వెళ్ళిపోయాయి. అక్కడ ఒక్క తెల్ల ఎద్దుకు, ఒక నల్ల ఎద్దుకు మధ్య సంభాషణ జరిగి నట్లు కథానిక నడిపిస్తాడు కాళోజీ. ఆ సంభాషణలో తెల్ల ఎద్దుమాటల ద్వారా తన సుఖం కోసం జంతువులను లొంగ దీసుకొన్న మానవుడు జంతువుల మీద జరిగే దౌర్జన్యాన్ని నిరోధించలేడని అట్లా నిరోధిస్తామనే ఉపన్యాసాలివ్వడం,అందుకోసం సంఘాలు పెట్టడం ఆత్మవంచన,మోసం తప్ప మరొకటి కాదని తెలియజేస్తాడు. తెల్ల ఎద్దు మాటలు విన్న తర్వాత నల్ల ఎద్దు మాట్లాడిన మాటల్లో కాళోజీ మానవీయ హృదయం మనకు స్పష్టంగా కనబడుతుంది. తెల్ల ఎద్దు తమను కష్టపెడుతున్నారనీ, మానవులందర్నీ కలిపి నిందిస్తే, నల్ల ఎద్దు మానవులందరూ సుఖపడటం లేదని వాళ్ళలో ఏ కొద్ది మంది భాగ్యవంతుల జీవితాలలో తప్ప మిగతా కోట్ల కొద్ది ప్రజలు ఎముకలు విరిగేటట్లు కష్టపడ్డా తినడానికి తిండీ, కట్టుకోవడానికి బట్ట, ఉండటానికి వసతి లేక పశువుల కంటే హీనమైన జీవితాన్ని గడుపుతున్నారని చెబుతుంది. నల్ల ఎద్దు మాటల ద్వారా కాళోజీ మానవులు జనసామాన్యం మీద జరుగుచున్న పీడనలను, దోపిడీని నిరోధించడానికి సంఘంగా ఏర్పడక పోవడం గురించి విచారం వ్యక్తం చేస్తాడు. పశువుల మీద జరిగే అన్యాయాలు నిరోధించటానికి, సంఘా

* S.P.C.A. (Society to Prevent Cruality on Animals) ఇది ప్రపంచ వ్యాప్తమైన సంస్థ. వరంగల్లులో కూడా దీనిశాఖ ఉండేదని కాళోజీ తెలిపాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లను పెట్టి నిర్వహిస్తున్న పెద్దలు తోటి మనుషుల మీద జరుగుతున్న దౌర్జన్యాన్ని గురించి అసలే పట్టించుకోకపోవడం పట్ల ఈ కథానిక ద్వారా నిరసన వ్యక్తం చేస్తాడు. అందుకనే ఈ కథను కాళోజీ "పశువుల కన్నా హీనంగా జీవనం గడిపే కోట్లకొద్ది ప్రజలనుద్ధరించుటకు స్థాపింపబడని నిరాశతో............" అర్పించాడు.

లంకా పునరుద్ధరణం :- ఇది 'పరిసరాలు' అనే కథానికా సంపుటిలో ముద్రితమైంది.[9] తెలంగాణలో నైజాం వ్యతిరేకోద్యమం 1948 నాటికి ముమ్మరమైంది. అప్పటికే భారతదేశానికి స్వాతంత్ర్యం ఇవ్వడానికి నిర్ణయించుకొన్నది బ్రిటీషు ప్రభుత్వం. స్వతంత్ర భారతంలో కలవడానికి గానీ, విడిగా వుండడానికి గానీ సంస్థానాలకు స్వేచ్ఛనిచ్చింది. దానిని అవకాశంగా చేసికొని నిజాం స్వతంత్రుడుగా వుండటానికి నిర్ణయించుకొన్నాడు. ఈ సంస్థానాన్ని స్వతంత్రభారతంలో విలీనం చేసుకోవడానికే నైజాం వ్యతిరేకోద్యమ పోరాటం ముమ్మరమైంది. నెహ్రూప్రభుత్వం 1948 సెప్టెంబరులో నిజాం సంస్థానంపై పోలీసుచర్య జరిపింది. నిజాం లొంగిపోవడంతో ఈ చర్య ముగిసింది. అయితే వెంటనే ప్రజాప్రభుత్వం ఏర్పరచడానికి అవకాశం లేకపోయింది. అందువల్ల సెప్టెంబర్ 18వ తేదీన జనరల్ జె. ఎన్. చౌదరి నాయకత్వంలో సైనిక పాలనను ఏర్పరచారు. ఈ సైనిక పాలన స్థానిక ఉద్యమాలను అణచివేయటంలో తీవ్రంగా పని చేసింది. ప్రజల ధన, మాన, ప్రాణాలకు రక్షణ లేకుండాపోయింది. ఈ విధమైన సైనికపాలన దాదాపు రెండేళ్ళు సాగింది. తరువాత 1950 జూన్ మాసంలో శ్రీ వెల్లోడి అధ్యక్షులుగా, ప్రజాప్రతినిధులు, రాష్ట్రేతర సివిల్ అధికారులతో

---

9. పరిసరాలు (కథల సంపుటి) 2వ భాగం సంపా॥ వట్టికోట ఆళ్వారుస్వామి దేశోద్ధారక గ్రంథమాల, హైద్రాబాద్.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కూడిన తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటైంది. మిలిట్రీ పాలనలో తరువాత ఏర్పడిన వెల్లోడి నాయకత్వపు పాలనలోని దుర్భర జనజీవన విధానాన్ని, పాలనా అరాచకాన్ని ఇతివృత్తంగా తీసికొని "లంకా పునరుద్ధరణము" అనే కథానిక వ్రాసాడు. అయితే ఈ కథానికలో అది ప్రత్యక్షంగా ఇతివృత్తం కాలేదు. రాముడు రావణున్ని చంపిన తరువాత విభీషణుడు ప్రభుత్వాన్ని ఇంకా ఏర్పరచక ముందు లంకలో ఏర్పడ్డ పరిస్థితులను గురించి ఊహాత్మకంగా చిత్రించటంద్వారా తెలంగాణాలోని సైనికపాలనను స్ఫురింపజేశాడు. పురాణ గాథలను నిమిత్తంగా చేసుకొని సమకాలీన జనజీవన గాథలను వ్యాఖ్యానించటం కాళోజీకవితల్లో కూడా కనబడు తుంది. అటువంటి కథే ఈ "లంకాపునరుద్ధరణము."

రావణ సంహారం జరిగిన తరువాత రాముడు రాజ్యం విభీషణుడికి ఇవ్వాలనుకొంటాడు. అయితే రావణుని పక్షం వాళ్ళు పూర్తిగా నాశనం కాలేదనీ మాయ యుద్ధాలుచేస్తూ అశాంతి సృష్టిస్తారనీ ఆ దుష్టబృందాన్ని పూర్తిగా రూపుమాపిన తరువాతనే విభీషణుడికి రాజ్యం అప్పగించడం బాగుంటుందని సూచిస్తారు రామునికి. సుగ్రీవుడి మేనమామకు లంకమీద పెత్తనం ఒప్పజెప్పుతాడు రాముడు. సుగ్రీవునితోపాటు కిష్కింధలోని కోతులన్నీ వచ్చి చిన్నా పెద్ద పదవులను చేపట్టాయి. ఈ విషయం భంగ్యంతరంగా రాష్ట్రేతర సివిల్ అధికారులతోకూడిన వేల్లోడి ప్రభుత్వ స్థాపనాన్ని చెబుతుంది. లంకాపాలన చేస్తూ వానరులు అధికారపు కైపులోనూ, మద్యపానపు మత్తులోనూ పడి నానా దౌర్జన్యాలు చేస్తారు. ఈ దుర్ఘటనలు సహించలేని విభీషణుని అనుచరులు అయోధ్యలో నున్న విభీషణునికి సమాచారం చేరవేస్తారు. విభీషణుని కోరిక మీద రాముడే స్వయంగా వచ్చి లంకలోని పరిస్థితులను సమీక్షించి, సుగ్రీవుని మేన మామను పాలననుండి తొలగించి విభీషణునికి పట్టం కట్టబెడతాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సుగ్రీవుడి మేనమామ, అతని బలగం దౌర్జన్యాలను చిత్రించటంలో తెలంగాణాలో సైనికపాలనలోనూ తెల్లోడి నాయకత్వ పరిపాలనలోనూ జరిగిన దౌర్జన్యాల, దోపిడీల ప్రతిఫలనం వుంది. అయితే తాము చేస్తున్న దోపిడీ దౌర్జన్యాలు దుష్టశక్తులను అణిచేందుకు చేస్తున్న చర్యగా సుగ్రీవుని మేనమామ బలగం చెబుతూంది. తద్వారా కాళోజీ తెలంగాణలో సైనిక ప్రభుత్వం కమ్యూనిస్టు ఉద్యమశక్తులను అణచివేసే నెపంతో జన జీవితాన్ని చిందరవందర చేసిన వాస్తవికతను సూచించాడు. సుగ్రీవుని మేనమామ అధికారాన్ని తొలగించి విభీషణునికి రాముడు పట్టం కట్టడం భారత ప్రభుత్వం ప్రజాస్వామ్యపద్ధతిలో ఎన్నికలు జరిపిన పాలనను నిర్వహించడాన్ని సూచిస్తుంది.

లంకా పునరుద్ధరణ నిమిత్తంగా కాళోజీ తెలంగాణ పునరుద్ధరణను గూర్చి కథనం చేశాడు ఇందులో.

అనువాద కథానికలు :

అపోహ :- ఇది ఇంగ్లీషు కథానికకు అనువాదం. 1947 జూలై "శోభ" పత్రికలో ముద్రితమైంది. పురాతననాణాలు సేకరించడం హాబీగా గల ఒక అమెరికన్‌వ్యక్తి ఓడలో ప్రయాణం చేస్తూ తన దగ్గరున్న ఒక అపురూపమైన నాణాన్ని అందరికీ చూపిస్తాడు. తరువాత ఆ నాణెం పోతుంది. దానిని వెతుకుతూ అందరినీ సోదా చేస్తాడు ఆ వ్యక్తి, ఒక ఆంగ్లేయుడు మాత్రం తనను సోదా చేయడానికి ఒప్పుకోడు. తాను దొంగతనం చేయలేదనీ తనను సోదాచేయడం తనజాతికి అగౌరవం కలగడమౌతుందనీ, అందువల్ల సోదా చేయనీయనని అంటాడు. సోదా చేయడానికి నిరాకరించిన ఆంగ్లేయుడే దొంగ అని అందరూ అనుమాన పడతారు. మరునాడు అమెరికన్ వ్యక్తికి తన నాణెం దొరుకుతుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దొంగగా అపోహపడి అనుమానించినందుకు క్షమించమని ఆంగ్లేయుణ్ణి కోరుతాడు. క్రితంరోజు సోడాకు తాను ఎందుకు అంగీకరించలేదో కారణం చెప్పమని అడుగుతాడు. అప్పుడా ఆంగ్లేయుడు తన జేబులోంచి అమెరికన్ వ్యక్తి దగ్గర వున్న నాణెంలాంటి నాణాన్ని చూపించి తనను సోడా చెయ్యనిచ్చినట్లయితే ఆ నాణెం చూచి దొంగ తనేనని నిర్ణయిస్తారని అది తప్పించుకొనడం కోసం తాను సోడాను ప్రతిఘటించానని చెప్పి అందర్నీ ఆశ్చర్యంలో ముంచుతాడు.

"అపోహ" అనే ఈ అనువాద కథలో ఇతివృత్తం ఇది. కథలోని చమత్కారానికి ఆకర్షితుడై కాళోజి దీనిని అనువదించి వుంటాడు.

జాజితీగ :- ఇది మహారాష్ట్ర రచయిత ఆచార్య గోరేగారి కథానికకు అనువాదం. 1947 ఏప్రిల్ "శోభ" పత్రికలో ముద్రితమైంది. జాజితీగ కథానిక ఒక ఆడపిల్ల తండ్రి దృష్టికోణం నుంచి నడుస్తుంది. ఇంటి ముందరి వాకిట్లో వున్న జాజితీగను ప్రక్కనే వున్న పొగడచెట్టు మీదికి ప్రాకించాలని తండ్రి ప్రయత్నిస్తుంటాడు. ఆ తండ్రి జాజితీగకు సమీపంలో వున్న ఎండిపోయి వంకర టింకరగా వున్న రేగుచెట్టును కొట్టివేయించాలని కూడా అనుకొంటాడు. కూతురికి మంచి సంబంధం చూసిన తండ్రి ఆనందంతో వాకిట్లోకి వచ్చి తాను పొగడచెట్టుమీదికి ప్రాకించిన జాజితీగ దానిమీదినుండి క్రిందికి జారి ప్రక్కనున్న రేగు చెట్టుమీదికి ప్రాకటాన్ని చూచి ఆశ్చర్యపడతాడు. అప్పుడే ఆయన కూతురు ఒకయువకునితో చనువుగా మాట్లాడుతూ లోపలికి రావడం కనపడుతుంది. జాజితీగ రేగుచెట్టుమీదికి ప్రాకిన దృశ్యం కూతురు తానెన్నిక చేసిన అందగాడు, ధనవంతుడు, అయిన యువకుణ్ణి కాదని ఒక సామాన్యుడైన యువకునితో వచ్చిన దృశ్యం ఆ తండ్రి గుండెకు బాధను కలిగిస్తుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జాజితీగ చుట్టూసాగిన తండ్రి ఆలోచనలు ఈ కథానికలో ఇతివృత్తం. జాజితీగమీద ఆయన పెంచుకున్న ఆశలు విఫలమైనట్లే. కూతురు పెండ్లి విషయంలోకూడా ఆయన పెంచుకున్న ఆశలు విఫలమైనాయని ఈ కథానిక చెబుతుంది.

కాళోజీ వ్రాసిన కథానికలు రాశిలో కొద్దిగా వున్నా వాసిలో విశిష్టమైనవి. చమత్కారం, వ్యంగ్యం, అధిక్షేపం మొదలైన ధోరణులతో కూడుకొని అవి సమకాలీన సామాజిక వాతావరణాన్ని, మానవ మనస్తత్వ వైఖరిని ప్రతిబింబిస్తాయి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రచనారీతి

"ఒక కవి తన కాలంలోని పరిస్థితులనుబట్టి తన దృక్పథాన్ని ఏర్పరచుకొంటాడు. ఆ దృక్పథాన్ని ప్రచారం చెయ్యడమే తన కవిత్వ ధ్యేయంగా నిర్ణయించుకుంటాడు."[1] ప్రజా చైతన్యమే కాళోజీ కవిత్వ ధ్యేయం.

కవిత్వానికి వస్తువు (Content) రూపం (Form) ప్రధానం. వస్తువు రూపాన్ని నిర్ణయిస్తుంది. రూపం శైలినిబట్టి ప్రత్యేకతను సంతరించుకుంటుంది. వస్తువును మింగేసే రూపం కానీ సరియైన రూపంలేని వస్తువుగానీ సార్థకం కాదు. వస్తువు రూపానికీ మధ్య ఉండే ఒకానొక తూకం ఉత్తమ కవిత్వం రూపొందడానికి తోడ్పడుతుంది.

కాళోజీ కవిత్వం తెలంగాణా సామాజిక నేపథ్యంలో నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, మానవత్వ వ్యతిరేక గుణాలను నిర్దాక్షిణ్యంగా ఖండించడంగా, అప్రజాస్వామ్యచర్యలకు నిరసనగా, ప్రజా చైతన్యమే ఊపిరిగా ఉత్కటభావావేశంతో ప్రజల భాషలో వెలువడిన కవితా తరంగాల సమాహారం. అందువల్ల కావ్యసంప్రదాయపు నగిషీ పనితనం కాళోజీ కవిత్వంలో దొరకదు. ఆలంకారికుల సాహిత్యదర్శన సూత్రాలను ఆయన కవిత్వానికి పట్టించి ప్రయోజనం లేదు.

ఒక రకంగా కవి రచనావిధానమే సాహిత్యలోకంలో అతనికొక ప్రత్యేకతను సంతరింపజేస్తుంది. ఒక్కొక్కకవి ఒక్కొరకంగా భావానుభూతిని పొంది తనదైన ఒక ప్రత్యేకరచనావిధానం ద్వారా

---

1. ప్రజాకవి వేమన - పుట 300 - డా॥ ఎన్. గోపి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రజలకు అభినివేశాన్ని కలిగిస్తాడు. అందుకే "భావానుగుణ్యం రూపం. శక్తినిబట్టి సాక్షాత్కారం" అంటాడు కాళోజీ.[2] కవి యొక్క రచనా విధానం ఆతని ప్రజ్ఞనుబట్టి, పుట్టి పెరిగిన సాహిత్య వాతావరణాన్నిబట్టి, సమకాలంలో చెలామణీలో ఉన్న రచనా విధానాన్నిబట్టి, శ్రోతనుబట్టి రూపుదిద్దుకుంటుంది.

కాళోజీ ప్రజా చైతన్యమే ఊపిరిగా ప్రజా ఉద్యమాలతో మమేక మౌతూ పెరిగినవాడు. గురువుగారైన గార్లపాటి రాఘవరెడ్డిగారి నుండి గురులఘువులను నేర్చుకున్నాడు. ఉర్దూ, మరాఠీ భాషా సాహిత్యాలను అధ్యయనం చేశాడు. కవి పండితుల సాహచర్యం లభించింది. ప్రజాగేయ బాణీలను ఆకళింపు చేసుకున్నాడు. సమకాలంలో ప్రసిద్ధిపొందిన వచన కవితారీతిని అలవర్చుకున్నాడు. నిసర్గమైన ఆర్ద్రభావం, భావావేశ గుణం ఆయనను కవితాపథంలో పయనింపజేశాయి. ఈ నేపథ్యంలో ప్రజల గొడవను ప్రజల భాషలో తన గొడవగా వినిపించిన కాళోజీ కవిత్వంలో తెలుగు నుడికారం ప్రాణధాతువుగా మాత్రాఛందస్సుల్లో రాయబడిన కవితలు, ప్రజాగేయ బాణీలలో వెలువడిన కవితలు, ఉర్దూ కవిత్వ రచనను అనుకరించిన కవితలు, వచన కవితలు ఉన్నాయి.

మాత్రాఛందస్సు:- మాత్రా సంఖ్య నియతంగా ఉండేవి మాత్రా ఛందస్సులు. మాత్రాఛందస్సులు కాలపరిమాణం మీద ఆధారపడినవి. వీటికి ప్రమాణం మాత్ర. "నిమేషోన్మేషాభ్యాం అన్యతరేణ తులితః కాలః మాత్రా" అని మాత్రకు ఛందశ్శాస్త్రంలో నిర్వచనం.[3]

చిటికెవేయడానికి పట్టేకాలం మాత్ర. కాలపరిమాణానికి మాత్రను ప్రమాణంగా తీసుకొంటారు. హ్రస్వాక్షరాలు ఏకమాత్రకాలు. దీర్ఘాక్ష

2. నా గొడవ మొదటి ముద్రణకు కాళోజీ రాసిన పీఠికాభాగం నుండి.
3. ఆధునికాంధ్ర గేయకవిత్వం - డా॥ జి. చెన్నకేశవరెడ్డి. పుట 9.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రాలు ద్విమాత్రికాలు. ప్లుతాక్షరాలు త్రిమాత్రికాలు. మూడు మాత్రల కాలంతో నడిచేదానిని త్ర్యస్రగతి యని, నాల్గు మాత్రల కాలంతో నడిచే దానిని చతురస్రగతి యని, ఐదు మాత్రల కాలంతో నడిచేదానిని ఖండగతి అని, ఏడు మాత్రల కాలంతో నడిచేదానిని మిశ్రగతి అని, తొమ్మిది మాత్రల కాలంతో నడిచేదానిని సంకీర్ణగతి అని అంటారు.

కాళోజీ కవిత్వంలో త్ర్యస్ర, చతురస్ర, ఖండ మిశ్రగతుల్లో నడిచే గేయాలున్నాయి.

చెమ్మగిల్లిన కన్నుల్లో కమ్మలెన్నో చదివిన "చెమ్మగలిగిన కన్నులలో..." అనే గేయం త్ర్యస్రగతిలో నడుస్తుంది.

"చెమ్మగిలిన కన్నులలో
కమ్మలెన్నొ చదివినాను
ఒలికి పారలేనిబాధ
పలుకు జారనీనిగాథ
చిలికి బయటపడెడిగుట్టు
బలిమినెటులొ దాచినట్టు"[4]
... ...

అలాగే 'స్వగతం' (నా. గొ. పరా. హేమం. 31) 'మారు రూపాలు' (నా. గొ. మొ. సం. 39) మొదలైన గేయాలు త్ర్యస్రగతిలో నడుస్తాయి.

కాలం చెల్లిన నాయకులు తెరమరుగై కొత్త నాయకులు అధికారం లోకి రావడం జరుగుతుందంటూ రాసిన 'శిశిర పరాభవం' కవిత చతురస్రగతిలో నడుస్తుంది.

4. నా గొడవ మొదటి సంపుటం - పుట 63.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"ఆయువు నిండిన దినాలు పండిన
ఆకులు మిగలక రాలును తప్పక
శ్రేయము నిండిన దినాలు పండిన
మోళ్ళకు పురుళ్ళ పోతలు తప్పక
పరాజయాల ఇరులను తరుమగ
... ..."[5]

ఆవిధంగానే 'అద్వైతం' (నా. గొ. పరా. శిశి. 38), 'ఒకేనాడు ఒకేబట్టు' (నా. గొ. పరా. శిశి. 40), 'అంకెలగారడి' (నా. గొ. పరా. హేమం. 22), మొదలైన గేయాలు చతురస్రగతిలో నడుస్తాయి.

ప్రపంచపు బాధను తన బాధగా భావించే కాళోజీ తత్వాన్ని తెలిపే గేయం 'ఎందుకో నా హృదిని ఇన్ని ఆవేదనలు' అనే గేయం ఖండగతిలో నడుస్తుంది.

"అవనిపై జరిగేటి అవకతవకలు జూచి
ఎందుకో నా హృదిని ఇన్ని ఆవేదనలు
పరుల కష్టము జూచి కరిగిపోవును గుండె
మాయ మోసము జూచి మండిపోవును ఒళ్ళు
పతిత మానవు జూచి చితికిపోవును మనసు
ఎందుకో నా హృదిని ఇన్ని ఆవేదనలు
... ..."[6]

ఈ రకంగా 'అల్పాత్ములు - మహాత్ములు' (నా. గొ. మొ. సం. 6), 'ఆంధ్రుడా' (నా. గొ. మొ. సం. 8), 'కర్షకా' (నా. గొ. మొ.

5. నా గొడవ పరాభవ శిశిరం - పుట 11.
6. నా గొడవ మొదటి సంపుటం - పుట. 11

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సం. 12), 'కాటేసి తీరాలె' (నా. గొ. మొ. సం. 33), "శాంతి! శాంతట!! శాంతి!!" (నా. గొ. పరా. గ్రీష్మం - 1), 'అధికార రాజకీయాలు' (నా. గొ. పరా. వర్ష - 14), 'తిమిరజ్యోతి' (నా. గొ. పరా. హేమం - 51), మొదలైన గేయాలు ఖండగతిలో నడుస్తాయి.

4 + 3 = 7 / 3 + 4 = 7 మాత్రల కాలపరిమాణంతో నడిచే గేయాలు మిశ్రగతిలో నడుస్తాయి. గురజాడ ముత్యాలసరం కూడా మిశ్రగతిలోనే నడుస్తుంది.

మాతృదేశాభిమానాన్ని రేకెత్తించే కాళోజీ 'మాతృదేశం' అనే గేయం మిశ్రగతిలో నడుస్తుంది.

"మాతృ దేశము మాట ముచ్చట
ముదము గూర్పదు మదికి ననియెడు
పరమ నీచుడు ధరణి నంతట
గలయ వెదికిన గాన నగునా?
... ..."[7]

అలాగే 'నగ్నసత్యాలు' (నా. గొ. మొ. సం - 41), 'శాస్త్ర దాస్యం' (నా. గొ. పరా. వసం - 33), మొదలైన గేయాలు మిశ్ర గతిలో నడుస్తాయి.

ఉర్దూ కవిత్వానుకరణలు :

కాళోజీ కవిత్వంలో ఉర్దూ కవిత్వ ప్రభావంతో రాసిన అంత్య ప్రాసలతో కూడిన గజళ్ళవంటి కవితలు, చివరగా కవినామ ముద్రతో ముగిసే కవితలు కూడా ఉన్నాయి.

7. నా గొడవ మొదటి సంపుటం పుట. 11

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"కుటిల మతులు దేబె మొగాలు
జగతిలో రెండే రెండు రకాలు
చతుర మతుల విలాసం కొరకు
దేబెల సర్వస్వం ముడి సరుకు
లోక మెపుడు చతురునిదే సొత్తు
లేదమాయకున కందుల పొత్తు
... ..."[8]

ఈ విధంగానే 'చాదస్తం' (నా. గొ. మొ. సం - 15), 'వ్యర్థం' (నా. గొ. మొ. సం - 19), 'నా ఇజం' (నా. గొ. మొ. సం - 23), 'అవసరాల వేట' (నా. గొ. మొ. సం - 24), 'ఓ గాంధి' (నా. గొ. పరా. వసం - 37), 'అంధపరదేశ అగాధమి' (నా. గొ. పరా. వసం - 55), 'ప్రజా గజేంద్రుని మొర' (నా. గొ. పరా. శర - 1), మొదలైన గేయాలు అత్యప్రాసాత్మకంగా ఉంటాయి.

'ఈ అలజడికొనాళ్ళు' మొదలైన గేయాల్లో అంత్య ప్రాసలతో పాటు చివరగా కవినామ ముద్ర కనిపిస్తుంది.

"బాపూజీ బ్రతికిన యప్పటి
సత్యాహింసల దుప్పటి
బొంకుల బొంతగ మారెను
ఘనతలు సొంతము దీరెను
దానికి పడ్డవి చిల్లులు
దాచలేదు మన కల్లలు
... ...

8. నా గొడవ మొదటి సంపుటం - పుట. 11

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కట్టాలిక క్రొత్త ఎర
దించాలిక క్రొత్తతెర
... ...
వినండి వినండి మ్రోత
మన నవనాయకుల కూత
దున్నేవాడిదె భూమి
అన్నవాడే పురోగామి
... ...
లేపిన వానిదె మూట
అంటే మాత్రముచేటా?
ఈ అలజడి కొన్నాళ్ళు
క్రొత్తదేవర తిరునాళ్ళు
మళ్ళీ అదే పాతకత
కాళోజీకేల వెత"[9]

'ఇంకెన్నాళ్ళు (నా. గొ. మొ. సం-13) 'చాలింక (నా. గొ. మొ. సం-26) తీర్పు' (నా. గొ. మొ. సం-30) 'నగ్నసత్యాలు' (నా. గొ. మొ. సం-41) మొదలైన గేయాలు కూడా చివరగా కవినామ ముద్రతో ముగిసేవే.

కాళోజీ కవితల్లో ఒకేపదం కవిత చివరివరకూ ఆ వృత్తమౌతూ నడిచే గేయాలుకొన్ని కనిపిస్తాయి. సాధారణంగా ఆ పదం కవితా శీర్షిక అవుతుంది. దీనిద్వారా పఠనంలో వేగం, భావావేశం పాఠకుల్లో కలుగుతాయి.

విచిత్రమైన మానవ వ్యవహారాలను చిత్రించిన 'లోకం' గేయం అలాంటిదే.

9. నా గొడవ మొదటి సంపుటం - పుటలు 55, 56 57.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"కలిమిలేమిచేత వెలయుగాదె లోకము
మంచి చెడ్డ జంటపేర్ల మాయలోకము
కలిమిగల్గువాని తప్పుగనక లోకము
వానికెపుడు బ్రహ్మరథము పట్టులోకము
పేదపైనలేని తప్పుబెట్టి లోకము
నెత్తిగొట్టి ఎచట నిల్వనీదు లోకము"
... ...[10]

'ప్రపంచము' (నా. గొ. మొ. సం-5), 'వ్యత్యాసాలు' (నా. గొ. మొ. సం-7), 'ఇంకెన్నాళ్ళు' (నా. గొ. మొ. సం - 13), 'చాలింక' (నా. గొ. మొ. సం - 26), 'ఏదైననేమి' (నా. గొ. మొ. సం - 43) మొదలైన గేయాలు ఇలాంటివే.

ప్రజాగేయ బాణీలు :

కవితావస్తువు జన సామాన్యానికి చేరువ కావడానికి ప్రజాగేయ బాణీలు బాగా ఉపకరిస్తాయి. కాళోజీ నిర్దేశించుకొన్న శ్రోతలు జన సామాన్యమే. అందువల్ల ఆయన కవిత్వంలో ప్రజాగేయ బాణీలను అనుకరించిన గేయాలున్నాయి.

చెక్క భజనపరుల భుక్తిమార్గాన్ని భక్తిమార్గ కీర్తనలో చక్కగా అధిక్షేపించాడు.

"ప్రజాసేవన పేరబ్రతకండీ తిన్నంగమీరు
ప్రజలసొత్తును మీదెయనుకొండీ
సులభమైన భక్తిమార్గము
సులువుగా పైకొచ్చు మార్గము ॥ప్రజా॥[11]
... ...

10. నా గొడవ మొదటి సంపుటం - పుట 3.
11. నా గొడవ పరాభవ గ్రీష్మం - పుట 9.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ గేయం "చెప్పలేదంటనక పొయ్యేరు; నరులార గురుని చేరి మ్రొక్కితె బ్రతకనేర్చేరు..." అనే వీరబ్రంహ్మంగారి కాలజ్ఞాన గేయం నడకను పోలివుంటుంది.

గాంధీగారి కిష్టమైన "రఘుపతిరాఘవ రాజారాం..." అనే భక్తి గేయాన్ని అనుకరించి వంచనపరులైన పాలకుల వ్యవహారాన్ని 'రఘుపతి రాఘవ రాజారాం..." అనే గేయంలో వ్యంగ్యంగా చిత్రీకరించాడు.

"రఘుపతి రాఘవ రాజారాం
రాం త్రోవకు రానేరాం
పతిత పావన సీతారాం
పతితుల మార్గాన్నె పోతాం ॥రఘు॥
... ..."[12]

నేతాజీ మరణవార్త విని కాళోజీ చక్కని స్మృతి గీతం రచించాడు.

"హానిసత్వపు కారుచీకటి
పారద్రోలగ నుదయ మొందిన
భారతా జాతీయ జీవిత భానుడా !
ఓ బోసు బాబు !
పట్టపగలే ప్రొద్దు గూకినదా ? ఆ
పాడుచావుకు కండ్లు గుట్టినవా ?
... ..."[13]

---

12. నా గొడవ పరాభవ గ్రీష్మం - పుట. 11
13. నా గొడవ మొదటి సంపుటం - పుట. 52

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కవిత్వానికి విలువను తెలియజేసే 'గీటురాయి' (నా. గొ. పరా. వర్షం - 19) రాయప్రోలును వ్యంగ్యంగా అధిక్షేపిస్తూ రాసిన 'కోకిలా' (నా. గొ. మొ. సం - 46) అనేవి కూడా చక్కని గేయాలు.

వచన కవితలు :

వచన కవితలో కూడా ఒకానొక లయ ఉంటుంది. "పాఠకుల్లో భావోద్వేగము కలిగించు అంతర్లయ దీని ప్రధాన లక్షణం."[14]

మాత్రా ఛందస్సులతో ప్రారంభమైన కాళోజీ కవిత్వం క్రమ క్రమంగా వచన కవిత్వ రచనా పథంలో పయనించింది. దానికి సమ కాలంలో ప్రాచుర్యం పొందిన వచన కవితా రచనా ధోరణి ప్రేరణ కాగా తిలక్ మొదలైన కవి మిత్రుల సాహచర్యం కూడా దోహదం చేసింది. వెరసి కాళోజి చక్కని చిక్కని వచన కవితలను రాస్తున్నాడు.

ఈనాటి సమాజంలో తలెత్తిన దగాకోరు హిరణ్యకశ్యపులను చీల్చి జన ప్రహ్లాదులను రక్షింప మరొకసారి నృసింహావతార మెత్తవలసి ఉన్నదని యాదగిరి లక్ష్మి నృసింహస్వామిని గూర్చి రాసిన 'యాదగిరి యాది' మేలైన వచన కవిత.

ప్రహ్లాదుని రక్షింపగ ప్రళయ భీకరాకారము
తాల్చివచ్చి దనుజేశుని చీల్చినట్టి 'ఆ సామివి' ఈనాడు
యాదగిరి లక్ష్మినరసింహస్వామి పేర
వెలయుచున్న నీవేనా ? ఆ సామివి ?
దేవస్థానం కమిటీ 'సత్త ఆమల్' అధికారి

14. ఆధునికాంధ్ర కవిత్వము సంప్రదాయములు-ప్రయోగములు పుట. 618 డా॥ సి. నారాయణరెడ్డి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చేత నన్ను పిలువనంపి 'నా గొడవ'ను వినగోరిన
యాదగిరి శ్రీ లక్ష్మి నరసింహస్వామి పేర
వెలయుచున్న నీవేనా ? ఆ సామివి?
... ...
నీ నివాసమైతేమీ శ్రీనివాస మైతేమీ
మా నివాసముగ మారిన
మరునిముసములో అయ్యది మట్టికి సైతము భారము
సుమతికన్న వేమన పద్యాలకన్న అక్షరాలు రాకమున్నె
పోతన్నవి ఒకటి రెండు పద్యాలే నాకబ్బెను
అవి కూడా నీ విషయమే !
కాళోజీ వంశజులకు కులదైవముగా వెలసిన
నరసింహుడ వీవేనా ? నీవేనా ? నీవేనా ?
ఆ సామివి నీవేనా ?
ఆనాడు ! వేయి యుగముల కడచిన
యపుడుగాని రాకూడని కోపమేదో నీ కొచ్చెను.
దుస్సహతేజుండగు దితిపుత్రుని చీల్చి చెండాడిననూ
నీ కోపం పోదయ్యెను ఆనాడు !
లక్ష్మి సైతం తడబడి నీ చెంతకు చేరవెరచె
అట్టి నీ కోపము దైత్య సుతుడు ప్రహ్లాదుడు చేరి మ్రొక్క
చప్పున చల్లారెను
మా కొంపలు ఆరెను
... ...
ఈనాటి దితి పుత్రులు అతిచతురులు
నీ నామ సంకీర్తన చేయుటకును వెనుకాడరు
నీ ఉనికిని సవాల్ చేసి తద్దినాన్ని కొనుక్కోరు
నీ లక్ష్మిని వశపరుచుక లోకమునే కొనివేతురు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రహ్లాదుడు భక్తితోడ పరవశుడై పాడుచుండ
ప్రక్కతాళమేస్తారు, నిన్ను నమ్మిస్తారు
నాకేమో మళ్ళీ మళ్లొక్కసారి
ప్రహ్లాదుని రక్షింపగ ప్రళయభీకరాకారము
తాల్చివచ్చి దనుజేశుని చీల్చినట్టి ఆ రూపము
చూడాలని బులుపున్నది.
... ...
ఇదిగోవిను! నీకు తలను అరువిచ్చిన
వనరాజము సంతానము ఇనుప కటకటాల వెనుక
నరవృక, నరజంబుకాల పసికూనల వినోదార్థ
సామగ్రిగ పడివున్నది.
పీన్గుపెంట, మురుగుళ్ళ మాంసఖండ అభక్ష్యాల
ఆరగింపు సేవించుతు.
ఇక మరికొన్ని ఆకలి సమ్మెటపోటుల
నలగి నలగి సర్కసులో కుక్కలట్లు
తోకముడుచుకొని వున్నవి.
... ...
నరవృక నరజంబుకాల జనకంటక బలగంబుల
బాధలకు తల్లడిల్లెడి జనమంతయు బండబారి
పడియుండిన నిన్నే ఆ దారవనుకొని నిన్నే ఆదరువనుకొని
చేరివచ్చి ముడుపుకట్టి 'కావుకావు' మనుచున్నది
బావురుమని నోరుతెరచి బోరున ఏడుస్తున్నది
గుండె పగిలిపోవునట్లు, బండకరిగిపోవునట్లు
కరుణ చిందిపారునట్లు కరుడు గట్టుకొనిపోయిన
నరసింహుడ! నీవేమో అరయకుండ ఉన్నావు
హాయిగ కూచున్నావు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈనాటి నీవైనముజూచి హేతువాతను బడి
గోరా సురమౌళులు నిను 'లేవులేవు' అనుచుండిరి
అందుకనే నాకెమో మళ్ళీ మళ్ళొక్కసారి
ఆనాటి నీరూపము ప్రళయ భీకరాకారము
చూడవలెను అనెడి బులుపు"15

ఇలాంటిదే 'సరస్వతీ భక్తుల్లారా' (నా. గొ. మొ. సం. - 41) 'ఆల్బర్ట్ ష్విట్జర్' (నా. గొ. పరా - వసం - 27) 'నేను బ్రతికే ఉంటాను' (నా. గొ. పరా - వర్షం - 1) 'తమ్ముడూ' (నా. గొ. పరా. వర్షం - 50) "ప్రజాగజేంద్రుని మొర' (నా. గొ. పరా. శర - 1) 'దేశపుగోడు' (నా. గొ. పరా. హేమం - 33) 'ఈప్స' (నా. గొ. పరా. శి - 9) మొదలైనవి చక్కని వచన కవితలు.

అధిక్షేపం - వ్యగ్యం - హాస్యం :

ఒక విషయంలోని లోపాలను ఎత్తి చూపుతూ దానిపట్ల విముఖత కలిగించడానికి ఉపయోగపడే రచనా రీతులు అధిక్షేపం - వ్యంగ్యం. వాటికి అనుషంగికంగా ఉపయోగపడేది హాస్యం. కేవల హాస్యమే రచనలో ఉన్నప్పుడు మానసికోల్లాసం కలిగించడం దాని ప్రయోజనం.

"వినోదం, తిరస్కారం, కోపం, ఏహ్యత మొదలైన భావాల ద్వారా విషయాన్ని న్యూనపరచి దాని లోపాలను ఎత్తిచూపుతూ జనంలో దానిపట్ల విముఖత కలిగించే సాహిత్యకళ అధిక్షేపం."16

---

15. నా గొడవ పరాభవ హేమంతం - పుటలు 45, 47, 48, 49, 50, 51.
16. "Satire is the art of diminishing a subject by making if rediculus and evoking toward it attitudes of amusement, contempt, Indignation or scorn." Glossary of literary terms - page - 16.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"శబ్దానికి వాచ్యార్థము పొసగిన పిమ్మట దానికి శోభాహేతువగు అర్థాంతరము స్ఫురింపజేసే శక్తికి వ్యంజనావృత్తియని పేరు. అది బోధించే అర్థాన్నే వ్యంగ్యమంటారు."[17]

సాధారణంగా సహజత్వానికి భిన్నమైన భౌతిక చర్యల ద్వారా సంక్లిష్టమైన మనస్సు కదలి నవ్వు అనే ప్రతిచర్య పుడుతుంది. గిల్లితే స్పందనం కలిగి మానవుడు చలించడం మొదలైన ప్రతిచర్యలు ఇలాంటివే. సాహిత్యంలో భౌతిక చర్యలతో నిమిత్తం లేకుండానే బుద్ధికి కొంత సమాచారాన్ని అందించడం ద్వారా మనస్సుకు కొన్ని భావ చిత్రాలు రూపు కట్టించడం ద్వారా స్పందనలు కలిగి హాసం, రోషం, దుఃఖం మొదలైన ప్రతి చర్యలు కలుగుతాయి. విపరీత శబ్ద ప్రయోగం ద్వారా విపరీత అర్థస్ఫురణ ద్వారా విపరీతభావ జనితాల ద్వారా సాహిత్యంలో హాస్యం సృష్టింపబడుతుంది. తద్వారా పాఠకునకు శ్రోతకు మానసిక సంక్లిష్టత సడలి వికాసం కలుగుతుంది. వైరుధ్య, అస్వాభావిక, ఆకస్మిక భావాలు హాస్యరసోత్పత్తికి కారణమౌతాయని ఆలంకారికుల అభిప్రాయం. హాస్యాన్ని సృష్టించే రచయితకు విలక్షణమైన దర్శనం, వక్రదృష్టి, ఇతర రచయితల కంటే భిన్నంగా మరో కోణం నుంచి చూడగలిగే నిశితమైన నేర్పరితనం కావాలి.

నిరసన దృక్పథం కలిగిన కాళోజీ కవిత్వం సహజంగానే అధిక్షేపాన్ని, వ్యంగ్యాన్ని, హాస్యాన్ని ఆశ్రయించింది. ఆయన కవిత్వంలో అధిక్షేపం-వ్యంగ్యం-హాస్యం ముప్పేటగా కలిసి సమాజంలోని విపరీత పరిస్థితుల్ని పాఠకుల కళ్ళముందు, బుద్ధిముందు, హృదయం ముందు నిలిపి ఆలోచింప జేశాయి.

---

17. సాహిత్య సోపానాలు - పుట 117.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కాళోజీ కవిత్వం చాలామట్టుకు హాస్యభరిత అధిక్షేపం, హాస్య పూరిత వ్యంగ్యాత్మకమే అని ముందే పేర్కొనబడింది. గ్రంథ పరిమాణం దృష్ట్యా అనేక నిదర్శనాలను పేర్కొనక ఒకటి రెండింటిని మాత్రం చూపడం జరుగుతుంది.

తెలుగు వాళ్ళకున్న అరవై సంవత్సరాలల్లో 'ఖర' నామ సంవత్సరం కూడా ఒకటి. 'ఖర' అనగానే కాళోజీ దృష్టికి గాడిద గోచరించింది. నరుని కాలమానంలో గాడిద పేరుతో గూడ ఒక సంవత్సరముంటుంది గదా! ఇట్లా హాస్యం భాసింపజేస్తూనే పీడితులు గాడిదలవలె చాకిరి చేస్తున్నా విముక్తిలేదని వ్యంగ్యంగా సూచించాడు 'ఖర' అనే కవితలో.

"నరుని కాలమానంలో ఖర సంవత్సరమొకటా ?
గాడిద పేర గూడా ఏడాదొకటుండాల్నా ?
బ్రతుకుల సామ్యం జూపే బావత్తైతె కాదుకదా !
చాకలి మారుబెగానీ చాకిరైతే తప్పదనా !
ముస్తాబుల తీరుమార మూట బరువు తగ్గదనా !
ఓపిక తగ్గియు మనిషి ఓంద్ర ఏల పెట్టడనా !
ఖ్యాతి కొరకా మేత కొరకా చేతగాని చేతజేసి
చేబైనను రోతైనను మూటయేల దింపడనా ?
అరవదేండ్ల కొకసారి ఆదర బాదర పడుతూ
తన మాదిరి దీనులపై దయచూపగ రాదుగదా !
... ...[18]

గణనాయకుని పురాణ గాథను నేటి గణ నాయకునకు (రాజకీయ నాయకునకు) సమన్వయింపజేస్తూ నాయకుల లంచగొండితనాన్ని హాస్యంతో అధిక్షేపించాడు.

18. నా గొడవ మొదటి సంపుటం - పుట 53

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"... ... ...
నీ బొజ్జను నింపనిదే
బాబూ మా పని సాగదు
మొదలు నిన్ను మెప్పింపక
మొదలు కాదేపనియును
నీ అడ్డము రాకుండగ
నీతి నేర్పు చాలు మాకు
... ...[19]

గాంధీ సిద్ధాంతాలను దారుణంగా సిలువవేసిన పాలకుల వ్యవహారాన్ని చిత్రిస్తూ రాసిన 'ఓగాంధి' కవితలో హాస్యం-వ్యంగ్యం - అధిక్షేపం త్రివేణీ సంగమంలా చోటు చేసుకున్నాయి.

"ఇంకేమి కావాలె ?
ఇంకేమి కావాలె ?
బ్రతికినన్నాళ్ళు నిను
బాపు అని పిలిచితిమి
చచ్చిపోయిన నిన్ను
జాతిపిత జేసితిమి ॥ఇంకేమి॥

పెక్కు భంగుల నిన్ను
చెక్కి నిలవేసితిమి
వేడ్కతో ఇంటింట
వేలాడ దీసితిమి ॥ఇంకేమి॥

19. నా గొడవ పరాభవ వసంతం పుట - 5

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నీ పేరుతో టోపి
నిత్యమైపోయినది
నీ సూత్ర భాష్యమే
నిలువెల్ల దాచినది ॥ఇం కేమి॥

... ...
నీ నీడగా మెలిగి
నిండార వెలిగితిమి
కాళోజి మాటలకు
కడుపుబ్బ నవ్వితిమి"[20] ॥ఇం కేమి॥

ఈ రకంగా కాళోజీ కవిత్వంలో అధిక్షేపం-వ్యంగ్యం-హాస్యం రాజకీయ, సాంఘిక, ఆర్థిక, మానవీయవ్యతిరేక విషయాలలోని లోపాలను ప్రకటితమౌతూ తన అసహనాన్ని ప్రకటించే చురకలుగా కన్పడతాయి.

నుడికార ప్రయోగం :

నుడికార ప్రయోగాలు ఏ భాషా కవిత్వాభివ్యక్తికైనా విశిష్టతను చేకూరుస్తాయి. మానవ జీవితంలోని అనుభవసారాంశాలను స్పష్టంగా, సంక్షిప్తంగా, సూటిగా అందించే ప్రయత్నంలో నుడికారాలు రూపు దిద్దుకొన్నాయి. జాతీయాలు, సామెతలు కూడా ఈ రకంగా రూపుదిద్దు కొన్నవే. ఇవి జన వ్యవహారంలో నిత్యం ఆవృత్తమౌతున్నా సమర్థ వంతుడైన కవి వాటిప్రయోగం ద్వారా విలక్షణమైన అర్థస్ఫూర్తిని సాధిస్తాడు. ఈ విషయాన్ని దృష్టిలో వుంచుకునే కాబోలు పిల్లలమర్రి పినవీరభద్రుడు "చెప్పనేర్చిన కవియు ప్రసిద్ధుడేని తెనుగు నుడికార మున మించుగనియె నేని కుందనము కమ్మవలచిన చందమగును"[21] అంటాడు.

20. నా గొడవ పరాభవ వసంతం - పుటలు 38, 39
21. జైమినీభారతం - ప్రథమాశ్వాసం - పుట 18

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రజా గొడవను వినిపించిన కాళోజీ కవిత్వం నుడికారమే ప్రాణ ధాతువుగా ప్రజల పలుకుబళ్ళను అనేకం పుణికి పుచ్చుకొన్నది. అవి కాళోజీ కవితకు సహజ సుందరతను, విశిష్టతను చేకూర్చాయి.

నిజాం నిరంకుశపాలనలో సాగే దోపిడీ, దౌర్జన్యాలకు అంతం లేదా అంటూ ఎలుగెత్తి పాడిన 'ఇంకెన్నాళ్ళు' గేయంలో కాళోజీ రక రకాల నుడికారాలను వాడి విషయంలోని తీవ్రతను తెలియపరుస్తూ పాఠకులకు ఆవేశాన్ని కలిగిస్తాడు.

"నవయుగంబున నాజీవృత్తుల
నగ్ననృత్య మింకెన్నాళ్ళు?
... ...
దమననీతితో దౌర్జన్యాలకు
దాగిలిమూతలు ఎన్నాళ్ళు?
కంచెమె చేనును మేయుచుండగా
కాంచకుండుటింకెన్నాళ్ళు?
పగటివేసములు ఎన్ని వేసినా
పాపము**దాగే**దెన్నాళ్ళు?
పాపపుకుండ బ్రద్దలుకాక
భద్రంగుండేదెన్నాళ్ళు?
... ...[22]

రజాకర్ల దురాగతాలకు ప్రతీకారం తీర్చుకోవాలంటూ రాసిన 'కాటేసితీరాలె' గేయంలో కసితీర్చుకోవడానికి అత్యున్నత అభివ్యక్తి రూపాలైన **'కండకండగ కోసి కాకులకు వెయ్యాలి'**, **'కాటేసితీరాలె'** మొదలైన నుడికారాలను వాడి కసితీర్చుకోవడానికి ఆవేశాన్ని నూరి పోస్తాడు.

---

22. నా గొడవ మొదటి సంపుటం - పుట 13

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"మన కొంపలార్చిన మన స్త్రీల చెరచిన
మన పిల్లలను చంపి మనల బంధించిన
మానవాధములను మండలాధీశులను
మరిచిపోకుండగ గురుతుంచుకోవాలె
కసియారిపోకుండ బుసకొట్టుచుండాలె
కాలంబు రాగానె కాటేసితీరాలె
... ...
తిట్టినా నాల్కలను చేపట్టి కొయ్యాలె
కొంగు లాగినవ్రేళ్ళ కొలిమిలో పెట్టాలె
కన్నుగీటిన కళ్ళ కారాలు చల్లాలె
తన్నినాకాళ్ళను 'డాకలిగ' వాడాలె
కండకండగ గోసి కాకులకు వెయ్యాలె
కాలంబు రాగానె కాటేసితీరాలె"[23]

నుడికారాలను వాడిన కవితలనన్నింటిని వివరించి పేర్కొనడం గ్రంథ పరిమాణం దృష్ట్యా సాధ్యంకాదు కనుక కాళోజీ ఉపయోగించిన నుడికారాలను మాత్రం కొన్నింటిని చూపుతాను.

1. బాంచెనయ్యా యనుచు ప్రణమిల్లు ప్రాణాలు
ఇప్పుడిప్పుడె తెప్పరిల్లుతున్నాయి (నా.గొ.మొ.సం-28)
2. పాపినా నావంత పాపిష్టికండ్లా (నా.గొ.మొ.సం-76)
3. చేతకు యేన్గుకు చీమయేన్గు తేడా యని
వటసావిత్రీవ్రతము వారకాంత చేస్తుందని (నా.గొ.మొ.సం-79)
4. ఎక్కడైతేనేమి నేను
కుక్కచావే చచ్చినాను (నా.గొ.వరా.వసం-42)

23. నా గొడవ మొదటి సంపుటం - పుట 33

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

5. ఎవనిమట్టుకు వానికే హాయి
సాహిత్యమని కుండెక్కిందిపొయ్యి (నా. గొ. పరా. వసం - 57)

6. అంబట్లో తెడ్డె వుందాం
* అ - ర దేశాలను పడదాం (నా. గొ. పరా. గ్రీష్మం - 13)

7. కులతప్పును మాపుటకు
కుండెడు కల్లైన చాలు (నా. గొ. పరా - వర్షం - 31)

8. స్వర్గానికి ఉట్టికట్టి
లొటకలేస్తు చస్తుంటిని (నా. గొ. పరా - వర్షం - 43)

9. పుర్రెపుర్రెకొకబుద్ధి
నాల్కనుబట్టి రుచియు మారు (నా. గొ. పరా. వర్షం - 47)

10. ఆకాశముచూచి కాయలుకాచెను కన్నులు (నా. గొ. పరా. వర్ష-60)

11. చదివేస్తే ఉన్నమతి పోయినట్లు
స్వాతంత్ర్యం పేర సొంతానికి కట్లు (నా. గొ. పరా. శర - 2)

12. గురువు కోడితిని
శిష్యులను ముట్టరాదు అనుట (నా. గొ. పరా. శర - 9)

13. నేను వలచినది రంభ
నేను మునిగినది గంగ (నా. గొ. పరా. శర - 18)

14. 'పాడుదీవ మారిపోను' అను సామెతలు
వినబడుతున్నాయి (నా. గొ. పరా. శర - 22)

15. వాటం కొద్దీ వైష్ణవమన్న సంప్రదాయంగా
ఏ యెండ కాగొడుగు అన్న రాజనీతి తోడ
(నా. గొ. పరా. శర - 51)

---

* అ - ర దేశాలు = అమెరికా, రష్యాదేశాలు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

16. అధికారుల సొత్తు మింగి
సత్తు పిత్తలై వెలయగ (నా. గొ. పరా. ౪౭ - 61)

17. దాని దవడలు దగ్గరబడితె
హాయి అనుకుంటాంది గొర్రె (నా. గొ. పరా. ౪౪ - 3)

18. ఇల్లలుకనె పండుగ కాదు
విందు ముచ్చట్లు కూడా తీరాలె (నా. గొ. పరా. ౪౪ - 24)

19. నమ్మి నానబోస్తే
పుచ్చి బుర్రైపోయింది పార్టీ (నా. గొ. పరా. ౪౪ - 26)

20. చెక్క భజనకు చుక్కలు
సంగీతానికి చింతకాయలు రాలవు
(నా. గొ. 1975-77 - పుట 45)

సరికొత్త పదబంధాలు :

శబ్ద సామ్యాన్ని బట్టి కొత్తపదాలను సృష్టించడం ద్వారా సంస్కృత పదాలకు తెలుగు రూపాలను నిష్పన్నం చేయడం ద్వారా తెలుగు పదాలకు సంస్కృత రూపాలను కల్పించడం ద్వారా అన్యదేశ్య పదాలకు తెలుగు రూపాలను కల్పించడం ద్వారా కవులు భాషలో సరికొత్త ప్రయోగాలు చేస్తుంటారు. వర్ణ్య వస్తువును బట్టి కూడా ఇటు వంటి ప్రయోగాలు పుడుతుంటాయి. భాషకుగల సృజనాత్మక శక్తికిదొక దృష్టాంతం. వీటి ద్వారా రచనకు ఒక రకమైన విలక్షణత ఏర్పడుతుంది. కాలక్రమంలో వాటిలో కొన్ని ప్రచారానికి వచ్చి వ్యవహారంలో స్థిరపడి పోతాయి.

స్పష్టమైన దృక్కోణం కలిగిన కాళోజీకి కొత్త పదబంధాల కూర్పు సహజంగా ఒనగూడుతుంది. దానితో ఆయన కవిత్వానికి ఒక రకమైన చమత్కార గుణం అబ్బింది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1. పార్టీ వ్రతము (పాతివ్రత్యము అనే పదబంధాన్ని బట్టి)
"'విప్పు' చేయు చప్పుళ్ళకు/వీపు చెదర గుండె బెదర
పార్టీవ్రత్యము/పాలించుటయే ధర్మము"
(నా. గొ. పరా. గ్రీష్మం - 17)

2. ఓటు గీత (భగవద్గీత అనే పదబంధాన్ని బట్టి)

3. ప్రజాకీయాలు (రాజకీయాలు అనే పదాన్ని అనుసరించి)
"ప్రజాకీయా లీనాటికి/ప్రయోగదశకు రాలేదు
రాజకీయాలే కొరివి దయ్యాలై/కులుకుతున్నాయి"
(నా. గొ. పరా. హేమం-56)

4. మహంధాలు (దివాంధాలు అనే పదాన్ని బట్టి)
"మహాంధతలో మహంధాలకు మహానందము"
(నా. గొ. పరా. హేమం - 15)

5. స్వాహాకార సంఘం (సహకార సంఘాన్ని అధిక్షేపించే అర్థంలో)
"స్వాహాకార సంఘాలకు సబ్సిడీల సంభావన"
(నా. గొ. పరా. శర - 56)

మరికొన్ని పదబంధాలు :

6. ఓటు నాటుట (మొక్కలు నాటుట అనే పదబంధాన్ని బట్టి)
7. హేతువాత (హేతువాద ప్రభావాన్ని తెలియజేయడానికి)
8. కాపు పొలం మేపుతుంటె (పొలం కాపు మేపుతుంటే అనే దానికి వ్యతిరేకార్థంలో)
9. నోటి తెరలు (పెదవులు అనే అర్థంలో)
10. పూర్వతప్తులు (పశ్చాత్తప్తులు అనే పద్యాన్ని బట్టి)
11. అయోజిత సంజమని; గానాలపలక (Radio) అనే ఆంగ్ల పదానికి తెలుగు రూపం కల్పించడంలో)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

12. పురుడుపోయు స్థావరాలు (Meternity Hospitals) అనే పదబంధానికి తెలుగు రూపం)
13. పుట్టిన గిట్టిన దినాలు (జయంతులు, వర్ధంతులు అనే సంస్కృత పదాలకు తెలుగు రూపాలు)
14. అంధ పరదేశ అగాధమి (ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమి అనే దానికి తెలుగు రూపం)
15. ఆకాశవీధి ఉన్మాదస్వామి (చదలవాడ పిచ్చయ్యశాస్త్రి పేరుకు సంస్కృతీకరణ)
16. దయ్యాలగూడెం రాముని తమ్ముడు (దేవులపల్లి రామానుజరావు పేరుకు తెలుగురూపం)
17. పాములపేట (నాగపూర్ పట్టణాన్ని తెలుగు చేయడం)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనుబంధాలు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనుబంధాలు

కాళోజీ రచనలు

I కవితలు

1.	నా గొడవ-పార్ధివవ్యయం- 1946	కాళోజీ నారాయణరావు నక్కలగుట్ట-వరంగల్లు- 1
2.	నాగొడవ-మొదటిసంపుటం-1953	దేశోద్ధారక - గ్రంథమాల ఇమాంబావివీధి సికింద్రాబాద్-3
3.	నా గొడవ - తుది విజయమనది నిజం - 1963	కాళోజీ నారాయణరావు హన్మకొండ - వరంగల్లు
4.	నా గొడవ - పరాభవ వసంతం- మార్చి 1966	మిత్రమండలి నక్కలగుట్ట హన్మకొండ - వరంగల్లు
5.	నా గొడవ - పరాభవ గ్రీష్మం- మే 1966-	,,
6.	నా గొడవ - పరాభవవర్షం - జులై 1966	,,
7.	నా గొడవ - పరాభవ శరత్తు- అక్టోబర్-1966	,,
8.	నా గొడవ - పరాభవ హేమంతం- డిసెంబర్ 1966-	కాళోజీ నారాయణరావు నక్కలగుట్ట-వరంగల్లు -1
9.	నా గొడవ - పరాభవ శిశిరం - ఫిబ్రవరి 1967 -	,,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

10.	నా గొడవ - (యువభారతి సంకలనం) 1974	యువభారతి, 5 కింగ్స్వే, సికింద్రాబాద్
11.	నా గొడవ 1975-77 1977 -	ఏలూరు సంక్రాంతిమిత్రులు ఏలూరు-
12.	తెలంగాణోద్యమకవితలు- 1968, 69, 70 సం॥రాలల్లో	'జనధర్మ' పత్రిక ఆధారంగా సేకరింప బడినవి.

II కథానికలు

1.	విభూతి (లేక) ఫేస్‌పౌడర్ - 1940	అణాకథలు అణా గ్రంథ మాల 3691 తూర్పుబజార్ హైదరాబాద్ దక్కన్
2.	మనమేనయం - 1940	,,
3.	లంకా పునరుద్ధరణం - 1950 -	పరిసరాలు (కథలసంపుటి) సం॥ వట్టికోట ఆళ్వారు స్వామి దేశోద్ధారక గ్రంథ మాల 3-5-1027 నారాయణగూడ- హైదరాబాద్

III వ్యాసాలు

1. మహారాష్ట్రలో జానపద సాహిత్యం - స్రవంతి 1955
2. భారతీయ సాహిత్యాలు - మరాఠీ - స్రవంతి 1955
3. సమాజపూర్వరంగాలలోకి కవిప్రవేశం - జనధర్మ 12వ సంపుటం
4. జీవితం - సాహిత్యం - రచన - 1970 యువభారతి వ్యాస సంకలనం.
5. మాడపాటి తాతయ్య - మాడపాటిశతజయంతి సంచిక - 1985
6 ఎందుకో - కాకతీయ సారస్వత సంచలనం -

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

IV కరపత్రాలు

1. ఆగస్టుపదిహేను మహాశవం అంత్యక్రియలు - 1959 స్వాతంత్ర్య సరోవరంలో సూతకస్నానం త్రయోదశ సాతంత్ర్య దినోత్సవం
2. రాష్ట్రపతీ ఏమంటవ్ - 1971
3. ఏమంటవ్ మ్రరిచెన్నా ? - 1978
4. టెర్రరిస్టు చట్టానికి వ్యతిరేకంగా... 17-7-1985

V పీఠికలు :

1. పొట్లపల్లి రామారావు 'ఆత్మవేదన' (గేయ సంపుటి)కు 'ఆత్మవేదన గురించి నా గొడవ' అనే శీర్షికతో వ్రాసిన పీఠిక 16-5-1957
2. చిట్టిమల్లె శంకరయ్య (రుద్రశ్రీ) 'ముత్యాల సరాలు మహాకవి గురజాడ' అనే విమర్శ నా గ్రంథానికి 'అభిప్రాయము' అనే పేరుతో వ్రాసిన పీఠిక 20-10-1962
3. వట్టికోట ఆళ్వారుస్వామి 'గంగు' నవలకు 'ఆళ్వార్' అనే శీర్షికతో వ్రాసిన పీఠిక 1965
4. కల్వాల మనోహర రావు 'క్షణం పూసిన పూవు' అనే కథకు 'ఘుమ ఘుమ' అనే పేరుతో వ్రాసిన పీఠిక 1966
5. టి. బాలరాజు 'వెలుగు రేఖలు' (కవితా సంపుటి) కావ్యానికి 'స్వాగతం' అన్న పేరుతో వ్రాసిన పీఠిక 5-1-1975

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

6. జవహర్ లాల్ నెహ్రూ విశ్వ విద్యాలయం విద్యార్థులు 'జలపాతం' పేరుతో వెలువరించిన కవితా సంకలనానికి సంపాదకుడుగా వ్యవహరించి "జలపాతంతో పాటు...' అనే పేరుతో వ్రాసిన సంపాదకీయ పీఠిక — 20-5-1978
7. బోయ జంగయ్యగారి 'వెలుతురు' (కవితా సంపుటికి) 'కొక్కొరకో' అనే పేరుతో వ్రాసిన పీఠిక — 12-1-1984

VI అనువాదాలు :

A కవితలు :

1.	అశ్రువులు	సానె గురూజీ మరాఠీ కవితలకు అనువాదం (నా గొడవ పరాభవం వసంతం - పుట 39)	1966
2.	కలం-కత్తి	హరీంద్రనాథ్ ఛటోపాధ్యాయ ఇంగ్లీషు కవితకు అనువాదం (నా గొడవ పరాభవ హేమంతం - పుట 8)	1966
3.	పురిటి పాప	బెంగాలీ కవితకు అనువాదం (నా గొడవ పరాభవ వర్షం-పుట 23)	1966
4.	జీవనగీత	ఖలీల్ జిబ్రాన్ 'ది ప్రాఫెట్'కు అనువాదం (యువభారతి; 5-కింగ్స్‌వే, సికింద్రాబాద్)	1968

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

5. ఆవారా కుక్కలు ఫైజ్ అహమ్మద్ ఫైజ్ ఉర్దూ కవితకు అనువాదం 1977
(నా గొడవ 1975-77 పుట 11)

6. నెత్తురు వరద ఫైజ్ అహ్మద్ ఫైజ్ ఉర్దూ కవితకు అనువాదం 1977
(నా గొడవ 1975-77 పుట 44)

7. తెరచాటు బాగోతం రఘునందన్ సహాయ్ ఉర్దూ కవితకు అనువాదం 1977
(నా గొడవ 1975-77 పుట 19)

8. సంభాషణ రోమారోలా వ్రాసిన జీన్ క్రిస్టోఫ్ ఇంగ్లీషు నవలలో 'గ్రాండుడ్యూక్' 'క్రిస్టోఫ్' పాత్రలమధ్య జరిగిన సంభాషణను అనుసరించి.
(నా గొడవ 1975-77 పుట 102)

B. కథానికలు

1. అపోహ - ఇంగ్లీషు కథానికకు అనువాదం - శోభ 1947
2. జాజితీగ-ఆచార్య గోరె మహారాష్ట్ర కథానికకు అనువాదం - శోభ 1947

C. యాత్రా చరిత్ర :

1. నా భారతదేశయాత్ర - బ్రెయిల్స్‌ఫర్డ్ 'రెబెల్ ఇండియా'కు అనువాదం 1941
దేశోద్ధారక గ్రంథములు సికింద్రాబాద్.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

VII అముద్రితాలు

1. ఎన్నో స్వీయ తెలుగు, ఉర్దూ కవితలు
2. భారతీయ సంస్కృతి (మహారాష్ట్ర రచయిత సానెగురూజీ 'భారతీయ సంస్కృతికి' అనువాదం)
3. అంజలి (ఏ. సి. ఫడ్కేగారి 'అంజలి' నవలకు అనువాదం)
4. సౌండ్ అండ్ ఫోమ్ (ఖలీల్ జిబ్రాన్ కవితకు అనువాదం)
5. కవిపలుకు (ఖలీల్‌జిబ్రాన్ పోయెటిక్ వాయిస్'కు అనువాదం)
6. థాట్స్ఆఫ్ మార్కస్ అరేలియస్ (ఇంగ్లీషు రచనకు అనువాదం)
7. వినోబాబాకే విచార్ (హిందీ రచనలకు అనువాదం)

గమనిక :- పైన పేర్కొన్న అముద్రిత రచనల్లో ఖలీల్ జిబ్రాన్ రచనల అనువాదాలుతప్ప మిగిలినవన్నీ కాళోజీ మూడోసారి 1948 లో వరంగల్లుజైల్లో నిర్బంధింపబడ్డప్పుడు వ్రాసినవే. అవి ఇప్పుడు దాదాపు అలభ్యాలు. 'అంజలి' నవల మొదటిభాగం మాత్రం దొరికింది.

కాళోజీ రచనలపై వచ్చిన వ్యాసాలు-సంచికలు

1. తెలంగాణ కవి మిత్రులు - బి. రామరాజు - కృష్ణాపత్రిక 1954
2. నా గొడవ - సమీక్ష - భారతి 1954
3. నా గొడవ - సమీక్ష - శ్రీవాత్సవ - కిన్నెర 1954
4. నా గొడవ - కాళోజీ - సుప్రసన్న స్రవంతి 1956
5. ఆణిముత్యాలు - వేమూరి రాధాకృష్ణమూర్తి - 1963
6. నేటి వీరోచిత కవిత - అచంట జానకిరాం ఆంధ్రజ్యోతి - 1963
7. నా గొడవ - సమీక్ష - 1966
8. పరాభవ వసంతం - క్రొత్త రచన కాళోజీ కవితాస్వరూపం మాదిరాజు రంగారావు - ఆంధ్రప్రభ - 3-4-1966

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

9. కాళోజీగీత - రాచమల్లు రామచంద్రారెడ్డి - సంవేదన 1968
10. జీవనగీత - డా॥ సుప్రసన్నాచార్యులు - జనధర్మ 1968
11. Kalogi Narayana Rao - An Introduction-విశ్వజ్యోతి 1974
12. కాళోజీ కవితలోని మచ్చుతునకలు - మిరియాల రామకృష్ణ - ఆంధ్రజ్యోతి - 28-11-1974
13. జీవనగీత - కాళోజీ నారాయణరావు - టి. రంగస్వామి-జనధర్మ 1980
14. ప్రజాకవి కాళోజీ - డా॥ వాసాప్రభావతి - ఆంధ్రప్రభ 11-3-1984
15. అప్పుడు-ఇప్పుడు - జి. కృష్ణ-ఆంధ్రప్రభ - 31-11-1984
16. పాలకుల చరిత్రమీద పాలితుల - రత్నమాల - ఉదయం 6-1-1985 ధిక్కార సంతకం కాళోజీ.
17. ఆధునికతెలుగుసాహిత్యంలో తొలిప్రజాకవి - యం. సుగంబాబు - మయూరి 5-7-1985.
18. కాళోజీ నా గొడవ 1975 - 77 - టి. ఎల్. కాంతారావు - ఆంధ్రప్రభ-5-6-1988. 'కలాలు-సంకలనాలు' అన్న శీర్షికతో సమీక్ష.

షష్ఠిపూర్తి అభినందన సంచికలు :

19.	కాళోజీ నారాయణరావు షష్ఠిపూర్తి అభినందన సంచిక (హైదరాబాద్)	27-11-1974 సం॥ ఎం. ఎల్. నరసింహారావు కార్యదర్శి, శ్రీకృష్ణదేవరాయాంధ్రభాషానిలయం, సుల్తాన్‌బజార్ - హైదరాబాద్.
20.	కాళోజీ షష్ట్యబ్ది పూర్తి అభినందన సంచిక (వరంగల్లు)	9-9-1974 సం॥ ఎం. ఎస్. ఆచార్య 'జనధర్మ' వారపత్రిక అనుబంధం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కాళోజీని గూర్చి పాములపర్తి సదాశివరావుగారితో ముఖాముఖి

తేది. 11-11-1985 వరంగల్లు.

1. కాళోజీ కవిత్వం పై మీ అభిప్రాయమేమిటి?

జు॥ కాళోజీ ప్రజా ప్రయోజనాలను దృష్టియందుంచుకొని కవిత్వం రాస్తాడు. ప్రాథమికంగా ప్రజాస్వామ్యాన్ని సమర్థిస్తాడు. "He stands for democratic human rights" అధికార దుర్వినియోగాన్ని ఖండిస్తాడు. "Voilence leads to counter Voilence" అన్న థోరియో, గాంధీ ఆలోచనావిధానాలను ఆకళింపు జేసుకొన్న కాళోజీ హింసవల్ల ప్రతిహింస పుడుతుందని నమ్ముతాడు. అందువల్లనే హింసను వ్యతిరేకిస్తాడు.

2. కాళోజీ రచనా విధానంపై మీ అభిప్రాయం చెప్పండి?

జు॥ వస్తువు సంక్షిప్తంగా ఉండి భావాభివ్యక్తిని కలిగి ఉంటుంది. ఆవేశపూరితమైన వేదనతో కూడి ఉంటుంది.

3. కాళోజీపై ఉన్న ఉద్యమాల ప్రభావమేమిటి?

జు॥ కాళోజీపై ఆర్య సమాజ ప్రభావం బాగా ఉండి. దాంతో ఆయన హేతువాద దృక్పథంతో మతాన్ని అనుశీలనం చెయ్యడం నేర్చుకొన్నాడు. ఫలితంగా సనాతన ధర్మాలకు వ్యతిరేకత తెల్పాడు. గాంధీగారి సత్యాగ్రహ విధానాన్ని (Civil disobedience) బాగా ఆకళింపు చేసుకున్నాడు. దాంతో ఆయన అన్యాయమైన చట్టాలుంటే వాటిని నిరసించడం, ప్రభుత్వం ప్రవేశపెట్టే నిషేధ చట్టాలను వ్యతిరేకించడం పౌరహక్కులకు భంగం కలిగించే శాసనాలను ప్రతిఘటించడం చేశాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

4. కాళోజీపై మీ అభిప్రాయమేమిటి ?

జ॥ కాళోజీ మంచి వక్త. సంభాషణా చాతుర్యం కలవాడు. భరించ లేని వేదనకు గురైతే కన్నీళ్ళు కారుస్తాడు. స్నేహశీలి. నిర్మల హృదయుడు. ముక్కు సూటిగా మాట్లాడే తత్వం గలవాడు. అంతర్జాతీయ న్యాయ సూత్రాల అవగాహన కల్గినవాడు. అయితే కాళోజీ ఒక సంస్థ ద్వారా గానీ, ఒక సిద్ధాంత విధానంద్వారా గానీ తన అభిప్రాయాలను ఇతరులకు జెప్పి జనాన్ని సమీకరించి తన ఆలోచనా విధానాలకు అనుగుణంగా పోరాడినట్లయితే జన సామాన్య చైతన్యానికి బాగా ఉపకరించే వాడు. అట్లాగాక ఆయనఒక్కడే ఆయనకు తోచిన రీతిలో ప్రతిస్పందించి ప్రతిఘటించడం ద్వారా ఆయన ప్రభావం జనసామాన్య చైతన్యానికి అంతగా ఉపకరించలేక పోయింది. అయినా ప్రత్యేకమైన వ్యక్తిత్వంతో ధైర్యంగా పోరాటం సలిపే తత్వం కాళోజీది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కాళోజీ వంశవృక్షం

- నరహరిపంత్ : శంకర్‌పంత్ [మహారాష్ట్రంనుండి నిజాం సంస్థానానికి 'చౌథ్' వసూలు చేయడానికి వచ్చినవారు]
  - గుండోపంత్
    - కాళోజీ కిషన్‌రావు
      - కాళోజీ రంగారావు
        - కాళోజీ రామేశ్వరరావు
        - కాళోజీ నారాయణరావు
          - కాళోజీ రవికుమార్
            - కాళోజీ సంతోష్‌కుమార్ [ప్రస్తుతం హనుమకొండలో ప్రాథమిక విద్య నభ్యసిస్తున్నాడు]
      - కాళోజీ మురళీమనోహరరావు [మహారాష్ట్రంలోని నాగపూర్‌లో స్థిరపడ్డాడు]
        - శంకరరావు
          - గోపాల్
            - చిరంజీవి... [పేరు తెలియదు] [గోపాల్ కుమారుడు] [ప్రస్తుతం నాగపూర్‌లో పెరుగుతున్నాడు]
    - కాళోజీ లక్ష్మీనరసింహారావు
    - కాళోజీ లక్ష్మీకాంతరావు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కాళోజీ చేతిరాత

ఎందుకో నా హృదిని
ఇన్ని ఆవేదనలు?

అవనిపై జరిగేటి - అవకతవకలు జూచి
ఎందుకో నా హృదిని ఇన్ని ఆవేదనలు?
పరుల కష్టము జూచి పగిలిపోవును గుండె
మాయమోసము జూచి మండిపోవును ఒళ్లు
పతితమానవు జూచి చలికిపోవును మనసు
ఎందుకో నా హృదిని ఇన్ని ఆవేదనలు?
తప్పు దిద్దగలేను దారి జూపగలేను
తప్పు జేసినవాని దండింపగాలేను
కష్టపడు వారలను కాపాడగాలేను
ఎందుకో నా హృదిని ఇన్ని ఆవేదనలు?
అవకతవకలు నేను సవరింపలేనపుడు
"పరుల కష్టాలతో పనియేమి నాకు" నేను
అన్యాలను జూచి చెవిన వేయగలేను
ఎందుకో నా హృదిని - ఇన్ని ఆవేదనలు?

కాళోజీ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉపయుక్త గ్రంథ సూచి

1.	అణాకథలు	అణాగ్రంథమాల 3691 తూర్పుబజార్ హైద్రాబాద్ దక్కన్	1940
2.	అప్పారావు. గంధం సూర్యనారాయణ. కాళిదాసు	పరిశోధన పద్ధతులు ప్రగతిశీల సాహిత్యం 1-చెల్లమ్మాళ్ వీధి షెనాయ్‌నగర్-మద్రాసు	1985
3.	ఆళ్వారు స్వామి. వట్టికోట (సంపాదకుడు)	పరిసరాలు (కథల సంపుటి) 2 వ భాగం దేశోద్ధారక గ్రంథమాల 3-5-1027 నారాయణగూడ-హైద్రాబాద్	1951
4.	కమలనాథన్. కె (సంపాదకుడు)	భారత ప్రభుత్వము-రాజకీయాలు తెలుగు అకాడమి-హైద్రాబాద్	1987
5.	గోపి. ఎన్	ప్రజాకవి వేమన ఇంటి నం. 1-9-34/1/2 రాంనగర్-హైదరాబాద్	1980
6.	గోపి. ఎన్	మైలురాయి (కవితా సంపుటి) చైతన్య ప్రచురణలు రాంనగర్-హైదరాబాద్	1982
7.	గోపి. ఎన్	వేమన్న వాదం హైద్రాబాద్ బుక్‌ట్రస్టు హిమాయత్‌నగర్-హైద్రాబాద్	1987

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

8. జంగయ్య. బోయ — వెలుతురు (కవితా సంపుటి) సాహితీ మిత్రులు-నల్లగొండ — 1984

9. తిప్పారెడ్డి. (సంపాదకుడు) — భారతదేశము ప్రణాళికా విధానము తెలుగు అకాడమి-హైద్రాబాద్ — 1983

10. తిరుమల రావు. జయధీర్ — తెలంగాణ రైతాంగ పోరాటం ప్రజా సాహిత్యం సూర్యనగర్-హైద్రాబాద్ — 1988

11. నరసింగరావు. మందుముల — 50 సంవత్సరాల హైద్రాబాద్ మందుముల నరసింగరావు స్మారక సమితి-హైద్రాబాద్ — 1977

12. నారాయణ. డి. ఎల్. (సంపాదకుడు) — ఆర్థికాభివృద్ధి-ప్రణాళికారచన తెలుగు అకాడమి-హైద్రాబాద్ — 1973

13. నారాయణరావు వెల్చేరు — తెలుగులో కవితావిప్లవాల స్వరూపం హైద్రాబాద్ బుక్ ట్రస్టు-హైద్రాబాద్ — 1987

14. నారాయణరెడ్డి. రావి — వీరతెలంగాణా నా అనుభవాలు - జ్ఞాపకాలు విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ చంద్రం బిల్డింగ్స్-విజయవాడ-4 — 1972

15. నారాయణరెడ్డి. సి — ఆధునికాంధ్ర కవిత్వము సంప్రదాయము-ప్రయోగాలు ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్- సికింద్రాబాద్ — 1977

16. పినవీర భద్రుడు. పిల్లల మర్రి — జైమినీభారతము వావిళ్ళ ప్రచురణ-మద్రాసు — 1957

17. పోతన. బమ్మెర — శ్రీ మహాభాగవతము తెలుగు విశ్వవిద్యాలయం - హైద్రాబాద్ — 1987

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

18.	బాలగంగాధరరావు. లావు	మహామనిషి - హోచిమిన్ (అనువాదం) ప్రజాశక్తి బుక్ హౌస్ కారల్‌మార్క్స్ రోడ్ - విజయవాడ-2	1985
19.	బాలరాజు. టి	వెలుగు రేఖలు (కవితా సంపుటి) ఏనుగుల గడ్డ - హన్మకొండ - వరంగల్లు - 1	1974
20.	భవభూతి	ఉత్తర రామచరితం (నెలటూరు రామదాసయ్యం గారి వ్యాఖ్యానం) ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి - హైద్రాబాద్	1965
21.	భాస్కర చౌదరి. బి	జాషువాకృతులు - సమాలోచనం సమత పబ్లికేషన్స్, 20-11-36/1 జైల్‌ఖానా వీధి - చిత్తూరు	1982
22.	మధుసూదన్ రెడ్డి. కె సత్యనారాయణ. సి (సంపాదకులు)	ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు సౌత్ ఇండియా పబ్లికేషన్సు - హైద్రాబాద్	1979
23.	మధుసూదన్ రెడ్డి. కె సత్యనారాయణరావు యం. (సంపాదకులు)	అంతర్జాతీయ సంబంధాలు రాజనీతి శాస్త్ర విభాగం ఉస్మానియా విశ్వవిద్యాలయం - హైద్రాబాద్	1985
24.	మనోహరరావు. కల్వల	క్షణం పూసిన పువ్వు (కథ) హన్మకొండ-వరంగల్లు	1966
25.	మాణిక్యరావు. వెల్దుర్తి	హైద్రాబాద్ స్వాతంత్ర్యోద్యమ చరిత్ర	1984

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

		స్వాతంత్ర్యసమరయోధులసంఘం గాంధీభవన్ - హైద్రాబాద్	1984
26.	మార్ల	ఆంధ్రదేశ చరిత్ర 3-3-864/7 తిరుమల పబ్లి కేషన్స్ సుల్తాన్‌బజార్-హైద్రాబాద్	1985
27.	రజ్వీ. జవాద్	హైద్రాబాద్ సంస్థానంలో రాజకీయ చైతన్యం-విద్యార్థి యువజనుల పాత్ర విశాలాంధ్ర పబ్లిషింగ్‌హౌస్ - విజయవాడ	1985
28.	రమణారెడ్డి. కె. వి	తెలంగాణా పోరాట సాహిత్యం (మాకీ వలస మహాసభ ప్రసంగ వ్యాసం) విప్లవరచయితల సంఘం	1984
29.	రామమోహనరాయ్. కడియాల	ఆధునిక తెలుగు కవితా వికాసం ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకా డమి - హైద్రాబాద్	1982
30.	రాధాకృష్ణమూర్తి. వేమూరి	ఆణిముత్యాలు యం. శేషాచలం అండ్‌కో - సికింద్రాబాద్	1963
31.	రామకృష్ణ. మిరియాల	శ్రీశ్రీ కవిత్వం కాకినాడ-4	1980
32.	రామానుజరావు. దేవులపల్లి	యాభై సంవత్సరాల జ్ఞాపకాలు సాహితీ బంధు బృందం చైతన్య సాహితి-హనుమకొండ	1981
33.	రామానుజరావు. దేవులపల్లి	తెలంగాణాలో జాతీయోద్యమాలు	1967

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

34.	రామారావు. పొట్లపల్లి	ఆత్మవేదన (గేయసంపుటి) దేశోద్ధారక గ్రంథమాల ఇమాంబావివీధి, సికిందరాబాద్-31	1957
35.	లక్ష్మీకాంతం. పింగళి	సాహిత్య శిల్పసమీక్ష 81-బజారు స్ట్రీటు-తిరుపతి	1970
36.	వరవరరావు. పెండ్యాల	తెలంగాణా విమోచనోద్యమం - తెలుగు నవల సృజన- హనుమకొండ	1983
37.	వాసుదేవ్. విఠాల	గాంధీ వ్యక్తిత్వం ఆ.ప్ర. భారత్ సేవక్ సమాజ్- హైద్రాబాద్	1969
38.	విజ్ఞాన సర్వస్వం (6 వ సంపుటం)	తెలుగు భాషా సమితి విశ్వసాహితి-మద్రాసు	1961
39.	వీరభద్రరావు. మాదాల	శ్రీ సర్వోత్తమ జీవితము ఆం.ప్ర. గ్రంథాలయ సంఘం విజయవాడ-2	1965
40.	వీరభద్రయ్య. ముదిగొండ	తెలుగుకవిత - సాంఘిక సిద్ధాంతాలు శ్రీ అరవింద సొసైటి - హనుమకొండ	1980
41.	వెంకటరామ నరసింహం. కాకర్ల	ఆధునికాంధ్ర కవితా సమీక్ష క్వాలిటీ పబ్లిషర్సు-విజయవాడ-2	1982
42.	వెంకటరామారావు. జి	ఆంధ్రప్రదేశ్ చరిత్ర - ఆధునిక యుగం ఇం. నం. 18-7-739/2 ఔట్ సైడ్, గౌలిపురా, హైద్రాబాద్	1982
43.	వేంకటావధాని. దివాకర్ల	సాహిత్య సోపానాలు ఆంధ్ర సారస్వత పరిషత్తు - హైద్రాబాద్	1970

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

44. వేంకటేశ్వర్లు. ఆర్. యస్. ముళ్ళపూడి రచనల్లో హాస్యం - అధిక్షేపం 1982
(అముద్రిత యం.ఫిల్. సిద్ధాంత వ్యాసం)తెలుగుశాఖ - ఉస్మానియా విశ్వవిద్యాలయం-హైదరాబాద్

45. శంకరయ్య. చిట్టిమల్లె ముత్యాల సరాలు-గురజాడ సాహిత్య సంసత్-జనగామ 1962

46. శంకరరావు. గుమ్మా మల్లాది రామకృష్ణశాస్త్రి కథలు 1987
నేషనల్ బుక్ ఎంటర్ ప్రైజెస్ 3-4-875/1/1 బర్కత్‌పుర-హైదరాబాద్

47. శర్మ. జి .ఎన్. (సంపాదకుడు) ఆధునిక భారత రాజకీయాలు 1974
తెలుగు అకాడమి-హైదరాబాద్

48. శర్మ. బి. ఎన్ హైదరాబాద్ పై పోలీసు చర్య 1948
మహావీర్ స్మారక పబ్లికేషన్స్ 864-B. సుల్తాన్‌నగర్ హైదరాబాద్ దక్కన్

49. శివారెడ్డి. ఏల్లూరి సురవరం ప్రతాపరెడ్డి జీవితం-సాహిత్యం 1973
కొల్లూరు-మహబూబ్‌నగర్

50. శ్రీశ్రీ మహాప్రస్థానం (కవితా సంపుటి) 1981
విశాలాంధ్ర పబ్లిషింగ్‌హౌస్ - విజయవాడ-4

51. శ్రీశ్రీ ఖడ్గ సృష్టి (కవితా సంపుటి) 1986
విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ - విజయవాడ-4

52. సంపత్కుమారాచార్యులు. కోవెల మన పండితులు-కవులు - రచయితలు 1970
జనధర్మ-వరంగల్లు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

53. సత్యనారాయణ మూర్తి. పోలాప్రగడ — హాస్యతోరణం ఆం. ప్ర. సాహిత్య అకాడమి - హైద్రాబాద్ — 1982

54. సాంబశివరావు. కె (సంపాదకుడు) — రాజనీతి భావాలు-సంస్థలు తెలుగు అకాడమి-హైద్రాబాద్ — 1973

55. సుబ్బారెడ్డి. మద్దూరి — తెలుగులో జాతీయోద్యమ కవిత్వం, రాగసుధా ప్రచురణలు-తిరుపతి — 1982

56. సూర్యరాయాంధ్ర నిఘంటువు — ఆం. ప్ర. సాహిత్య అకాడమి హైదరాబాద్ — 1979

57. సోమసుందర జోశ్యులు. చింతా — శ్రీ పరాభవ సంవత్సర సిద్ధాంత పంచాగం, వైదిక ధర్మప్రవర్ధక సంఘం - బందరు. — 1966

ENGLISH

1. Abrams M. H. — A Glossary of Literary-terms Macmillan India Limited Delhi. — 1984

2. Gibran Khalil — The Prophet Jaico Publishing house, Bombay. — 1988

3. Mohan Prasad — The tense time 3 rd line Technical Nagar Vijayawada. — 1981

4. Narayan S. V. — District politics in Andhra Pradesh 'A case study of Warangal' Un-Published thesis Dept. of Political Science O. U. — 1983

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

5. Paul Harvey — The Oxford Companion to English literature, Oxford University, London.

6. The New Encyclopedia Britanica Volumes 9 & 16.

సంచికలు-సంకలనాలు :

1.	అభినవ పోతన షష్ఠి పూర్తి సన్మాన సంచిక	వరంగల్లు	1973
2.	ఆంధ్ర పితామహ మాడపాటి హనుమంత రావు శతజయంతి సంచిక	శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయం సుల్తాన్‌బజార్ - హైద్రాబాద్	1985
3.	ఆనందవాణి (తిలక్ సంచిక)	ఉప్పులూరి కాళిదాసు విజ్ఞానపురి-హైదాబాద్	1966
4.	కాళోజీ నారాయణరావు షష్ఠిపూర్తి అభినందన సంచిక	సంపా॥ ఎం. యల్. నరసింహా రావు - శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయం, సుల్తాన్‌బజార్ - హైద్రాబాద్	1974
5.	కాళోజీ నారాయణరావు షష్ట్యబ్ది పూర్తి అభినందన సంచిక	సంపా॥ యం. యన్. ఆచార్య జనధర్మ, వరంగల్లు	1974
6.	కోదాటి షష్ఠిపూర్తి సంచిక	కోదాటి నారాయణరావు షష్ఠిపూర్తి సన్మాన సంఘం చిక్కడ్‌పల్లి-హైద్రాబాద్	1975
7.	తెలంగాణా విమోచనోద్యమ ప్రత్యేకసంచిక	సృజన; వరంగల్లు	1982
8.	తెలుగులో పరిశోధన	ఆం. ప్ర. సాహిత్య అకాడమి హైద్రాబాద్	1983

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

9.	ప్రత్యేక తెలంగాణ మహాసభ, ప్రత్యేక సంచిక	వరంగల్లు	
10.	పోతన పంచశతిస్మారిక	వరంగల్లు	1982
11.	మహతి (వ్యాససంకలనం)	యువభారతి 5-కింగ్స్‌వే, సికింద్రాబాద్	1972
12.	రచన(వ్యాససంకలనం)	,,	1970
13.	విజ్ఞానదీపిక	ఆం.ప్ర. సాహిత్య అకాడమి హైద్రాబాద్	1976
14.	విశ్వజ్యోతి	వరంగల్లు	1974

సాహిత్య పత్రికలు

1. అరుణతార
2. కళాకేళి
3. కాకతీయ సారస్వత సంకలనం
4. కిన్నెర
5. ప్రజాసాహితి
6. భారతి
7. సంవేదన
8. సృజన
9. స్రవంతి
10. స్వతంత్ర
11. శోభ

7896

దిన పత్రికలు

తెలుగు

1. ఆంధ్రజ్యోతి
2. ఆంధ్రపత్రిక
3. ఆంధ్రప్రభ
4. ఆంధ్రభూమి
5. ఈనాడు
6. ఉదయం
7. కృష్ణాపత్రిక
8. జనధర్మ

ఇంగ్లీషు

9. Deccan Chronicle

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

GURUKUL KANGRI LIBRARY
Acc. No.
Class No.
Cat on
Tag etc.
Checked
Any Other

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



జననం : 32 ఏండ్ల క్రితం రంగారెడ్డి జిల్లా, పూడూర్ మండలం, అంగడి చిట్టంపల్లి గ్రామంలో.

తల్లిదండ్రులు : శ్రీమతి తూర్పు ఆగమ్మ, ఎల్లారెడ్డి.

చదువు సంధ్యలు : అంగడి చిట్టంపల్లి ప్రైమరీ స్కూల్,
నల్లగొండ జిల్లా సర్వేల్ రెసిడెన్సియల్ స్కూల్,
కోడంగల్ ఓరియంటల్ కళాశాల,
ఉస్మానియా విశ్వవిద్యాలయం.

ఉద్యోగం : ఏడేళ్ళుగా భువనగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి డిగ్రీ కళాశాలలో తెలుగు అధ్యాపకత్వం ..

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar